# సాంఘిక శాస్త్రం

## విద్యా ప్రణాళిక - పాఠ్య ప్రణాళిక, విద్యా ప్రమాణాలు

**6 నుండి 10 తరగతులు**


**రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ**

**ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్**

# ముందుమాట

NCF-2005 మరియు APPSCF-2011ల సలహాలు, సూచనల ఆధారంగా నూతన పాఠ్యపుస్తకాలు రూపొందించబడ్డాయి. ఈ పాఠ్యపుస్తకాలు బట్టీ విధానాలకు దూరంగా ఉంటూ, పిల్లల నిజ మరియు ప్రత్యక్ష అనుభవాలకు అవకాశం కల్పిస్తాయి. పాఠ్యాంశాలు ఒత్తిడిని కలిగించకుండా, చర్చా కేంద్రీకృతంగా రూపొందించబడ్డాయి. పాఠ్యాంశ రచనలో కేవలం సమాచారాన్ని నింపకుండా వివిధ కథనాలు, కేస్‌స్టడీలు, గ్రాఫులు, చిత్రాలు, పట్టికలు మరియు ఉదాహరణలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది.

విద్యార్థుల నిజజీవిత సన్నివేశాలను ప్రతిబింబిస్తూ, విద్యార్థి కేంద్రీకృతంగా సిలబస్ రూపొందింది. ఇది వివిధ అంశాలయిన భూమి వైవిధ్యత, జీవన విధానాలు, పరిపాలన, సమాజం, సంస్కృతి మరియు మతము మొదలయిన అంశాలతో కూడి ఉంటుంది. అన్ని అధ్యాయాలు విద్యాప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని వ్రాయబడింది. పాఠ్యాంశ బోధన విద్యార్థులు జట్టుపనిలో పాల్గొనడం, చర్చించడం, కొత్త భావనలను రూపొందించుకోవడం ద్వారా జరుగుతుంది. తరగతిలో బోధనాభ్యసన ప్రక్రియ కలసి నేర్చుకోవడం, ఆలోచనలను పంచుకోవడం, జ్ఞాన నిర్మాణము, కీలక అంశాల అభ్యసనం ద్వారా పరిపూర్ణమవుతుంది.

ఈ 'సాంఘిక శాస్త్ర కరిక్యులమ్ మరియు సిలబస్' పుస్తకము ఉపాధ్యాయుని బోధనాపటిమకు దోహదంచేస్తూ, 6 నుండి 8 తరగతులకు సంబంధించిన ఇతివృత్తాల మరియు 9, 10 తరగతుల అధ్యాయాల విద్యాప్రమాణాలను సాధించేదిశగా రూపొందించబడింది. కీలక భావనలు, బోధనాభ్యసన వ్యూహాలు పట్టిక రూపంలో ఇవ్వబడ్డాయి. ప్రతి అధ్యాయానికి, ఉపయోగించాల్సిన బోధనాభ్యసన వనరులు, సామగ్రి ఇవ్వబడ్డాయి. అయితే ఏవైతే వనరులు, వ్యూహాలు ఇవ్వబడ్డాయో అవి మాత్రమే కాకుండా, ఇతర పాఠ్యాంశ సంబంధిత వనరులు, వ్యూహాలు కూడా ఉపయోగించవచ్చు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకానికే పరిమితం కాకుండా, ఇతర సహసంబంధ బోధన జరుపుతూ, ఒక సానుకూల దృక్పథంతో వృత్తికి అంకితమవ్వాలి. ఈ పుస్తకంలో ఉపాధ్యాయులు పాటించటానికి అనువైన విధానాలలో కొన్ని మాత్రమే ఇవ్వబడెను. పుస్తకంలో సూచించబడిన వనరులు, బోధనాభ్యసన సామగ్రితోపాటు తమ సొంత ఆలోచనల ద్వారా కూడా వివిధ పద్ధతులలో ఉపాధ్యాయులు బోధనా వనరులను సమకూర్చుకొని బోధించాలి.

విద్యా ప్రమాణాలు (అభ్యసనా సామర్థ్యాలు) బోధనకు వెన్నెముక లాంటివి. ఈ అధ్యాయం కొన్ని లక్ష్యాలను ఆశించి వ్రాయబడింది. వీటితోపాటు విద్యార్థుల అభ్యసనా స్థాయిలకు అనుగుణంగా, విభిన్న బోధనా వ్యూహాలను తరగతి గదిలో ఉపాధ్యాయులు అమలుచేయాలి. పుస్తకంలో వివిధ బోధనాభ్యసన వ్యూహాలు, కృత్యాలు ఇవ్వబడ్డాయి. వీటి అమలుతో ఉపాధ్యాయులు వివిధ బోధనా విధానాలను అవగతంచేసుకుంటారు. ఇందులో ఇవ్వబడిన వనరులకు సంబంధించిన పుస్తకాల సమాచారం, అంతర్జాలం (Internet)–లో సంప్రదించాల్సిన వెబ్‌సైట్లు ఉపాధ్యాయుల విషయాభివృద్ధికి, బోధనా సంసిద్ధతకి తోడ్పడడటం కోసం అధ్యాయాలలో చేర్చబడ్డాయి. ఉపాధ్యాయులు ఈ పుస్తకాన్ని ఆమూలాగ్రం చదివి, బోధనలో విజయవంతులు కావాలని ఆశిస్తున్నాం.

# సాంఘికశాస్త్రం

## విద్యాప్రణాళిక - పాఠ్య ప్రణాళికలు, విద్యా ప్రమాణాలు

### కన్సల్టెంట్స్ మరియు కమిటీ సభ్యులు

**అధ్యక్షులు**

**శ్రీ G. ఓంకార్‌నాథ్,** ఆచార్యులు, హైద్రాబాద్ విశ్వ విద్యాలయం, హైద్రాబాద్.

**విషయనిపుణులు**

**శ్రీ C.N.సుబ్రమణ్యం,** ఏకలవ్య, హౌసింగబాద్, మధ్యప్రదేశ్.

**శ్రీమతి I.లక్ష్మి ,** ఆచార్యులు ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైద్రాబాద్.

**శ్రీ K.విజయబాబు,** ఆచార్యులు, కాకతీయ విశ్వ విద్యాలయం, వరంగల్.

**శ్రీ M.V.శ్రీనివాసన్,** సహాయ ఆచార్యులు, డి.ఇ.ఎస్.ఎస్., ఎన్.సి.ఇ.ఆర్.టి., న్యూఢిల్లీ

**డా॥ K.నారాయణ రెడ్డి,** సహాయ ఆచార్యులు, ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైద్రాబాద్.

**శ్రీమతి S.పద్మజ,** ఆచార్యులు, ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైద్రాబాద్.

**శ్రీ అరవింద్ సర్దాన,** ఏకలవ్య, హౌసింగబాద్, మధ్యప్రదేశ్.

**శ్రీ K.కైలాస్,** హైద్రాబాద్ విశ్వ విద్యాలయం, హైద్రాబాద్.

**శ్రీ అలెక్స్ ఎం.జార్జ్,** ఏకలవ్య, హౌసింగబాద్, మధ్యప్రదేశ్.

**శ్రీ సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్, C & T విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్.

## రూపకల్పనలో పాల్గొన్నవారు

డా॥ **K.లక్ష్మారెడ్డి,** సీనియర్ ఉపన్యాసకులు, డైట్, కరీంనగర్.

శ్రీ **K.బాలరాజు,** ఉపన్యాసకులు, ఐ.ఎ.ఎస్.ఇ., మాసబ్‌ట్యాంక్, హైద్రాబాద్.

శ్రీ **K.లక్ష్మి నారాయణ,** ఉపన్యాసకులు, డైట్, అంగలూరు, క్రిష్ణా.

శ్రీ **K.సుబ్రమణ్యం,** ఉపన్యాసకులు, డైట్, కర్నూలు.

శ్రీ **M. పాపయ్య,** ఉపన్యాసకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్.

శ్రీమతి **D. విజయలక్ష్మి,** ఉపన్యాసకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్.

శ్రీ **M.నరసింహారెడ్డి,** జి.హెచ్.ఎం., జి.ప.ఉ.పా., పెదజంగంపల్లి, వై.ఎస్.ఆర్.కడప.

శ్రీ **P.రథంగపాణి రెడ్డి,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., పోల్కంపల్లి,అడ్డాకల్ (మం), మహబూబ్‌నగర్.

డా॥ **R.గణపతి,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., లాడెల్లా, వరంగల్.

శ్రీ **N.C.జగన్నాథ్,** ఉపాధ్యాయుడు, జి.హెచ్.ఎస్. కుల్సుంపురా, హైద్రాబాద్.

శ్రీ **A.లక్ష్మణ్‌రావు,** ఎస్.ఎ., జి.హెచ్.ఎస్, దన్‌గర్‌వాడి, కరీంనగర్.

శ్రీ **U.ఆనంద్‌కుమార్,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., సుజాతనగర్, ఖమ్మం.

శ్రీమతి **B.మరియరాణి,** ఎస్.ఎ., యం.పి.యు.పి.ఎస్., చిలుకానగర్, ఉప్పల్, రంగారెడ్డి.

శ్రీ **S.శివాజీ,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., ఉప్పల్, రంగారెడ్డి.

శ్రీ **P.శ్రీనివాసులు,** ఎస్.ఎ., జి.ప.ఎస్.ఎస్., హవేలీ ఘన్‌పూర్, మెదక్.

శ్రీమతి **డా॥ రేవతి రెడ్డి,** ఉపన్యాసకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్.

శ్రీమతి **డా॥ అనురాధారెడ్డి,** ఉపన్యాసకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్.

శ్రీమతి **K.లలిత,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా, మల్కాజ్‌గిరి, రంగారెడ్డి.

శ్రీమతి **లక్ష్మి,** జి.పి.ఎస్., బాగ్ మొసారియో, హైద్రాబాద్.

శ్రీ **K.శేఖర్,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., ఆలేరు, నల్గొండ జిల్లా.

## సమన్వయం

శ్రీ **M. పాపయ్య,** ఉపన్యాసకులు,
ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్

శ్రీమతి **D. విజయలక్ష్మి,** ఉపన్యాసకులు,
ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్

## సలహాదారులు

**డా. N. ఉపేందర్ రెడ్డి,** ఆచార్యులు,
అధిపతి, పాఠ్యపుస్తక విభాగం,
ఎస్.సి.ఇ.ఆర్.టి. ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

**శ్రీ A. సత్యనారాయణరెడ్డి**
సంచాలకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి.
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

# విషయసూచిక

## పాఠ్యప్రణాళిక - విద్యా ప్రమాణాలు

### సాంఘిక శాస్త్రం


| | | పేజి.సం. |
|---|---|---|
| **1.** | **పాఠ్యప్రణాళిక మార్పు - ఆవశ్యకత** | 1 |
| **2.** | **రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం-2011 - సంక్షిప్త సారాంశం** | 2 |
| **3.** | **సాంఘిక శాస్త్రం - విద్యా ప్రణాళిక** | 10 |
| **4.** | **సాంఘిక శాస్త్ర విద్యా ప్రమాణాలు / సామర్థ్యాలు** | 22 |
| **5.** | **ఎలిమెంటరీ స్థాయి (6-8 తరగతులు) విద్యా ప్రణాళిక, పాఠ్యాంశాలు** | |
| | అ) పాఠాల వివరాలు | 31 |
| | ఆ) సాధించాల్సిన సామర్థ్యాలు | 64 |
| | ఇ) ఉపాధ్యాయులకు సూచనలు | 109 |

| | | పేజి.సం. |
|---|---|---|
| **6.** | **సెకండరీ స్థాయి (9, 10 తరగతులు) విద్యా ప్రణాళిక, పాఠ్యాంశాలు** | |
| | అ) లక్ష్యాలు | 111 |
| | ఆ) పాఠాల వివరాలు | 113 |
| | ఇ) సాధించాల్సిన సామర్థ్యాలు | 136 |
| | ఈ) ఉపాధ్యాయులకు సూచనలు | 174 |
| **7.** | **ఎలిమెంటరీ స్థాయి, సెకండరీ స్థాయి మూల్యాంకనాలు** | |
| | అ) ఎలిమెంటరీ స్థాయి (6–8 తరగతులు) మూల్యాంకనం | 176 |
| | ఆ) సెకండరీ స్థాయి (9–10 తరగతులు) మూల్యాంకనం | 183 |
| **8.** | **అభ్యసన వాతావరణం – బోధనాభ్యసన వ్యూహాలు** | 184 |
| **9.** | **ఉపాధ్యాయుల తయారీ, ప్రదర్శన** | 194 |
| **10.** | **సాంఘికశాస్త్ర బోధనావనరులు, ఉపయుక్త గ్రంథాలు, వెబ్‌సైట్లు** | 196 |
| | **అనుబంధాలు** | 203 |

# 1. పాఠ్య ప్రణాళిక మార్పు - ఆవశ్యకత

ప్రపంచం కుగ్రామంగా మారుతున్న నేపథ్యంలో పిల్లలకు వ్యక్తిగతంగా, సామాజికంగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. సాంఘికశాస్త్ర అధ్యయనంవల్ల అనేక ప్రయోజనాలున్నాయి. సమాజం ఎందుకు, ఎలా మార్పులకు లోనయిందో తెలుసుకోవడంతోపాటు, ఎలా సర్దుబాటు కావాలో కూడా తెలుపుతుంది. మౌలిక రాజ్యాంగ విలువలు, లక్ష్యాలను పిల్లలకు పరిచయం చేయడం ద్వారా ఉన్నతమైన విలువలుగల వ్యక్తులుగా తయారవుతారు. వివిధ జీవన విధానాల నుండి మానవ అనుభవాల విభిన్నతపై విస్తృత అవగాహనను ఏర్పరుచుకోవడం ద్వారా ఒక విశాల దృక్పథం ఏర్పడుతుంది. అలాగే భౌగోళిక పరిస్థితులు మానవ జీవన విధానంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వాటికి ఎలా సర్దుబాటుకావాలో సాంఘికశాస్త్రం తెలుపుతుంది. సాంఘిక శాస్త్ర అధ్యయనం వల్ల మంచి పౌరులుగా తయారుకావడంతోపాటు అనేక ఉపాధి అవకాశాలు కూడ పొందుతున్నారు. ఉదాహరణకు పత్రికారంగం, న్యాయవాదవృత్తి, సామాజిక శాస్త్రవేత్తలు, ప్రసారమాధ్యమం వంటి వాటిలో సేకరణ, విశ్లేషణ, ప్రశ్నించడం, ప్రతిస్పందించడం ద్వారా జీవనోపాధులు పొందుతున్నారు.

సాంఘికశాస్త్ర అధ్యయనం వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దీనిని ఒక సాధారణ సబ్జెక్టుగా చూడడం, పరీక్షల కోసం సిద్ధం చేయడం సరియైనది కాదు. నేటి ఆధునిక సమాజంలో మానవుని ప్రేరేపించే అంశాలు ఎన్నో ఉంటాయి. ప్రసార మాధ్యమాలలోని ప్రకటనలు, వాణిజ్య వ్యాపార రంగాలు, ఉత్పత్తి రంగాలు, సమాజంలో వినిమయ సంస్కృతిని పెంచి పోషిస్తుంటాయి. అట్లే ప్రతి విషయాన్ని తమదైన కోణంలో ప్రాచుర్యంలోకి తీసుకొస్తుంటాయి. వీటికి ఆకర్షితులు కాకుండా విచక్షణతో హేతుబద్ధంగా ఆలోచించే శక్తి పిల్లలకు లభించాలి. ఇది సాంఘిక శాస్త్రం ద్వారానే సాధ్యమవుతుంది. సాంఘిక శాస్త్రం ద్వారా విద్యార్థులు ఒక విషయం గురించి హేతుబద్ధంగా ఆలోచించడం, సందర్భోచితంగా, అర్థవంతంగా ప్రతిస్పందించడం, బహుకోణాల్లో విశ్లేషించడం, ప్రశ్నించడం వంటివి చేయగలరు.

వీటిని సాధించాలంటే సాంఘికశాస్త్ర బోధనా పరిధి విస్తృతం కావాలి. మంచి ఆశయంతో పాఠ్య ప్రణాళికలు సిద్ధం కావాలి. మూసపోసిన విధానాలు అనగా ఉపన్యసించడం, చదివి చెప్పడం, బట్టీ పట్టించడం, పరీక్షలకు సిద్ధం చేయడం వంటి వాటికి స్వస్తి పలకాలి. విద్యార్థులు భావనలను అవగాహన చేసుకోవడం, బహుకోణాల్లో ఆలోచించడం, వ్యక్తీకరించడం, విమర్శనాత్మకంగా, హేతుబద్ధంగా వివరించడం, ప్రశ్నించడం, సమాచారం సేకరించడం, విశ్లేషణ చేయడం, సమకాలీన అంశాలపై ప్రంతిస్పందించే విధంగా సాంఘికశాస్త్ర విద్యా ప్రణాళికలు, పాఠ్యప్రణాళికలు నూతన పాత్రను పోషించాల్సిన అవసరముంది.

మారుతున్న సమాజ పరిస్థితులకనుగుణంగా సాంఘికశాస్త్రంలో కూడ అనేక మార్పులు జరగాలి. సాంఘికశాస్త్ర స్వభావాన్ని దృష్టిలో ఉంచుకొని, మార్పులకనుగుణంగా నూతన పోకడలను, నూతన ప్రక్రియలను పిల్లలు అవగాహనచేసుకొని పట్టుసాధించాలి. ఇందుకనుగుణంగా పాఠ్యప్రణాళికలు సంస్కరించబడాలి. వీటి ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలు, బోధనాభ్యసన ప్రక్రియలు, మూల్యాంకన విధానాలు కూడా సమూలంగా మారాలి.

పిల్లలు నేర్చుకోగలరని, పిల్లలకున్న శక్తి సామర్థ్యాలు అమోఘమని నమ్మాలి. ఇందుకనుగుణంగా సాంఘికశాస్త్ర పాఠ్య ప్రణాళికలను నూతన దృక్పథంతో రూపొందించినప్పుడు హేతుబద్ధమైన భావిభారత పౌరులను చేయగల్గుతాం. ప్రణాళికాకర్తలలో ఈ విశాల దృక్పథం, ఆలోచన ఉండడం అవసరం.

ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని సాంఘికశాస్త్ర బోధనా లక్ష్యాలను విస్తృత పరిధిలో నిర్ధారించి ఉన్నత వైఖరులు, రాజ్యాంగ విలువలు, మానవతా విలువలు పెంపొందించేలా చేయడం కోసం పాఠశాల విద్యలో 6 నుండి 10వ తరగతి వరకు నూతన పాఠ్య ప్రణాళికలను రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ రూపొందించింది. వీటిని ఆకళింపు చేసుకొని అమలుపరచాల్సి ఉంటుంది.

# 2. రాష్ట్ర విద్యా ప్రణాళికా పరిధిపత్రం - 2011 - సంక్షిప్త సారాంశం

**నేపథ్యం:**

చదువుకోవడం అనేది ఒకప్పుడు గౌరవప్రదమైన కార్యక్రమం మాత్రమే. కానీ ప్రస్తుతం అది ఒక ప్రాథమిక హక్కు కూడా. ఎలిమెంటరీ స్థాయివరకు బడిఈడు పిల్లలందరు నాణ్యమైన విద్యను పొందడం **"ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 (RTE-2009)"** ప్రకారం ప్రాథమిక హక్కుగా మారింది. విభిన్న సంస్కృతులు, భాషావైవిధ్యత కల్గిన మనదేశంలో **అందరికీ విద్యను** అందించడం గురించి భారతరాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది. గత ఆరు దశాబ్దాలుగా అందరికీ విద్యను అందించడానికి మనదేశంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలుజరిగాయి, జరుగుతున్నాయి కూడా! అయినప్పటికీ ఇంకను సవాళ్లు తెరముందుకు వస్తూనే ఉన్నాయి. బాలకార్మికత, బడిబయట పిల్లలుండడం; నాణ్యతాలోపం; జవాబుదారీతనం లోపించడం; యాంత్రికమైన బోధనాభ్యసన ప్రక్రియలు, ప్రమాణాల పేరుతో అధిక సమాచార భారంతో బరువెక్కిన పాఠ్యపుస్తకాలు; ఒత్తిడి, ఆందోళన, మార్కులు, ర్యాంకులకు పరిమితమైతున్న మూల్యాంకన విధానాలు; అడుగంటుతున్న విలువలు, రోజురోజుకు వ్యాపార ధోరణి పెరుగుతూ క్రమేణా ఉన్నవారు ఒకరకమైన చదువులు, లేనివారు ఇంకోరకమైన చదువులు పొందుతున్న విద్యావాతావరణం, మౌలిక వసతుల కొరత మొదలగు సవాళ్ళను మనం గమనించవచ్చు. ***మన రాష్ట్రంలోని పరిస్థితి కూడా ఇందుకు విభిన్నంగా ఏమీ లేదు. వీటికితోడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుముఖం పట్టడం, సమాచారాన్ని జ్ఞాపకముంచుకోవడాన్నే జ్ఞానంగా భావించడం, గిరిజనులు, అల్పసంఖ్యాకవర్గాలు, బాలికలు మొదలగు వర్గాలు ఇతర వర్గాలతో సమానంగా విద్య పొందలేక పోవడమనే అదనపుసమస్యలు కూడా ఉన్నాయి.***

ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో జాతీయ విద్యాప్రణాళిక చట్రం –2005 (NCF - 2005) ను **"భారరహిత అభ్యసనం"** (Learning without burden) అనే నివేదిక ఆధారంగా రూపొందించింది. పిల్లల చదువులు బట్టీ విధానాలకు పరిమితం కాకుండా, అర్థవంతంగా మారాలని, నేర్చుకొన్న జ్ఞానాన్ని నిత్యజీవితంలో వినియోగించాలని, నేర్చుకోవడమనేది పాఠ్యపుస్తకాలకే పరిమితం కారాదని, ఆందోళన, పోటీతత్వం అధిగమించేలా పరీక్షల విధానాలను సంస్కరించాలని **జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2005** సూచించింది.

ఈ అంశాలతోపాటు పిల్లలందరు నాణ్యమైన విద్యను పొందడాన్ని చట్టబద్ధం చేస్తూ ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 (Right to Free and Compulsory Education Act - 2009) అమలులోకి వచ్చింది. **పాఠశాల విద్యలో కీలకమైన వ్యక్తులు ఉపాధ్యాయులు.** ఉపాధ్యాయ నిర్మాణం పైననే నాణ్యమైన విద్య ఆధారపడి ఉంటుందని **ఉపాధ్యాయ విద్య జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2010** ని (NCFTE - 2010) జాతీయ ఉపాధ్యాయ విద్యా సంస్థ (NCTE) రూపొందించింది.

భారంలేని విద్య నివేదిక, జాతీయ విద్యాప్రణాళిక చట్రం (NCF - 2005), విద్యాహక్కు చట్టం (RTE - 2009), జాతీయ ఉపాధ్యాయ విద్యా ప్రణాళిక చట్రం (NCFTE) - 2010 ప్రతిపాదనలు, మార్గదర్శకాలను పరిశీలించినపుడు మన రాష్ట్రంలోని పాఠశాల విద్యలో సంస్కరణలు చేపట్టడం అత్యవసరమని భావించారు. ఇందుకోసం మనరాష్ట్రంలోకూడా **రాష్ట్ర విద్యాప్రణాళిక చట్రం 2011** (State Curriculum Frame Work - 2011) ను రూపొందించడానికి జాతీయస్థాయి విషయనిపుణులు ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాల సభ్యులు, విశ్వవిద్యాలయ

ఆచార్యులు మొదలగు వారితో సలహా సంఘాన్ని, స్టీరింగ్ కమిటీని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసింది. అట్లే వివిధ సబ్జెక్టులు, సహపాఠ్యఅంశాలకు చెందిన 18 అంశాలలో ప్రస్తుత పరిస్థితిని విశ్లేషించి ప్రతిపాదనలతో **ఆధారపత్రాలను రూపొందించడానికి ఒక్కొక్క అంశానికి ఒక ఫోకస్‌గ్రూపును** కూడా నియమించింది.

**వాటి వివరాలు:**

**1. విద్యా విషయక ఆధారపత్రాలు** (Position Papers on Subject Areas) :

1.1 భాష - భాషాబోధన - ఆధారపత్రం (Position Paper on Language and Language Teaching)

1.2 ఆంగ్లబోధన - ఆధారపత్రం (Position Paper on English Teaching)

1.3 విజ్ఞానశాస్త్ర విద్య - ఆధారపత్రం (Position Paper on Science Education)

1.4 గణిత విద్య - ఆధారపత్రం (Position Paper on Mathematics Education)

1.5 సాంఘికశాస్త్ర విద్య - ఆధారపత్రం (Position Paper on Social Science Education)

1.6 పరిసరాలు - అభ్యసనం - ఆధారపత్రం (Position Paper on Habitat and Learning)

1.7 కళావిద్య - ఆధారపత్రం (Position Paper on Art Education)

**2. వ్యవస్థాపక సంస్కరణలు** (Position Papers on Systemic Reforms) :

2.1 విద్యా లక్ష్యాలు - ఆధారపత్రం (Position Paper on Aims of Education)

2.2 వ్యవస్థాపర సంస్కరణలు - ఆధారపత్రం (Position Paper on Systemic Reforms)

2.3 ఉపాధ్యాయ విద్య - ఉపాధ్యాయ వృత్తిపర అభివృద్ధి - ఆధారపత్రం (Position Paper on Teacher Education and Teacher Professional Development)

2.4 అభ్యసనం కొరకు మూల్యాంకనం - ఆధారపత్రం (Position Paper on Assessment of Learning)

2.5 విద్యా సాంకేతికత - ఆధారపత్రం (Position Paper on Education Technology)

2.6 విద్యాప్రణాళిక - పాఠ్యపుస్తకాలు - ఆధారపత్రం (Position Paper on Curriculum and Textbooks)

**3. రాష్ట్ర సంబంధిత ముఖ్యమైన అంశాలు** (Position Papers on State concerns) :

3.1 విభిన్న వర్గాల విద్య (ఎస్.సి., ఎస్.టి., మైనార్టీ - బాలికలు - సమ్మిళిత విద్య) - ఆధారపత్రం (Position Paper on Education for Diversities - S.C, S.T, Minority, Girls, Inclusive)

3.2 ఆరోగ్య – వ్యాయామ విద్య – ఆధారపత్రం (Position Paper on Health and Physical Education)

3.3 బాల్యారంభ విద్య – ఆధారపత్రం (Position Paper on Early Childhood Education)

3.4 పని మరియు విద్య – ఆధారపత్రం (Position Paper on Work and Education)

3.5 నైతికత – విలువలు – మానవ హక్కులు – ఆధారపత్రం

(Position Paper on Ethics, Values and Human Rights)

రాష్ట్ర విద్యాప్రణాళిక చట్రం 2011ని మరియు 18 ఆధారపత్రాలను రూపొందించడానికి ఈ కింది నివేదికలను పరిగణనలోకి తీసుకున్నారు. అవి.

- **రాజ్యాంగ నిబంధనలు (Constitutronal) భారత రాజ్యాంగ ప్రవేశిక మరియు 73, 74 వ రాజ్యాంగ సవరణలు.**
- **జాతీయ విద్యా ప్రణాళిక చట్టం 2005 (NCF - 2005)**
- **'భారరహిత అభ్యసనం' నివేదికలు (GOI - Report on Learning without burden)**
- **ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్రం 2009 (RTE-2009)**
- **ఉపాధ్యాయవిద్య – జాతీయ విద్యా ప్రణాళిక పరిధి పత్రం 2010 (NCFTE-2010)**.
- **జాతీయ విజ్ఞాన కమీషన్ ప్రతిపాదనలు (National Knowledge Commission Recomendations)**

పై నివేదికలకు చెందిన, ప్రతిపాదనల ఆధారంగా రాష్ట్ర విద్యాప్రణాళిక చట్రం 2011 (APSCF 2011) కింది సూత్రాలను ప్రతిపాదించింది. వీటి ఆధారంగానే వివిధ సబ్జక్టులు, సహపాఠ్య అంశాలకు చెందిన ఆధారపత్రాలను, సిలబస్‌ను, విద్యాప్రమాణాలను రూపొందించారు. అట్లే పాఠ్యపుస్తకాలను ఆధునీకరించి, మూల్యాంకనం మరియు పరీక్షల్లో సంస్కరణలు చేపడతారు. ఈ క్రమంలో APSCF-2011 ప్రతిపాదించిన రాష్ట్ర దృక్పథాన్ని (Perspectives of the State) మరియు APSCF-2011 కీలక సూత్రాలను (Key Principles) ను పరిశీలిద్దాం.

## మనరాష్ట్ర దృక్పథం (perspective of the State):

- విద్యయొక్క ప్రాథమిక ఉద్దేశ్యం పిల్లలందరినీ బాధ్యతాయుతమైన, హేతుబద్ధమైన, పౌరులుగా (Responsible and Rational Citizens) తయారుచేయడం. విద్యాలక్ష్యాలు దీనిపై ప్రధానంగా దృష్టిసారించడం. అట్లే పిల్లలు తమ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని ప్రశంసిస్తూ, సామాజిక మార్పుకు దోహదపడే వ్యక్తులుగా పిల్లలను తీర్చిదిద్దడం.
- విద్యాప్రణాళిక రూపకల్పనలో పిల్లలయొక్క అవసరాలు, కోరికలు కేంద్రబిందువులుగా ఉండడం.
- పిల్లలు నేర్చుకోవడంలో ఒక జ్ఞానాత్మక క్రమం (Cognitive sequence in learning) ఉంటుంది. విద్యాప్రణాళికను ఈ క్రమం మరియు పిల్లల మానసికస్థాయిల ఆధారంగా రూపొందించడం. ఫలితాలకంటే కూడా వాటిని పొందే ప్రక్రియలను పరిపుష్టి చేయడానికి అధిక ప్రాధాన్యతనివ్వడం. దీనివల్ల పిల్లలు కేవలం సమాచారాన్ని జ్ఞాపకముంచుకోవడంకంటే వాటిని అర్థవంతంగా పొందడం, విశ్లేషించడం వంటి నైపుణ్యాలను పొందుతారు.

- జ్ఞానమనేది (knowledge) సమగ్రమైంది. దీన్ని వివిధ సబ్జక్టుల పేరుతో విడదీసి ముక్కలు ముక్కలుగా అందించడమనేది కృత్రిమమైనది. జ్ఞానమనేది జ్ఞానాత్మక సామర్థ్యాలతో (Cognitive abilities) కూడినదనేది నిర్వివాదాంశం. ఒకే అంశాన్ని వివిధ లక్ష్యాల సాధనకోసం అనగా భాషా సామర్థ్యాల సాధనలో, గణిత సామర్థ్యాల సాధనలో, సామాజిక స్పృహను పెంపొందించడానికి, తార్కిక ఆలోచనలను వృద్ధిపరచడానికి, విశ్లేషణలు మరియు నిర్ధారణలు చేయడానికి వినియోగించవచ్చు.
- విద్యాప్రణాళిక అనేది గతిశీలమైనది (Dynamic). ఇది పాఠ్యపుస్తకాలకే పరిమితం కారాదు. ఇది పరిసరాలు, బాహ్యప్రపంచంతో అనుసంధానమై పిల్లలు, ఉపాధ్యాయుల సృజనాత్మకతను పెంచడానికి దోహదపడాలి.
- విద్యా ప్రణాళికతోపాటు, విద్యాపరిపాలన, పాఠశాలకు చెందిన అన్ని కార్యకలాపాలలో వికేంద్రీకరణను (Decentralisation) అమలుచేయడం.

## APSCF-2011 మౌలిక సూత్రాలు (Key principles)

- పిల్లలు తమకున్న సహజమైన శక్తిసామర్థ్యాల ఆధారంగా నేర్చుకునేలా ప్రధానంగా దృష్టిపెట్టడం.
- పిల్లలభాష మరియు సమాజంలోని వివిధ రకాలైన జ్ఞాన వ్యవస్థలను గౌరవించడం, వాటిని అభ్యసనంలో వినియోగించడం.
- జ్ఞానాన్ని బడిబయటి జీవితంతో అనుసంధానం చేయడం.
- బట్టీ విధానాలకు స్వస్తిపలకడం. వాటికి బదులుగా పరస్పర ప్రతిచర్యలు (Interactions) , ప్రాజెక్టుపనులు, అన్వేషణలు (Explorations), ప్రయోగాలు, విశ్లేషణలు వంటి పద్ధతులద్వారా పిల్లలు అర్థవంతంగా నేర్చుకోవడం.
- నేర్చుకోవడాన్ని పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా, పిల్లల సమగ్ర అభివృద్ధికోసం విద్యాప్రణాళిక తగిన అవకాశాలు కల్పించడం. ఇందుకనుగుణంగా పాఠ్యపుస్తకాలలో మార్పులు చేర్పులు చేపట్టడం.
- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (Continuous Comprehensive Evaluation) అమలు చేయడం ద్వారా పరీక్షలను సరళీకరించి, బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగం చేయడం. పిల్లలు ఎంత నేర్చుకున్నారని తెలుసుకోడానికి మూల్యాంకనం చేయడానికి బదులు పిల్లలు నేర్చుకోడానికి దోహదపడేలా మూల్యాంకన విధానాలను సంస్కరించడం (Assessment for Learning).
- పాఠ్యప్రణాళికలోని విభిన్న అంశాలను సమ్మిళితంచేస్తూ, అర్థవంతంగా నేర్చుకోడానికి వీలుగా సామాజిక నిర్మాణాత్మక (Social constructivism), విధానాలను తులనాత్మక / విమర్శనాత్మక (Critical pedagogy) బోధనా విధానాల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించడం.
- పిల్లల సంస్కృతి, అనుభవాలు, స్థానిక అంశాలకు తరగతి గదిలో ప్రాధాన్యత కల్పించడం.

రాష్ట్ర దృక్పథం మరియు కీలక సూత్రాల ఆధారంగా రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం 2011 ను రూపొందించారు. ఇది కింది అంశాలలో మార్పులను చేర్పులను ప్రతిపాదించింది.

**పాఠ్యపుస్తకాలు :**

ఇప్పటి వరకు రూపొందిన పాఠ్యపుస్తకాలు సుమారు 10 సంవత్సరాలకొకసారి మార్పులు చేర్పులకులోనైనవి. ఐతే మౌలికమైన మార్పులు నామమాత్రంగానే చోటుచేసుకున్నాయని చెప్పవచ్చు. అట్లే పాఠ్యపుస్తకాల రూపకల్పనకు ఆధారమైన విద్యాప్రణాళిక చట్రం లేదా సబ్జక్టుల వారీగా ఆధారపత్రాలుగానీ గతంలో రూపొందించలేదు. దీని వల్ల పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశాలు మారినవేగాని, విషయఅమరికలో, అభ్యాసాలలో వైవిధ్యత చోటుచేసుకోలేదు. అట్లే పాఠశాల విద్యకు చెందిన సబ్జక్టుల ద్వారా ఆశించే లక్ష్యాలు లేదా సబ్జక్టుల స్వభావం, పిల్లల స్వభావం వంటివి పాఠ్యపుస్తకాల రూపకల్పనలో పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదు. అట్లే పాఠ్యపుస్తకాలు ప్రమాణాల పేరుతో అధిక సమాచారంతో నిండి బరువెక్కాయి. గణితం, విజ్ఞానశాస్త్రం వంటి సబ్జక్టులలో పై తరగతులలోని అంశాలు కింది తరగతులలో చేరాయి. ఇది మానసికంగా కూడా పిల్లలకు భారమైంది. ఐతే రాష్ట్రంలో అమలుజరిగిన APPEP, DPEP వంటి కార్యక్రమాలవల్ల ప్రాథమిక తరగతుల పాఠ్యపుస్తకాలలో కొంతవరకు మార్పులు చోటుచేసుకున్నా, ఇది NCF-2005, RTE-2009, APSCF-2011 ప్రకారం మరింత సమగ్రంగా మారాల్సిన అవసరం ఉంది.

**రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం -2011 వీటిని అధిగమించి అర్థవంతమైన పాఠ్యపుస్తకాలను రూపొందించడానికి కింది ప్రతిపాదనలు చేసింది.**

- భాష, గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘికశాస్త్రం వంటి సబ్జక్టులలో పాఠ్యపుస్తకాలు రూపొందించడానికి సబ్జక్టువారీగా ఆధారపత్రాలు ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు పిల్లల్ని ఆలోచింపచేసేలా, పిల్లలు తమకున్న సహజమైన శక్తి సామర్థ్యాలు వినియోగించి నేర్చుకోడానికి దోహదపడాలి.
- పాఠ్యపుస్తకాలు సమాచారంతో బరువెక్కకుండా, పిల్లలే సమాచారాన్ని సేకరించేలా, ఆ సమాచారాన్ని విశ్లేషించేలా, నిర్ధారణలుచేసేలా అవకాశం ఉండాలి.
- పిల్లలు జ్ఞానాన్ని నిర్మించుకోడానికి పాఠ్యపుస్తకాలు తోడ్పడాలి. ఆ జ్ఞానాన్ని నిత్యజీవితంలో వినియోగించడానికి అవకాశం ఉండాలి.
- పిల్లలు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, అదనపు అభ్యసనం కోసం సంప్రదింపు గ్రంథాలు, మ్యాగజైన్లు, పత్రికలు, సామగ్రి, సమాజ సభ్యులతో పరస్పర ప్రతిచర్యలు జరిగేలా పాఠ్యపుస్తకాలు అవకాశం కల్పించాలి.
- పాఠ్యపుస్తకాలలోని భాష సరళంగా మారాలి. నేర్చుకోడానికి భాష ఒక అవరోధంగా ఉండరాదు. బహుభాషత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలి (Multilinguality).
- పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలు లింగ వివక్షకు తావివ్వరాదు. పిల్లల ఆత్మవిశ్వాసం పెంచేలా, ఆలోచింపజేసేలా, మానవ హక్కుల పట్ల స్పృహ పెంచేవిగా ఉండాలి. ఇందుకోసం ఆలోచనానైపుణ్యాలు అనగా ప్రతిస్పందించడం (Reflection), విమర్శనాత్మకంగా ఆలోచించడం (Critical thinking), బహుకోణాల్లో ఆలోచించడం (Dialectical thinking), సృజానాత్మకంగా ఆలోచించడం (Creative thinking), భావప్రసారనైపుణ్యాలు (Communication Skills) వంటివి పెంపొందించాలి.
- స్థానిక కళలు, సంస్కృతి, ఉత్పాదక కార్యకలాపాలు, స్థానిక అంశాలు మొదలగునవి పాఠ్యాంశాలుగా ఉండాలి.
- ఆయా సబ్జక్టులకు నిర్ధారించిన విద్యాప్రమాణాలు (Academic Standards), ఆశించిన అభ్యసన ఫలితాలు (Expected learning outcomes) సాధించడానికి వీలుగా అభ్యాసాలు ఉండాలి.

- కృత్యాలు, ప్రాజెక్టు పనులు, అన్వేషణలు, ప్రయోగాలు, బహువిధాలైన సమాధానాలు వచ్చే ప్రశ్నలు (Open ended questions), క్రీడలు, పజిల్స్ మొదలగు వాటి రూపంలో ఆలోచింపజేసే అభ్యాసాలు ఉండాలి.
- పిల్లలు వ్యక్తిగతంగా నేర్చుకునేలా, జట్టుపనుల్లో పాల్గొనేలా, పూర్తితరగతి ద్వారా నేర్చుకునేలా అభ్యాసాలు ఉండాలి (Individual, group, whole class activities).
- పిల్లలు సహపాఠ్యాంశాలైన మానవతావిలువలు, నైతికత, కళలు, ఆరోగ్యం, పని మొదలగు అంశాలను కూడా గ్రహించడానికి వీలుగా పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలు మరియు అభ్యాసాలు ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు కింది తరగతులకు చెందిన కనీస సామర్థ్యాల పునశ్చరణకు అవకాశం కల్పిస్తూనే, తరగతి సామర్థ్యాలు సాధించడానికి మరియు పై తరగతులకు చెందిన అంశాలకు అనుసంధానించేలా ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు ఆకర్షణీయంగా, అందంగా ఉండాలి. నాణ్యమైన పేపరు, ముద్రణ, చిత్రాలతో కూడి ఉండాలి.

**బోధనాభ్యసన ప్రక్రియలు (Teaching Learning Processes) :**

బట్టీపట్టడం, వల్లెవేయడం, పుస్తకాలలోని, గైడ్లు, ప్రశ్నల బ్యాంకులలోని అంశాలను ఎత్తిరాయడం, లేదా యాంత్రికంగా చదవడం వంటి యాంత్రికమైన విధానాలకు బదులు బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లలు అర్థవంతంగా నేర్చుకోడానికి దోహదపడాలి. ఇందుకోసం APSCF 2011 క్రింది ప్రతిపాదనలు చేసింది.

- పరస్పర ప్రతిచర్యలు (Interactions), స్వీయవ్యక్తీకరణ (Self Expression), ప్రశ్నించడం (Questioning) వంటివి బోధనాభ్యసన ప్రక్రియలలో కీలకం కావాలి.
- ప్రయోగాలు, అన్వేషణలు, కృత్యాలు, ప్రాజెక్టు పనులు, క్రీడలు మొదలగునవి బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగం కావాలి.
- బోధనాభ్యసన ప్రక్రియలంటే ఉపాధ్యాయులు వివరించడం లేదా చదివి విన్పించడం కాదు. ఉపాధ్యాయులు పిల్లలు నేర్చుకోడాన్ని ప్రేరేపించేలా, పాల్గొనేలా చేయాలి. అవసరమగు సామాగ్రిని ఉపయోగించాలి. అందుబాటులో ఉంచాలి. అభ్యసన వాతావరణాన్ని కల్పించాలి.
- పిల్లలు వ్యక్తిగతంగా, తోటివారితో, ఉపాధ్యాయుల ద్వారా, సామాగ్రి ద్వారా అభ్యసించేలా బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ ఉండాలి. పిల్లల అభ్యసన సమయం పూర్తిగా సద్వినియోగం కావాలి.
- పిల్లలందరు తమ ఇంటి భాషలో నేర్చుకోడానికి అనువైన ఏర్పాట్లు / వాతావరణం ఉండాలి. ఉపాధ్యాయులు పిల్లల భాషను వినియోగించాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ పిల్లల అనుభవాలు, పూర్వజ్ఞానం ఆధారంగా ప్రారంభంకావాలి.
- స్థానిక కళలు, ఉత్పాదక అంశాలు, శ్రమజీవుల అనుభవాలను బోధనాభ్యసన ప్రక్రియల్లో వనరులుగా ఉపయోగించాలి.

**మూల్యాంకనం - పరీక్షలు :**

పిల్లల్ని అంచనా వేయడానికి ఇప్పటి వరకు కేవలం పరీక్షల పైనే ఆధారపడుతున్నాం. పరీక్షలు కూడా పిల్లల్ని అంచనావేయడానికి బదులుగా పిల్లల్ని దోషులుగా చూపడానికి, న్యూనతకు గురయ్యేలా చేయడానికి, ఒత్తిడి, ఆందోళనను పెంచడానికి తోడ్పడుతున్నాయి. ఒకరకంగా పరీక్షలే విద్యా వ్యవస్థను శాసిస్తున్నాయని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం–2011 కింది ప్రతిపాదనలను చేసింది.

- మూల్యాంకనం మరియు పరీక్షలు పిల్లల్ని కేవలం అంచనావేయడానికి పరిమితం కాకుండా, పిల్లలు నేర్చుకోడానికి దోహదపడాలి. (Assessment for Learning)
- RTE–2009 సూచించిన విధంగా మూల్యాంకనాన్ని నిరంతరం సమగ్రంగా నిర్వహించడం. (Continuous and Comprehensive Evaluation - CCE)
- పిల్లలను అంచనావేయడానికి కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా ప్రాజెక్టు పనులు, అసైన్‌మెంట్లు, ఫోర్టుపోలియోలు, సెమినార్లు, ప్రదర్శనలు, అనెక్‌డొట్స్, పరిశీలనలు వంటివాటిని కూడా వినియోగించడం. ఈ అంశాలకు సంవత్సరాంత పరీక్షలలో తగు భారత్వాన్ని కేటాయించడం.
- ఇందుకోసం మూల్యాంకనాన్ని బోధనభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగం చేయడం.
- పరీక్షలలోని ప్రశ్నల స్వభావాన్ని మార్చడం. బట్టీని ప్రేరేపించే ప్రశ్నలు, పాఠ్యపుస్తక సమాచారానికే పరిమితమయ్యే ప్రశ్నల స్థానంలో పిల్లలు సొంతంగా ఆలోచించి రాయడానికి, తమ అనుభవాలను వ్యక్తపరచడానికి, బహు విధాలైన సమాధానాలు రావడానికి (Open Ended Questions), నిత్యజీవితంతో అన్వయించడానికి (Application Oriented) వీలుగా ఆలోచింపచేసే ప్రశ్నలు ఉండడం.
- పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని ఏమేరకు వినియోగించగలరో అంచనావేయడానికి మూల్యాంకనం తోడ్పడడం.
- పిల్లలు తమను తాము స్వీయ మూల్యాంకనం చేసుకోవడం, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రగతిని స్వయంగా పరీక్షించుకోడానికి వీలుగా పారదర్శక, బహిరంగ మూల్యాంకన విధానాలను అమలు పర్చడం.
- బోర్డు పరీక్షల్లో కూడా పాఠశాలలో నిర్వహించిన నిరంతర, సమగ్ర మూల్యాంకన అంశాలకు తగిన భారత్వాన్ని కేటాయించడం.
- బోర్డు పరీక్షల జవాబుపత్రాలను కోరినప్పుడు తల్లిదండ్రులకు అందచేయడం. పునర్ మూల్యాంకనం చేయడం.
- సహపాఠ్య అంశాలైన వైఖరులు, విలువలు, పని, ఆరోగ్యం, ఆటలు మొదలగువాటిని కూడా మూల్యాంకనం చేయడం.

**వ్యవస్థాపరమైన సంస్కరణలు (Systemic Reforms):**

రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం 2011 ను అమలుపరచడానికి పైన తెల్పిన అంశాలలోని మార్పు చేర్పులతోపాటు కింద తెల్పిన వ్యవస్థాపరమైన సంస్కరణలను కూడా ప్రతిపాదించింది.

- పరిపాలన మరియు పాఠశాల నిర్వహణలో వికేంద్రీకరణ కోసం పంచాయితీ రాజ్ సంస్థలను భాగస్వాములను చేయడం.

- పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడి అధీనంలో పనిచేసేలా ECE కేంద్రాలను ఏర్పాటుచేయడం. పిల్లల సంరక్షణ, ఆరోగ్య బాధ్యతలను ICDS శాఖ, విద్యాబాధ్యతలు విద్యాశాఖవారు స్వీకరించడం.
- RTE 2009 సూచించిన విధంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడం.
- అట్లే పిల్లల తల్లిదండ్రులతో పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పరచి, పాఠశాల నిర్వహణలో వారిని భాగస్వాములను చేయడం.
- ప్రణాళిక, నిర్వహణ, మానిటరింగ్, నిధుల వినియోగం మొదలగు అన్ని అంశాలలో వికేంద్రీకరణ విధానాలను అమలుపర్చడం.
- ఉపాధ్యాయ విద్యతోపాటు, ఉపాధ్యాయ సహాయ, సహకార వ్యవస్థలను బలోపేతం చేయడం.
- పాఠశాల విద్యకు చెందిన వివిధ సంస్థలు (School, School Complex, Mandal Resource Centre, DIET, SCERT) మరియు వ్యక్తులకు పనితీరు సూచికలు (Performance Indicators) రూపొందించి అమలుజరపడం ద్వారా జవాబుదారీతనం పెంచడం.
- ఉపాధ్యాయ విద్యా ప్రణాళికా చట్రాన్ని రూపొందించి అమలుపర్చడం, ఉపాధ్యాయ విద్యలో సంస్కరణలు చేపట్టడం.
- పిల్లల్లో మానవతా విలువలు, ఉన్నత వైఖరులను పెంపొందించడానికి తరగతివారీగా పిల్లలకోసం ప్రత్యేక వాచకాలను రూపొందించడం.
- పాఠశాలల్లో మౌలిక వసతులతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తేవడం.

సమాజం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే ఆ సమాజం విద్యారంగంలో సంపూర్ణ అభివృద్ధిని సాధించాలి. ఇందుకు పునాది పాఠశాలవిద్య. పాఠశాల విద్యను సంస్కరించి, పిల్లలను సమాజాభివృద్ధికి తోడ్పడే వ్యక్తులుగా, హేతుబద్ధమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అవసరమైన నైపుణ్యాలు, విలువలు, వైఖరులు పెంపొందించడానికి రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం 2011 దిశానిర్దేశం చేస్తుంది. ఇందుకోసం రూపొందించిన ఆధారపత్రాలద్వారా ఆయా సబ్జెక్టులు మరియు అంశాలలో ప్రతిపాదనలు చేశారు. వీటిని అమలుపరచడానికి వ్యవస్థాపర సంస్కరణలను చేపడతారు. ఇందుకోసం అన్నివర్గాల ప్రజలు, విద్యావేత్తలు, ఉపాధ్యాయసంఘాలు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాలు మొదలగు వారి నుండి సలహాలు సూచనలు స్వీకరించి అవసరమైన మార్పులు చేర్పులు చేపడతారు. తద్వారా రాష్ట్రం విద్యారంగంలో అభివృద్ధిని సాధించి, అగ్రగామిగా నిలవడానికి ప్రయత్నం చేద్దాం.

# 3. సాంఘిక శాస్త్రం - విద్యాప్రణాళిక

**సాంఘికశాస్త్రం :**

వేగంగా మారుతున్న సామాజిక వాతావరణం, ప్రపంచీకరణ, మార్కెట్ విధానాలు జన జీవనంలో మార్పులకు కారణమవుతూ ఎదిగే పిల్లల జీవితాలపై ప్రభావం చూపుతున్నాయి. అదే సమయంలో ఈ మార్పులు వ్యక్తిగత అభివృద్ధికి, సమాజ కేంద్రీకరణకు అవకాశాలను కల్పిస్తూ ప్రజా జీవితాలకు కొన్ని సవాళ్ళను కూడా విసురుతున్నాయి.

సాంఘికశాస్త్ర బోధనా పద్ధతులు పెను మార్పులకు గురవుతూ, బహుళ ఆలోచనా విధానాలకు దారి తీస్తున్నాయి. సాంఘికశాస్త్రం ప్రస్తుతం సానుకూల ఏక దృక్పథమనే కోణం నుండి బహుళ దృక్పథాలను విమర్శనాత్మకంగా అధ్యయనం చేసే పద్ధతుల వైపుకు సైద్ధాంతికంగా మార్పు చెందుతోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అనేక విద్యా సంస్థలు, మేధావులు సాంఘిక శాస్త్రాలలో సైద్ధాంతిక మార్పుకోసం విశేషంగా కృషి చేస్తూండడం ముదావహం. పాఠశాల విద్యలో సామాజిక వికాసానికి తోడ్పడే ఆధునిక మార్పులు తీసుకురావడానికి ఇదే సరైన సమయం. ఈ విధమైన బోధనాశాస్త్రం అమలుకావాలంటే పిల్లల జీవిత అనుభవాలను ప్రతిబింబించే, దాని ఆధారంగా రూపొందించిన విద్యా ప్రణాళిక అవసరం. సాంస్కృతిక, భౌగోళిక వైవిధ్యాలకు ప్రాధాన్యత–రూపకర్తలు ప్రాంతీయ, భౌగోళిక, సాంస్కృతిక వైవిధ్యతలను దృష్టిలో ఉంచుకొని విద్యాప్రణాళికను రూపొందించాల్సి ఉంటుంది. పిల్లలకు సాంఘికశాస్త్ర విద్యాప్రణాళిక స్థానిక మరియు బాహ్య ప్రపంచ స్వరూపస్వభావాలను అర్థం చేసుకోడానికి రెండింటి మధ్యగల సారూప్యాలను, వైరుధ్యాలను గుర్తించడానికి అవకాశం కల్పించేదిగా ఉండాలి. కాబట్టి పాఠ్యపుస్తకాలలో స్థానిక సామాజిక అంశాల గురించి చర్చించడానికి, వాటిపట్ల సానుకూలంగా స్పందించడానికి అభ్యసనాంశాలుండాలి. సాంఘికశాస్త్ర బోధనలో భాగంగా వివిధ ప్రసార మాధ్యమాలలోని దృక్పథాలను, సమాచారాన్ని విశ్లేషించే నైపుణ్యాలను పెంపొందించడం అవసరం. అంటే వివిధ రకాల చిత్రాలు, పట్టికలు, పటాలు, కథనాలు, గ్రాఫ్‌లు, పై చిత్రాలు మొదలైన వాటిని అర్థం చేసుకోవడం, వాటిలోని సమాచారాన్ని విశ్లేషణ చేయడం అవసరం. పాఠ్యపుస్తకాలలో ఇచ్చిన సమాచారాన్ని అర్థం చేసుకునే క్రమంలో పిల్లలు దాని విలువను, ప్రాధాన్యతను గుర్తించడంతోపాటు దానిలోని లోపాలను నిశితంగా పరిశీలించడం, ప్రశ్నించడానికి విద్యాప్రణాళిక అవకాశం కల్పించాలి.

**a) మారుతున్న సమాజం – సాంఘికశాస్త్రాల అధ్యయనం :**

శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న అనూహ్యమైన మార్పులు, అవి అందజేస్తున్న పరిశోధనల ఫలితాలు ప్రపంచీకరణకు దోహదం చేస్తున్నాయి. ప్రపంచం కుగ్రామంగా మారుతున్న నేపథ్యంలో మార్కెట్ శక్తులు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇలాంటి సామాజిక సందర్భంలో ఎదుగుతున్న పిల్లలకు వ్యక్తిగతంగా, సామాజికంగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. దీనితోబాటు మరెన్నో సవాళ్ళు కూడా ఎదురవుతున్నాయి.

ఈ మధ్య కాలంలోని ప్రపంచీకరణ, మార్కెటీకరణ, సాంకేతీకరణల ప్రభావం మన రాష్ట్రం మీద ఎక్కువగా ఉంది. విపరీతంగా విస్తరిస్తున్న పారిశ్రామిక, సామాజిక, సాంకేతిక సేవా రంగాలు పట్టణీకరణను ప్రోత్సహిస్తున్నాయి. నూతన పట్టణాలు రూపుదిద్దుకుంటున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న పెట్టుబడులతో విస్తరిస్తున్న నగరాలు వలసలకు కేంద్రబిందువులవుతున్నాయి.

ఈ అభివృద్ధి వేగానికి మరో పార్శ్వంలో క్షీణించిపోతున్న వ్యవసాయరంగం, రైతుల ఆత్మహత్యలు విచక్షణారహితంగా కొల్లగొట్టబడుతున్న సహజవనరులు కల్పిస్తాయి. ఇవి క్రమక్రమంగా మన సంస్కృతి, సాంప్రదాయాలు, జీవనవిధానంమీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి.

ఈ సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొని శక్తివంతమైన సమాజ నిర్మాణం జరగాలంటే **'విద్య' కీలకమైన సాధనంగా** ఉపకరిస్తుందని **'అమర్త్యసేన్' వంటి మేధావులు** పేర్కొంటున్నారు. ప్రపంచీకరణకు అనుకూలంగా మన సాంప్రదాయ జీవన విధానాలను మెరుగుపరుచుకోవాలంటే నైపుణ్యంగల వ్యక్తులుగా మారడం అవసరం. ఇందుకోసం పెద్ద ఎత్తున విద్యావకాశాలు అందుబాటులోకి రావాలి. అదేసమయంలో అందరూ ఈ వనరులను న్యాయబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించుకోగలిగే అవకాశం ఉండాలి.

స్వాతంత్ర్యానంతర కాలంలో మన విధాన నిర్ణేతలు భారతరాజ్యాంగంలో పేర్కొన్నవిధంగా సమానత్వం, న్యాయం, సుస్థిర ప్రగతి సాధించడం ద్వారా జాతి నిర్మాణం జరగడానికి పాఠశాల విద్యపై దృష్టి సారించడం అవసరమని గుర్తించారు. అయితే ప్రస్తుత పరిస్థితులలో ఇది కొత్త అర్థాన్ని అవసరాన్ని సృష్టించుకొని సమానత్వం, సామాజిక న్యాయమనే లక్ష్యాల సాధనలో కొంత వెనుకడుగుపడింది. మన తక్షణ కర్తవ్యమైన జాతి, మత, కుల, లింగ వివక్షతలు వంటి సామాజిక అసమానతలు తొలగించకుండా మనం అభివృద్ధిని పూర్తిగా సాధించలేము. రాజ్యాంగబద్ధంగా దేశ పౌరులందరికీ అందవలసిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించడం విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని కొఠారి కమీషన్ నివేదికలో పేర్కొన్నారు.

సాంఘికశాస్త్ర విద్యా బోధన ద్వారా భావి భారత పౌరులు ఈ సమస్యలను అర్థం చేసుకొని సవాళ్ళను ఎదుర్కొనగలుగుతారు. ప్రపంచీకరణ నేపథ్యంలోని అభివృద్ధిని పిల్లలు తమ జీవితానుభవాల ద్వారా అర్థం చేసుకోవడానికి, బహుళ జాతీయ పౌరులుగా గుర్తింపులు పొందడాన్ని అర్థంచేసుకోడానికి సాంఘికశాస్త్రం ముఖ్యంగా దోహదపడాలి. ఇందుకోసం సాంఘికశాస్త్రం, సామాజిక విశ్లేషణా నైపుణ్యాలను పిల్లల్లో పెంపొందించడం ద్వారా సమాజంలోని అసమానతలను వైరుధ్యాన్ని అర్థం చేసుకొని ఎదుర్కొనేలా చేయగలగాలి. ఈ విధమైన శిక్షణ వల్ల పిల్లలను సమాజంలో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొనే సమస్యలపట్ల సహానుభూతితో స్పందించడం, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు కనుగొనే దిశలో సంసిద్ధపరచడం చేయగలుగుతాం.

సాంఘికశాస్త్రం ప్రస్తుతం సానుకూల ఏక దృక్పథమనే (Positivist moorings) కోణం నుండి బహుళ దృక్పధాలను విమర్శనాత్మకంగా అధ్యయనం (Critical methods) చేసే పద్ధతుల వైపుకు సైద్ధాంతికంగా మార్పుచెందుతుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అనేక విద్యా సంస్థలు, మేధావులు సాంఘిక శాస్త్రాలలో సైద్ధాంతిక మార్పుకోసం విశేషంగా కృషిచేస్తుండడం ముదావహం. పాఠశాల విద్యలో సామాజిక వికాసానికి తోడ్పడే ఆధునిక మార్పులు తీసుకురావటానికి ఇదే సరైన సమయం.

విద్యారంగంలో ముఖ్యంగా సాంఘిక శాస్త్రాల బోధనా విధానాలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పాఠ్యపుస్తకాలలో నిర్ధారించిన సమాచారాన్ని  తరగతిగదులలో పిల్లలకు అందించిచడానికి బదులుగా సమాచారాన్ని అర్థంచేసుకోడానికి విశ్లేషించడానికి విభిన్న అవకాశాలు, అనుభవాలు కల్పించడం ద్వారా పిల్లలు తమ సొంత భావనలను పెంపొందించుకోవడమనే కోణంలో మార్పులు చోటుచేసుకోవాలి. తరగతిగదిలో ఎంత ఎక్కువ వైవిధ్యాలు, సామాజిక నేపథ్యాలు ఉంటాయో పిల్లలు అంత ఎక్కువగా అనుభవాలు పొందగలుగుతారు. ఈ విధమైన విభిన్న సామాజిక సత్యాలను దృక్పధాలను చూడడం ద్వారా పిల్లలు అత్యంత విలువైన సామాజిక నేపథ్యాలను అర్థం చేసుకోగలుగుతారు. పిల్లలకు సవాళ్ళతోకూడిన అభ్యసన సన్నివేశాలు కల్పించడం ద్వారా మరియు ఇతర అనుభవాలు కల్పించడంద్వారా వాటిని నిశితంగా పరిశీలింపజేయడం ద్వారా వివిధ సామాజిక నేపథ్యంగల పిల్లలు అవసరాలను అర్థంచేసుకొనే వీలుకలుగుతుంది. పిల్లలకు విస్తృత స్థాయిలో అనుభవాలు కల్పించడం, దానిని అర్థం చేసుకొనేలా చేయడం, వీని గురించి ప్రశ్నింపజేయడం ద్వారా వారిలో సామాజిక పరిస్థితుల పట్ల అవగాహన పెంపొందించడానికి వీలుకలుగుతుంది.

ఈ విధమైన బోధనా శాస్త్రం అమలుకావాలంటే పిల్లల జీవిత అనుభవాలను ప్రతిబింబిచే, దాని ఆధారంగా రూపొందించిన విద్యాప్రణాళిక అవసరం. సాంస్కృతికంగా, భౌగోళికంగా ఉన్న వైవిధ్యాన్ని కల్గి ఉన్న రాష్ట్రంలోని తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రప్రాంతాలు మరియు తూర్పుకనుమల ప్రాంతంలోని వ్యత్యాసాలు ప్రాధాన్యత నివ్వాలి. ఒక ప్రాంతంలో కూడా వేరు వేరు ప్రదేశాలలో ఉండే వ్యత్యాసాలు ప్రతిబింబించాలి. ఇది సవాలుతో కూడినదైనప్పటికీ విద్యాప్రణాళిక రూపకర్తలు ప్రాంతీయ, భౌగోళిక, సాంస్కృతిక వైవిధ్యతలను దృష్టిలో ఉంచుకొని విద్యాప్రణాళికలను రూపొందించాల్సి ఉంటుంది. సాంఘికశాస్త్రాల విద్యాప్రణాళిక రూపకల్పనలో ప్రాంతీయ వైవిధ్యాలతోపాటు విస్తృతమైన జాతీయ విద్యా ప్రణాళికా లక్ష్యాలకు కూడా చోటుకల్పించాలి. సాంఘికశాస్త్రాధ్యయనంలో పిల్లలు స్థానిక ప్రపంచాన్ని అర్థంచేసుకోవడాన్నే స్థానికీకరణగా (contextualization) అర్థం చేసుకోరాదు. పిల్లలు తమ స్వీయ ప్రపంచంతోపాటు విస్తృతమైన ప్రపంచాన్ని అర్థంచేసుకోవాలి. సాంఘికశాస్త్ర విద్యా ప్రణాళిక స్థానిక మరియు బాహ్యప్రపంచ స్వరూప స్వభావాలను అర్థంచేసుకోడానికి రెండింటి మధ్యగల సారూప్యాలను, వైరుధ్యాలను గుర్తించడానికి అవకాశం కల్పించేదిగా ఉండాలి. ఇదేసమయంలో పిల్లల పరిచిత ప్రపంచంలో ఎదురవుతున్న సంఘటనలు, సవాళ్ళను గురించి కూడా విద్యాప్రణాళిక చర్చించాలి. కాబట్టి పాఠ్యపుస్తకాలలో స్థానిక సామాజిక అంశాలు గురించి చర్చించడానికి, వాటిపట్ల సానుకూలంగా స్పందించడానికి అభ్యసనాంశాలుండాలి. సాంఘిక శాస్త్రాన్ని బోధిస్తున్న సందర్భంలో ఉపాధ్యాయుడు పాఠ్యాంశ సందర్భాలను స్థానిక సందర్భాలతో అన్వయించి చర్చించడానికి, స్థానిక సమస్యల పరిష్కారానికై ఆలోచించడానికి, పిల్లల్ని ప్రోత్సహించే దిశలో ఉపాధ్యాయునికి సహకరించేదిగా సాంఘికశాస్త్రం ఉండాలి.

సాంఘికశాస్త్ర బోధనలో భాగంగా వివిధ ప్రసార మాధ్యమాలలోని దృక్పథాలను, సమాచారాన్ని విశ్లేషించే నైపుణ్యాలను పెంపొందించడం అవసరం. అంటే వివిధ రకాల చిత్రాలు, పట్టికలు, పటాలు, కథనాలు, గ్రాఫ్‌లు, పై చిత్రాలు మొదలైన వాటిని అర్థంచేసుకోవడం, వాటిలోని సమాచారాన్ని విశ్లేషణ చేయడం అవసరం. పాఠ్యపుస్తకాలలో ఇచ్చిన సమాచారాన్ని అర్థంచేసుకొనే క్రమంలో పిల్లలు దాని విలువను, ప్రాధాన్యతను గుర్తించడంతోపాటు దానిలోని లోపాలను నిశితంగా పరిశీలించడం, ప్రశ్నించడానికి విద్యాప్రణాళిక అవకాశం కల్పించాలి. ఇలా ప్రశ్నించడం ద్వారా పిల్లలు తమచుట్టూ ఉండే పరిసరాలలో జరిగే న్యాయాన్యాయాలపట్ల, అసమానతలపట్ల జాగరూకతతో వ్యవహరించగలుగుతారు మరియు నిలదీయగలుగుతారు.

సాంఘికశాస్త్ర బోధన కేవలం పాఠ్యపుస్తకానికే పరిమితమైన అభ్యసన విధానాల నుండి బయటపడి విస్తృతమైన, విభిన్న అనుభవాలు కల్పించగలగాలి. ఇందుకోసం విభిన్న నేపథ్యాలుగల ప్రజలతో చర్చించడం, సమిష్టి చర్యలద్వారా అనుభవాలు పొందాలి. అట్లే సర్వేలుచేయడం, సమాచారాన్ని సేకరించడం, పరిశీలించడం, విశ్లేషించడం వంటివి సాంఘికశాస్త్ర బోధనలో కీలకంకావాలి.

### b) సాంఘికశాస్త్ర ప్రస్తుత విద్యా ప్రణాళిక, పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాల విశ్లేషణ :

ప్రస్తుతం సాంఘికశాస్త్రాలను ప్రాథమిక స్థాయిలో ఐదవ తరగతి వరకు పరిసరాల అధ్యయనంగానూ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల స్థాయిలో ప్రత్యేక పాఠ్య విషయంగానూ బోధిస్తున్నారు. ఇది ఒక పాఠ్యవిషయంగా బోధిస్తున్నప్పటికీ దీనిని భూగోళం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రం అనే నాలుగు ఉప విభాగాలుగా బోధిస్తున్నారు. సెకండరీస్థాయిలో సామాజికశాస్త్రాన్ని ప్రత్యేక విషయంగా బోధించడం జరుగుతున్నది.

చాలా కాలంగా సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాలను రూపొందించడంలో విశేషంగా కృషి జరుగుతున్నది. పాఠ్యవిషయాలను ఉపాధ్యాయులు తరగతి గదులలో సమర్థవంతంగా బోధిస్తున్నారు. అయితే ఈ పాఠ్యపుస్తకాల ద్వారా సనాతన ఆలోచనలు, సామాజిక అంతరాలు తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఆ ప్రయత్నాలు నెరవేరడం లేదు. ఇంకా సమాజంలో కుల, మత, లింగ వివక్షతలు కొనసాగుతూనే ఉండడాన్ని గమనించవచ్చు.

1993లో వచ్చిన యశ్‌పాల్ కమిటీ పాఠ్యపుస్తకాలను వివరణాత్మక సమాచారంతో నింపడానికి బదులుగా సామాజిక – రాజకీయ సత్యాలను విశ్లేషించడంలో పిల్లల సామర్థ్యాలను పెంపొందించడానికి కృషిచేయాలని పేర్కొన్నది. ఈ కమిటీ పౌరశాస్త్ర బోధనలో విప్లవాత్మక మార్పులు రావాలని సూచించింది. సాంప్రదాయకంగా వస్తున్న క్లిష్టమైన పాఠ్యాంశాల స్థానంలో సరళంగా, సులభంగా అర్థమయ్యే రీతిలో ఉండే విషయాలు ఉండడం అవసరమని పేర్కొన్నది. జాతీయ విద్యాప్రణాళిక చట్రం 2005 సాంఘికశాస్త్ర విద్యా ప్రణాళికలో తీసుకురావలసిన కీలక మార్పుల గురించి చర్చించింది. సమానత్వం, సామాజిక న్యాయం, వ్యక్తిగౌరవం మొదలైన అంశాలను లింగ వివక్షత లేకుండా పాఠ్యప్రణాళికలో పొందుపరచాలని సూచించింది. ప్రస్తుత పాఠ్యాంశాలలో పై విషయాలపట్ల ప్రదర్శిస్తున్న ఉదాసీనతను తీవ్రంగా విమర్శించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ కూడా ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సాంఘికశాస్త్రాల బోధన, ప్రణాళికలో విప్లవాత్మక మార్పులు అవసరమని పేర్కొంది. సాంఘికశాస్త్రం అనగానే అది అంత ప్రాధాన్యతలేని పాఠ్యవిషయమని, అనాసక్తికరంగా ఉంటుందని, ఉపాధి అవకాశాలు లేవనే అభిప్రాయం సమాజంలో బలంగా నాటుకుని ఉంది. పిల్లల అవసరాలు, ఆసక్తులు, సామర్థ్యాలను సాంఘికశాస్త్రాల విద్యాప్రణాళిక ఏమాత్రం ప్రతిబింబించడంలేదు. దీనిలో వివరించే విషయాంశాలు ఏవీ పిల్లల స్థానిక అంశాలకు సంబంధించినవి కానీ, వారి వారి సామాజిక అనుభవాలను, అవసరాలను ప్రతిబింబించేవిగా గానీ లేకపోవడం వల్ల పిల్లలకు అనాసక్తిని కల్గిస్తున్నాయి. ఇవి నిరాసక్తతతోపాటు స్తబ్దతకు దారితీస్తున్నది.

పాఠశాల ఉపాధ్యాయులు సాంఘికశాస్త్రానికి కేటాయించిన పీరియడ్లు, మార్కుల దృష్ట్యా సాధారణంగా ఒకే సబ్జక్టుగా పరిగణిస్తున్నారు. వారు దీనిని ఎన్నోమార్లు మళ్ళీమళ్ళీ ప్రస్తావించారు. ఐతే సిలబస్ రూపకర్తలు వివిధ సబ్జక్టులయొక్క డిమాండు, అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాంఘికశాస్త్రాన్ని మూడు లేదా నాలుగు సబ్జక్టులుగా చూస్తున్నారు. ఇది పాఠ్యపుస్తక రచయితలపై తీవ్రమైన ఒత్తిడిని చూపుతున్నది. దీనివల్ల పాఠ్యపుస్తక రచయితలు పాఠాలలో సంక్షిప్త లేదా ముఖ్యమైన సమాచారాన్ని నింపుతున్నారు. దీనివల్ల విషయావగాహన జరగడానికి, భావనలు రూపుదిద్దుకోవడానికి, విశ్లేషణాత్మకంగా ఆలోచించడానికి అవకాశం లేకుండా పోయింది. ఇది పిల్లల్లో సందిగ్ధతకు కారణమవుతున్నది. దీనివల్ల పిల్లలు సబ్జక్టు నుండి దూరమౌతున్నారు. విద్యా ప్రణాళికలో విపరీతంగా విషయాన్ని చొప్పించడం ద్వారా పిల్లలపై కలుగుతున్న ఒత్తిడిని తగ్గించడం అవసరం. సాంఘికశాస్త్రాలలోని నాలుగు విభాగాలను సమన్వయపరచి ఒక ఉమ్మడి ప్రణాళికను రూపొందించడం అవసరం.

బోధనాంశాలకోసం పాఠ్యపుస్తకాన్నే ఏకైక వనరుగా భావిస్తున్నారు. ఈ పాఠ్యపుస్తకాల్లో కూడా సమకాలీన అంశాలు, వివిధ సబ్జక్టులలో చోటుచేసుకొన్న అభివృద్ధిని పొందుపర్చడంలేదు. సాధారణంగా తరగతి గదులలో పాఠ్యపుస్తకాలలో ఉన్న సమాచారాన్ని యథాతథంగా అందజేయడమే తప్ప పిల్లల అనుభవాలకు, సమాజంలోని పెద్దలకు దీనిలో ఏమాత్రం భాగస్వామ్యం ఉండడంలేదు. స్థానిక అనుభవాలు పరిగణనలోకి తీసుకోకపోవడంవల్ల సాంఘికశాస్త్రం క్లిష్టమైన విషయంగా మారిపోయింది. ఇంతే గాకుండా పాఠ్యపుస్తకాలలో సైతం విషయాన్ని సంక్షిప్తంగా, వివరించడం సమకాలీనంగా వివిధ రంగాలలో వస్తున్న మార్పులను ప్రగతిని పరిగణలోకి తీసుకోకపోవడం వల్ల కూడా సాంఘికశాస్త్రం నిరాసక్తికరంగా మారింది.

పాఠ్యపుస్తకం ద్వారా అందించే అన్నిరకాల జ్ఞానాన్ని వివరించడానికి **"పదాలను"** మాత్రమే వినియోగిస్తున్నారు. ఇతర ముఖ్యమైన చార్టులు, చిత్రాలు, ప్రత్యక్ష అనుభవాలకు అవకాశం లేదు. కృత్యాలకు చోటు లేదు. ఇది పిల్లలకు ఆకర్షణీయంగా ఉండదు. ఈ పాఠ్యపుస్తకాలు పెద్దవిగా, అనాసక్తికరంగా తయారయినవి. వీటితోపాటు నాసిరకమైన కాగితం, ముద్రణతో కూడినవిగా ఉండడం వల్ల పిల్లలను సంతృప్తి పరచలేకపోతున్నాయి.

విద్యాప్రణాళికను అమలుచేయడంలో విద్యార్థులు చురుకుగా పాల్గొనడమనేది చాలా తక్కువగా లేదా అసలు లేకుండా ఉంటున్నది. వారు కేవలం సమాచార గ్రహీతలుగా మిగులుతున్నారు. వ్యక్తీకరించడానికి సిద్ధపడరు. అయితే ఏమి నేర్చుకుంటున్నారనేది మాత్రం తెలిసి ఉంటున్నది. పాఠ్యపుస్తకంలో కృత్యాధారంగా నేర్చుకోడానికి అవకాశం తక్కువగా ఉంటున్నది. సొంతంగా నేర్చుకోవడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనానికి ఈ పాఠ్యపుస్తకాలలో అవకాశం తక్కువగా ఉంటున్నది.

ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో పిల్లల సామర్థ్యాలు, సబ్జక్టు స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని బోధనాకృత్యాలను తయారుచేయడంలో ఉపాధ్యాయులపాత్ర సంక్లిష్టంగా మారింది. ఉపాధ్యాయుల తరగతిలో పాత్రకు, సన్నద్ధతల మధ్య సమన్వయం ఉండడంలేదు. ఎక్కువ మంది ఉపాధ్యాయులకు చరిత్ర, భౌగోళికశాస్త్రం, అర్థశాస్త్రం, రాజనీతిశాస్త్రం మొదలైన సాంఘికశాస్త్ర విభాగాలలో నిపుణత ఉండదు. ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశాలు కల్పించే సెమినార్లు, గోష్టులు, సదస్సులు, వర్కుషాపులు అందుబాటులో లేకపోవడంవల్ల సబ్జక్టు స్వభావాన్ని బోధనాశాస్త్రంతో సమన్వయపరచడంలో ఇబ్బంది పడుతున్నారు.

ఉపాధ్యాయుల తయారీ (Teacher Preparation) అతి బలహీనంగా మారినందువల్ల తరగతిగదిలో బోధనాభ్యసన ప్రక్రియలు అత్యంత స్తబ్ధంగా మారాయి. ఇవి ఉపాధ్యాయ కేంద్రంగానో లేక పాఠ్యపుస్తక కేంద్రంగానో మారి పరీక్షలకు శిక్షణనివ్వడానికి పరిమితమైతున్నాయి. నిర్మాణాత్మకవాదానికి చెందిన తాత్వికతను అనుసరించకపోవడంవల్ల పిల్లల యొక్క సామర్థ్యాలు, నైపుణ్యాల అభివృద్ధికి తక్కువ అవకాశం లభిస్తున్నది. పిల్లలకు అర్థవంతమైన అభ్యసనా కృత్యాలను రూపొందించే ప్రయత్నం, స్థానిక, సామాజిక వనరుల వినియోగం కూడా అత్యల్పంగా మారింది.

**పాఠశాలల్లో ఉన్న వనరులు :**

పాఠశాలల్లో వివిధ రకాల మ్యాపులు, గ్లోబులు ఉన్నాయి. మన రాష్ట్రంలో సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పాఠశాలలకు బోధనాభ్యసన సామాగ్రి సరఫరా చేశారు. ప్రతీ ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలను సరఫరా చేశారు. దీనిని మరింత బలోపేతం చేయడం అవసరం. దాదాపు 40 శాతం పాఠశాలలకు సి.డి.లు సినిమాలు, విజ్ఞాన సర్వస్వాలు వంటివి అందచేసి కంప్యూటర్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలి.

**మూల్యాంకనం :**

ప్రస్తుతం పాఠశాలలో బట్టీపట్టడాన్ని, గుర్తుంచుకుని పరీక్షలలో గుప్పించడానికి ప్రాధాన్యతనిచ్చేదిగా మూల్యాంకనం ఉంటున్నది. పాఠశాలలో నిర్వహించే యూనిట్ పరీక్షలు మొదలు వార్షిక పరీక్షలు / బోర్డు పరీక్షలు సైతం ఇదే విధంగా జరుగుతున్నాయి. కాబట్టి మూల్యాంకనం నిరంతర సమగ్ర మూల్యాంకనంగా మార్పు చెందాలి. మూల్యాంకనం సాంఘికశాస్త్ర బోధనా లక్ష్యాలు సాధించేదిగా ఉండాలి.

## c) సాంఘికశాస్త్ర స్వభావం :

వివిధ రకాలైన సబ్జెక్టులు అనగా చరిత్ర, భూగోళం, రాజనీతిశాస్త్రం, ఆర్థికశాస్త్రం మొదలగు వాటితో సాంఘికశాస్త్రం ఏర్పాటైంది. ఐతే వీటిలో ప్రతి సబ్జెక్టుకూడా దానికి చెందిన ప్రత్యేకమైన పద్ధతులను, దృక్పథాలను కలిగిఉన్నది. ఆయా సబ్జెక్టులకున్న ప్రత్యేకతలను గౌరవిస్తూనే, వివిధ సబ్జెక్టుల మధ్య అంతర్గత సంబంధం ఉండే విధానాలను అభివృద్ధిపరచడం అవసరం. ఇది వివిధ సామాజిక అంశాలను సమగ్రంగా అర్థంచేసుకోడానికి దారితీయాలి. ఈ కారణాల దృష్ట్యా ప్రతీ ఫోకస్ గ్రూపు వివిధ సబ్జెక్టుల మధ్య అంతర్గతసంబంధం ఉండే విధాన వినియోగాన్ని ప్రోత్సహిస్తూ వివిధ అంశాలను జోడిస్తూ రూపొందించాలని ప్రతిపాదనచేసింది.

సాంఘిక శాస్త్రంలోని విభిన్న విభాగాల మధ్య సంబంధం ఏర్పడడానికి ముందుగా ఆయా విషయాలను మొత్తంగా అర్థం చేసుకోవడం అవసరం. సాంఘిక శాస్త్రం మానవ జీవితంలో జరిగే వివిధ సామాజిక దృగ్విషయాలను వివిధ కోణాలలో అర్థం చేసుకోడానికి ఉపకరిస్తుంది. అంతే కాకుండా సామాజిక ధర్మాలను మరియు విధానాలను అర్థం చేసుకోడానికి కూడా ఉపకరిస్తుంది.

అందువల్ల సాంఘిక శాస్త్రం అధ్యయనం ద్వారా ఏమి పెంపొందించాలనుకుంటామో, వాటి నుండి దూరం కాకుండా ఉండడానికి వీలుకలుగుతుంది. ఇదే సందర్భంలో సామాజిక విషయాలను అర్థం చేసుకోవడంతోపాటు ప్రపంచాన్ని విస్తృత దృష్టితో చూడడాన్ని నేర్పుతుంది. అందువల్ల సున్నితంగా ఆలోచించడం, సహానుభూతి కలిగి ఉండడాన్ని పెంపొందిస్తుంది.

సాంఘికశాస్త్రం సమాజాన్ని ఖచ్చితమైన పద్ధతులద్వారా అధ్యయనం చేస్తుంది. ఇది పరిమాణాత్మకంగా, గుణాత్మకంగా ఉంటుంది. పరిమాణాత్మక విధానంలో వివిధ అంశాలను అధ్యయనం చేసిన తర్వాత సాంఖ్యకశాస్త్ర పద్ధతులను ఉపయోగించి నిర్దిష్టమైన, విశ్వసనీయమైన ఫలితాలను, సాధారణీకరణాలను సృష్టించడం ద్వారా పరిణామాత్మకమైన ఆధారాలతో సామాజిక దృగ్విషయాలను అధ్యయనం చేస్తారు. గుణాత్మక విధానంలో సామాజిక దృగ్విషయాలను ప్రత్యక్ష పరిశీలనలద్వారా, వ్యక్తి తన ప్రత్యక్ష, పరోక్ష ప్రతిచర్యలద్వారా, నివేదికలను ముద్రిత సామగ్రిని విశ్లేషించడం ద్వారా అధ్యయనం చేస్తారు.

సాంఘికశాస్త్ర విషయాలను అధ్యయనం చేయడానికి ఉపయోగించే పద్ధతులలో సర్వేలు, విభిన్న వర్గాలకు చెందిన పరస్పర విశ్లేషణలు, అధ్యయనాలు పెద్ద మొత్తంలో నమూనాలు సేకరించి, ప్రతి విభాగాన్ని లోతుగా నిశితంగా విశ్లేషించడం, కాలానుగుణంగా వస్తున్న మార్పులను పోల్చుకోవడం, సమకాలీన అంశాలను మానిటరింగ్ చేయడం, చారిత్రక డాక్యుమెంట్ల ద్వారా వాస్తవాలను రాబట్టడం ముఖ్యమైనవి. ఈ విధమైన పద్ధతులన్నీ సాంఘికశాస్త్ర విద్యాప్రణాళికలో చోటుచేసుకొన్నాయి.

సాంఘికశాస్త్రాలు కోరిన విధంగానే ఉండేలా చేయడాన్ని (Determinism), మూసతత్వాన్ని ఒకేరకంగా ఉండడాన్ని (Typification) తరతరాలుగా ప్రోత్సహించింది. భౌగోళికంగా ఒకే రకంగా ఉండడం (Geographic determinism) లేక ఆర్థికంగా ఒకేవిధంగా ఉండడం (Economic determinism) సమాజాలను మరియు దేశాలను మూసపోసిన విధంగా తయారుచేయడం సాంఘికశాస్త్ర బోధనలో ప్రత్యేకమైన / అధికారకమైన ముద్రగా (Hallmark) ఉంటున్నది. దీనిని తొలగించాల్సిన అవసరం ఉంది. దీనిస్థానంలో విశాలదృక్పథాన్ని, బహుళ సకారణాత్మక వివరణలు అనుమతించాలి. ఉదాహరణకు 'అడవులు' అనే అంశం భూగోళ శాస్త్రంలో విషయంగానే చర్చించబడుతుంది తప్ప దానిని చారిత్రక, పౌరసంబంధ, ఆర్థిక అంశాల దృష్టిలో చూడడం కానీ విశ్లేషించడం గానీ జరగడం లేదు అందువల్ల విస్తృతంగా ఆలోచించడానికి వీలుగా సాంఘిక శాస్త్ర విభాగాల మధ్య ఉన్న అడ్డుగోడలు ఛేదించాలి. సమన్వయ పరిచే చర్యలకు శ్రీకారం చుట్టాలి.

సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన మరొక కీలకమైన విషయమేమిటంటే సామాజికంగా జరిగే మానవ ప్రతిచర్యలను బహుళ దృష్టి కోణాలలో చూడాలి తప్ప ఏదో ఒక కోణంలో మాత్రమే చూడడానికి, అర్థం చేసుకోవడానికి వీలుకాలేదు. ఇది ప్రజాస్వామ్య నియమాలకు లోబడి జరగాలి. బహుళ దృక్పథ విధానాలు సమగ్రంగా, అర్థవంతంగా ఉంటాయి. ఇవి వివిధ వనరులను గుర్తించడానికి, వినియోగించడానికి తోడ్పడుతుంది. విశ్లేషణాత్మకంగా, విమర్శనాత్మక ఆలోచనలను వృద్ధిపరుస్తుంది.

ఏ సాంఘిక దృగ్విషయమైనా వ్యక్తుల పైన వివిధ రకాలుగా ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఇది వ్యక్తి సమాజంలో తాను ఉన్న స్థానంపై ఆధారపడి ఉంటుంది. అంటే ద్రవ్యోల్బణం అయితే దాని ప్రభావం ఆయా వర్గాలపై వేరువేరు రకాలుగా ఉండడాన్ని గుర్తిస్తాం. అందువల్ల విభిన్న దృష్టి కోణాలలో ఆలోచించడం బహుళ రీతుల్లో ప్రతిస్పందించడం అవసరం. సంపూర్ణమైనదిగా ఉండి వివిధ వనరులను సమన్వయించుకుని విశ్లేషించడానికి, విమర్శనాత్మకంగా ఆలోచించడానికి ఉపయోగపడుతుంది.

సాంఘిక శాస్త్రం అంశాలను మరింత లోతుగా విచారించినప్పుడు మాత్రమే సాంఘిక శాస్త్ర విషయ స్వభావాన్ని నిశితంగా పరీక్షించడానికి దాని స్వరూపానికి ఒక స్పష్టత చేకూర్చడానికి వీలుగలుగుతుంది. అంటే సాంఘిక శాస్త్రాలను సంస్కరించడమనేది ఆయా సాంఘిక శాస్త్ర విభాగాల చారిత్రక మూలాలను అర్థం చేసుకోవడం, తులనాత్మకంగా విశ్లేషించడం తద్వారా వివిధ సాంఘిక శాస్త్ర విభాగాల మధ్య సంబంధాన్ని బలపరచడానికి ఒక విషయాన్ని అన్ని విభాగాల దృష్టి కోణంలో చర్చించడానికి వీలుకలుగుతుంది.

సాంఘిక శాస్త్రంలోని విభిన్న విభాగాలు అన్నీ పైన తెల్పిన ఉమ్మడి లక్షణాలను పొందినప్పుడు – ఒక దానికొకటి సంబంధం కలిగిన అంశాలుగా మారినప్పుడు విభిన్న బోధనా పద్ధతులు, విభిన్న బోధనా వ్యూహాలు అభివృద్ధి చెందుతాయి. ఈ విధంగా సాంఘిక శాస్త్రం అనే పేరు మీద అందులోని విభిన్న విభాగాలను సమన్వయపరచడం నూతనంగా వర్గీకరించడం ద్వారా సాంఘిక శాస్త్రాన్ని కొత్త కోణంలో చూడడానికి, వినియోగించడానికి వీలుకలుగుతుంది.

**చరిత్ర :**

చరిత్ర కేవలం కాలక్రమేణా వచ్చే మార్పులను అవగాహన పరచడమే కాకుండా, ఆ మార్పులు ఏ ఏ సామాజిక వర్గాలను ఏ విధంగా ప్రభావితం చేస్తాయో, ఆ మార్పులు తర్వాత తరాలకు ఎలా అందించబడతాయో తెలిపే శాస్త్రం. చరిత్రలోని అంశాలను మనకు తెలియని అంశాలకు లభించిన ఆధారాలు, సమాచారాలను విశ్లేషించడం ద్వారా వర్తమానానికి అన్వయించుకోడానికి చరిత్ర దోహదం చేస్తుంది. అందువల్ల మంచి చెడులుంటాయని గ్రహించగలం. వాటిని నిర్ధారించేందుకు ఉన్న ఆధారాలు, సమాచారాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించడానికి అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతులను వినియోగించటం జరుగుతుంది. అందువల్ల చరిత్ర బోధన రెండు అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. అవి. 1. కాలక్రమేణా వచ్చే మార్పులు, 2. ఎందుకు? ఎలా? చరిత్రను విభిన్న కోణాలలో రాశారు?

చరిత్రను బోధించేటప్పుడు స్థానిక, ప్రాంతీయ, దేశీయ, ప్రాపంచిక అంశాలపట్ల సమతుల్యం పాటించాలి. స్థానిక చరిత్రకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉండగా, స్థానిక వర్గాల ఆధిపత్యానికి భయపడి వాటిని చరిత్రలో చేర్చడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ భయాల నుండి బయటకు వచ్చి, చరిత్రను విద్యార్థులు అధ్యయనం చేయాల్సిన సమయం వచ్చింది. ఆ రకంగా మనకు చారిత్రక అంశాలను విశాల దృక్పథంతో చర్చించడానికి, వివిధ సామాజిక వర్గాలు, వాటి మధ్య గల సంబంధాలు, ఒప్పందాలు, సాంకేతిక అంశాలు, సంస్కృతి, సాంప్రదాయాలను ఆధునిక రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితుల కోణంలో చర్చించడానికి అవకాశం కలుగుతుంది.

**భూగోళ శాస్త్రం :**

సాధారణంగా సామాజిక దృగ్విషయాల్లో స్థలాలకు చెందిన ఆవర్తన క్రమాలను అర్థం చేసుకోవడం, స్థలానికి సంబంధించిన వైవిధ్యాలను వివరించడానికి భూగోళశాస్త్రం ఉపయోగపడుతుంది. ప్రకృతి – మానవుడు (సమాజం) మధ్యగల సంబంధాలను ఇది అధ్యయనం చేస్తుంది. గతంలో నుండే సమాజానికి ప్రకృతికి గల సంబంధాలు సహజ సరిసరాలలో దృఢమైనవిగా చూడబడుతున్నాయి. దేనికదే ప్రత్యేకమైనదిగా భావించబడుతున్నాయి. కానీ శతాబ్ధకాలంగా ఈ ధోరణిలో మార్పులు వస్తున్నాయి. ప్రకృతి – సామాజిక సంబంధాలపై ప్రశ్నించడం మొదలయింది. ప్రకృతి వల్ల సమాజం వల్ల ప్రకృతి మార్పులకు గురికావడమే ప్రధాన కారణం. అంటే సమాజంలోని మానవ చర్యలు ప్రకృతికి నష్టం కలిగించేవిగా ఉండడం వల్ల అనేక ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో దేశాలు, ప్రాంతాల మధ్య అంతరాలు తొలగిపోయి ప్రపంచమంత ఒక గ్రామంగా మారుతున్న సందర్భంలో సమాజం – ప్రకృతి మధ్య సంబంధాలను నూతన యుగంలో అర్థం చేసుకోవడం అవసరం. ప్రపంచీకరణ వల్ల ప్రాంతాల మధ్య అంతరాలు తొలగిపోతున్నప్పటికీ కొత్త కొత్త ప్రాంతీయ అసమానతలు, వైవిధ్యాలు తలెత్తుతున్నాయని భౌగోళికశాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. నగరీకరణల వల్ల గ్రామీణ వనరులు పట్టణాలకు తరలి నగరవాసులకు అందుబాటులో ఉండగా, గ్రామీణ ప్రాంతాలు వెనకబడిపోవడం జరుగుతున్నదని విశ్లేషిస్తున్నారు. భౌగోళిక వనరులు వాటి వినియోగం, వనరుల పంపిణీ మొదలైన వాటి దృష్ట్యా భూగోళం సాంఘికశాస్త్ర విభాగంగా సమకాలీన సమాచారంతో పరిపుష్టిపొంది మరింత సమర్ధవంతంగా రూపొందించబడాలి.

సహజ ప్రాకృతిక వాతావరణానికి మానవ సమాజానికి గల అంశాల సంబంధాలు, విభిన్న సమాజాల మధ్య సంబంధాలను, వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉన్న సమాజాల మధ్య సంబంధాలు గుర్తించడం ద్వారా సాంఘికశాస్త్రాల నిర్మాణం జరగాలి. ఇది పిల్లలను స్థానిక ప్రపంచానికి విశ్వప్రపంచానికి గల సంబంధాలను అర్థం చేసుకోవడానికి తోడ్పడుతుంది.

భౌగోళికంగా విభిన్న ప్రాంతాలను, ప్రదేశాలను పటాలలో గుర్తించడంలో పిల్లలకు శిక్షణ నివ్వడమనేది భూగోళశాస్త్రాల ముఖ్యకర్తవ్యంగా గుర్తించాలి. అయితే సాంఘికశాస్త్ర అధ్యయనం అంటే కేవలం పటంలో ప్రదేశాలను గుర్తించడం మాత్రమే కాదు ఆయా ప్రదేశాల సామాజిక సందర్భాలను, చారిత్రక నేపథ్యాలను కూడా అర్థం చేసుకోవాలి. పటాలు గీయడం, గుర్తించడం, అధ్యయనంలో ఈ విషయాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. అంటే ఈ భూగోళం మీద విభిన్న ప్రాంతాలను గుర్తించడమంటే ఆయా ప్రాంతాలలోని ప్రజలు, వారి జీవన విధానం, వారి అవసరాలు వారికున్న వనరులు మొదలైన వాటన్నింటిని అర్థం చేసుకోవడమనే దిశగా మార్పుకు నాంది పలకాలి.

**సామాజిక – రాజకీయ జీవనం :**

దీనిని సాంఘికశాస్త్ర విద్యా ప్రణాళికలో ఒక కొత్త విషయంగా పేర్కొన్నారు. రేపటి పౌరులకు వారు నివసిస్తున్న ప్రాంతాలు / సమాజంలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను పరిస్థితులను ఎదురవుతున్న సవాళ్ళను చర్చించేందుకు, అర్థం చేసుకునేందుకు పిల్లలను సిద్ధం చేస్తుంది. అంటే ఇది సామాజిక, ఆర్థిక, రాజీనతి శాస్త్రాల సమన్వయంగా కూడా కనిపిస్తుంది. ఇది సమాజంలో ఉన్న బహుళత్వం సమానత్వం, న్యాయం మొదలైన అంశాలను యథాతథంగా చర్చించడానికి వీలు కలిగిస్తున్నది. ఇది సాంఘిక, రాజకీయపరమైన మౌలిక విషయాలను వాటి విశ్లేషణలను తెలుపడానికి వేగవంతం చేయడం ద్వారా, రాజ్యాంగబద్ధంగా మానవ విలువలను పెంపొందించడానికి ప్రయత్నిస్తున్నది.

విలువలను బోధించడానికి సాధారణ పద్ధతులను, బోధనా విధానాలను ఉపయోగించడం వల్ల అది సరయిన ఫలితాన్నివ్వదు. పైగా విద్యార్థులలో విలువల పట్ల అలసత్వాన్ని పెంపొందిస్తుంది. ఏ విలువలనైనా సమాజంలో ఎదురవుతున్న, ప్రత్యక్షంగా కనిపిస్తున్న సన్నివేశాల పరంగా చర్చించినప్పుడు మాత్రమే వాటి పట్ల ఒక వైఖరి పెంపొందించవచ్చు. సమాజానికి దూరంగా, వాస్తవాలను కప్పిపుచ్చి ఆదర్శాలు వల్లించడం ద్వారా విలువల బోధన, బోధనకే పరిమితమవుతుంది తప్ప పిల్లలో ఆచరణాత్మక మార్పుకు సహాయపడదు.

ఆర్థికశాస్త్రం, రాజనీతిశాస్త్రం, సామాజికశాస్త్రాలు : ఈ సబ్జెక్టులను ప్రత్యేకంగా చదువుకోడానికి వీలుగా హయ్యర్ సెకండరీ స్థాయిలో వేరువేరుగా ప్రవేశపెట్టారు. ఈ సబ్జెక్టులను వేర్వేరుగా చదువుకోడానికి అవసరమైన ప్రాథమిక అవగాహన, భావాలను హయ్యర్ సెకండరీ అంటే ఇంటర్మీడియట్ స్థాయిలో అందించారు. ఇది మరింత విస్తృతంగా డిగ్రీ స్థాయిలో చదువుకోడానికి వీలు కల్పిస్తుంది.

## d) సాంఘికశాస్త్రాల బోధన – సమ్మిళిత విధానాలు :

ప్రాథమిక స్థాయిలో సాంఘిక శాస్త్రాల బోధన ఒక సమగ్ర దృష్టితో పరిసరాల విజ్ఞానంగా బోధించబడుతుంది. ప్రాథమికోన్నత స్థాయిలో సాంఘిక శాస్త్రమును నాలుగు విభాగాలుగా చేసి చరిత్ర, భూగోళశాస్త్రం, అర్థశాస్త్రం, పౌరశాస్త్రంగా బోధించడం జరుగుతున్నది.

2005 జాతీయ ప్రణాళికా చట్రంలో పేర్కొన్న విధంగా 'పౌరశాస్త్రం' అనే పదాన్ని తొలగించి సాంఘిక రాజకీయ శాస్త్రంగా మార్చటం జరిగింది. ఉన్నత పాఠశాల స్థాయిలో ఈ శాస్త్రాలను ముఖ్య విషయాలుగా బోధిస్తున్నారు. ఈ స్థాయి తరువాత విద్యార్థులు వారివారి అభీష్టం మేరకు ఎంపిక చేసుకొని అభ్యసించవచ్చు. నేషనల్ ఫోకస్ గ్రూపు సూచనల మేరకు ప్రస్తుతం అమలవుతున్న ఈ సాంఘిక శాస్త్ర విభజన ఇలాగే కొనసాగించాలంటే వాటి మధ్య ఒక విభజన రేఖ గీయవలసిన అవసరం ఉన్నది. విభజనకు వీలులేని శాస్త్రాలను సమగ్ర దృష్టితో బోధించాల్సిన అవసరం ఉన్నది. తద్వారా వివిధ శాస్త్రాల మధ్య సహసంబంధం ఏర్పడుతుంది. ఫలితంగా విద్యార్థికి వివిధ రకాల అంశాలు అభ్యసించే వీలుకలుగుతుంది.

ఉపాధ్యాయుల నుండి సేకరించిన అభిప్రాయాల ప్రకారం ఎలిమెంటరీ స్థాయిలో సాంఘిక శాస్త్రాన్ని విభాగాలుగా కాకుండా సమ్మిళితం చేసి చెప్పడం అవసరమని తేలింది. విషయగత బోధనా విధానాలు అనుసరించడంవల్ల మన గత ప్రణాళిక రూపకల్పనలో జరిగిన విధంగా ఏ విభాగానికి ఆ విభాగం నిర్దిష్టంగా మారిపోతాయి తప్ప వాటిమధ్య సమన్వయం ఉండదు. దానికి బదులుగా అంశాల వారీ విధానాన్ని పాటించినట్లయితే ఆయా విభాగాలలో సమన్వయం సాధించడానికి వీలు కలుగుతుంది. కుటుంబం, వ్యవసాయం మొదలైన అంశాలను ఎంపిక చేసుకుంటున్నప్పుడు వాటిని చారిత్రక, భౌగోళిక కోణాలలో సమన్వయ పరచి చర్చించవచ్చు. అయితే బహుళ విభాగ విధానంలో బోధన జరగడానికి స్పష్టమైన రీతిలో ఆయా విభాగాలు, వాటి నేపథ్యంపై పూర్వ శిక్షణ / జ్ఞానం కలిగి ఉండడం అత్యవసరం. ఉదాహరణకు ఒకప్పటి కాలనీ వ్యవస్థ సందర్భం నుండి ఆధునిక సందర్భం వరకు జాతి, తెగ, మత, కుల, వర్గ ఇతివృత్తాల నుండి కుటుంబ వ్యవస్థ ఎలా ఏర్పడుతుందో అర్థం చేసుకోవడానికి వీటి నేపథ్యాలపై కనీస అవగాహన కలిగిఉండాలి.

పై అంశాలను లోతుగా పరిశీలిస్తే ఎంచుకున్న ఇతివృత్తాన్ని సమ్మిళిత విధానంలో ఎలిమెంటరీ పాఠశాల స్థాయిలో తరగతులవారీగా ఒక క్రమపద్ధతిలో అర్థవంతంగా అధ్యాయాలలో పొందుపరచాలన్న విషయం అవగతమవుతుంది.

**ఎలిమెంటరీ స్థాయిలో ఉండగిన ఇతివృత్త అంశాలు**

- ♦ భౌగోళిక వైవిధ్యం – నేలస్వరూపాలు – శీతోష్ణస్థితులు
- ♦ ఉత్పత్తి – వినిమయం – జనావాసాలు
- ♦ పరిపాలన
- ♦ సామాజిక సంస్థలు, అసమానతలు, అణగారిన వర్గాలు, సామాజిక ఉద్యమాలు
- ♦ మతం – సమాజం
- ♦ సంస్కృతి – సమాచార, భావప్రసారం

**సెకండరీ స్థాయి (9 నుండి 10 తరగతులు)లో ఉండతగిన అంశాలు**

- ♦ భూమి – అంతర్గత నిర్మాణం, వివిధ ఆవరణములు
- ♦ భారతదేశం – భౌగోళిక స్వరూపాలు, శీతోష్ణస్థితి, నదులు, నీటివనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, వనరుల అభివృద్ధి, ఉత్పత్తి, ఉపాధి, సేవాకార్యకలాపాలు, ప్రజలు – నివాస ప్రాంతాలు, వలసలు
- ♦ ద్రవ్య వ్యవస్థ – ఋణం
- ♦ ధరలు – జీవన వ్యయం
- ♦ ప్రభుత్వ బడ్జెట్ – పన్నులు

- ప్రపంచీకరణ
- ఆహార భద్రత
- సమానత – సుస్థిర అభివృద్ధి
- సమకాలీన ప్రపంచం, భారతదేశం – (1900 నుండి 2000 వరకు) – ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం, భారతదేశ జాతీయోద్యమం, భారత రాజ్యాంగ నిర్మాణం, స్వతంత్ర భారతదేశం, వివిధ రాజకీయ ధోరణుల ఆవిర్భావం, సామాజిక ఉద్యమాలు, పౌరులు, ప్రభుత్వాలు
- శతాబ్దాల క్రితం ప్రపంచం – మారుతున్న యూరప్ సాంస్కృతిక సంప్రదాయాలు (1300–1800), ప్రజాస్వామిక, జాతీయవాద విప్లవాలు (17, 18, 19 శతాబ్దాలు) పారిశ్రామికీకరణ, సామాజిక నిరసనోద్యమాలు, సామాజిక మార్పు, వలసవాదం, ప్రజాస్వామ్య విస్తరణ, మానవ హక్కులు, మహిళా రక్షణ చట్టాలు.
- విపత్తుల నిర్వహణ
- రోడ్డు భద్రతా విద్య

**సాంఘికశాస్త్ర అధ్యయన నైపుణ్యాలు**

విస్తృత అర్థంలో చెప్పబడిన పై ఇతివృత్తాల నుండి అంశాలను ఎంపిక చేసుకొని వివిధ విభాగాల్లో చర్చించాలి. ఉదాహరణకు భౌగోళిక వైవిధ్యం ఇతివృత్తంలో వివిధ రకాల నేలలు, శీతోష్ణ పరిస్థితులు తెలుసుకోవడం ప్రాంతాల వారీగా నివసించే ప్రజలు, వారి సమాజాలు చారిత్రిక నేపథ్యాలతో ఎలా ప్రతిచర్యలు జరిపాయో చర్చించాలి. ఈ విధమైన సమ్మిళిత విధానం ఎనిమిదవ తరగతి వరకు కొనసాగించడం అవసరం. సెకండరీ స్థాయిలో అనగా తొమ్మిదవ తరగతి నుండి వివిధ విభాగాలుగా వాటిని అవలంబించడం మంచిది.

అలాగే ఉత్పత్తి – వినిమయం, జనావాసాలు ఇతివృత్తంతో రాతియుగం లేదా మధ్యయుగ కాలంతోపాటు సమకాలీన ఉత్పత్తిలో ప్రాంతీయ ఆవర్తన నమూనాలను దృష్టియందుంచుకొని ఉత్పత్తి, వినిమయాన్ని అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

స్థూలంగా చెప్పాలంటే పైన పేర్కొన్న సమ్మిళిత విధానాన్ని 8వ తరగతి వరకు కొనసాగించాలి. ఆపైన అంటే 9వ తరగతి నుండి విభాగాల వారీగా సాంఘికశాస్త్ర అధ్యయనం జరగాలి.

విద్యాప్రణాళిక, సిలబస్ రూపకర్తలు పాఠశాల స్థాయి అధ్యయనంకోసం ఇతివృత్తాలు ఎంపిక చేయడం అత్యంత కీలకం. నానాటికీ విస్తృతమైన జ్ఞాన పరిధిని దృష్టియందుంచుకొని ఇతివృత్తాలను ఎంపిక చేయకపోతే పిల్లలు వెనుకబడ్తారనే భయంతో అధిక సమాచారాన్ని (ఉదా : సామాజిక ఉద్యమాలకు సంబంధించిన విస్తృత అంశాలు) పొందుపరచడంవల్ల పిల్లలపై ఒత్తిడి పెరుగుతున్నది. ఫలితంగా సాంఘికశాస్త్ర అధ్యయనం పిల్లల స్థాయికి, అభిరుచులకు దూరంకావడం జరుగుతున్నది.

మనం పిల్లలకు విభిన్న సామాజిక అనుభవాలను అవగాహన చేసుకోవడానికి, ఆలోచించడానికి శిక్షణనిస్తున్నామని గ్రహించాలి. పిల్లల స్థాయికి మించిన అధిక సమాచారాన్ని గుప్పించడంవల్ల మనం మన లక్ష్యాలకు దూరమవుతున్నామని మరిచిపోకూడదు. అయినప్పటికీ అట్టడుగు బడుగువర్గాలు, స్థానిక, ప్రాంతీయ, జాతీయ ప్రపంచం వాటి మధ్య సమతుల్యతను పెంపొందించడం వంటి అంశాలను తప్పనిసరిగా వివరించాలి.

## e) సాంఘికశాస్త్ర బోధన – విస్తృత లక్ష్యాలు :

1. సామాజిక నేపథ్యంలో కారణాలు చెప్పడం, కారణాలను అన్వేషించే నైపుణ్యాలను పెంపొందించడం.
2. తక్షణ సామాజికాభివృద్ధి అంశాలను ప్రపంచ పోకడలతో పరస్పరం అన్వయించడం.
3. స్థల, కాల సంబంధాలకు చెందిన విభిన్న మానవ అనుభవాలను అర్థం చేసుకోవడం.
4. సామాజిక ప్రపంచాన్ని పలు కోణాలలో చూసి అర్థం చేసుకోవడం.
5. విభిన్న వర్గాల ప్రజలపై సామాజిక దృష్టాంతాల ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.
6. పొందిన సమాచారం, పరికల్పనలు, ఊహాత్మక అంశాలను మూల్యాంకనం చేసే నైపుణ్యాన్ని పెంపొందించడం.
7. ముద్రిత అంశం, డేటా, చిత్రాలు (ఉదా:– వివిధ పద్ధతులలో సమాచారం జ్ఞానాన్ని చిత్రాల రూపంలో పేర్కొనడం / అన్వయించడం / దార్శనికతను ప్రదర్శించడం) మొదలగు వాటిని నిర్వహించే నైపుణ్యాలను పెంపొందించడం.
8. సామాజిక, రాజ్యాంగ విలువలతో మమేకమవడం.

### చరిత్ర

1. సమాజంలో వచ్చే మార్పు ప్రక్రియలను అర్థం చేసుకోవడం.
2. సమాజం ఎందుకు, ఎలా మార్పులకులోనవుతుందో అవగాహన చేసుకోవడం.
3. సమాజంలో వచ్చే మార్పులు వివిధ సామాజిక వర్గాల వారిని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడం.
4. మన గుర్తింపు పొందిన విధానాలలో భాగంగా చరిత్రను అధ్యయనం చేయడం ఎలా అవసరమో అర్థం చేసుకోవడం.
5. చరిత్ర నిర్మాణంలో గుర్తింపు పొందే విధానం ఏ విధమైన ప్రభావం చూపుతుందో అర్థం చేసుకోవడం.
6. చరిత్రలో మానవ వ్యవస్థ పరిధి, ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం.
7. వనరుల సహాయంతో చరిత్రను అర్థం చేసుకోవడానికి విమర్శనాత్మక, నిశిత పద్ధతులను అవలంభించడం.
8. చరిత్ర, సామాజిక సందర్భరచన గతాన్ని పునర్నిర్మించడం, దానిని అందించే పద్ధతిని ప్రభావితం చేస్తుందని అర్థం చేసుకోవడం.

## భూగోళ శాస్త్రం

1. మానవ సమాజాలు, సహజ పరిసరాల మధ్య ఉన్న గతిశీల సంబంధాన్ని అర్థం చేసుకోవడం.
2. అంతరిక్ష భౌతిక క్రమం సహజ ప్రాంతాలుగా మారడాన్ని అర్థం చేసుకోవడం, సమాజాలు వాటిని ఏ విధంగా మార్చాయో తెలుసుకోవడం.
3. సామాజిక క్షేత్రీయ సంబంధాలు అంటే కాలనీ మరియు మహానగర, పట్టణ ముఖ్య ప్రాంతాల వంటి వాటి మధ్యగల సంబంధాలను అర్థం చేసుకోవడం.
4. ప్రపంచ వ్యాప్తంగా విస్తృత విభిన్నతతో కూడిన మానవ అనుభవాలను పిల్లల ముందు బహిర్గతం చేయడం. అదే సమయంలో మానవుల మధ్య సహచర భావనను పెంపొందించడం.
5. భౌగోళిక పరిశోధనలో సాంఘిక, చారిత్రక సందర్భాన్ని అర్థం చేసుకోవడాన్ని అభివృద్ధి పరచడం.
6. స్కేలు, వర్షమాపని, థర్మామీటర్ మొదలగు పరికరాలను ఉపయోగించి పటాలను రూపొందించడం, వాటిని చదవడం వంటి నైపుణ్యాలను అభివృద్ధిపరచడం, భూగోళశాస్త్ర పరిణామ క్రమంలో వీటి పాత్రను అర్థం చేసుకోవడం.

## సాంఘిక, రాజకీయ జీవన బోధనా లక్ష్యాలు

1. సామాజిక, ఆర్థిక, విశ్లేషణా పద్ధతులకు ఉపోద్ఘాతాన్నివ్వడం.
2. మౌళిక రాజ్యాంగ విలువలు, లక్ష్యాలను పిల్లలకు పరిచయం చేయడం.
3. ప్రజాస్వామిక పాలన, చట్టంలోని నిబంధనలపై అవగాహనను పెంపొందించడం.
4. క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవాన్ని, సాధారణ లేదా ఆదర్శస్థితిని పోల్చే పద్ధతులను అభివృద్ధి చేయడం.
5. వివిధ జీవన విధానాల నుండి మానవ అనుభవాల విభిన్నతపై విస్తృత అవగాహనను ఏర్పరచడం.
6. వివాదాస్పద అంశాలను పక్కనపెట్టకుండా ఆదరించడం, పరిగణలోనికి తీసుకోవడం.

## f) సాంఘికశాస్త్రం - ఇతర సబ్జెక్టులు :

సాంఘికశాస్త్రపరంగా సాధించవలసిన నైపుణ్యాలలో ఎక్కువభాగం భాషానైపుణ్యాల ద్వారానే సాధించబడతాయి. అంటే చదవడం, అర్థం చేసుకోవడం, తమ అనుభవాలు, ఆలోచనలు జోడించి చెప్పడం, సొంతంగా రాయడం, ప్రశ్నించడం, విషయాన్ని అవసరాన్నిబట్టి విశ్లేషించడం సంక్షిప్తీకరించడం, ప్రత్యక్షంగా పరిశీలించిన విషయాన్ని రాతరూపకంగా / దృశ్యరూపకంగా వ్యక్తీకరించడం మొదలైనవన్నీ భాషాసామర్థ్యాల ద్వారా సాధించబడతాయి. వివిధ పటాలు గీయడం, నమూనాలు తయారుచేయడం కూడా సాంఘికశాస్త్ర అభ్యసనంలో భాగంగా ఉంటాయి. ముఖ్యంగా భౌగోళిక, ఆర్థికశాస్త్ర విషయాలలో పరిమాణీకరించడం అవసరం. పరిమాణం, వైశాల్యం, ఎత్తు, ఉష్ణోగ్రత, వర్షపాతం మొదలైనవన్నీ కొలవడంలో నైపుణ్యం అవసరం. అదేవిధంగా తార్కికంగా ఆలోచించడం, కారణాలు చెప్పడం, పరీక్షించడం కూడా సాంఘికశాస్త్ర అధ్యయనంలో కీలక విషయాలుగా ఉంటాయి. కాబట్టి సాంఘికశాస్త్రం భాష, గణితం, విజ్ఞానశాస్త్రాలతో సంబంధం కలిగినదిగా గుర్తించాలి.

# 4. సాంఘికశాస్త్ర విద్యా ప్రమాణాలు - అవగాహన

సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాలు కేవలం సమాచారం అందించేవిగా కాకుండా పిల్లల్లో జ్ఞాననిర్మాణం చేయడానికి గానూ రూపొందించడం జరిగింది. బోధనాభ్యసన ప్రక్రియలో వ్యక్తిగత కృత్యాలు, జట్టు కృత్యాలు, చర్చలు, చిత్రాలు గీయడం, పట్టికలు చదవటం, విశ్లేషించటం వంటి వాటికి ప్రముఖ స్థానం ఇవ్వటం వలన తార్కిక ఆలోచన, విమర్శనాత్మక దృష్టి పెరుగుతుంది.

జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం - 2011, సాంఘికశాస్త్రం ఆధారపత్రం ప్రతిపాదనల ఆధారంగా విద్యా ప్రమాణాలను రూపొందించారు. సాంఘిక శాస్త్రంలో నిర్ధారించిన ఆరు విద్యా ప్రమాణాలను సాధించుటకు వీలుగా తరగతి గది సమయాన్ని ప్రణాళిక బద్ధంగా విభజించి బోధనాభ్యసన కృత్యాన్ని నిర్వహించాలి. తరగతిలో అన్నీ ఒకే విధమైన ప్రశ్నలు కాకుండా విద్యా ప్రమాణాలను దృష్టి యందుంచుకొని వివిధ కోణాలలో విద్యార్థి ఆలోచించి, సమాధానం చెప్పడానికి అవకాశం ఇవ్వడం వలన మనం ఏ ఉద్దేశ్యంతో విద్యా ప్రమాణాలు నిర్ధారించుకున్నామో ఆ ఉద్దేశ్యం నెరవేరుతుంది. అన్ని విద్యా ప్రమాణాలు తరగతి గదిలోనే సాధించాలనే నియమం లేదు. ప్రాజెక్టులు, క్షేత్ర పర్యటనల ఆధారంగా, ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పిల్లల్లో కల్పించాలి. సమాచార సేకరణ సమయంలో కూడా ఈ కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరమైతాయి. వీటన్నింటికీ అవసరమైన విద్యా ప్రమాణాలను విపులంగా తెలిసికొందాం.

## విద్యాప్రమాణాలు (Academic Standards) :

**I. విషయావగాహన (Conceptual Understanding)**

**II. ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకుని, వ్యాఖ్యానించడం (Reading the text (given), understanding and interpretation)**

**III. సమాచార నైపుణ్యాలు (Information gathering & processing skills)**

**IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందించుట – ప్రశ్నించుట (Reflection on Contemporary Issues and Questioning)**

**V. పటనైపుణ్యాలు (Mapping Skills)**

**VI. ప్రశంస / అభినందన – సున్నితత్వము (Appreciation and Sensitivity)**

## I. విషయావగాహన :

పాఠ్యాంశాల్లోని కీలక పదాలు, కీలక భావనలు విద్యార్థులు అర్థం చేసికొని వారికి అర్థమయిన అంశాలను చెప్పగల్గాలి. కారణాలు చెప్పడం, వర్గీకరించడం, ఉదాహరణలు ఇవ్వడం, పోలికలు, భేదాలు తెలియజేయడం, విశ్లేషించడం, ఊహించడం, వివరించడం వంటివన్నీ విషయావగాహన కిందికి వస్తాయి.

- పిల్లలు తాము చూసిన సంఘటన గురించి గానీ, తాము చేసిన పనిని గురించి గానీ తన సొంత మాటల్లో వివరించగల్గాలి.
- ఇతరులు చెప్పే వాటిని వింటూ సహేతుకంగా ఆలోచించగల్గాలి.
- తాము పరిశీలించిన వివిధ అంశాల మధ్య గల సంబంధాలను గుర్తించగల్గాలి.
- తాము పరిశీలించిన అంశాల యొక్క లక్షణాల ఆధారంగా వాటిని వర్గీకరించగల్గాలి. వాటి మధ్యగల పోలికలు, భేదాలు చెప్పగల్గాలి.
- ఉపాధ్యాయుడు చెప్పిన పాఠ్యాంశం యొక్క ముఖ్యాంశాలను సొంతమాటల్లో చెప్పగల్గాలి.

**విషయావగాహన ఎలా పెంపొందించాలి?**

పాఠ్యానంతర ప్రశ్నలను జట్లలో చర్చించడం ద్వారా పిల్లల్లో విషయావగాహన పెంపొందుతుంది.

ఉదా: 1. యుద్ధ సమయంలో సైన్యానికి పటాలు ఏవిధంగా ఉపయోగపడతాయి? (8వ తరగతి పేజి నెం. 8). పిల్లలు ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు చర్చించి రాస్తారు.

2. నీలగిరి చెట్లు – తేయాకు, తోటలకు – అడవికీ మధ్య ఏమైనా తేడాలున్నాయా? తరగతిలో చర్చించండి : (8వ తరగతి, పేజి 57) చర్చతోబాటు ఈ దిగువ కృత్యాలను నిర్వహించటం ద్వారా విషయావగాహన కలిగించవచ్చు.

- చిత్రాలను పరిశీలించడం, చర్చించడం.
- చదివి భావనలను అర్థం చేసుకోవడం.
- వివిధ కార్యాలయాలు

  ఉదా : పోలీస్ స్టేషన్, న్యాయస్థానం వంటివి పరిశీలించి భావనలను అర్థం చేసుకోవటం.
- ప్రాజెక్టులు పూర్తిచేసి వాటి నివేదికను తరగతిలో సమర్పించడం.

**పిల్లలకు ఉపాధ్యాయుడు అందించాల్సిన సహాయం ఏమిటి (ఉపాధ్యాయుని పాత్ర)**

- పిల్లలు సమాచారం కోసం ఉపాధ్యాయునిపై ఆధారపడే వాతావరణం సృష్టించరాదు. స్వయంగా నేర్చుకొనేలా ప్రోత్సహించాలి.
- భావనలు అవగాహన పొందేలా బోధనాభ్యసన ప్రక్రియలుండాలి.
- పిల్లలు ప్రశ్నించడాన్ని ప్రోత్సహించాలి. జట్టు పనులను, చర్చలను ప్రోత్సహించాలి.

- పిల్లల అభిప్రాయాలు అసంబద్ధమైనవిగా ఉన్నప్పుడు వారిని నిరుత్సాహపరచరాదు. సరియైన పద్ధతిలో ఆలోచించేలా సలహాలివ్వాలి. అవసరమైతే తాను ఆ గ్రూపులో కొద్దిసేపు పాల్గొనాలి.
- క్షేత్ర సందర్శనలు, ఇంటర్వ్యూ, ప్రాజెక్టు పనులు పూర్తయిన తర్వాత వారి అనుభవాలు, అభిప్రాయాలు, విశ్లేషణలు ఆధారంగా వారు తయారుచేసిన నివేదికలను తరగతి గదిలో చెప్పించి ప్రోత్సహించాలి.

ఉదాహరణలుగా కొన్ని ప్రశ్నలను పరిశీలిద్దామా?

1. ఏడవ తరగతిలో మీరు భూమధ్య రేఖా ప్రాంతం గురించి చదివిన దాన్ని బట్టి ధృవ ప్రాంతంలో గల తేడాలు ఏమిటో చెప్పండి. (8వ తరగతి పేజి 48).
2. డబ్బు మార్పిడిని చెక్కులు ఏవిధంగా సులభతరం చేశాయి? (8వ తరగతి)
3. ప్రభుత్వం విధించిన భూమి శిస్తును గిరిజనులు కట్టలేకపోవడానికి గల కారణాలు ఏవి? (8వ తరగతి పేజి 58).
4. వివిధ భూస్వరూపాలను తెలిపి వాటిని శ్రేణి వారీగా వర్గీకరించడం : (8వ తరగతి).
5. శాఖాహారి జంతువులకు ఉదాహరణలిమ్ము. (8వ తరగతి)




విద్యార్థి memory లో Long memory, Short memory ఉంటాయి. Long memory లో ఉన్న విషయానికి Short memory ద్వారా మనం చర్చించే విషయాన్ని Connect చేయాలి. తరగతిలో చర్చించడం. విద్యార్థి భాగస్వామికావటం, Sharing ద్వారా జ్ఞాననిర్మాణం జరగటంవల్ల ఇది విద్యార్థి కేంద్రితమై అర్థవంతమైన అభ్యసనం (Meaningful learning) అనబడుతుంది. దీనిని Active learning అని అంటారు. దీనిలో విద్యార్థి పూర్తిగా పాల్గొంటారు.

**II. ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకుని, వ్యాఖ్యానించడం :** పిల్లలు పాఠ్యాంశాన్ని చదివి, అందులోని విషయాన్ని అర్థం చేసుకొని వివిధ సందర్భాలలో పొందిన అనుభవం ఆధారంగా వ్యాఖ్యానం చేయగల్గాలి.

ఉదాహరణలు :

1. ప్రభుత్వ చౌకధరల దుకాణాల్లో ఆహారధాన్యాల పంపిణీ (ప్రజా పంపిణీ వ్యవస్థ) ని ప్రభుత్వమే నిర్వహిస్తూ వాటికి సబ్సిడీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. మనం గతంలో చూసిన విధంగా పేదల ఆహార భద్రతకు ఇది చాలా కీలకమైనది. (9వ తరగతి పేజి 130).

   - పేదలకోసం ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం సమంజసమేనా? ఎట్లు?

   > పిల్లలు తమ తమ అభిప్రాయాలను చెప్పే విధంగా ప్రోత్సహించాలి. ఇది ప్రశ్నకు జవాబులివ్వడం అనేది కాకుండా వాస్తవస్థితులను అర్థం చేసుకొని వ్యాఖ్యానించేలా చేయాలి.

2. గాలి, నీరు నేలలో విషపూరితమైన పదార్థాలు కలవటం మరొక ఉదాహరణ, అనేక పరిశ్రమలు లోహాలు, రసాయనాలు వినియోగిస్తాయి. వాటి నుంచి వెలువడే వ్యర్థాలు వాగులు, నదులలో కలుస్తాయి. దీనివల్ల నీటిలో ఇటువంటి రసాయనాల మోతాదు గణనీయంగా పెరిగిపోతుంది. నీటిలోని పాదరసం వంటి రసాయనాలు సూక్ష్మజీవుల శరీరాల్లోకి ప్రవేశిస్తాయి. ఈ సూక్ష్మజీవులను చేపలుతిన్నప్పుడు అవి చేపల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఈ చేపలను మనుషులు తిన్నప్పుడు వాళ్ళ ఆరోగ్యం దెబ్బతినే స్థాయికి పాదరసం చేరుకునే అవకాశం ఉంది.

   - పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థాల వల్ల ఇంకా ఏ ఏ అనర్థాలున్నాయో తెలియజేయండి. ఈ పేరాలోని విషయంతో మీరు ఏకీభవిస్తారా?

3. పేజీ 99 మరియు 100లలో (9వ తరగతి) గల అసీమ్ గురించి చదివిన తర్వాత మీకు కలిగి అభిప్రాయమేమి? మీ సొంత మాటలలో రాయండి.

   > సాధారణంగా మనం వార్తా పత్రికల్లో వార్తలు చదివి, అర్థం చేసుకొని వెంటనే దానిపై ఒక వ్యాఖ్య Comment చేస్తాం. అలాంటిదే ఈ విద్యా ప్రమాణం.

**III. సమాచార నైపుణ్యాలు :**

విద్యార్థులు పాఠ్యాంశ అవగాహనకు అవసరమైన సమాచారాన్ని సేకరించాలి. సేకరించిన సమాచారాన్ని పట్టికల రూపంలో నమోదుచేయగల్గాలి. (విశ్లేషించాల్సిన అంశాలను దృష్టియందుంచుకొని పట్టికలో కాలమ్స్ నిర్ణయించుకోవాలి. సమాచార పట్టికలను పరిశీలించి, విశ్లేషించి వాటి ఆధారంగా నిర్ధారణ చేసి నివేదికలు రూపొందించాలి. దీని ద్వారా ఇతరులతో మాట్లాడటం. అవసరమైన విధంగా ప్రశ్నించడం, జట్టులో కలిసి పనిచేయడం వంటి లక్షణాలు పిల్లలకు అలవడతాయి.

ప్రాజెక్టు పనులు కూడా సమాచార నైపుణ్యాలలో భాగంగా నిర్వహించాలి. పిల్లలు సహజ వాతావరణములో తమంతట తాముగా అన్వేషించి, పరిశోధించి అవసరమగు సమాచారం సేకరించి ఒకే విషయం పట్ల గానీ, అంశం పట్ల గానీ అవగాహన ఏర్పరచుకొని నిర్ధారణకు రావడానికి దోహదపడే కృత్యాలనే ప్రాజెక్టులు అని పిలుస్తారు.

సమాచార నైపుణ్యాలలోని సేకరణ, నమోదు, విశ్లేషణ, నివేదిక తయారీ, నివేదికను సమర్పించుట అనే ఐదు విషయాలు ఒక అంశానికి వర్తింపజేసిన దానిని ప్రాజెక్టుగా భావించాలి.

సమాచార నైపుణ్యాలలో దిగువ విధంగా చేయించవచ్చు.

ఉ॥ 1.Text to table, 2.Table to questions, 3.Table to Graph, 4.Graph to Questions, 5.Graph to table, 6.Graph to Text, 7.Text to Graph... వీటిలో ఏది తగినది అనిపిస్తే దానికి సంబంధించిన కృత్యం ఇవ్వవచ్చు.

ఉదా:-

**1. మీ ప్రాంతంలో పండే పంటల జాబితా తయారుచేసి వాటిని ఈ క్రింది పట్టికలో పొందుపరచండి.**

| క్ర.సం. | **పంటలు రకాలు** | **పంటలు** |
|---|---|---|
| 1. | ప్రధాన పంటలు | |
| 2. | పప్పు ధాన్యాలు | |
| 3. | నూనె గింజలు | |
| 4. | ఆహారేతర పంటలు | |

**2. ఆహార ధాన్యాల ఉత్పత్తి**

**గ్రాఫ్‌ను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానం రాయండి.**




1. 2000-01 నుండి 2010-11 వరకు ఆహారధాన్యాల ఉత్పత్తి ఎన్ని మిలియన్ టన్నులు పెరిగింది?
2. ఏ దశాబ్దంలో పెరుగుదల శాతం ఎక్కువగా ఉంది?
3. 1950-51 నాటి ఉత్పత్తికి 2011-12 నాటి ఉత్పత్తి దాదాపు ఎన్నిరెట్లు పెరిగింది?

ప్రశ్నలు అన్నీ ఒకే అంశాన్ని ప్రతిబింబించేలా ఉండకూడదు. విభిన్న కోణాలు స్పృశించేలా ప్రశ్నలుండాలి. విశ్లేషణకు అవకాశం ఇవ్వాలి.

3. చేనేత యూనిట్లలో మార్పు

**చేనేత యూనిట్లలో మార్పు**

| రాష్ట్రం | 1988 | 2009 |
|---|---:|---:|
| ఆంధ్రప్రదేశ్ | 5,29,000 | 1,24,700 |
| గుజరాత్ | 24,000 | 3,900 |
| కర్నాటక | 1,03,000 | 4,05,000 |
| మహారాష్ట్ర | 80,000 | 4,500 |
| మధ్యప్రదేశ్ | 43,000 | 3,600 |
| పంజాబ్ | 22,000 | 300 |
| తమిళనాడు | 5,56,000 | 1,55,000 |

పై పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ఏ రాష్ట్రంలో చేనేత యూనిట్ల సంఖ్య గణనీయంగా తగ్గింది?
2. 1988లో అత్యధిక, అత్యల్ప యూనిట్లు గల రాష్ట్రాలేవి?
3. 2009 నాటికి ఏ రాష్ట్రంలో యూనిట్ల సంఖ్య పెరగలేదు.

ఎందుకో తెలుసా? విశ్లేషించుము.

## IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందించుట – ప్రశ్నించుట :

విద్యార్థులు పాఠ్యాంశాలను విమర్శనాత్మకంగా అవగాహన చేసుకొని, జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను పరిష్కరించుకోగలిగిన జ్ఞానం పొందవలసి ఉంటుంది. కాబట్టి తరగతి గదిలో పాఠ్య విషయానికి మాత్రమే పరిమితం కాకుండా సమకాలీన అంశాలను విశ్లేషించడం ద్వారా విద్యార్థి ఫలితాలను రాబడతాడు. జరుగబోయే ఫలితాలను ఊహిస్తాడు. పాఠ్యాంశంలోని విలువలను అన్వయించుకుంటాడు. వివిధ సమకాలీన అంశాలపై తనకు గల వైఖరిని వ్యక్తం చేయగల్గుతాడు.

పాఠ్యాంశమును నిత్య జీవితానికి సంబంధించిన అంశాలతో జోడించాలి. పాఠాన్ని నేర్చుకుంటున్న సమయంలో కాలానికి సంబంధించిన సంఘటనలను తరగతిగదిలో చర్చించాలి. పిల్లలు ప్రశ్నించేలా చేయాలి. ఒక ప్రాంత ప్రజల జీవన విధానం గురించి చర్చించేటప్పుడు తమ ప్రాంత ప్రజల జీవన విధానంతో పోల్చమనడం ద్వారా సమకాలీన అంశాలు ప్రశ్నించబడతాయి.

మయన్మార్ దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమం గురించి చర్చించేటప్పుడు మన దేశంలో ప్రజాస్వామ్యం గురించి, ఇతర ఉద్యమాల గురించి ప్రతిస్పందించే విధంగా, పిల్లలకు ప్రశ్నించే అవకాశం కల్పించి లోతుగా ఆలోచించే విధంగా చేయాలి.

ఉదా॥ 9వ తరగతి 24వ పాఠం "రోడ్డు భద్రతా విద్య" బోధన జరిపేటప్పుడు హైదరాబాద్ నగరంలోని ప్రమాదాల గురించి చర్చిస్తాడు. ఆ సమయంలో "ఈ రోజుల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుటకు కారణాలు ఏమై ఉంటాయి? అనే ప్రశ్నవేసి చర్చింపజేయాలి. ఇతర ప్రశ్నలు పిల్లలు వేసేలా ప్రోత్సహించాలి.

2. 9వ తరగతి 15వ పాఠం "పారిశ్రామికీకరణ – సామాజికమార్పు" బోధించేటప్పుడు బాల కార్మికుల పరిస్థితి గురించి చర్చిస్తాం (పేజి. 193). బాల కార్మికుల పరిస్థితిపై పిల్లల్ని ప్రశ్నించమనాలి. వారి స్థానిక ప్రాంతాలలో బాల కార్మికులు ఉంటే వారి గురించి మాట్లాడమనాలి.

3. 8వ తరగతి – 7వ పాఠం "ద్రవ్యం – బ్యాంకింగ్" బోధన చేసేటప్పుడు రహీం, లీల, శాంతల గురించి మాట్లాడేటప్పుడు అలాంటి పరిస్థితులున్నవారు మీ ప్రాంతాల్లో ఉన్నారా? అని ప్రశ్నించి, వారి పరిస్థితులపై చర్చింపచేయాలి.

## V. పటనైపుణ్యాలు :

సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తకాలలో వివిధ చిత్రాలు, పటాలు ఇవ్వబడినాయి. పటాలు అందం కోసం పొందుపరచినవి కావు వాటిని చదవడం కోసం, చర్చించడం కోసం, వాటి గురించి మాట్లాడడం కోసం ఇవ్వబడినాయి. దీనితో విషయం సులభంగా అర్థమౌతుంది.

**పటనైపుణ్యాలలో ప్రధానంగా మూడు అంశాలుంటాయి.**

1. పటాలు గీయడం (Map Drawing)
2. పటాలు చదవడం (Map Reading)
3. పటాలలో వివిధ అంశాలను గుర్తించడం (Map Pointing)

**పటనైపుణ్యాలు పెంపొందించడం ఎలా?**

1. పటాలు పాఠ్యపుస్తకంలో వివిధ రంగుల్లో ఇవ్వడమైనది. వాటిని చదివి వివిధ ప్రదేశాలకు సంబంధించిన అంశాలను రాయించవచ్చు.
2. నదులు, రవాణా మార్గాలు, వివిధ ప్రదేశాలను గుర్తింపజేయవచ్చు.
3. గుర్తులు, సంకేతాలను బట్టి (పంటలు, ఖనిజాలు, పరిశ్రమలు మొ॥) విశ్లేషణలు చేయించవచ్చు.
4. రాజకీయ పటాల విశ్లేషణ – సరిహద్దులు, సరిహద్దు జిల్లాలు / రాష్ట్రాలు : సామ్రాజ్యాల విస్తరణ వంటి వాటిని గుర్తించడం, చదవడం చేయించవచ్చు.
5. అట్లాస్, గోడపటాల ద్వారా రకరకాల కృత్యాలు చేయించవచ్చు.

ఉదాహరణలు :

**పటాలు గీయడం :** 1. భారతదేశం ఔట్ లైన్ పటం గీయండి.

**పటాలను చదవడం :**

ఉదా: 9వ తరగతిలోని 12వ పాఠం పేజి నెం. 145లోని "ఇటలీలోని ప్రాంతాలు పటం పరిశీలించండి."

a) ఈ పటములో కనిపిస్తున్న దీవులేవి?

b) ఇటలీలోని వివిధ నగరాలు, పట్టణాల పేర్లు తెలుపుము?

**పటంలో గుర్తించడం :**

ఉదా: భారతదేశ పటంలో దిగువ సూచించిన ఇనుము – ఉక్కు కర్మాగారాలను గుర్తించుము.

1. భద్రావతి, 2. భిలాయ్, 3. రూర్కెలా, 4. బొకారో, 5. జంషెడ్‌పూర్.

## VI. ప్రశంస, సున్నితత్వము : .

పాఠ్యబోధన ద్వారా పిల్లల్లో "తోటి వారితో కలిసి పనిచేయటం, ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం, స్వేచ్ఛగా ప్రశ్నించడం, అవసరమైన వారికి సహాయం చేయడం వంటి లక్షణాలు, వైఖరులు అలవర్చడం ద్వారా ప్రశంస / అభినందన అనే విద్యా ప్రమాణం సాధించగలం.

**ఈ విద్యా ప్రమాణం పెంపొందించడానికి ఉపాధ్యాయులు ఏమేం చేయాలి?**

- పిల్లలచే వివిధ సమస్యలపై తమ స్పందనను తెలిపే నినాదాలు, పోస్టర్లు, కరపత్రాలు తయారుచేయించవచ్చు.
- వివిధ సమస్యలపై విశ్లేషణ చేస్తూ పత్రికలకు, అధికారులకు లేఖలు రాయించవచ్చు.
- స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, దేశ సమైక్యత వంటి రాజ్యాంగ పరమైన విలువలు కూడా పెంపొందించాలి.
- సభలు, సమావేశాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి.
- జీవన నైపుణ్యాలు పెంపొందించాలి.
- వివిధ వ్యక్తులు, తోటివారు చేసిన మంచి పనులను ప్రశంసించగలిగే వైఖరిని నిర్మాణం చేయాలి.
- దయ, ప్రేమ, వంటి మానవతా విలువలు పిల్లల్లో కల్పించాలి.

ఉదా॥ ప్రశ్నలు

1. కళాకారులను మనం ఏ విధంగా గౌరవించాలి?

   ఈనాడు కళాకారుల స్థితి ఎలా ఉంది? (8వ తరగతి – పాఠం 21)

2. మీ ప్రాంతంలో మత సామరస్యం సాధించడానికి ఏమి చేయాలో తెలియజేస్తూ ఒక కరపత్రం తయారుచేయండి. (8వ తరగతి పాఠం 20)

3. 'సమానత్వం' ప్రధాన భావనగా 2 నినాదాలు తయారుచేయండి. (8వ తరగతి – పాఠం 13)

విద్యా ప్రమాణాలు కేవలం పరీక్షల సమయంలో, ప్రశ్నాపత్రంలో ఇవ్వడానికి, విద్యార్థిని ప్రశ్నించడానికి ఉద్దేశించినవికావు. ప్రతి పాఠం బోధించేటప్పుడు ఈ పాఠంలో ఎక్కడెక్కడ ఏయే విద్యా ప్రమాణాలు పొందుపరచబడి ఉన్నాయో ఉపాధ్యాయుడు గుర్తించి, వాటిని దృష్టి యందుంచుకొని పాఠం బోధించాలి. సమకాలీన అంశాలు ఏ సందర్భంలో చర్చించాలో ముందుగా ఆలోచించుకోవాలి. పటనైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలు తరగతిగదిలో ఏయే అంశాలపై దృష్టి ఉంచాలో, అవి ఏ సమయంలో నిర్వహించాలో ప్లాన్ చేసుకోవాలి. పాఠం పూర్తయ్యేసరికి ఆ పాఠంలోని ఆరు విద్యా ప్రమాణాలు పూర్తిగా చర్చించబడాలి. విద్యార్థి ఏం నేర్చుకున్నాడో తెలుసుకోవడానికి మూల్యాంకనం ఉద్దేశించబడలేదు. మూల్యాంకనం విద్యార్థి నేర్చుకోవడానికి దోహదపడేది అనే విషయం మరువరాదు.

# 5. ఎలిమెంటరీ స్థాయి (6-8 తరగతులు) విద్యాప్రణాళిక - పాఠ్యాంశాలు

## అ) 6-8 తరగతుల సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాలు - తరగతి వారీగా పాఠ్యాంశాలు

### తరగతి - 6

**ఇతివృత్తం-I : భూమి - వైవిధ్యం**

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 1 | మానచిత్రాల అధ్యయనం మరియు తయారీ | • జిల్లా పటం<br>• చిత్తు పటం<br>• మాన చిత్రంలో దిక్కులు, స్కేలు<br>• చిహ్నాలు - వృక్షము, ట్యాంకు, గుడి, రోడ్డు ఇతరములు | • మైండ్ మ్యాపింగ్ - మానచిత్రంలో దిక్కులు<br>• గ్రామం / వీధి / పాఠశాల సందర్శన<br>• కృత్యం - దిక్కులు<br>• పరిశీలనలు - సూర్యోదయం, సూర్యాస్తమయం | • దిక్కులను చూపే మానచిత్రం<br>• గ్రామం, పాఠశాల చిత్తు చిత్రం<br>• డ్యాం ఛాయాచిత్రం |
| 2 | గ్లోబు - భూమి నమూనా | • భూమి ఒక గోళం<br>• ఖండాలు మరియు మహా సముద్రాలు<br>• గ్లోబు మీద దిక్కులు<br>• అక్షాంశాలు<br>• రేఖాంశాలు | • మైండ్ మ్యాపింగ్ - భూమి<br>• క్షేత్ర పర్యటన - నక్షత్రశాల (ప్లానిటోరియమ్)<br>• సందర్శన<br>• PPT | • గ్లోబు<br>• అక్షాంశాలను, రేఖాంశాలను చూపే చార్ట్<br>• ప్రపంచ పటం |
| 3 | ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు ఆదిమానవుడు | • ఆహార సేకరణ మరియు వేట<br>• రాతి పనిముట్లు (కర్నూల్ గుహలు - వ్యక్తి అధ్యయనం)<br>• నిప్పు<br>• సంచార జీవనం<br>• చిత్రకళ, సమజీవనం<br>• పంటలు పండించుట మరియు జంతువులను మచ్చిక చేసుకొనుట, స్థిరజీవనం | • మైండ్ మ్యాపింగ్ - ఆహారపు అలవాట్లు<br>• చర్చలు<br>• క్షేత్ర పర్యటన - వస్తుప్రదర్శనశాల (మ్యూజియమ్)<br>• కథలు చెప్పడం<br>• సంఘటనలు చెప్పడం | • చార్ట్లు (వివిధ రాతి చిత్రాలు)<br>• ఆంధ్రప్రదేశ్ పటం |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 4 | ఆంధ్రప్రదేశ్ ప్రధాన భూస్వరూపాలు (పార్ట్-ఎ) | • పర్వతాలు, కొండలు<br>• పీఠభూమి<br>• మైదానం, డెల్టా | • మైండ్ మ్యాపింగ్ - భూస్వరూపాలు<br>• తరగతి గది కార్యశాల - పట నైపుణ్యాలు<br>• వీడియో క్లిపింగ్స్ భూస్వరూపాలు - సందర్శన | • ఆంధ్రప్రదేశ్ భౌతిక పటం |
| | కృష్ణా డెల్టాల్లోని ఒక గ్రామం-పెనమకూరు (పార్ట్-బి) | • నేలలు<br>• వర్షపాతం, సాగునీరు<br>• పంటలు<br>• సాగునీరు, మార్కెట్, పంటల మార్పిడి<br>• ఇళ్ళు<br>• జంతువుల పెంపకం<br>• రోడ్డు రవాణా, మార్కెట్ సౌకర్యం<br>• కూలీల లభ్యత | • మైండ్ మ్యాపింగ్ - గ్రామ వనరులు<br>• పరిశీలనలు - సాగునీరు, మార్కెట్, రవాణా<br>• చర్చ - వ్యవసాయం, పంటలు | • ఆంధ్రప్రదేశ్ భౌతిక పటం<br>• పంటల చార్ట్‌లు<br>• వీడియో క్లిప్పింగ్‌లు<br>• భూస్వరూపాలు<br>• చిత్రాలు |
| 5 | సలకం చెరువు - పీఠభూమిలో ఒక గ్రామం | • దక్కను పీఠభూమి<br>• నేలలు<br>• శీతోష్ణస్థితి, వర్షపాతం<br>• నీటి వనరులు<br>• వ్యవసాయం, పంటలు<br>• మార్కెట్<br>• ఇతర జీవనోపాధి మార్గాలు<br>• రోడ్లు, మార్కెట్లు | • మైండ్ మ్యాపింగ్ - పీఠభూమి<br>• చర్చ - జీవనోపాధులు<br>• పరిశీలన - వ్యవసాయం, పంటలు, జీవనోపాధులు<br>• క్షేత్ర పర్యటన - గ్రామం, చెరువు | • ఆంధ్రప్రదేశ్ భౌతిక పటం<br>• యూట్యూబ్ - వీడియో క్లిప్పింగ్స్<br>• చిత్రాలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 6 | కూనవరం – కొండల మీదున్న గిరిజన గ్రామాలు | • బైసన్ కొండలు<br>• పోడు వ్యవసాయం<br>• అటవీ – ఉత్పత్తులు<br>• తాగే నీరు<br>• వెదురు – ఉత్పత్తులు<br>• ఆవాసాలు, గృహాలు<br>• సంప్రదాయాలు<br>• కొండరెడ్ల భవిష్యత్తు | • మైండ్ మ్యాపింగ్ – కొండ ప్రాంత ప్రజలు<br>• చర్చ – అటవీ ఉత్పత్తులు, గిరిజన జీవన విధానం<br>• పరిపృచ్ఛ (ఇంటర్వ్యూ) – కొండ ప్రాంతం ప్రజలు<br>• చర్చ – మైదానం, పర్వత, పీఠభూమి ప్రాంతాల జీవన విధానాల మధ్య పోలికలు, భేదాలు | • ఆంధ్రప్రదేశ్ భౌతిక పటం<br>• ఖమ్మం జిల్లా పటం |

## ఇతివృత్తం–II : ఉత్పత్తి, మార్పిడి మరియు జీవనాధారాలు

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 7 | నేటి వ్యవసాయం | • వెంకటాపురం – వేరుశెనగ పంటపొలాల్లో వ్యవసాయ కార్మికులు<br>• చిన్న రైతులు – వెంకటాపురం<br>• ఒప్పందపు వ్యవసాయం<br>• ఆంధ్రప్రదేశ్‌లో చిన్న రైతులు<br>• ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం | • మైండ్ మ్యాపింగ్ – వ్యవసాయం<br>• తరగతి గది చర్చ – చిన్న రైతులు, పెద్ద రైతులు<br>• క్షేత్ర పర్యటన – వ్యవసాయ క్షేత్రాలు | • ఆంధ్రప్రదేశ్ వ్యవసాయపటం<br>• ఖరీఫ్, రబీలో పండే వివిధ పంటలను చూపే చార్ట్ |
| 8 | వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం | • వీధులలో కూరగాయల అమ్మకం<br>• వ్యక్తి అధ్యయనం – కూరగాయల అమ్మకం – చిన్న వ్యాపారి గౌరి<br>• వారాంతపు మార్కెట్ (సంత)<br>• ఎండు మిర్చి వ్యాపారితో కేస్‌స్టడీ<br>• ఆంధ్రప్రదేశ్‌లో రైతుబజార్లు | • మైండ్ మ్యాపింగ్ – మార్కెట్<br>• పరిశీలన – మార్కెట్ / రైతుబజార్<br>• వ్యక్తి అధ్యయనం (కేస్‌స్టడీ) – కూరగాయల వ్యాపారి | • ధరల పట్టిక చార్ట్ (రైతు బజార్) |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | పార్ట్ – బి | • వ్యవసాయ మార్కెట్ యార్డ్<br>• కనీస మద్దతు ధర<br>• బియ్యం (రైస్ మిల్లర్‌కు) అమ్మకం<br>• ఆంధ్రప్రదేశ్‌లో వరి వ్యాపారం<br>• ఋణగ్రస్తత, వడ్ల అమ్మకం | • మైండ్ మ్యాపింగ్ – వ్యవసాయ మార్కెట్<br>• క్షేత్ర పర్యటన – మార్కెట్ యార్డ్<br>• చర్చ – అమ్మకందారులు (వ్యాపారులు) వర్తకులు, కమీషన్ ఏజంట్లు<br>• చర్చ – ఋణగ్రస్తత | • చిత్రాలు, వీడియో క్లిప్స్ |

## ఇతివృత్తం-III : రాజకీయ వ్యవస్థలు మరియు పరిపాలన

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 9 | తెగల సాంఘిక, సామాజిక నిర్ణయాధికారం | • ప్రజలందరూ సమానంగా ఉన్న గిరిజన సమాజాలు<br>• గోండు పంచ్, పట్ల<br>• పట్లా (గ్రామ పెద్ద) | • మైండ్ మ్యాపింగ్ – గిరిజన జీవనం<br>• చర్చ – గోండు పంచ్, పట్ల | • ఆంధ్రప్రదేశ్ రాజకీయ పటం |
| 10 | సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం | • 2700 సంవత్సరాల క్రితం గంగానది లోయలో జనపదాల నుంచి మహాజనపదాల వరకు ……<br>• మహాజనపదాల కాలం నాటి గ్రామాలు మరియు నగరాలు<br>• రాజ్యం, సైన్యం, పన్నులు<br>• మగధ ఒక బలమైన రాజ్యం<br>• వజ్జి ఒక గణ రాజ్యం | • మైండ్ మ్యాపింగ్ – రాజుల పరిపాలన<br>• తరగతి గది కార్యశాల – పటంలో మహాజనపదాలను గుర్తించండి – పట్టిక పూరించండి.<br>• చర్చ – గణ, సామ్రాజ్యము | • భారతదేశ పటం – మహాజనపదాలు<br>• గణాలకు, సామ్రాజ్యానికి మధ్య వ్యత్యాసాలను చూపే చార్ట్ |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 11 | మొదటి సామ్రాజ్యాలు | • మౌర్య సామ్రాజ్యం<br>• అశోకుడు – విశిష్ట పాలకుడు<br>• అశోకుడు – కళింగ యుద్ధం<br>• అశోకుని ధర్మం<br>• దక్కనులోని రాజ్యాలు – సామ్రాజ్యాలు<br>• కొంత మంది నాయకులు చిన్న రాజులుగా ఎలా ఎదిగారు? | • మైండ్ మ్యాపింగ్ – అశోకుడు<br>• తరగతిగది కార్యశాల – అశోకుని ధర్మం<br>• పాత్రాభినయం – అశోకుడు<br>• కృత్యాలు – మౌర్య సామ్రాజ్య కాలం నాటి చిత్రాలు, ముద్రికల సేకరణ | • అశోక చక్రవర్తి చిత్రాలు, నాణాలు, శిలాశాసనాలు చూపే భారతదేశపటం |
| 12 | ప్రజాస్వామ్య ప్రభుత్వం | • ప్రభుత్వం ఏం చేస్తుంది?<br>• వివిధ రకాల ప్రభుత్వాలు<br>• ప్రజాస్వామ్యం – ప్రజాస్వామ్య ప్రభుత్వాలు<br>• ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం<br>• ఎన్నికైన ప్రజాప్రతినిధుల మీద నియంత్రణ<br>• సమానత్వం – ప్రజాస్వామ్యం<br>• వివిధ స్థాయిలలో ప్రభుత్వం | • మైండ్ మ్యాపింగ్ – ప్రభుత్వం<br>• ప్రభుత్వ కార్యకలాపాలను తెలిపే కరపత్రాలు మరియు బ్రోచర్లు<br>• ప్రభుత్వ కార్యకలాపాలపై చర్చ<br>• క్షేత్రపర్యటన – అసెంబ్లీ సమావేశాలు<br>• నమూనా ఎన్నికలు | • వార్తాపత్రికల క్లిపింగ్స్‌ను చూపే చార్ట్<br>• భారతదేశ రాజకీయ పటం<br>• ఆంధ్రప్రదేశ్ రాజకీయ పటం |
| 13 | గ్రామ పంచాయితీలు | • గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య ప్రభుత్వం<br>• గ్రామసభ<br>• గ్రామ పంచాయితీల నిర్మాణం – గ్రామసభ<br>• వార్డులు<br>• గ్రామ పంచాయితీలలో రిజర్వేషన్లు<br>• ఎన్నికలు | • మైండ్ మ్యాపింగ్ – గ్రామ పంచాయితి<br>• గ్రామసభ నమూనా – ప్రదర్శన<br>• విజయవంతమైన గ్రామ పంచాయితీల కథలు<br>• సర్పంచ్ / వార్డు సభ్యునితో ఇంటర్వ్యూ<br>• పంచాయితీ పనులను తెలిపే కరపత్రం | • జిల్లా పటం<br>• స్థానిక ప్రభుత్వ స్థాయిలను తెలిపే ప్రవాహ చార్ట్ (ఫ్లో చార్ట్) |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | | • సర్పంచ్, ఉపసర్పంచ్, సెక్రటరీ<br>• గ్రామ పంచాయితీ విధులు<br>• నిధులు<br>• హాజిపల్లి సర్పంచ్ జంగమ్మతో కేస్‌స్టడీ<br>• గంగాదేవిపల్లి గ్రామ పంచాయితీకి సంబంధించిన కేస్‌స్టడీ<br>• మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ | • చర్చ – పంచాయితీ విధులు<br>• పరిశీలన – గ్రామ పంచాయితీ సందర్శన<br>• సంభాషణ – గ్రామస్థులతో పంచాయితీ ద్వారా లాభాలు | • పంచాయితీ విధుల ఛార్ట్<br>• పంచాయితీ నిధుల ఛార్ట్<br>• వార్డు సభ్యులు, సర్పంచ్ పేర్లతో ఛార్ట్ |
| 14 | పట్టణ ప్రాంతంలో స్థానిక స్వపరిపాలన | • మునిసిపాలిటీల ఏర్పాటు–భీమునిపట్నం<br>• మునిసిపాలిటీ – మొట్టమొదటి మునిసిపాలిటి<br>• మునిసిపాలిటీ / పురపాలకసంఘం విధులు<br>• మునిసిపాలిటీలకు నిధులు<br>• పురపాలక సంఘం కార్మికులు – చిన్నా మరియు నజ్మీ<br>• తెనాలి మునిసిపాలిటీ | • మైండ్ మ్యాపింగ్ – పట్టణ పాలన<br>• మునిసిపాలిటీ పనులను తెలుపు కరపత్రం మరియు బ్రోచర్లు.<br>• పురపాలక సంఘ కార్మికునితో ఇంటర్వ్యూ మరియు చర్చ<br>• ప్రభుత్వం, గ్రామ పంచాయితీ, పురపాలక సంఘం మీద క్విజ్ | • జిల్లా పటం<br>• ఆంధ్రప్రదేశ్ పటం |

## ఇతివృత్తం–IV : సామాజిక వ్యవస్థీకరణ మరియు అసమానతలు

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 15 | మన సమాజంలో వైవిధ్యం | • మన పరిసర ప్రాంతంలో వైవిధ్యం<br>• భారతదేశంలో వైవిధ్యం<br>• థార్‌ఎడారి మరియు సిక్కిం కేస్‌స్టడీ<br>• భిన్నత్వంలో ఏకత్వం – చీరాల – పేరాల ఉద్యమం<br>• దేశభక్తి గేయం | • మైండ్ మ్యాపింగ్ – భిన్నత్వంలో ఏకత్వం<br>• కథలు / పాత్రాభినయం / ఏకపాత్రాభినయం / నాటకీకరణ<br>• కూరగాయల సుమన్, విద్యార్థి సుమన్ మధ్య సంభాషణ<br>• నిజ జీవిత సన్నివేశాలపై తరగతిగది కార్యశాల | • థార్ ఎడారి, ఇతరములను చూపు భారతదేశ పటం<br>• ఆంధ్రప్రదేశ్ పటం |
| 16 | స్త్రీ, పురుష సమానత్వ దిశగా పయనం | • అమ్మాయిలు సహజంగా ఇలాగే ఉంటారా?<br>• అమ్మాయిలు, అబ్బాయిలు సహజంగా ఎలా ఉంటారు అనే దానిపై వ్యాఖ్య<br>• బాలబాలికల పెంపకం<br>• తగ్గుతున్న బాలికల, స్త్రీల నిష్పత్తి<br>• అక్షరాస్యతా స్థాయిలలో వ్యత్యాసాలు<br>• ఆస్తిహక్కు<br>• ఉపాధి<br>• గుర్తింపులేని స్త్రీ శ్రమ<br>• మారుతున్న నేటి పరిస్థితులు | • మైండ్ మ్యాపింగ్ – స్త్రీలు చేసే పనులు<br>• ఏకపాత్రాభినయం<br>• తరగతి గది కార్యశాల – పట్టికలను నింపడం<br>• స్త్రీ – పురుష సమానత్వంపై చర్చ | • వివిధ ప్రాంతాల స్త్రీ–పురుష నిష్పత్తి, అక్షరాస్యత రేటు దత్తాంశాల సేకరణ<br>• స్త్రీల జీవన స్థితిగతులపై సమాచార సేకరణ, విశ్లేషణ – వివిధ పట్టికలు |

## ఇతివృత్తం-V : మతం మరియు సమాజం

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 17 | ప్రాచీన కాలంలో మతం - సమాజం | వేటమీద, ఆహార సేకరణ మీద ఆధారపడిన సమాజం<br>• తొలి వ్యవసాయదారులు - పశుపోషకులు<br>• సింధూలోయ నాగరికతనాటి మతం<br>• వేదకాలం నాటి మతం<br>• చనిపోయిన పూర్వీకుల ఆరాధన-దక్కనులోని రాక్షసగూళ్ళు<br>• జనపదాలు-నగరాల కాలం నాటి కొత్త ప్రశ్నలు<br>• మరణం తర్వాత ఏం జరుగుతుంది?<br>• నాశనం లేనిది ఏది?<br>• పరివ్రాజకులు<br>• గౌతమ బుద్ధుడు | • మైండ్ మ్యాపింగ్ - మతం అంటే ఏమిటి?<br>• తరగతి గది కార్యశాల<br>• క్షేత్ర పర్యటన - మ్యూజియం | • వేదకాలం నాటి ప్రజలు స్థిరపడిన ప్రాంతాలను చూపు పటం<br>• సింధూలోయను చూపు భారతదేశ పటం<br>• బుద్ధుని మరియు ఇతరుల కథలు |
| 18 | దేవుని యందు ప్రేమ, భక్తి | • ప్రాచీన మతాచారాలు, విశ్వాసాలు<br>• హిందూ మతం<br>• భాగవతులు మరియు శైవులు<br>• కథకులు<br>• భక్తి ఉద్యమం<br>• అళ్వార్లు, నాయనార్లు<br>• క్రైస్తవ మతం<br>• ఇస్లాం మతం<br>• 'దేవుడొక్కడే' అనే భావన | • మైండ్ మ్యాపింగ్ - మత విశ్వాసాలు<br>• రామాయణ, మహాభారత కథలు<br>• వివిధ మతాల ఆరాధన స్థలాల సందర్శన<br>• చర్చ - వివిధ మతాల విశ్వాసాలు | • అన్ని మతాల ప్రార్థనా స్థలాలు<br>• రామాయణ, మహాభారతం నుండి సేకరించిన కథలు |

## ఇతివృత్తం–VI : సంస్కృతి మరియు సమాచారం

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 19 | భాష, లిపి, గొప్ప గ్రంథాలు | • భాష అంటే ఏమిటి?<br>• అనేక భాషలు ఎందుకు ఉన్నాయి?<br>• లిపి, రచనలు – వివిధ రకాల లిపులు<br>• లిపిని దేని మీద రాసేవారు?<br>• పద్యాలు, పాటలు, కథలు<br>• వేదాలు<br>• గొప్ప ఇతిహాసాలు – రామాయణం – మహాభారతం<br>• తమిళ సంగమ వాజ్మయం<br>• వైద్య, శస్త్ర చికిత్స రంగాలలో ఖగోళ, గణిత శాస్త్రాలలో విశిష్ట గ్రంథాలు | • మైండ్ మ్యాపింగ్ – భాష<br>• వివిధ లిపులపై – కృత్యాలు, తరగతి గది కార్యశాల<br>• చర్చ – భాషా ఉపయోగాలు | భారతదేశంలో ప్రాచీన కాలం నాటి సాహిత్యం మరియు శాస్త్రీయ విజయాలు<br>• పాటలు, కథల సేకరణ<br>• వివిధ లిపుల సేకరణ |
| 20 | శిల్పం, కట్టడాలు | • పురాతన రాతి మరియు కంచు శిల్పాలు<br>• మౌర్యుల కాలం నాటి శిల్పాలు<br>• బౌద్ధ స్థూపాలు, విహారాలు<br>• రాతిని తొలచిన చైత్యాలు – మొదటి దేవాలయాలు | • మైండ్ మ్యాపింగ్ – శిల్పాలు, ప్రాచీన కట్టడాలు<br>• శిల్పాలు, కట్టడాలు – PPT<br>• చర్చ – ప్రాచీన కట్టడాలు<br>• పరిశీలన – శిల్పాలు, దేవాలయాలు, ప్రాచీన కట్టడాలు | • దేశవ్యాప్తంగా ఉన్న వివిధ స్థూపాలు – విహారాలు<br>• ఇంటర్‌నెట్ నుండి రాతిని తొలచిన చైత్యాలు – ప్రదర్శన<br>• శిల్పాలు, కట్టడాల ఛాయాచిత్రాలు |

## తరగతి - 7

### ఇతివృత్తం-I : భూమి - వైవిధ్యం

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 1 | వివిధ రకాల పటాలను అర్థం చేసుకోవడం | • గుర్తులు - బిందువు, రేఖ, ప్రదేశం<br>• భౌతిక పటాలు<br>• భూమి మీద ఎత్తులను కొలవడం<br>• పటంలో ఎత్తులను చూపటం<br>• కాంటూరు రేఖలు<br>• ఎత్తులను చూపే పటాలవల్ల ఉపయోగాలు<br>• సముద్ర మట్టం | • మైండ్ మ్యాపింగ్ - పటాలు<br>• చర్చ, పటాలకు సంబంధించిన కృత్యాలు, గీయడం<br>• భారతదేశ పటంలో రాష్ట్రాలు - రాజధానులు చదవడం, భారతదేశ భౌతిక పటాన్ని చదవడం వంటి కృత్యాలు | • భారతదేశ రాజకీయ పటం<br>• కాంటూర్ రేఖలను వివరించే బంకమట్టి నమూనాలు<br>• వివిధ పటాలు |
| 2 | వర్షం - నదులు<br>పార్ట్ - I | • భాష్పీభవనం (నీరు ఆవిరి కావడం)<br>• మేఘాలు ఏర్పడటం - వర్షం కురియటం<br>• జలచక్రం<br>• అవపాతం<br>• ఆర్ద్రత<br>• పవనాలు, మేఘాలు<br>• ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతం<br>• వర్షమాపకం | • మైండ్ మ్యాపింగ్ - వర్షం<br>• గ్లోబు పరిశీలన<br>• జలచక్రం - PPT<br>• చర్చ - వర్షించడం, లాభాలు<br>• కృత్యం - వర్షమాపక తయారీ | • జలచక్రం చార్ట్<br>• ఋతుపవనాలను సూచించే భారతదేశ, ఆంధ్రప్రదేశ్ పటం |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | పార్ట్ – II | • నదులు – నదుల ప్రవాహం<br>• సెలయేరు వెడల్పయిన నదిగా రూపాంతరం చెందడం<br>• వరదమైదానాలు, వరదలు<br>• తుఫానులు, వరదల సమయాల్లో ఎదురయ్యే ఇబ్బందులు (విపత్తులు)<br>• విపత్తుల సమయంలో ప్రజలను ఏవిధంగా సంసిద్ధపరచాలి | • మైండ్ మ్యాపింగ్ – నదులు<br>• చర్చ – వరదలు, తుఫానుల వలన కలిగే నష్టాలు, విపత్తుల నిర్వహణ | • ఆంధ్రప్రదేశ్‌లోని నదుల పటం<br>• వాగు మరియు నదిగా రూపాంతరం చెందే బంకమట్టి నమూనాలు<br>• తుఫానులు, వరదలను చూపే చిత్రపటాలు |
| 3 | చెరువులు, భూగర్భజలాలు మొదటిభాగం | • చెరువులు<br>• చెరువులను ఎలా నిర్మించారు?<br>• చెరువుల ఉపయోగాలు, తరిగిపోతున్న చెరువులు | • మైండ్ మ్యాపింగ్ – చెరువులు<br>• చెరువులకు సంబంధించిన కథలు<br>• భూగర్భ జలాలను తిరిగి నింపడంపై చర్చ<br>• పరిశీలన – చెరువు | • భూగర్భ జల మట్టాలను చూపే చార్టు |
| | రెండవ భాగం | • భూగర్భ జలాలు<br>• నీటిమట్టం లేదా భూగర్భ జల మట్టం<br>• ఆంధ్రప్రదేశ్‌లోని శిలలు – భూగర్భ జలాలు<br>• భూగర్భ జలాలను తిరిగి నింపడం<br>• భూగర్భ జలాల నాణ్యత<br>• భూగర్భ జలాల వినియోగం | • మైండ్ మ్యాపింగ్ – భూగర్భ జలాలు<br>• చర్చ – భూగర్భ జలాల వినియోగం | • భూగర్భ జలాల సంరక్షణను తెలిపే చార్టు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 4 | మహాసముద్రాలు – చేపలు పట్టడం | • సముద్ర నిమ్నోన్నత స్వరూపం<br>• సముద్ర చలనాల రకాలు<br>• తరంగాలు<br>• ప్రవాహాలు<br>• పోటు–పాటు | • చర్చ, నాటకీకరణ, మైండ్ మ్యాపింగ్ – మహాసముద్రాలు<br>• మధ్యవర్తుల పాత్రపై చర్చ<br>• విద్యార్థుల నిత్యజీవిత అనుభవాలను పంచుకోవడం | • మహాసముద్ర నిమ్నోన్నతాలను చూపే చిత్రం<br>• ఆంధ్రప్రదేశ్ రాజకీయ పటం |
| | పార్ట్ – II | • తీరమైదానంలో మత్స్యకారుల గ్రామం<br>• చేపలు పట్టడం<br>• వలలు<br>• వ్యవసాయం – పశుపోషణ<br>• లవణీయత, తాగేనీరు<br>• సామాజిక జీవనం | • చర్చ – పశుపోషణ | • తీరంవద్ద చేపలుపట్టడం మొదలైన మత్స్యకారుల చిత్రాలు |
| 5 | యూరప్ | • యూరప్ ఉనికి<br>• పర్వతాలు, మైదానాలు, నదులు<br>• ద్వీపకల్పం, ద్వీపాలు, అఖాతాలు<br>• శీతోష్ణస్థితి, భూమధ్యరేఖ నుండి దూరం<br>• అట్లాంటిక్ మహాసముద్రం – దాని ప్రభావం<br>• పశ్చిమ పవనాలు<br>• కవోష్ణ సముద్ర ప్రవాహాలు<br>• పశ్చిమ ఐరోపా – సంవత్సరమంతా చిరుజల్లులు<br>• దక్షిణ ఐరోపాలో మధ్యధరా శీతోష్ణస్థితి<br>• భూమి, శీతోష్ణస్థితి, వ్యవసాయం<br>• సముద్ర మార్గాన్ని కనిపెట్టడం<br>• యూరప్‌లో పారిశ్రామిక విప్లవం | • మైండ్ మ్యాపింగ్ – ప్రపంచం, ఖండాలు<br>• చర్చ, జట్టు కృత్యాలు (పట్టికలు, మ్యాపులు) వర్ణన<br>• తరగతి గది కార్యశాల – పట నైపుణ్యాలు<br>• అట్లాస్ వినియోగం | • గ్లోబు<br>• యూరప్ పటం (భౌతిక, రాజకీయ)<br>• సముద్ర ప్రవాహాలను చూపు ప్రపంచ పటం<br>• యూరప్ ఔట్‌లైన్ పటం |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 6 | ఫ్రాన్స్ – ఐరోపాలో ఒక దేశం | • పరిచయం<br>• పర్వతాలు, మైదానాలు, పీఠభూములు<br>• శీతోష్ణస్థితి<br>• నాలుగు కాలాలు – వ్యవసాయం<br>• చలికాలం – వసంతకాలం, వేసవికాలం – శరత్కాలం<br>• పశువుల పెంపకం, పశుగ్రాసాలు<br>• ఫ్రెంచిపొలాలు – ఆధునిక వ్యవసాయం<br>• ఖనిజాలు – పరిశ్రమలు<br>• శక్తివనరులు – పారిశ్రామికీకరణ | • మైండ్ మ్యాపింగ్ – ఫ్రాన్స్<br>• కాలాలమీద చర్చ, జట్టు ప్రదర్శన, సెమినార్<br>• తరగతి గది కార్యశాల – పటనైపుణ్యాలపై<br>• అట్లాస్ వినియోగం | • యూరప్ రాజకీయ పటం<br>• ఫ్రాన్స్ (రాజకీయ, భౌతిక పటం) |
| 7 | ఆఫ్రికా | • ఆఫ్రికా – విశాలమైన పీఠభూమి<br>• శీతోష్ణస్థితి<br>• అత్యధిక, మధ్యస్తంగా, అతితక్కువ లేదా పరిమిత వర్షపాతం ఉన్న ప్రాంతాలు<br>• ఆఫ్రికా ప్రజలు<br>• ఆఫ్రికా తీరప్రాంతం<br>• బానిసల వర్తకం<br>• యూరప్ వలసలు<br>• స్వతంత్ర ఆఫ్రికా | • మైండ్ మ్యాపింగ్ – ఆఫ్రికా<br>• పటనైపుణ్యాలపై తరగతి గది కార్యశాల<br>• అట్లాస్ వినియోగం | • ఆఫ్రికా (రాజకీయ పటం)<br>• ఆఫ్రికా ఔట్‌లైన్ పటం |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 8 | నైజీరియా – ఆఫ్రికాలో ఒక దేశం | • కాలాలు<br>• నైజీరియా సహజ వృక్షజాలం<br>• సుందరవన అడవులు<br>• భూమధ్యరేఖా ప్రాంతపు అడవులు<br>• సవన్నా<br>• నైజీరియా సహజ ప్రాంతాలు<br>• ప్రజలు<br>• వ్యవసాయం<br>• దక్షిణ నైజీరియాలో పంటలు<br>• ఉత్తర నైజీరియాలో వ్యవసాయం, పశుపోషణ<br>• ఖనిజ తైలాలు | • చర్చ – నైజీరియా జట్టు పని<br>• పటనైపుణ్యాలపై తరగతి గది కార్యశాల<br>• అట్లాస్ వినియోగం<br>• ఆఫ్రికా మరియు భారత దేశాలలోని కాలాలను, సహజ వృక్ష సంపదను, ప్రజలను, వ్యవసాయంను పోల్చడంపై చర్చ | • ఆఫ్రికా పటం – నైజీరియా<br>• ఆఫ్రికా వివిధ పంటలను చూపే చిత్రం<br>• నైజీరియా ఔట్‌లైన్ పటం |

## ఇతివృత్తం–II : ఉత్పత్తి, వినిమయం – జీవనాధారం

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 9 | చేతివృత్తులు – చేనేత వస్త్రాలు<br>పార్ట్ – I | • అందుగుల గ్రామానికి చెందిన బుట్టల అల్లకందారు – పోలయ్య<br>• నగరంలో మురికివాడలు – బుట్టలు అల్లేవారు | • మైండ్ మ్యాపింగ్ – చేతివృత్తులు<br>• పాఠ్యాంశానికి సంబంధించిన కేస్ స్టడీలు, కథలు, మైండ్ మ్యాపింగ్<br>• క్షేత్ర పర్యటన – చేతి ఉత్పత్తులు – కుటుంబాలు | • ఆంధ్రప్రదేశ్ పటం |
| | పార్ట్ – II | • చేనేత కార్మికులు – పోచంపల్లి<br>• చీర నేయడంలో వివిధ దశలు<br>• దారానికి రంగులు అద్దడం<br>• పడుగు – పేక<br>• చేనేత కార్మికుల సమస్యలు–సహకారసంఘాలు | • మైండ్ మ్యాపింగ్ – బట్టల తయారీ | • ఆంధ్రప్రదేశ్ రాజకీయ పటం<br>• దారం చుట్టడం, కండెలు చుట్టడం, డిజైన్‌లు వేయడంకి సంబంధించిన వస్తువులు చూపడం<br>• చీర అంచులు (ఇక్కత్) |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 10 | పారిశ్రామిక విప్లవం | • వ్యాపారుల నియంత్రణ పెరగడం<br>• పారిశ్రామిక విప్లవ ప్రారంభం (1750–1850)<br>• జేమ్స్ వాట్ ఆవిష్కరణ<br>• ఉత్పత్తిలో ఫ్యాక్టరీ విధానం<br>• 19వ శతాబ్దపు బాలకార్మికుని అనుభవం<br>• తొలి ఫ్యాక్టరీలలో పరిస్థితులు<br>• శక్తి ఆధారాలు – పారిశ్రామికాభివృద్ధి<br>• రవాణా రంగంలో విప్లవం<br>• పారిశ్రామిక ఉత్పత్తులు – వర్తకం<br>• పట్టణీకరణ – మురికివాడలు | • మైండ్ మ్యాపింగ్ – పరిశ్రమలు<br>• చర్చ – ఫ్యాక్టరీలు<br>• పారిశ్రామిక విప్లవ ప్రభావాలపై చర్చ<br>• బాలకార్మికునితో ఇంటర్వ్యూ | • ప్రపంచ పటం<br>• చిత్రాలు – పరిశ్రమలు, కార్మికులు, మురికివాడలు |
| 11 | ఫ్యాక్టరీలో ఉత్పత్తి – కాగితపు పరిశ్రమ | • ఆంధ్రప్రదేశ్‌లో కాగితపు పరిశ్రమలు<br>• ముడిసరుకులు<br>• కాగితపు పరిశ్రమలు – కనుమరుగవుతున్న వెదురు<br>• కాగితం అమ్మకాలు<br>• కాగితపు పరిశ్రమలో పని<br>• కాగితపు పరిశ్రమ ఎవరి సొంతం?<br>• కాగితపు పరిశ్రమలు – కాలుష్యం – నియంత్రణ | • మైండ్ మ్యాపింగ్ – కాగితం తయారీ<br>• ఒక పరిశ్రమకు క్షేత్ర పర్యటన<br>• క్షేత్ర పర్యటన – ఫ్యాక్టరీలు<br>• కాలుష్యానికి కారణమవుతున్న ఫ్యాక్టరీలపై చర్చ | • ప్రపంచ పటం<br>• ఆంధ్రప్రదేశ్ పటం<br>• కాగితం తయారీ ప్రక్రియలను చూపు చిత్రం |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 12 | రవాణా వ్యవస్థ ప్రాధాన్యత | • ఆంధ్రప్రదేశ్‌లో రవాణా వ్యవస్థ<br>– రోడ్డు మార్గాలు<br>– రైలు మార్గాలు<br>– వాయు మార్గాలు<br>– జల మార్గాలు<br>• రోడ్ల ఉపయోగాలు – ఉత్పత్తి అమ్మకాలు<br>• రవాణా కార్యకలాపాలు – ఉపాధి<br>• రవాణా సేవలు, ఎంపిక<br>• జనాభా రద్దీ, కాలుష్యం<br>• సురక్షిత ప్రయాణం<br>• రోడ్డు భద్రతా వారోత్సవాలు | • మైండ్ మ్యాపింగ్ – రవాణా మార్గాలు, సాధనాలు<br>• చర్చ – రవాణా<br>• వివిధ రవాణా సౌకర్యాల పరిశీలన<br>• రవాణా పద్ధతులు – ఉపయోగాలు – చర్చ<br>• కార్మికుల సమస్యలు<br>• చర్చ – కాలుష్యరహిత రవాణా, రోడ్డు భద్రత | • ఆంధ్రప్రదేశ్ పటం<br>• రోడ్డు మార్గాలు, జల మార్గాలు, వాయు మార్గాలు, రైలు మార్గాలు – చిత్ర పటాలు<br>• రోడ్డు భద్రతా చర్యలపై పోస్టర్ |

## ఇతివృత్తం–III : రాజకీయ వ్యవస్థలు – పరిపాలన

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 13 | కొత్త రాజ్యాలు, రాజులు<br>పార్ట్ – I | • కొత్త రాజవంశాల పుట్టుక<br>• ప్రశస్తి – భూదానాలు<br>• రాజ్యాలలో పరిపాలన<br>• సంపద కోసం సంగ్రామం<br>• మహమూద్ గజని<br>• చహమనులు | • పాఠ్యాంశానికి సంబంధించిన కథలు, మైండ్ మ్యాపింగ్<br>• చర్చ – రాజుల పరిపాలన | • భారతదేశ పటం<br>• రాజుల చిత్రాలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | పార్ట్ – II | • చోళులు<br>• ఉరయూర్ నుంచి తంజావూరు వరకు<br>• అద్భుత దేవాలయాలు – కాంస్య శిల్పకళ<br>• వ్యవసాయం – నీటిపారుదల<br>• భూమి రకాలు<br>• శాసన విషయాలు, గ్రంథాలు | • చర్చ – చోళుల పరిపాలన | • భారతదేశ పటం |
| 14 | ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావం – కాకతీయులు | • ఓరుగల్లులో కాకతీయ సామ్రాజ్య ఆవిర్భావం<br>• కాకతీయ పాలకులలో ముఖ్యులు<br>• రుద్రమ దేవుడు<br>• రుద్రమ దేవి<br>• నాయంకర విధానం<br>• వ్యవసాయాభివృద్ధి – దేవాలయాల నిర్మాణం<br>• వ్యాపారం<br>• కాకతీయుల పాలన – ముగింపు | • వీడియో, చర్చ – కాకతీయుల పరిపాలన<br>• కథలు | • ఆంధ్రప్రదేశ్ పటం<br>• కాకతీయ పాలకుల ఫ్లోచార్ట్<br>• ఛాయాచిత్రాల సేకరణ<br>• కాకతీయుల వాస్తు మరియు శిల్పకళ |
| 24 | విపత్తులు – నిర్వహణ | • విపత్తు నిర్వహణ – అవగాహన<br>• విపత్తులు – రకాలు<br>• ప్రకృతి విపత్తులు<br>• సునామి – రాకముందు ఏం చేయాలి, వచ్చినప్పుడు ఏం చేయాలి, తరువాత ఏం చేయాలి<br>• కరువు – కరువు ప్రభావం – కరువును ఎదుర్కోవటం ఎలా?<br>• వర్షపు నీటి నిల్వ వాటర్‌షెడ్ అభివృద్ధి | • వైపరీత్యాలను ఎలా ఎదుర్కోవచ్చో వివరిస్తారు<br>• సునామి అంటే ఏమిటో వివరిస్తారు<br>• విపత్తుల నిర్వహణ అంటే ఏమిటో వివరిస్తారు<br>• కరువు – దాని ప్రభావంను వివరిస్తారు<br>• వాటర్ షెడ్ అభివృద్ధి భావనను వివరిస్తారు<br>• వైపరీత్యాలను ఎలా నివారించవచ్చు, ఎలా ఎదుర్కోవచ్చో వివరిస్తారు | • "కరువు" అంశాన్ని చదివి వ్యాఖ్యానిస్తారు<br>• "సునామీల గురించి ముందుగా పసిగట్టడం" చదివి వ్యాఖ్యానిస్తారు | • తమ ప్రాంతంలో నీటి వృథా ఎలా జరుగుతున్నది – సమాచారాన్ని సేకరిస్తారు<br>• ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి, వార్తా పత్రికల నుండి సమాచారాన్ని సేకరిస్తారు | • తమ ప్రాంతంలో సంభవించిన లేదా టి.వి.లో చూసిన ప్రకృతి విపత్తుల పట్ల ప్రతిస్పందిస్తారు<br>• ప్రకృతి విపత్తులు ఎదుర్కొనేందుకు తీసుకోవల్సిన ముందు జాగ్రత్తలను సూచిస్తారు | • భారతదేశ పటంలో ఇటీవల ప్రకృతి విపత్తులు సంభవించిన ప్రదేశాలను / రాష్ట్రాలను గుర్తిస్తారు<br>• ఆంధ్రప్రదేశ్ పటంలో ఎక్కువగా కరువుకు గురయ్యే ప్రాంతాలను గుర్తిస్తారు | • తమ ప్రాంతంలో కరువు ఏర్పడినప్పుడు ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రశంసిస్తారు<br>• వాటర్ షెడ్ అభివృద్ధి పథకాన్ని ప్రశంసిస్తారు<br>• విపత్తులు ఏర్పడినప్పుడు సైన్యం అందిస్తున్న సేవలను అభినందిస్తారు<br>• విపత్తులను హెచ్చరించడంలో సమాచార రంగం చేస్తున్న కృషిని అభినందిస్తారు.<br>• నీటి వృధాను అరికట్టడానికి కరపత్రాన్ని తయారుచేస్తారు |

## ఇ) 6 నుండి 8 తరగతులు – ఉపాధ్యాయులకు సూచనలు

- సామాజిక శాస్త్రాల భావనలకు ఒక సమగ్ర విధానాన్ని అనుసరించడానికి ఈ పుస్తకంలో ప్రయత్నించాం. ఇది జాతీయ, రాష్ట్ర పాఠ్య ప్రణాళికా చట్రానికి అనుగుణంగా ఉంది. పదో తరగతి తరవాతే విషయవారీ విభజన చేయాలని ఇవి చెబుతున్నాయి. చరిత్ర, అర్థశాస్త్రం, పౌరశాస్త్రం, భౌగోళికశాస్త్రం అని వివిధ విభాగాల కింద ఇంతవరకు బోధిస్తూ వచ్చారు. అయితే, వీటిల్లో చర్చించే అంశాలు ఒకదానితో ఒకటి మిళితమై ఉండేవి. ఈ పాఠ్యపుస్తకంలోని విషయ సూచిక పేజీ గమనించినట్లైతే ఆరు అంశాల కింద వివిధ భావనలను చర్చించామని అర్థమవుతుంది.
- ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠ్యపుస్తకాన్ని తరగతికి తెచ్చి దాని ఆధారంగా నేర్చుకునేలా దీనిని తీర్చిదిద్దాం. పాఠ్యపుస్తకాన్ని తరగతి గదిలో చదివి, చర్చించటం చాలా ముఖ్యం.
- **పాఠాలలో భాష :** పిల్లలకు తేలికగా అర్థమయ్యేలా పాఠాలు రాసే ప్రయత్నం చేశాం. అయితే వివరణ, స్పష్టత ఇవ్వాల్సిన కొన్ని పదాలు ఉన్నాయి. సమాచారం దట్టించి ఉండే పాఠాలను రాయలేదు. చర్చిస్తున్న భావనకు సంబంధించి ఉదాహరణలు ఇవ్వటానికి ప్రయత్నించాం. ప్రతి అధ్యాయంలో కొన్ని కేంద్ర భావనలు ఉన్నాయి. వీటిని సాధారణంగా ఉపశీర్షికలుగా ఇచ్చాం. ఒక కాలాంశములో దాదాపు 2–3 ఉపశీర్షికలు బోధించడానికి వీలవుతుంది.
- ఈ పాఠ్యపుస్తకంలో భిన్న రచనాశైలులు ఉపయోగించాం. 8వ తరగతిలోని పాఠం 9లో మాదిరి కొన్నిసార్లు కిరణ్, సరిత వంటి కల్పిత కథనాలు ఉంటాయి. ఇవి కల్పితాలే అయినప్పటికీ ఆ భావనను వివరించటానికి వివిధ వాస్తవాల ఆధారంగానే రాశాం. పాఠం 6లో సింగరేణి బొగ్గుగనుల మాదిరి కొన్ని కేస్‌స్టడీలు ఉన్నాయి. పాఠం 14లో చట్టం చేసే అధికారాలు వివరించటంలో సమాచార పట్టిక రూపంలో పొందుపరిచి ఉంది. ఈ విధంగా భిన్న శైలుల ద్వారా భావనలను వివరించాం.
- **పాఠం మధ్య, పాఠం చివరి ప్రశ్నలను ఉపయోగించటం :** పాఠం మధ్యలో ప్రశ్నలు ఉండటం మీరు గమనించి ఉంటారు. ఈ ప్రశ్నలను వదిలిపెట్టవద్దు. బోధన – అభ్యసన ప్రక్రియలో ఇవి సమగ్ర భాగం. ఇవి భిన్నమైన ప్రశ్నలు. మీరు చదివిన అంశాలను క్రోడీకరించటానికి, అంచనా వేయటానికి కొన్ని ప్రశ్నలు ఉపయోగపడతాయి లేదా అంతకు ముందు ఉపశీర్షికలో చదివిన దానికి సంబంధించి మరికొంత సమాచారం సేకరించటానికి మరికొన్ని ప్రశ్నలు ఉపయోగపడతాయి. ఈ ప్రశ్నలకు సమాధానాలు మీరు చెప్పవద్దు. తమంతట తాము సమాధానాలు కనుక్కోవటానికి విద్యార్థులకు అవకాశం ఇవ్వండి. ఈ ప్రశ్నలను అర్థం చేసుకోవటానికి, సమాధానాల గురించి ఒకరితో ఒకరు చర్చించుకోవటానికి విద్యార్థులను అనుమతించండి.
- **ఈ పుస్తకంలో వివిధ రకాల ప్రశ్నలు ఉన్నాయి :**

  1) విద్యార్థులను తమ అనుభవాలను రాయమనటం.
  2) పాఠంలో ఇచ్చిన ఉదాహరణలతో తమ అనుభవాలను పోల్చమనటం.
  3) పాఠ్యపుస్తకంలో ఇచ్చిన రెండు – మూడు పరిస్థితులను పోల్చమనటం.
  4) ఒక కేస్ స్టడీ లేదా పరిస్థితిపై తమ అభిప్రాయం తెలియజేయమనే ప్రశ్నలు (విద్యార్థుల అభిప్రాయాలు అడిగినప్పుడు అవి అందరివీ ఒకే రకంగా ఉండాలని లేదు, అందరినీ తమతమ అభిప్రయాలను వ్యక్తపరచనివ్వండి.
  5) పాఠంలో వివరించిన పరిస్థితిని మూల్యాంకనం చేసే ప్రశ్నలు.

- తరగతి గదిలో ఈ ప్రశ్నలను ఉపాధ్యాయులు భిన్న రీతులలో ఉపయోగించుకోవచ్చు. కొన్ని ప్రశ్నల సమాధానాలు నోటు పుస్తకంలో రాయించవచ్చు. కొన్నింటిని చిన్న బృందంలో చర్చింపచేయవచ్చు. కొన్నింటిని వ్యక్తిగత కృత్యాలుగా మలచవచ్చు. అన్ని సందర్భాలలోనూ విద్యార్థులను తమ సొంత మాటలలో రాసేలా ప్రోత్సహించండి. అందరు విద్యార్థులు మూసపోతలాగా ఒకే సమాధానం రాసేలా సూచనలు ఇవ్వవద్దు.
- ప్రతి పాఠంలో చుట్టూ గీతలతో కొంత సమాచారం ఉంది. పాఠంలో చర్చించిన భావనలకు అదనపు సమాచారాన్ని ఇవి తరచు ఇస్తాయి. వీటిని తరగతిలో చర్చించటం చాలా ముఖ్యం వాటి చుట్టూ కృత్యాలను కూడా రూపొందించండి. అయితే వీటిని మూల్యాంకనంలో భాగం చేయవద్దు.
- **పాఠ్యపుస్తకంలో ఉపయోగించిన చిత్రాలు :** సంప్రదాయ పాఠ్యపుస్తకాలలో చిత్రాలు పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దటానికి ఉపయోగపడతాయి. అయితే పాఠానికి ఉన్నంత ప్రాముఖ్యత ఈ పుస్తకంలోని చిత్రాలకు కూడా ఉంది. కథనానికి చిత్ర రూపం ఇవ్వటానికి చట్టం, న్యాయం, పాఠంలో మాదిరి కొన్ని చిత్రాలు ఉండవచ్చు. వివిధ సామాజిక, రాజకీయ ఉద్యమాలలోని నేతల చిత్రాలు ఇచ్చి ఉండవచ్చు. మిగిలిన అన్ని సందర్భాలలో పాఠం ఎంత ముఖ్యమో, చిత్రాలు కూడా అంతే ముఖ్యం. ఇవి భావనలను వివరించటానికి ఉపయోగపడతాయి. లేదా పాఠ్యాంశంలోని భావానికి చిత్రరూపం ఇస్తాయి. అనేక రకాల చిత్రాలను ఉపయోగించటానికి ప్రయత్నించాం : ఫోటోలు, రేఖా చిత్రాలు, వ్యంగ్య చిత్రాలు, గోడ పత్రికలు మొదలైనవి. ఇవి వివిధ చారిత్రిక కాలాలకు సంబంధించినవి. భాషలోని శైలి, వైవిధ్యత మాదిరిగానే చిత్రాలలో సైతం వైవిధ్యత ఉంది.
- **పటాలు, పట్టికలు, రేఖా చిత్ర పటాలు :** ఈ పుస్తకంలోని పటాలు మనకు భౌగోళిక, ఆర్థిక, రాజకీయ, చారిత్రక అంశాలను తెలియచేస్తాయి. విషయాన్ని ఆసక్తిగొలిపే రీతిలో తెలియచేయటానికి వీటిని ఉపయోగించాం. పట్టికలు, రేఖా చిత్ర పటాలు కూడా మీకు కనపడతాయి. పట్టికలను, రేఖా చిత్ర పటాలను చదవటం సామాజిక శాస్త్రాలలో తప్పనిసరి. భావనలను వివరించటంలో ఇవి తరచు మరింత స్పష్టతను ఇస్తాయి.
- **ప్రాజెక్టు పనులు :** పుస్తకంలో వివిధ ప్రాజెక్టులను సూచించాం. అన్ని ప్రాజెక్టులను చేపట్టటం సాధ్యం కాకపోవచ్చు. పాఠ్యపుస్తకం చదవటం ద్వారా అంశాల అన్ని భావనలను బోధించలేం. ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులకు సమాజంలోని వ్యక్తులతో వ్యవహరించటం తెలుస్తుంది. కొత్త సమాచారం సేకరించి తమదైన పద్ధతిలో అమర్చి ప్రదర్శిస్తారు. ముఖాముఖికి ప్రశ్నలు తయారుచేయటం, బ్యాంకు సందర్శనకు ఏర్పాట్లు చేయటం, తాము సేకరించిన సమాచారాన్ని చిత్రాలు, పట్టికలు లేదా రేఖాచిత్ర పటాలతో గణాంకాలు ఉపయోగించి అందరికీ తెలియచేయటానికి సిద్ధం కావటం వంటివి సామాజిక శాస్త్రాల నైపుణ్యాలలో ముఖ్యమైనవి. ఇవి బృందాలలో పనిచేయటానికి, ఒకరి వివరాలు, అభిప్రాయాలు మరొకరితో పంచుకోవటానికి ఇవి ప్రోత్సహిస్తాయి.
- **ముఖ్య సూచన :** బోధన పాఠ్యపుస్తకానికే పరిమితం కారాదు. పాఠ్యపుస్తకం ఒక బోధనోపకరణం మాత్రమే. పాఠ్యాంశ బోధనలో పాఠంలో లేని పాఠ్యాంశాలకు సంబంధించిన బడి బయటి, స్థానిక అంశాలను జోడిస్తూ పాఠాలను బోధించాలి. దీనికోసం బోధనకు ముందుగానే అన్ని పాఠ్యాంశాలను ఆమూలాగ్రం చదివి, అవసరమయిన వనరులను ఉపాధ్యాయులు సమకూర్చుకోవాలి. నిరంతరం అదనపు సమాచారాన్ని చదువుతూ, సేకరిస్తూ కాలానుగుణంగా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ఉండాలి.

# 6. సెకండరీ స్థాయి (9, 10 తరగతులు) విద్యాప్రణాళిక, పాఠ్యాంశాలు

## అ) 9వ, 10వ తరగతుల సాంఘికశాస్త్ర లక్ష్యాలు

## (చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం)

- తొలి ఆధునిక యూరోపియన్ల సంస్కృతి, మతము, ఆలోచనలను గూర్చి తెలుసుకొనుట.
- సామాజిక, ఆర్థిక అభివృద్ధులను పరిశోధించుట.
- ఆధునిక ప్రపంచ నిర్మాణంలో మారుతున్న పోకడలను అంచనావేయుట.
- భారత మరియు యూరోపియన్ పోకడల మధ్య పోలికలు, భేదాలను గుర్తించుట.
- పారిశ్రామిక విప్లవం యొక్క ప్రధాన అంశాలను తెలుసుకొనుట.
- పారిశ్రామిక వర్గం, ముఖ్యంగా బాలకార్మికుల జీవితాల నాటకీకరణ.
- ఆధునిక యూరోపియన్ జాతీయతావాద పోరాటాల వివిధ పోకడలను అధ్యయనంచేయుట.
- జాతీయవాదము మరియు ప్రజాస్వామ్యాల వివిధ నమూనాలను పోల్చుట.
- ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోని వలసవాదంలోని వివిధ దశలను తెలుసుకొనుట.
- వలసవాద సిద్ధాంతాలలో వచ్చిన మార్పులను కనుగొనుట.
- ప్రజాస్వామ్యానికి, ఇతర పరిపాలనా విధానాలకి మధ్యన భేదాలను తెలుసుకొనుట.
- ఆధునిక రాజకీయంలో ప్రజాస్వామ్యం యొక్క ఔచిత్యాన్ని అంచనావేయుట.
- ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వాలను పోల్చుట.
- పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను గూర్చి తెలుసుకొనుట.
- ప్రజాస్వామ్యంలో హక్కుల ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకొనుట.
- భారత రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు, బాధ్యతల అనుబంధ ప్రాముఖ్యతని పోల్చుట.
- వివిధ నిరసన ఉద్యమాల ఉద్దేశ్యాలను అంచనావేయుట మరియు పోల్చుట.

- భారత సమాజంపై వలసవాద సిద్ధాంతాల ప్రభావాన్ని పరిశోధించుట.
- బాలికా మరియు మహిళా సంరక్షణ చట్టాల గూర్చి తెలుసుకొనుట.
- విపత్తుల పరిణామాలను అర్థం చేసుకొనుట.
- రవాణా విద్య – నియమ, నిబంధనలను తెలుసుకొనుట (ట్రాఫిక్ రూల్స్)
- రవాణా సంకేతాలను అర్థం చేసుకొనుట.
- విపత్తులకు సంబంధించిన చేయాల్సిన, చేయకూడని పనులను తెలుసుకొనుట.

## భూగోళశాస్త్రము & అర్థశాస్త్రము

- అక్షాంశ, రేఖాంశాల మధ్య భేదాలను తెలుసుకొనుట.
- భూ ఉపరితల చలనాలను అర్థం చేసుకొనుట.
- భూమికి ఇతరగ్రహాలకు మధ్యన ఉన్న తేడాలను గుర్తించుట.
- వాతావరణ పొరలను మానవ సహాయకారి జోన్లుగా వర్గీకరించుట.
- భారతదేశంలో వ్యవసాయ ప్రాముఖ్యతను, వ్యవసాయ అనుకూల పరిస్థితులను అర్థం చేసుకొనుట.
- వ్యవసాయంలో ఆహార మరియు వాణిజ్య పంటల సాగుదలల మధ్య భేదాలను తెలుపుట.
- వస్తువుల తయారీకి మానవ శక్తి మరియు వస్తువులు ప్రధాన వనరులని అర్థం చేసుకొనుట.
- వ్యవసాయ ఆధారిత పరిశ్రమకు, ఖనిజ ఆధారిత పరిశ్రమకు మధ్యనగల భేదాలను అర్థం చేసుకొనుట.
- ఆదాయము మరియు ఉద్యోగ కల్పనల ఆధారంగా సేవారంగాన్ని వర్గీకరించుట.
- బ్యాంకులను సేవా మరియు వాణిజ్య బ్యాంకులుగా వర్గీకరించుట.
- ఋణాలను వ్యక్తిగత, వ్యవసాయ మరియు పారిశ్రామిక ఋణాలుగా తెలుపుట.
- జీవన వ్యయాన్ని గ్రామీణ మరియు పట్టణ వ్యయాలుగా వర్గీకరించుట.
- పన్నులను ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా అర్థం చేసుకొనుట.
- ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నుల మధ్యన ఉన్న భేదాలను తెలుపుట.
- ప్రభుత్వం పరోక్ష పన్నులపైననే ఎందుకు ఎక్కువగా ఆధారపడుతుందో కారణాలను తెలుపుట.

## ఆ) తరగతి వారీగా పాఠ్యాంశాల వివరాలు

### తరగతి - 9 (భూగోళశాస్త్రం, అర్థశాస్త్రం - పార్టు-I)

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 1 | భూమి - మనం | • విశ్వం, సూర్యుడు మరియు భూమి<br>• భూమి ఒక గ్రహం<br>• భూమి పరిణామం<br>• భూమి అంతర్గత నిర్మాణం<br>• భూ పటలం యొక్క కదలికలు<br>• భూమి గ్రిడ్ వ్యవస్థ<br>• అక్షాంశాలు, రేఖాంశాలు<br>• రేఖాంశాలు - పటాల పొడవు - ప్రపంచ కాల మండలాలు | • మైండ్ మ్యాపింగ్ - భూమి<br>• తరగతి కార్యశాల - భూమి అంతర్గత నిర్మాణం<br>• కృత్యము - గ్లోబు ఉపయోగించుట<br>• కృత్యము - ప్రపంచకాల మండలాలను గుర్తించుట<br>• చర్చ - వివిధకాల మండలాలు | • గ్లోబు<br>• యూట్యూబ్ - ఆకాశాన్ని తిలకించుట<br>• ప్రపంచ పటం - కాల మండలాలు<br>• అంతరిక్షం వీడియో |
| 2 | భూమి - ఆవరణములు | • 1.శిలావరణం, 2.జలావరణం, 3.వాతావరణం, 4. జీవావరణం<br>• శిలావరణం - భూస్వరూపాలు జిగ్ సా పజిల్, కదులుతున్న ఫలకాలు నిదాన - ఆకస్మిక కదలికలు<br>• నీరు, గాలి, భూమి ఉపరితలాన్ని మార్చివేసే విధానం - శిలాశైథిల్యం, క్రమక్షయం, రవాణా, నిక్షేపణ<br>• నీటి ప్రభావం<br>• హిమానీ నదాల ప్రభావం, అలలు మరియు గాలిప్రభావం<br>• వృక్షజాలం, మానవుల ప్రభావం | • మైండ్ మ్యాపింగ్ - భూమిపైన ఉండే అంశాలు<br>• PPT ప్రపంచ పలకాల పటం<br>• అగ్ని పర్వతం - PPT<br>• కృత్యం - భూస్వరూపాల క్రమము - వార్తాపత్రికలు, మ్యాగజైన్స్ నుండి చిత్రాల సేకరణ | • ప్రపంచం - అవుట్‌లైన్ మ్యాప్<br>• ఫలక చలనాలను సూచించే ప్రపంచపటం<br>• భూస్వరూపాలు - యూట్యూబ్ (అగాధదరులు, లోయలు, జలపాతాలు, గ్లేసియర్స్ మొదలగునవి)<br>• అట్లాస్ |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 3 | జలావరణం | • జలచక్రం – దశలు<br>• నీటి వనరులు – మహాసముద్రాలు<br>• మహాసముద్రాల ఉపరితలం<br>• మహా సముద్రాల లవణీయత<br>• సముద్రాల ఉష్ణోగ్రత<br>• మహా సముద్రాల ప్రవాహాలు – కారణాలు<br>• వనరులుగా మహాసముద్రాలు | • మైండ్ మ్యాపింగ్ – జలభాగం జలచక్రం కృత్యమును తయారుచేయుట<br>• వీడియోక్లిప్ – జలచక్రం<br>• సముద్ర ప్రవాహాలు – PPT<br>• ప్రపంచపటంలో సముద్ర ప్రవాహాలను గమనించుట. | • జలచక్రం – చార్ట్<br>• ప్రపంచ పటం – మహాసముద్రాల ప్రవాహాలు<br>• బాల్టిక్ సముద్రం, మృత సముద్రము – యూట్యూబ్‌లో చూచుట |
| 4 | వాతావరణం | • వాతావరణం<br>• పీడన మేఖలలు – ప్రపంచ పవనాలు<br>• పవనాల వర్గీకరణ<br>• వాతావరణం – శీతోష్ణస్థితి<br>• ఆర్ద్రత, అవపాతం మరియు ద్రవీభవనం<br>• అవపాత రూపాలు<br>• వర్షపాతం రకాలు – ప్రపంచ వ్యాప్తంగా వర్షాలు | • మైండ్ మ్యాపింగ్ – వాతావరణం<br>• గ్లోబు – పీడనమేఖలలు – వీడియోలో చూడడం<br>• వర్షపాత సమాచారాన్ని సేకరించుట | • పీడన మేఖలలు – యూ ట్యూబ్<br>• గ్లోబు |
| 5 | జీవావరణం | • జీవావరణం<br>• సహజ వృక్షజాలం<br>• ఉష్ణమండల సతత హరిత, ఆకురాల్చే అడవులు<br>• సమశీతోష్ణ సతత హరిత, ఆకురాల్చే అడవులు<br>• మధ్యధరా, శృంగాకారపు అడవులు<br>• గడ్డి భూములు<br>• మానవ సమాజం, పర్యావరణం<br>• పరిశ్రమలు – కాలుష్య, వ్యర్థ పదార్థములు<br>• వనరులు అంతరించిపోవటం | • మైండ్ మ్యాపింగ్ – జీవావరణం<br>• చర్చ – ఆహారగొలుసు<br>• తరగతి గది కార్యశాల – సహజ వృక్షజాలం | • ప్రపంచ పటం – వివిధ స్థలాలు, ప్రాంతాలను గుర్తించుట |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 6 | భారత దేశంలో వ్యవసాయం | • వ్యవసాయ విధానాలు – జీవనాధార, వాణిజ్య వ్యవసాయం<br>• పంటకాలాలు<br>• ప్రధాన పంటలు – వరి, గోధుమ మొ॥<br>• ఆహార పంటలు – ధాన్యేతరములు<br>• ఆహారేతర పంటలు – రబ్బరు, పత్తి మొ॥నవి<br>• వ్యవసాయం ప్రాముఖ్యత<br>• భారతీయ రైతులు – చిన్న కమతాలు కలిగి ఉన్నవారు<br>• వ్యవసాయ ఉత్పత్తి సహజ కారకాల మీద ఆధారపడి ఉంటుంది<br>• మొదటిదశ – నీటిపారుదల సౌకర్యాల అభివృద్ధి, ఆనకట్టల నిర్మాణం<br>• రెండవ దశ (1966–1990) హరిత విప్లవం, దాని విస్తరణ<br>• వర్షాధార వ్యవసాయం<br>• హరిత విప్లవం యొక్క ప్రభావం<br>• మూడవదశ (1990 నుండి నేటి వరకు) వ్యవసాయ సంస్కరణల తరవాత<br>• వ్యవసాయ ఉత్పత్తులలో విదేశీ వ్యాపారం<br>• సేంద్రీయ వ్యవసాయం – Case study (వ్యక్తి అధ్యయనం) | • మైండ్ మ్యాపింగ్ – వ్యవసాయం<br>• క్షేత్ర పర్యటన – పంటలు – తోటలు<br>• కృత్యము – పట నైపుణ్యము | • వివిధ రకాల ధాన్యాలు<br>• చిరు ధాన్యాలు<br>• భారతదేశ పటం<br>• ధాన్యం ఉత్పత్తి యొక్క దత్తాంశము |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 7 | భారత దేశంలో పరిశ్రమలు | • పరిశ్రమల స్థాపనకు మౌళిక అవసరాలు<br>• పరిశ్రమలు నెలకొల్పే ప్రదేశం<br>• వ్యవసాయాధారిత పరిశ్రమలు - వస్త్ర, జనపనార, నూలు పరిశ్రమలు<br>• ఖనిజాధారిత పరిశ్రమలు - ఇనుము - ఉక్కు అల్యూమినియం, సిమెంట్ మొదలగునవి<br>• ఆటోమొబైల్ పరిశ్రమ<br>• సమాచార సాంకేతిక విజ్ఞానం, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ<br>• ప్రభుత్వము - పారిశ్రామికాభివృద్ధి - తలెత్తుతున్న సమస్యలు<br>• నూతన పారిశ్రామిక విధానం<br>• పారిశ్రామిక విధానాల ప్రభావం<br>• పర్యావరణ సమస్యలు పెరుగుదల | • మైండ్ మ్యాపింగ్ - పరిశ్రమల స్థాపనలోని అంశాలు<br>• క్షేత్ర పర్యటన - పరిశ్రమ<br>• కృత్యము - సమాచార పట్టిక<br>• పై చిత్రాలు (Pie Charts) రూపొందించుట<br>• కృత్యము - పట నైపుణ్యాలు | • భారతదేశ పటం<br>• పరిశ్రమలను గుర్తించుట |
| 8 | భారత దేశంలో సేవాకార్యకలాపాలు | • సేవా కార్యకలాపం అంటే ఏమిటి? దీని యొక్క ప్రాముఖ్యత ఏమిటి?<br>• సేవారంగం యొక్క ప్రాముఖ్యత, సవాళ్ళు<br>• సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులు, సేవల ఎగుమతులు<br>• పొరుగు సేవలు<br>• సమాచార సాంకేతిక ఉద్యోగాలలో ఒత్తిడి<br>• ప్రస్తుతం సేవలు ఉపాధి మార్గమా? కేస్‌స్టడీస్ - 1 & 2 | • మైండ్ మ్యాపింగ్ - సేవా రంగం<br>• చర్చ - సేవా కార్యకలాపాలు - దేశాభివృద్ధి | • సేవా కార్యకలాపాలను సూచించే చార్ట్స్<br>• IT చిత్రాలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 9 | ద్రవ్య వ్యవస్థ – రుణం | • బ్యాంకు జమ – డబ్బు (ద్రవ్యం)<br>• బ్యాంకుల ద్వారా రుణాలు<br>• ప్రజలకు రుణాలు ఎందుకు అవసరం? రుణ షరతులు – వివిధ రకాల రుణ ఏర్పాట్లు – ఉదాహరణకు ఒక గ్రామం<br>• భారతదేశంలో నియత, అనియత రుణాల వనరులు<br>• స్వయం సహాయక బృందాలు<br>• ఆర్థిక అక్షరాస్యత | • మైండ్ మ్యాపింగ్ – బ్యాంకులు<br>• బ్యాంకు కార్యకలాపాలను దర్శించుట<br>• గమనించుట<br>• ఇంటర్వ్యూ : స్వయం సహాయక సంఘాలు | • బ్యాంకు కార్యకలాపాలను చూపే చార్టు<br>• వివిధ రకాల బ్యాంకు ఫారమ్స్ (ప్రొఫారమ్స్)<br>• ఏదైనా బ్యాంకు యొక్క ఖర్చులు – జమల యొక్క స్థితి (ఇంటర్‌నెట్ నుండి) |
| 10 | ధరలు – జీవన వ్యయం | • కుటుంబ బడ్జెట్ – ధరల ప్రభావం – కుటుంబ బడ్జెట్<br>• ద్రవ్యోల్బణం<br>• ధరల సూచీ సంఖ్యలు (PIN)<br>• వినియోగదారుల ధరల సూచికను తయారుచేయుట<br>• ధరలను నియంత్రించుటలో ప్రభుత్వ పాత్ర | • మైండ్ మ్యాపింగ్ – జీవన వ్యయం, ధరలు<br>• చర్చ – ధరలలో వచ్చు మార్పులు మరియు పేద ప్రజలపై ప్రభావం – ప్రభుత్వం పాత్ర | • చార్ట్ – కుటుంబ బడ్జెట్ |
| 11 | ప్రభుత్వ బడ్జెట్ – పన్నులు | • ప్రభుత్వ పాత్ర<br>• ప్రభుత్వ ఖర్చులు<br>• పన్నులు, ప్రత్యక్ష, పరోక్ష<br>• విలువ ఆధారిత పన్ను (VAT)<br>• పన్నుల విధింపులో సరైన విధానం<br>• పన్నులు వసూలు, ఎగవేత | • మైండ్ మ్యాపింగ్ – ప్రభుత్వ బడ్జెట్<br>• బడ్జెట్ సమావేశాలను ప్రసార మాధ్యమాలలో పరిశీలించుట<br>• తరగతి గది కార్యశాల – వార్తాపత్రికలలో బడ్జెట్ కేటాయింపుల సమాచారాన్ని సేకరించుట | • వివిధ రకాల గ్రాఫ్‌లను ప్రదర్శించుట (బడ్జెట్ వివరాలకు సంబంధించి)<br>• వివిధ రకాల పన్నులను చూపే పట్టికను తయారుచేయుట |

# చరిత్ర మరియు రాజనీతి శాస్త్రము - పార్టు-II

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 12 | యూరప్‌లో మారుతున్న సాంస్కృతిక సంప్రదాయాలు 1300-1800 | • మధ్యయుగ ప్రపంచంలో యూరప్<br>• పునరుజ్జీవనం<br>• ఇటలీ నగరాల పునరుద్ధరణ<br>• మానవతావాదం విశ్వవిద్యాలయాలు<br>• కళాకారులు, యదార్థవాదం<br>• వాస్తు శిల్పం<br>• అచ్చు యంత్రం<br>• మానవ జీవులకు సంబంధించి కొత్త అవగాహన<br>• మహిళల ఆకాంక్షలు<br>• సంస్కరణలు<br>• ఆధునిక విజ్ఞానశాస్త్రం<br>• అన్వేషణలు<br>• పద్నాల్గవ శతాబ్దంలో పునరుజ్జీవనం | • మైండ్ మ్యాపింగ్ - సంస్కృతీ సంప్రదాయాలు<br>• పరిశీలన - చిత్రాలు / వీడియోల క్లిప్పింగ్స్ - పునరుజ్జీవనం గురించి<br>• పటనైపుణ్యాలు - భౌగోళిక అన్వేషణలు | • ప్రపంచ పటం<br>• ఇటలీ పటం<br>• డావిన్సీ మరియు ఇతరుల చిత్రలేఖనం<br>• ఆవిష్కరణలను చూపు చార్ట్స్ |
| 13 | 17, 18వ శతాబ్దాలలో ప్రజాస్వామిక జాతీయవాద విప్లవాలు | • ఇంగ్లాండ్ - మహోన్నత విప్లవం<br>• అమెరికా స్వాతంత్ర్యం 1774 - 1789<br>• ఫ్రెంచి విప్లవం<br>• పెరుగుతున్న మధ్య తరగతి<br>• పెల్లుబికిన విప్లవం | • మైండ్ మ్యాపింగ్ - విప్లవం<br>• తరగతి గది కార్యశాల - విప్లవాలలో మహిళల పాత్ర<br>• కథ - విప్లవాలు<br>• చర్చ - ఫ్రెంచి సమాజంలోని ఎస్టేటులు | • ప్రపంచపటం - ఇంగ్లాండ్, అమెరికా, ఫ్రాన్స్<br>• అమెరికా స్వాతంత్రోద్యమం, యూట్యూబ్ |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | | • రాజ్యాంగబద్ధ రాచరికంగా ఫ్రాన్స్<br>• భీతావహపాలన<br>• డైరక్టరీ<br>• ఫ్రెంచి విప్లవంలో మహిళలు | • చర్చ – పురుషుల, పౌరుల హక్కుల ప్రకటన | |
| 14 | 19వ శతాబ్దంలో ప్రజాస్వామిక, జాతీయవాద విప్లవాలు | • జాతీయతావాదం – ఐరోపా దేశాలు<br>• యూరప్‌లో రాజ్యాలు<br>• కులీన వర్గం, కొత్తగా ఏర్పడిన మధ్య తరగతి<br>• ఉదారవాద జాతీయవాదం<br>• 1815 తరవాత కొత్త సంప్రదాయ వాదం<br>• కాల్పనిక వాదం<br>• తిరుగుబాట్లు 1830 × 1848<br>• జర్మనీ ఏకీకరణ<br>• ఇటలీ ఏకీకరణ | • మైండ్ మ్యాపింగ్ – జాతీయ వాదం<br>• చర్చ – జాతీయ వాదం మరియు జాతీయ రాజ్యాలు | • యూరప్ పటం, జర్మనీ మరియు ఇటలీ పటాలు |
| 15 | పారిశ్రామికీకరణ సామాజిక మార్పు | • పారిశ్రామికీకరణ – బ్రిటన్<br>• బొగ్గు మరియు ఇనుము<br>• నూలు వడకటం, నేత<br>• ఆవిరిశక్తి, రవాణా<br>• మారిన జీవితాలు – కార్మికులు, మహిళలు మరియు పిల్లలు<br>• పారిశ్రామికీకరణ – జర్మనీ మరియు ఫ్రాన్స్ | • మైండ్ మ్యాపింగ్ – పారిశ్రామికీకరణ<br>• చర్చ – పారిశ్రామికీకరణ మరియు సామాజిక మార్పు<br>• సెమినార్ – ఆర్థిక రంగంలపై పారిశ్రామిక విప్లవ పరిణామాలు | • ఇంగ్లాండ్ పటం పరిశ్రమలు గుర్తించుట – చార్ట్స్ |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 16 | సామాజిక నిరసనోద్యమాలు | • నిరసనోద్యమాలు<br>• ఇంగ్లాండు – తొలికార్మిక ఉద్యమాలు<br>• లుద్దిజం<br>• సామ్యవాదం – కార్ల్‌మార్క్స్, ఫ్రెడ్రిక్ ఎంగెల్స్<br>• మహిళా ఉద్యమం | • మైండ్ మ్యాపింగ్ – నిరసన తెలుపడం<br>• చర్చ – పెట్టుబడిదారీ విధానం – సామ్యవాదం | • వివిధ రకాల పద్ధతులను లేదా భావజాలంను తెలిపే చార్ట్<br>• ప్రపంచ పటం |
| 17 | లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికాలలో వలసవాదం | • తొలి వలసపాలన – యూరప్<br>• అమెరికాలో వలస ప్రాంతాలు<br>• లాటిన్ అమెరికా<br>• ఆసియాలో వలసపాలన – చైనా<br>• ఆఫ్రికాలో వలసపాలన – కాంగో, దక్షిణాఫ్రికా | • మైండ్ మ్యాపింగ్ – వలసవాదం<br>• చర్చ – వలసవాదం – మద్దతు లేక తిరస్కరణ | • ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాల పటాలు<br>• యూరప్ పటం<br>• లియోపోల్డ్–II యొక్క జీవిత చరిత్ర |
| 18 | భారతదేశంపై వలసవాద ప్రభావం | • అడవులు – బ్రిటిష్ పాలనకు ముందు<br>• అడవులు – బ్రిటిష్ పాలనాకాలంలో<br>• ఆదివాసీ తిరుగుబాట్లు – సంతాల్, ముండా, మరియు కుమావూ<br>• ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసీ తిరుగుబాట్లు<br>• అల్లూరి సీతారామారాజు, కొమరంభీం<br>• బ్రిటిష్ ప్రభుత్వ పారిశ్రామిక విధానం<br>• మొదటి ప్రపంచ యుద్ధంలో భారతీయ పరిశ్రమలు<br>• భారతదేశ స్వాతంత్ర్య సమయంలో భారతదేశ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు | • మైండ్ మ్యాపింగ్ – భారతదేశంలో పరాయి పాలకులు<br>• చర్చ – భారతదేశంపై వలసవాద ప్రభావం<br>• కథ – పాత్రాభినయం అల్లూరి సీతారామరాజు – కొమరంభీం | • కొమరం భీం మరియు అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రలు<br>• భారతదేశ పటం<br>• చార్ట్స్ |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | | • భారతీయ పరిశ్రమలలో కార్మికులు<br>• కార్మికుల పోరాటాలు<br>• కార్మిక సంఘాలు | | |
| 19 | విస్తరిస్తున్న ప్రజాస్వామ్యం | • ప్రజాస్వామ్యం, లిబియా – లిబియాలో మార్పు<br>• ప్రజాస్వామ్యం, మయన్మార్ (బర్మా)<br>• బర్మాలో మార్పు<br>• ప్రజాస్వామ్యం మరియు నియంతృత్వం<br>• ప్రజాస్వామ్య ప్రగతి | • మైండ్ మ్యాపింగ్ – ప్రజాస్వామ్యం<br>• తరగతి గది కార్యశాల – వివిధ దేశాలలో ప్రజాస్వామ్యం<br>• పట నైపుణ్యాలు | • ఆఫ్రికా, ఆసియా ప్రపంచ అవుట్‌లైన్ పటాలు<br>• అంగ్ సాన్ సూకీ జీవిత చరిత్ర |
| 20 | ప్రజాస్వామ్యం – రూపుదిద్దుకుంటున్న భావన | • ప్రజాస్వామ్యం – బాధ్యతాయుత ప్రభుత్వాలు<br>• ప్రజాస్వామ్యం – సమానత్వం మరియు అందరినీ కలుపుకోవడం<br>• ప్రజాస్వామ్యం – పౌరుల క్రియాశీల భాగస్వామ్యం<br>• ప్రజాస్వామ్యం – పౌరస్వేచ్ఛ, సమానత్వం<br>• ప్రజాస్వామ్యం – స్వేచ్ఛాయుత ఎన్నికలు<br>• ప్రజాస్వామ్యం – చట్టం మరియు అల్ప సంఖ్యాకుల అభిప్రాయం<br>• ప్రజాస్వామ్యం – అధిక సంఖ్య ప్రజల వాదం × అందరినీ కలుపుకొని వెళ్ళడం<br>• ప్రజాస్వామ్యం – శ్రీలంకలో అధిక సంఖ్య ప్రజల వాదం<br>• ప్రజాస్వామ్యం – బెల్జియంలో అందరినీ కలుపుకొని వెళ్ళే విధానం<br>• పౌరుల గౌరవం, స్వేచ్ఛ | • మైండ్ మ్యాపింగ్ – ప్రజాస్వామ్యం ఇమిడిఉన్న అంశాలు<br>• చర్చ – ప్రజాస్వామ్య సూత్రాలపై<br>• చర్చ – ప్రనజాస్వామ్యం అధిక సంఖ్య ప్రజల వాదం Vs అందరినీ కలుపుకొని వెళ్ళడం<br>• మాదిరి ఎన్నికలు | • వివిధ ఉద్యమాలలో ప్రజలు క్రియాశీలకంగా పాల్గొనడాన్ని తెల్పే వార్తాపత్రికల క్లిప్పింగ్‌లు<br>• వార్తాపత్రికల నుండి ఎన్నికలకు సంబంధించిన సంఘటనలు<br>• ప్రపంచ పటం – బెల్జియం, శ్రీలంక |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 21 | మానవ హక్కులు ప్రాథమిక హక్కులు | • హక్కులు అంటే ఏమిటి?<br>• ప్రాథమిక హక్కులు – భారత రాజ్యాంగం<br>• సమానత్వపు హక్కు<br>• స్వాతంత్ర్యపు హక్కు<br>• పీడనాన్ని నిరోధించే హక్కు<br>• మతస్వాతంత్ర్యపు హక్కు<br>• సాంస్కృతిక విద్యా విషయక హక్కు<br>• రాజ్యాంగ పరిహారపు హక్కు<br>• మానవ హక్కుల సంఘం<br>• మానవ హక్కుల ఉల్లంఘన | • మైండ్ మ్యాపింగ్ – హక్కులు<br>• సెమినార్ ÷ మానవ హక్కులు ఆవశ్యకత<br>• చర్చ – ప్రాథమిక హక్కుల ఉల్లంఘన | • వివిధ హక్కులను చూపే చార్ట్<br>• చిత్రాలు<br>• కేస్‌స్టడీ (ఉల్లంఘనకు సంబంధించి) |
| 22 | మహిళా రక్షణ చట్టాలు | • మహిళా రక్షణ చట్టాలు<br>• బాలల హక్కులు<br>• బాల్యవివాహాల నిషేధ చట్టం 2006<br>• అక్రమ రవాణా నిరోధక చట్టం 1956<br>• వరకట్న నిషేధ చట్టం 1961<br>• గృహహింస నుండి మహిళలు రక్షణ పొందే చట్టం 2005<br>• లోక్ అదాలత్ | • మైండ్ మ్యాపింగ్ – చట్టాలు<br>• గత అనుభవాలను పంచుకోవడం – బాలల హక్కుల ఉల్లంఘన<br>• చర్చ – పురుషులు మరియు స్త్రీలు సమాన హక్కులను కలిగి ఉన్నారు | • మహిళల రక్షణకు సంబంధించిన వార్తా పత్రికలలో వార్తా క్లిప్పింగ్స్<br>• బాల్య వివాహాలు మరియు గృహహింసకు సంబంధించి కేస్‌స్టడీ<br>• మహిళల విజయగాథలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 23 | విపత్తుల నిర్వహణ | • మానవుల కారణంగా ఏర్పడే విపత్తులు<br>• ప్రమాద సంబంధ వైపరీత్యాలు<br>• రైలు ప్రమాదాలు<br>• విమాన ప్రమాదాలు<br>• అగ్ని ప్రమాదాలు<br>• ఉగ్రవాదం | • మైండ్ మ్యాపింగ్ – విపత్తులు<br>• ఫోటోలు / వీడియో క్లిప్పులు / మ్యాగజైన్‌లను పరిశీలించుట<br>• ప్రసార మాధ్యమాల ద్వారా రోడ్డు, రైలు, విమాన, అగ్ని మరియు ఉగ్రవాద ప్రమాదాలను పరిశీలించడం.<br>చర్చ ÷ వైపరీత్యాల వల్ల కలుగు నష్టాలు, నివారణా చర్యలు | • ప్రమాదాలను సూచించే వార్తా పత్రికల క్లిప్పింగ్స్, ఫోటోలు, వీడియోలు |
| 24 | రోడ్డు భద్రతావిద్య | • రోడ్డు భద్రతా విద్య<br>• ట్రాఫిక్ విద్య – అవసరం, ప్రాముఖ్యత<br>• ట్రాఫిక్ ఇబ్బందులు (గందరగోళం)<br>• డ్రైవింగ్ లైసెన్సు<br>• తాగి వాహనం నడపడం, శ్వాస పరీక్షా పరికరం<br>• లైసెన్సుల రద్దు<br>• ట్రాఫిక్ గుర్తులు<br>• డ్రైవరుకు సలహాలు<br>• రిజిస్ట్రేషన్ అవసరం<br>• రోడ్డుపై సూచించే గుర్తులు<br>• రోడ్డు భద్రత<br>• పాదచారులకు నిబంధనలు<br>• ద్విచక్రవాహణ దారులకు నిబంధనలు | • మైండ్ మ్యాపింగ్ – రోడ్డు భద్రత<br>• క్షేత్ర పర్యటన – ట్రాఫిక్ ప్రాంతం<br>• ఇంటర్వ్యూ – ట్రాఫిక్ పోలీస్, రోడ్డు భద్రతా నియమాలు, సూత్రాలు<br>• నిజ జీవిత అనుభవాలను పంచుకొనుట – రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ పరిస్థితులు<br>• నాటకీకరణ / పాత్రాభినయం – తాగి వాహనం నడపడం | • ట్రాఫిక్ సిగ్నల్స్ గుర్తుల చార్ట్<br>• డ్రైవింగ్ లైసెన్స్ కోసం వివిధ ధృవపత్రాలు<br>• RTO నుండి సేకరించిన ట్రాఫిక్ గుర్తులు<br>• PPT |

# తరగతి - 10

## భూగోళశాస్త్రం మరియు అర్థశాస్త్రము - పార్టు-I

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 1 | భారతదేశం - భౌగోళిక స్వరూపాలు | • ఉనికి<br>• భౌగోళిక పూర్వ స్థితిగతులు<br>• ప్రధాన భౌతిక విభాగాలు<br>• హిమాలయ పర్వతాలు<br>• గంగాసింధు మైదానం<br>• ద్వీపకల్ప పీఠభూమి<br>• థార్ ఎడారి<br>• తీరమైదానాలు మరియు ద్వీపములు | • మైండ్ మ్యాపింగ్ - భౌతిక స్వరూపాలు<br>• చర్చ - భారతదేశ భౌతిక స్వరూపాలు<br>• కృత్యం - ప్రధానమైన భౌతిక స్వరూపాలు<br>• PPT - మైదానాలు, పీఠభూములు, ఎడారులు, ద్వీపాలు | • భారతదేశ నైసర్గిక పటము<br>• భారతదేశ భౌగోళిక లక్షణాలపైగల విషయాన్ని చదువుట<br>• అట్లాసు<br>• గ్లోబు<br>• వివిధ నైసర్గిక స్వరూపాలను తెలిపే చిత్రాలు / ఫోటోలు |
| 2 | అభివృద్ధి భావనలు | • అభివృద్ధి వేటికి హామినిస్తుంది?<br>• వివిధ రకాల ప్రజలు, వివిధ లక్ష్యాలు<br>• ఆదాయం మరియు ఇతర లక్ష్యాలు<br>• వివిధ దేశాలను, రాష్ట్రాలను ఏ విధంగా పోల్చాలి?<br>• ఆదాయము, ఇతర అంశాలు<br>• ప్రజా సౌకర్యాలు<br>• మానవాభివృద్ధి నివేదిక<br>• భారతదేశం మరియు పొరుగు దేశాలు, 2013 దత్తాంశము ఆధారంగా<br>• గడచిన కాలం నుండి ప్రగతి దిశగా అభివృద్ధి | • మైండ్ మ్యాపింగ్ - అభివృద్ధి<br>• చర్చ - ప్రజాసదుపాయాలు<br>• జట్టు కృత్యము - వివిధ దేశాలు లేదా రాష్ట్రాలని పోల్చుట<br>• సేకరణ - భారతదేశము మరియు దాని పొరుగు దేశాలోని మానవాభివృద్ధి | • ప్రపంచ రాజకీయ పటం<br>• ప్రపంచ నైసర్గిక పటం<br>• గ్లోబు మరియు అట్లాస్<br>• క్షేత్ర పర్యటనలు<br>• అభివృద్ధిపై అదనపు సమాచారం<br>• అభివృద్ధిపై వార్తాపత్రికల క్లిప్పింగ్‌లు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 3 | ఉత్పత్తి, ఉపాధి | • ఆర్థిక వ్యవస్థ రంగాలు<br>• స్థూల దేశీయోత్పత్తి (GDP)<br>• GDP ని ఎలా గణించాలి?<br>• రంగాల ప్రాముఖ్యతలో మార్పులు : ఉత్పత్తి అయిన వస్తుసేవల విలువ మరియు ప్రజల ఉపాధి<br>• ఉపాధి : భారతదేశంలో శ్రమ జీవనం<br>• భారతదేశంలో సంఘటిత, అసంఘటిత రంగాల ఉపాధి ఏవిధంగా ఎక్కువ ఉపాధి అవకాశాలు మరియు మంచి పరిస్థితులు కల్పించాలి? | • మైండ్ మ్యాపింగ్ – ఉత్పత్తి<br>• చర్చ – వివిధ రంగాల ప్రాముఖ్యత, ఉపాధి, వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు<br>• PPT – భారతదేశంలో పని పరిస్థితులు<br>• సేకరణ – వివిధ రంగాలలోని ఉపాధి | • క్షేత్ర పర్యటనలు<br>• ఉత్పత్తి, ఉద్యోగితకు సంబంధించిన విషయాన్ని చదువుట<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్ |
| 4 | భారతదేశ శీతోష్ణస్థితి | • శీతోష్ణస్థితి & వాతావరణం<br>• క్లైమోగ్రాఫ్స్ – భారతదేశం<br>• శీతోష్ణస్థితి & వాతావరణంను ప్రభావితం చేయు కారకాలు : భూమధ్యరేఖ నుండి అక్షాంశాల దూరం, భూమి నీరు సంబంధం, భౌతిక స్థితి, ఉపరితల వాతావరణ ఆవర్తనం<br>• శీతాకాలం<br>• వేసవికాలం<br>• ఋతుపవన ఆగమనం<br>• తిరోగమన ఋతుపవనం<br>• భూతాపం & (Global warming) శీతోష్ణ స్థితిలో మార్పు<br>• AGW మరియు శీతోష్ణస్థితి మార్పు<br>• భారతదేశంపై మార్పు ప్రభావం | • మైండ్ మ్యాపింగ్ – భారతదేశ శీతోష్ణస్థితి<br>• చర్చ – శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు<br>• కృత్యము – వేసవి మరియు శీతాకాలాలలో ఉష్ణోగ్రతల సమాచారం | • నైసర్గిక స్వరూపాలను తెలిపే భారతదేశ పటం<br>• భారతదేశం – శీతోష్ణస్థితి పటాలు<br>• శీతోష్ణస్థితి & వాతావరణంపైగల విషయాన్ని చదువుట<br>• భారతదేశ శీతోష్ణస్థితిపై వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• చిత్రాలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 5 | భారతదేశ నదులు, నీటి వనరులు | • హిమాలయా నదులు : సింధు నదీ వ్యవస్థ, బ్రహ్మపుత్ర వ్యవస్థ<br>– ద్వీపకల్ప నదులు<br>– నీటి వినియోగం<br>– ఇన్‌ఫ్లో మరియు అవుట్ ఫ్లో<br>• తుంగభద్ర నది పరివాహకంలో నీటి వినియోగం<br>• నీటి సద్వినియోగంపై ఒక అధ్యయనం : మహారాష్ట్రలోని హైవెర్ బజార్<br>• నీరు ఒక సాధారణ వనరు | • మైండ్ మ్యాపింగ్ – నదులు<br>• చర్చ – నీటి ఉపయోగాలు<br>• సేకరణ – హిమాలయ మరియు ద్వీపకల్ప నదుల సమాచారం<br>• కేస్ స్టడీ – గ్రామంలోని నీటి వనరుల వినియోగం | • నదులు మరియు ఇతర నీటి వనరులను చూపే భారతదేశ పటం<br>• క్షేత్ర పర్యటనలు<br>• నదులు & ఇతర నీటి వనరులపై గల సమాచారాన్ని చదువుట |
| 6 | జనాభా | • మన స్వంత ప్రాంతంపై సర్వే (జనాభా)<br>• జనాభా గణన దేనిని తెలుపుతుంది?<br>• వయస్సు నిర్మాణం<br>• లింగ నిష్పత్తి<br>• అక్షరాస్యత రేటు<br>• ఆయుః ప్రమాణం జనాభావృద్ధి & జనాభా మార్పులో ప్రక్రియలు<br>• జనాభా పరిమాణంలో మార్పులు<br>• జనసాంద్రత | • మైండ్ మ్యాపింగ్ – జనాభా<br>• చర్చ – లింగ నిష్పత్తి, అక్షరాస్యతా శాతాలు, జనాభా పెరుగుదల<br>• సర్వే – వారి ప్రాంత జనాభా యొక్క సమాచారం<br>• PPT – భారతదేశ జనసాంద్రత | • క్షేత్ర పర్యటనలు<br>• జనాభా గణన విషయాన్ని చదువుట<br>• స్థానిక పటం |
| 7 | ప్రజలు – నివాస ప్రాంతాలు | • నివాస ప్రాంతమంటే ఏమిటి?<br>• నివాస ప్రాంతాలు ఎలా ప్రారంభమయ్యాయి? | • మైండ్ మ్యాపింగ్ – నివాస ప్రాంతాలు<br>• చర్చ – పట్టణాల ఆవిర్భావం, భారతదేశంలో పట్టణీకరణ, పట్టణీకరణ సమస్యలు | • ముఖ్యపట్టణాలు, నగరాలను సూచించే భారతదేశ పటం<br>• క్షేత్ర పర్యటన<br>• విషయాన్ని చదువుట |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | | • వ్యవసాయం విస్తరణ మరియు పట్టణాల ఆవిర్భావం<br>• నివాస ప్రాంతాలు ఎలా మార్పు చెందాయి?<br>• ఎలాంటి ప్రాంతాలు నివాస ప్రాంతాలుగా ఆకర్షించబడ్డాయి?<br>• నివాస ప్రాంతాలు ఏవిధంగా సంఘటితమయ్యాయి?<br>• భారతదేశంలో పట్టణీకరణ<br>• భారతదేశ నివాస ప్రాంతాలు – క్రమానుగతశ్రేణి<br>• పట్టణీకరణ సమస్యలు | • సేకరణ – భారతదేశ వ్యవసాయం, పట్టణీకరణల సమాచారం<br>• PPT – భారతదేశంలోని పట్టణాలు | • పట్టణీకరణ & దాని సమస్యలపై చిత్రాలు |
| 8 | ప్రజలు, వలసలు | • వలస – ఒక కేస్ స్టడీ<br>• వలస పోకడలను (రీతులను) లెక్కించడం & వర్గీకరించడం<br>• భారతదేశంలో వలసలు (2001, 2011 జనాభా లెక్కలు)<br>• గ్రామీణ – పట్టణ వలసలు<br>• ఋతు సంబంధ & తాత్కాలిక వలసలు<br>• మహారాష్ట్రలోని చెరకు కొనేవారు<br>• ప్రజలు వలసపోతే ఏమవుతుంది?<br>• అంతర్జాతీయ వలస | • మైండ్ మ్యాపింగ్ – వలసలు<br>• చర్చ – గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వలస<br>• కృత్యం – కాలానుగుణ, తాత్కాలిక వలసలపై నివేదిక తయారీ<br>• PPT – వలసలు | • కేస్ స్టడీ<br>• భారతదేశ రాజకీయ పటం<br>• వలసలపై గల విషయాన్ని చదువుట<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• వలసలకు సంబంధించిన చిత్రాలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 9 | రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ | • రాంపూర్ గ్రామం కథ<br>• రాంపూర్‌లో వ్యవసాయం<br>• భూమి & ఇతర సహజవనరులు<br>• రాంపూర్‌లో భూపంపిణీ<br>• ఉత్పత్తి వ్యవస్థాపన a)భూమి, b)యంత్రాలు, పరికరాలు, c)ముడిపదార్థాలు & ద్రవ్యము, d)విజ్ఞానము & నిర్వహణ<br>• శ్రమ : పొలంలో & వేతనాలకు<br>• మూలధనం : భౌతిక & వర్కింగ్ మూలధనం ఏర్పాటు<br>• అధికోత్పత్తి లేదా వ్యసాయదారులకు నష్టం<br>• వ్యవసాయేతర కార్యకలాపాలు<br>• రాంపూర్‌లోని చిన్న తరహా పరిశ్రమలు<br>• రాంపూర్‌లోని దుకాణదారులు<br>• రవాణా | • మైండ్ మ్యాపింగ్ – ఉత్పత్తి నిర్వహణ<br>• చర్చ – భూ పంపిణీ, చిన్న తరహా ఉత్పత్తులు<br>• పరిశీలన – వారి గ్రామంలో వ్యవసాయము మరియు చిన్నతరహా ఉత్పత్తులు | • రాంపూర్ గ్రామ పటం<br>• క్షేత్ర పర్యటన<br>• చిత్రాలు |
| 10 | ప్రపంచీకరణ | • వివిధ దేశాలలో ఉత్పత్తి<br>• వివిధ దేశాల ఉత్పత్తి అనుసంధానం<br>• విదేశీ వ్యాపారం & మార్కెట్ల సమైక్యత<br>• ప్రపంచీకరణ అనగానేమి?<br>• ప్రపంచీకరణకు తోడ్పడిన కారకాలు<br>• సాంకేతికత | • మైండ్ మ్యాపింగ్ – ప్రపంచీకరణ<br>• చర్చ – బహుళ జాతి కంపెనీలు, భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావం<br>• కృత్యము – భారతదేశంలో ఉపయోగించే విదేశీ వస్తువుల సమాచారసేకరణ, విశ్లేషణ<br>• PPT – ప్రపంచీకరణ | • ప్రపంచం – రాజకీయపటం<br>• ప్రపంచీకరణపై గల విషయాన్ని చదవడం<br>• ప్రంచీకరణ సంబంధించిన వ్యాసాల వార్తాపత్రికల క్లిప్పింగ్స్ |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | | • విదేశీ వ్యాపారం మరియు విదేశీ మూలధన విధానాల సరళీకరణ<br>• అంతర్జాతీయ (విశ్వవ్యాప్త) పాలనా సంస్థలు<br>• ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)<br>• భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావం<br>• చిన్న ఉత్పత్తిదారులు<br>• శుద్ధ ప్రపంచీకరణ కొరకు పోరాటాలు | | |
| 11 | ఆహార భద్రత | • దేశం కోసం ఆహారభద్రత<br>• ఆహార ధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదల<br>• ఆహార ధాన్యాల లభ్యత<br>• ఇతర ఆహార పదార్థాలు<br>• ఆహారాన్ని పొందుట<br>• ప్రజా పంపిణీ వ్యవస్థ<br>• పోషకాహార స్థితి | • మైండ్ మ్యాపింగ్ – ఆహార భద్రత<br>• చర్చ – ప్రజా పంపిణీ వ్యవస్థ, పోషకాహారం, ఆహార అందుబాటు<br>• సేకరణ – వివిధ ప్రాంతాలలో వినియోగించే ఆహారం<br>• క్షేత్రపరిశీలన – వ్యవసాయ క్షేత్రాలు, ధాన్యాగారాలు | • క్షేత్ర పర్యటనలు<br>• ఆహార భద్రత గురించిన అదనపు విషయాన్ని చదువుట<br>• చిత్రాలు<br>• సమాచార పట్టికలు |
| 12 | సమానత – సుస్థిర అభివృద్ధి | • మళ్ళీ అభివృద్ధి...<br>• పర్యావరణం & అభివృద్ధి<br>• పర్యావరణం పట్ల ప్రజల హక్కులు<br>• న్యాయంతో కూడిన సుస్థిరాభివృద్ధి దిశగా<br>• ప్రజాపంపిణీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం | • మైండ్ మ్యాపింగ్ – అభివృద్ధితో సమానత్వం<br>• చర్చ – పరిసరాలకి అభివృద్ధికి మధ్యన ఉన్న సంబంధం, పరిసరాలపై ప్రజలకు ఉండే హక్కు<br>• పరిశీలన – వారి గ్రామము / పట్టణములోని వివిధ ప్రాంతాలలోని అభివృద్ధి<br>• PPT – చిప్కో ఉద్యమం | • క్షేత్ర పర్యటనలు<br>• నిరంతరాభివృద్ధి గురించిన విషయాన్ని చదువుట |

# పార్టు-II - చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 13 | ప్రపంచ యుద్ధముల మధ్య ప్రపంచం (1900-1950) భాగం-I | • ప్రపంచ యుద్ధాలు: నమ్మశక్యంకాని నిజాలు<br>• రెండు ప్రపంచ యుద్ధాల కారణాలను పోల్చడం<br>• తీవ్రమైన జాతీయ భావం, సామ్రాజ్య వాదం, రహస్య కూటములు, ఆయుధపోటీ, సైనిక వాదం<br>• రెండవ ప్రపంచ యుద్ధానికి గల ప్రత్యేక పరిస్థితులు<br>• వర్సయిల్స్ సంధి<br>- నానాజాతి సమితి<br>- క్రూరమైన పెత్తనం కోసం జర్మనీ సవాలు<br>- సామ్యవాము & USSR వలన భయము<br>• ప్రపంచ యుద్ధాల ఫలితాలు<br>- వ్యక్తుల విలువ ఆధారంగా ప్రజాస్వామ్య సూత్రాల ఏర్పాటు<br>- నూతన అధికార సమతుల్యలము<br>- నూతనఅంతర్జాతీయ సంస్థలు<br>- మహిళలకు ఓటు హక్కు కల్పన | • మైండ్ మ్యాపింగ్ - యుద్ధాలు<br>• చర్చ - ప్రపంచ యుద్ధాలకి కారణాలు మరియు పరిణామాలు<br>• పటనైపుణ్యాలు - ప్రపంచ యుద్ధాల్లో పాల్గొన్న దేశాల గుర్తింపు<br>• PPT - రెండు ప్రపంచ యుద్ధాలు & వీడియోలు | • చిత్రాలు - ప్రపంచ యుద్ధం<br>• యుద్ధం జరిగిన తీరుపై ఫ్లో చార్ట్ |
| 14 | ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం (1900-1950) భాగం-II | • రష్యా సామ్యవాద విప్లవాలు<br>• గొప్ప ఆర్థిక మాంద్యము<br>• జర్మనీలో నాజీయిజం ఆవిర్భావం<br>• ఓటమి మరియు ముగింపు | • మైండ్ మ్యాపింగ్ - మొదటి ప్రపంచయుద్ధ పరిణామాలు<br>• చర్చ - రష్యాలో సోషలిస్టు విప్లవం, తీవ్రమాంద్యం, జర్మనీలో నాజిజం<br>• సమాచార సేకరణ - వివిధ దేశాలలో సంభవించిన విప్లవాలు<br>• PPT & వీడియో - ప్రపంచ యుద్ధాలు<br>• పటం - రెండు ప్రపంచ యుద్ధాలల్లో పాల్గొన్న వివిధ దేశాల సరిహద్దుల గుర్తింపు | • ప్రపంచ రాజకీయ పటం<br>• విషయాన్ని చదువుట<br>• యుద్ధ చిత్రాలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 15 | వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు | • చైనా : రెండు విభిన్న దశలు<br>• రిపబ్లిక్ ఏర్పాటు<br>• చైనా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం<br>• నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటు చేయడం : 1949–54<br>• భూ సంస్కరణలు<br>• వియత్నాం: వలస పాలకులిద్దరికీ వ్యతిరేకంగా<br>• వలసవాద అనుభవాలు<br>• వియత్నామీయుల జాతీయోద్యమ ఆవిర్భావం<br>• నూతన వియత్నాం రిపబ్లిక్<br>• యుద్ధంలోకి అమెరికా ప్రవేశం<br>• నైజీరియా : వలస పాలకులకు వ్యతిరేకంగా సంఘటితం<br>• బ్రిటిష్ వలస వాదము, జాతి నిర్మాణము<br>• స్వాతంత్ర్యము & బలహీన ప్రజాస్వామ్యము<br>• చమురు, పర్యావరణం & రాజకీయాలు | • మైండ్ మ్యాపింగ్ – ప్రపంచయుద్ధాల పరిణామాలు<br>• చర్చ – చైనాలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం, వియత్నాం, నైజీరియాలలో సంభవించిన జాతీయవాద ఉద్యమాలు<br>• సమాచారసేకరణ – ప్రపంచ వ్యాప్తంగా జరిగిన జాతీయ ఉద్యమాలు, నాయకులు<br>• పటం – ప్రపంచం పటం – చైనా, వియత్నాం, నైజీరియా దేశాల గుర్తింపు<br>• PPT & వీడియోలు – జాతి విముక్తి ఉద్యమాలు | • ప్రపంచపటం<br>• చిత్రాలు<br>• విషయ సమాచారాన్ని చదువుట |
| 16 | భారతదేశ జాతీయోద్యమం – దేశ విభజన, స్వాతంత్ర్యం 1939–1947 | • యుద్ధానికి భారతీయులు మద్దతు ఇచ్చారా? 1939–42<br>• ముస్లిం లీగ్<br>• హిందూ మహాసభ మరియు RSS<br>• పాకిస్తాన్ తీర్మానం | • మైండ్ మ్యాపింగ్ – భారతదేశ జాతీయోద్యమం<br>• చర్చ – జాతీయోద్యమం, దేశ విభజన, గాంధీజీపై ఘాతుకం, సంస్థానాల విలానం<br>• సమాచార సేకరణ – భారతదేశ జాతీయోద్యమ నాయకులు | • భారతదేశ రాజకీయ పటం<br>• విషయ సమాచారాన్ని చదువుట |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | | • బ్రిటిష్ వారిని ఎవరు వెళ్ళేలా చేసారు?<br>• ప్రజల తిరుగుబాటు 1946-48<br>• ముస్లింలీగ్ & కాంగ్రెస్ : అధికార బదిలీకి సంప్రదింపులు<br>• విభజన ప్రత్యామ్నాయ మార్గాలు<br>• విభజన & వలస<br>• సంస్థానాల విలీనం | • PPT & వీడియోలు - భారతదేశ జాతీయోద్యమం | |
| 17 | స్వతంత్ర భారత రాజ్యాంగం నిర్మాణం | • రాజ్యాంగ అవసరం ఏమిటి?<br>• భారత రాజ్యాంగ పునః సందర్శన<br>• నేపాల్ రాజ్యాంద ప్రవేశిక 2007<br>• జపాన్ రాజ్యాంగ ప్రవేశిక 1946<br>• రాజ్యాంగ సభ చర్చలు<br>• ముసాయిదా రాజ్యాంగం<br>• రాజ్యాంగం భవిష్యద్దర్శనం<br>• ప్రాథమిక హక్కులపై చర్చలు<br>• నేటి రాజ్యాంగం | • మైండ్ మ్యాపింగ్ - భారత రాజ్యాంగం<br>• చర్చ - నేపాల్ రాజ్యాంగ ప్రవేశిక, జపాన్ రాజ్యాంగ ప్రవేశిక మరియు భారత రాజ్యాంగ నిర్మాణం, ప్రాథమిక హక్కులు<br>• వీడియోలు - భారత రాజ్యాంగ సభ (యూట్యూబ్)<br>• పటము - నేపాల్, జపాన్ | • విషయ సమాచారాన్ని చదువుట<br>• చిత్రాలు<br>• సమాచార పట్టికలు<br>• భారతదేశ పటం |
| 18 | స్వతంత్ర భారతదేశం (మొదటి 30 సంవత్సరాలు 1947-1977) | • మొదటి సార్వత్రిక ఎన్నికలు<br>• ఎన్నికల విధానం<br>• రాజకీయ వ్యవస్థలో ఏకపార్టీ ఆధిపత్యం<br>• రాష్ట్రాల పునర్వవస్థీకరణ డిమాండ్<br>• రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టం 1956 | • మైండ్ మ్యాపింగ్ - స్వతంత్ర భారత దేశం<br>• చర్చ - మొదటి సార్వత్రిక ఎన్నికలు, ఏకపార్టీ ఆధిపత్యం, రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ, విదేశీ విధానం - యుద్ధాలు, హిందీ వ్యతిరేక ఉద్యమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ యుద్ధం, అత్యవసర పరిస్థితి | • భారతదేశ రాజకీయ పటం<br>• కాలశ్రేణి చార్ట్ (Time time chart)<br>• చిత్రాలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | | • సామాజిక – ఆర్థిక మార్పు<br>• విదేశీ విధానం – యుద్ధాలు<br>• హిందీ వ్యతిరేక ఉద్యమాలు<br>• హరిత విప్లవం<br>• ప్రాంతీయ పార్టీలు, ప్రాంతీయ ఉద్యమాలు<br>• బంగ్లాదేశ్ యుద్ధం<br>• అత్యవసర పరిస్థితి | • సమాచార సేకరణ – (ఇంటర్నెట్) సార్వత్రిక ఎన్నికలు, భారతదేశంలో ప్రాంతీయ పార్టీలు & ప్రాంతీయ ఉద్యమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తారు.<br>• PPT – 1971 – బంగ్లాదేశ్ యుద్ధం<br>1962 చైనాతో యుద్ధం<br>1965 పాకిస్థాన్‌తో యుద్ధం<br>• పటము – భారతదేశం, ప్రపంచపటం | |
| 19 | రాజకీయ ధోరణుల ఆవిర్భావం 1977–2007 | • అత్యవసర పరిస్థితి తరువాత తిరిగి ప్రజాస్వామ్యం<br>• 1977 ఎన్నికలు – అత్యవసర పరిస్థితి ముగింపు<br>• 1970 నాటి కొన్ని ముఖ్య పార్టీలు BLD కాంగ్రెస్, CPI (M) DMK, జన సంఘ్ SAD<br>• ప్రాంతీయ పార్టీలు – ఆంధ్రప్రదేశ్<br>• అస్సాం ఉద్యమం<br>• పంజాబ్ ఆందోళన<br>• రాజీవ్ గాంధీ కాలంలో నాటి నూతన చర్యలు<br>• మతతత్వం ఉన్నత స్థానాలలో అవినీతి పెరుగుదల<br>• సంకీర్ణ రాజకీయాల శకం<br>• మండల్, మందిర్ & మార్కెట్ | • మైండ్ మ్యాపింగ్ – భారతదేశ రాజకీయాలు<br>• చర్చ – 1977 ఎన్నికలు, అత్యవసర పరిస్థితి, సంకీర్ణ రాజకీయాలు, పశ్చిమ బెంగాల్‌లో "వామపక్ష ప్రభుత్వం"<br>• సమాచారసేకరణ – 1977 సార్వత్రిక ఎన్నికలు – జాతీయ, ప్రాంతీయ పార్టీల సమాచారం<br>• పటము – భారతదేశ పటం | • చిత్రాలు, వార్తాపత్రికల క్లిప్పింగ్స్ |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| 20 | ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం | • రెండవ ప్రపంచ యుద్ధం తరువాత<br>• UNO<br>• ప్రచ్ఛన్న యుద్ధం (1945–1991)<br>• పరోక్ష ఎన్నికలు<br>• సైనిక ఒప్పందాలు<br>• ఆయుధ, అంతరిక్ష పోటీ<br>• నానాజాతి సమితి<br>• పశ్చిమ ఆసియా ఘర్షణలు<br>• మధ్య ప్రాచ్యంలో పెరుగుతున్న జాతీయోద్యమము<br>• శాంతి ఉద్యమము<br>• USSR పతనం | • మైండ్ మ్యాపింగ్ – భారతదేశం – పొరుగు దేశాలతో సంబంధాలు<br>• చర్చ – ఐక్యరాజ్య సమితి, ప్రచ్ఛన్నయుద్ధం, సైనిక ఒప్పందాలు, ఆయుధ అంతరిక్ష పోటీ, అలీనోద్యమం, USSR పతనం<br>• సమాచార సేకరణ – UNO, NAM గురించి సమాచారాన్ని సేకరించుట<br>• పటము – USA, USSR మరియు సైనిక ఒప్పంద దేశాలు<br>• PPT – ప్రచ్ఛన్న యుద్ధం | • ప్రపంచ పటం<br>• భారతదేశ పటం<br>• మాదిరి (MOCK) UNO<br>మాదిరి (MOCK) NAM |
| 21 | సమకాలీన సామాజిక ఉద్యమాలు | • పౌర హక్కులు & 1960 నాటి ఇతర ఉద్యమాలు<br>• USSRలో మానవ హక్కుల ఉద్యమము<br>• అణు వ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలు<br>• ప్రపంచీకరణ, నిర్వాసితులైన ప్రజలు, పర్యావరణ ఉద్యమాలు<br>• యూరప్‌లో గ్రీన్‌పీస్ ఉద్యమము<br>• భోపాల్ గ్యాస్ దుర్ఘటన<br>• సంబంధింత ఉద్యమాలు<br>• సైలెంట్ వ్యాలీ ఉద్యమము 1973–85 | • మైండ్ మ్యాపింగ్ – సామాజిక ఉద్యమాలు<br>• చర్చ – USSR లో మానవ హక్కుల ఉద్యమం<br>– అణువ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలు<br>– పర్యావరణ ఉద్యమాలు<br>– భోపాల్ గ్యాస్ దుర్ఘటన, సంబంధింత ఉద్యమాలు<br>– సైలెంట్ వ్యాలీ ఉద్యమం<br>– మహిళా ఉద్యమాలు | • ప్రపంచ పటం<br>• విషయాన్ని చదువుట<br>• భారతదేశ పటం<br>• పేపర్ క్లిప్పింగ్స్<br>• క్షేత్ర పర్యటనలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనాభ్యసన వ్యూహాలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|---|
| | | • నర్మదానదిపై ఆనకట్టలకు వ్యతిరేకంగా ఉద్యమము<br>• సామాజిక న్యాయం కోసం మహిళా ఉద్యమాలు<br>• ఆడవాళ్ళు ఏకమైతే<br>• మానవ హక్కులపై సామాజిక అవగాహన కల్పించడం<br>• మెరియా–పైబీ ఉద్యమము | • సమాచార సేకరణ – భోపాల్ గ్యాస్ దుర్ఘటన, లింగవివక్ష, జాతివివక్ష – నర్మదా నదిపై ఆనకట్టలకు వ్యతిరేకంగా ఉద్యమాలు<br>• పటము – భారతదేశము – వివిధ ఉద్యమ ప్రాంతాలు | |
| 22 | పౌరులు, ప్రభుత్వాలు | • సమాచారమంటే ఏమిటి?<br>• ఎవరు బాధ్యులు?<br>• బహిరంగపరచక పోవడానికి (రహస్యం) మినహాయింపులు<br>• ప్రజలు మరియు RTI | • మైండ్ మ్యాపింగ్ – సమాచారం<br>• చర్చ – సమాచార హక్కు, న్యాయసేవలు, లోక్ అదాలత్<br>• సమాచార సేకరణ – సమాచార హక్కు గురించి వార్తా పత్రికలలో వచ్చిన క్లిప్పింగ్‌లు<br>• క్షేత్ర పర్యటన – వివిధ కార్యాలయాలను సందర్శించి RTI సమాచారాన్ని ఇచ్చే వివరాల సేకరణ, న్యాయస్థానము | • ఇంటర్వ్యూ<br>• సర్వే<br>• పేపర్ క్లిప్పింగ్స్<br>• చార్ట్స్ |

## ఇ) సాధించాల్సిన విద్యాప్రమాణాలు మరియు అభ్యసనా సూచికలు (Learning Indicators) - తరగతి వారీగా (9-10 తరగతులు)

### తరగతి - 9

| యూనిట్ సంఖ్య | పాఠం | కీలక భావనలు | విషయావగాహన | పాఠం చదువుట వ్యాఖ్యానించుట | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన | పటనైపుణ్యాలు | ప్రశంస |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | భూమి - మనం | • మనవిశ్వం, సూర్యుడు, భూమి<br>• భూపరిణామం<br>• భూఅంతర్గత నిర్మాణం<br>• భూపటలం యొక్క కదలికలు<br>• అక్షాంశాలు, రేఖాంశాలు<br>• సమయం | • భూపరిణామం గురించి వివరిస్తారు<br>• స్థానిక, ప్రామాణిక కాలాల మధ్య భేధాలు చెప్తారు<br>• భూమి అంతర్గత నిర్మాణాన్ని వివరిస్తారు | • భూమి అంతర్గత నిర్మాణం గురించి చదివి, వ్యాఖ్యానిస్తారు<br>• భూమి కదలికల గురించి చదివి వ్యాఖ్యానిస్తారు | • వివిధ ప్రదేశాల స్థానిక సమయాలను సేకరించి, లెక్కింస్తారు<br>• వివిధ దేశాల ప్రామాణిక సమయాల పట్టికను తయారు చేస్తారు | • భారతదేశంలోని ప్రతి రాష్ట్రం తమ స్థానిక సమయం పాటిస్తే ఎలాంటి సమస్యలు వస్తాయో ప్రతిస్పందిస్తారు | • మన ఇరుగు పొరుగు దేశాల ప్రామాణిక రేఖాంశాలను పటంలో గుర్తిస్తారు<br>• అట్లాస్ చూసి వివిధ దేశాల సమయాలను గుర్తిస్తారు | • భూపరిరక్షణ కోసం ఆలోచింపచేసే పోస్టర్ తయారుచేస్తారు |
| 2 | భూావి - ఆవరణలు | • భూస్వరూపాలు<br>• ప్రపంచ పలకలు కదలికలు<br>• బాహనప్రక్రియలు నీటిప్రభావం<br>• హిమనీ నదాల ప్రభావం<br>• అలల ప్రభావం<br>• గాలి ప్రభావం<br>• జీవావరణ ప్రభావం | • శిలావరణం ఏర్పడిన విధానాన్ని వివరిస్తారు<br>• ఖండఫలకలు, కదలికలను వివరిస్తారు<br>• గాలి, నీరు, హిమనీనదాలు, అలల ప్రభావాన్ని వివరిస్తారు<br>• శిలావరణంపై జీవావరణం ప్రభావాన్ని వివరిస్తారు | • అంశాన్ని చదివి, హిమాలయ, ఆండీస్, రాకీ పర్వతాలు అక్కడే ఎందుకు ఏర్పడినాయో చెప్తారు | • జలపాతాల చిత్రాలను సేకరించడం<br>• వివిధ భూస్వరూపాల చిత్రాలను సేకరించటం<br>• ప్రపంచపటంలో ప్రధాన అగ్నిపర్వతాలు గల దేశాల పట్టికతయారీ | • ఎడారుల విస్తరణకు మానవ జీవన విధానం ఎలా కారణమౌతోందో చెప్పగలరు | • ప్రపంచంలో ముఖ్యమైన అగ్నిపర్వతాలు గల దేశాలను పటంలో గుర్తిస్తారు | • భూ ఆవరణల ఉపయోగాలను వివరిస్తారు |

| యూనిట్ సంఖ్య | పాఠం | కీలక భావనలు | విషయావగాహన | పాఠం చదువుట వ్యాఖ్యానించుట | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన | పటనైపుణ్యాలు | ప్రశంస |
|---|---|---|---|---|---|---|---|---|
| 3 | జలావరణం | • జలచక్రం<br>• మహాసముద్రాలు<br>• మహా సముద్రాల ఉపరితల లవనీయత, ఉష్ణోగ్రత<br>• వనరులుగా మహాసముద్రాలు | • భాష్పీభవనం, ద్రవీభవన, భావనలను వివరిస్తారు<br>• జలచక్రం గురించి వివరిస్తారు<br>• మహాసముద్ర ఉపరితలాన్ని వివరిస్తారు<br>• సముద్ర లవణీయత, ఉష్ణోగ్రతలను ప్రభావితం చేసే అంశాలను వివరిస్తారు | • పాఠ్యాంశం చదివి సముద్ర లవనీయ గురించి వ్యాఖ్యానిస్తారు<br>• అంశాన్ని చదివి మహాసముద్రాలు మనకు వనరులుగా ఏవిధంగా ఉపయోగ-పడుతున్నాయో చెప్తారు | • పసిఫిక్, హిందూ, అట్లాంటిక్ మహాసముద్రాలలోని ఉష్ణశీతల ప్రవాహాలను పట్టికలో రాస్తారు | • సముద్ర కాలుష్యం గురించి ప్రతిస్పందిస్తారు | • మహా సముద్రాలను పటంలో గుర్తిస్తారు<br>• ఉష్ణ, శీతల ప్రవాహాలను పటంలో గుర్తిస్తారు | • జలచక్ర ఉపయోగాన్ని వివరిస్తారు |
| 4 | వాతావరణం | • వాతావరణ విస్తరణ<br>• పీడన మేఖలలు, ప్రపంచ పవనాలు<br>• ప్రపంచ పవనాల ప్రభావం<br>• వాతావరణం శీతోష్ణస్థితి<br>• అవపాతం | • వాతావరణంలోని వివిధ అంశాలను వివరిస్తారు<br>• వాతావరణ పొరలపై అవగాహనను తెలుపుతారు<br>• కొరియాలిస్ ప్రభావం పై అవగాహన<br>• అవపాత రూపాల గురించి తెలుపుతారు | • పాఠ్యాంశాన్ని చదివి, కొరియాలిస్ ప్రభావాన్ని వివరిస్తారు | • జులై– డిసెంబర్ మధ్య కాలంలో మన దేశంలోని కొన్ని ప్రాంతాలలోని అత్యధిక వర్షపాతాలను సేకరించి, నమోదుచేస్తారు<br>• తుఫాను ప్రభావం చిత్రాలను సేకరిస్తారు | • శీతోష్ణస్థితులలోని మార్పులు మానవజీవితంపై చూపే ప్రభావాన్ని వివరిస్తారు | • వివిధ స్థానికపవనాల దేశాలను ప్రపంచపటంలో గుర్తిస్తారు<br>• పీడన మండలాలను, ప్రపంచపటంలో గీస్తారు | • తుఫానులు వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలపై పోస్టర్ తయారుచేస్తారు |

| యూనిట్ సంఖ్య | పాఠం | కీలక భావనలు | విషయావగాహన | పాఠం చదువుట వ్యాఖ్యానించుట | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన | పటనైపుణ్యాలు | ప్రశంస |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | జీవావరణం | • సహజ వృక్షజాలం<br>• మానవ సమాజం, పర్యావరణం<br>• పరిశ్రమలు, కాలుష్యం<br>• వనరులు అంతరించి పోవడం | కింది అంశాలను వివరిస్తారు<br>• జీవావరణంలోని అంశాలు<br>• వివిధ రకాల అడవులు<br>• పర్యావరణంపై మానవుని ప్రభావాన్ని అవగాహన చేసుకోవడం<br>• పరిశ్రమల కాలుష్యం<br>• వనరులు అంతరించిపోవటం | • పార్శ్యాంశం చదివి పారిశ్రామిక విప్లవం ప్రభావాన్ని గురించి వ్యాఖ్యానిస్తారు | • దగ్గరలోగల పరిశ్రమను సందర్శించి, దాని నుండి వెలువడే వ్యర్థపదార్థాల గురించిన సమాచారం సేకరిస్తారు | • పర్యావరణ కాలుష్య ప్రభావాలను చెప్తారు<br>• వనరుల దోపిడీని ప్రశ్నిస్తారు | • ప్రపంచపటంలో వివిధ సహజ వృక్షజాల ప్రాంతాలను గుర్తిస్తారు.<br>• వివిధ ఎడారులను గుర్తిస్తారు | • అంతరించి పోతున్న అడవుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై పోస్టర్ తయారుచేస్తారు<br>• ప్రపంచం వేడెక్కడం (Global Worming) పై ప్రపంచ సదస్సుల నిర్వహణను ప్రశంసిస్తారు |
| 6 | భారతదేశంలో వ్యవసాయం | • వ్యవసాయ విధానాలు<br>• పంట కాలాలు<br>• ప్రధాన పంటలు<br>• ఆహార పంటలు<br>• ఆహారేతర పంటలు<br>• వర్షాధార వ్యవసాయం<br>• హరిత విప్లవం | కింది అంశాలను వివరిస్తారు<br>• వివిధ వ్యవసాయ విధానాలపై అవగాహన<br>• పంట కాలాలు, పంటలపై అవగాహన<br>• ప్రధాన ఆహార, ఆహారేతర పంటలపై అవగాహన<br>• వ్యవసాయ ప్రాముఖ్యతను గ్రహించటం | • అంశాన్ని చదివి వర్షాధార వ్యవసాయంపై వ్యాఖ్యానిస్తారు | • పట్టికలో పంటల సమాచారాన్ని పూరించడం<br>• గ్రాఫులను పరిశీలించి వ్యవసాయదారులు, కోతల వివరాలను పట్టికలో రాస్తారు | • హరితవిప్లవం వల్ల అనేక ప్రాంతాలలో భూసారం తగ్గి, రైతుల ఖర్చు పెరిగింది. తగిన మోదాదులో ఎరువులను వాడాల్సి ఉందని ప్రతిస్పందిస్తారు | • అట్లాస్ సాయంతో ఆనకట్టలను భారతదేశపటంలో గుర్తిస్తారు | • కనీస మద్దతు ధర ఆవశ్యకతను గుర్తిస్తారు<br>• చిన్న, సన్నకారు రైతుల సమస్యలకై ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను ప్రశంసిస్తారు |

| యూనిట్ సంఖ్య | పాఠం | కీలక భావనలు | విషయావగాహన | పాఠం చదువుట వ్యాఖ్యానించుట | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన | పటనైపుణ్యాలు | ప్రశంస |
|---|---|---|---|---|---|---|---|---|
| యూనిట్ సంఖ్య | పాఠం | కీలక భావనలు | విషయావగాహన | పాఠం చదువుట వ్యాఖ్యానించుట | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన | పటనైపుణ్యాలు | ప్రశంస |
|---|---|---|---|---|---|---|---|---|
| 19 | రాజకీయ ధోరణుల ఆవిర్భావం 1977–2007 | • అత్యవసర పరిస్థితి తరువాత తిరిగి ప్రజాస్వామ్యం<br>• 1977 ఎన్నికలు – అత్యవసర పరిస్థితి ముగింపు<br>• 1970 నాటి కొన్ని ముఖ్య పార్టీలు BLD కాంగ్రెస్, CPI (M) DMK, జన సంఘ్ SAD<br>• ప్రాంతీయ పార్టీలు – ఆంధ్రప్రదేశ్<br>• అస్సాం ఉద్యమం<br>• పంజాబ్ ఆందోళన<br>• రాజీవ్ గాంధీ కాలంలో నాటి నూతన చర్యలు<br>• మతతత్వం ఉన్నత స్థానాలలో అవినీతి పెరుగుదల<br>• సంకీర్ణ రాజకీయాల శకం<br>• మండల్, మందిర్, మార్కెట్ | • ప్రాంతీయ పార్టీలు, పంజాబ్ ఆందోళన భావనలను వివరిస్తారు<br>• మతతత్వం, అవినీతి భావనలను వివరిస్తారు<br>• ఆంధ్రప్రదేశ్, అస్సాం, పంజాబ్‌లలో అభివృద్ధి చెందిన ప్రాంతీయ పార్టీలను పోల్చుతారు | • అత్యవసర పరిస్థితి తరువాత సమస్యలపై వ్యాఖ్యానిస్తారు<br>• రాజీవ్‌గాంధీ కాలం నాటి నూతన అభివృద్ధి చర్యల గురించి వ్యాఖ్యానిస్తారు | • 1977 సార్వత్రిక ఎన్నికల సమాచారాన్ని సేకరించి చర్చిస్తారు<br>• జాతీయ, ప్రాంతీయ పార్టీల పట్టికను తయారుచేసి విశ్లేషిస్తారు | • సమానత్వం సాధించటానికి ప్రజాస్వామ్యం ఒక కారణమని ప్రతిస్పందిస్తారు<br>• ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయుటలో ప్రాంతీయ పార్టీల ప్రభావంపై ప్రతిస్పందిస్తారు<br>• మండల్ కమీషన్, రామజన్మ భూమిల గురించి ప్రతిస్పందిస్తారు | • భారతదేశ పటం గీచి పంజాబ్, అసాం, ఆంధ్రప్రదేశ్‌లను రంగులతో నింపుతారు<br>• భారతదేశ పటాన్ని గీచి అందులో అయోధ్యను, కొన్ని దర్శనీయ స్థలాలను గుర్తిస్తారు | • కొన్ని రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల ధనాత్మక ప్రభావాన్ని ప్రశంసిస్తారు<br>• ఆయా రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు పోషించిన పాత్రను గుర్తిస్తారు |

| యూనిట్ సంఖ్య | పాఠం | కీలక భావనలు | విషయావగాహన | పాఠం చదువుట వ్యాఖ్యానించుట | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన | పటనైపుణ్యాలు | ప్రశంస |
|---|---|---|---|---|---|---|---|---|
| 20 | ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం | • రెండవ ప్రపంచ యుద్ధం తరువాత<br>• UNO<br>• ప్రచ్ఛన్న యుద్ధం (1945–1991)<br>• పరోక్ష ఎన్నికలు<br>• సైనిక ఒప్పందాలు<br>• ఆయుధ, అంతరిక్ష పోటీ<br>• నానాజాతి సమితి<br>• పశ్చిమ ఆసియా ఘర్షణలు<br>• మధ్య ప్రాచ్యంలో పెరుగుతున్న జాతీయోద్యమము<br>• శాంతి ఉద్యమము<br>• USSR పతనం | • ప్రచ్ఛన్న యుద్ధం, పరోక్ష యుద్ధం, సైనిక ఒప్పందాలు, అంతరిక్ష పోటీ, UNO మరియు NAM ల భావనలను వివరిస్తారు | • ప్రపంచ శాంతిలో UNO పాత్రపై వ్యాఖ్యానిస్తారు | • UNO, NAM గురించి సమాచారాన్ని సేకరించి దానిపై చర్చిస్తారు | • ప్రచ్ఛన్న యుద్ధం, USSR పతనానికి గల కారణాలపై ప్రతిస్పందిస్తారు | • ప్రపంచ పటంలో USA, USSR మరియు వాటి సైనిక ఒప్పంద దేశాలను గుర్తిస్తారు | • ప్రపంచ శాంతి పరిరక్షణలో UNO పాత్రను ప్రశంసిస్తారు |
| 21 | సమకాలీన సామాజిక ఉద్యమాలు | • పౌర హక్కులు, 1960 నాటి ఇతర ఉద్యమాలు<br>• USSRలో మానవ హక్కుల ఉద్యమము | • గ్లోబల్ వార్మింగ్, పారిశ్రామికీకరణ, ఆయుధ వ్యాపారం, యుద్ధ ప్రాతిపదిక విచక్షణ అను భావనలను వివరిస్తారు | • ప్రభావం గ్లోబల్ వార్మింగ్ గురించి వ్యాఖ్యానిస్తారు | • లింగ, జాతి వివక్షతకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి నివేదికను | • గ్లోబల్ వార్మింగ్‌కు మనం ఎంత వరకు కారణమో ప్రతిస్పందిస్తారు | • దేశీయంగా ప్రజలు పాల్గొన్న ఉద్యమాలు జరిగిన దేశాలను | • వివక్షతకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం జరిగిన |

| యూనిట్ సంఖ్య | పాఠం | కీలక భావనలు | విషయావగాహన | పాఠం చదువుట వ్యాఖ్యానించుట | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన | పటనైపుణ్యాలు | ప్రశంస |
|---|---|---|---|---|---|---|---|---|
| | | • అణు వ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలు<br>• ప్రపంచీకరణ, నిర్వాసితులైన ప్రజలు, పర్యావరణ ఉద్యమాలు<br>• యూరప్‌లో గ్రీన్‌పీస్ ఉద్యమము<br>• భోపాల్ గ్యాస్ దుర్ఘటన<br>• సంబంధింత ఉద్యమాలు<br>• సైలెంట్ వ్యాలీ ఉద్యమము 1973–85<br>• నర్మదానదిపై ఆనకట్టలకు వ్యతిరేకంగా ఉద్యమము<br>• సామాజిక న్యాయం కోసం మహిళా ఉద్యమాలు | • పౌర హక్కుల ఉద్యమం, రష్యాలోని మానవ హక్కుల ఉద్యమం, USలోని ప్రజా ఉద్యమము, యూరప్‌లోని గ్రీన్‌పీస్ ఉద్యమాన్ని వర్ణిస్తారు<br>• అణు వ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలకు కారణాలు పేర్కొంటారు<br>• ప్రపంచీకరణ, నిర్వాసితులు, పర్యావరణ ఉద్యమాలను విశ్లేషిస్తారు<br>• విద్యార్థులు భోపాల్ గ్యాస్ దుర్ఘటన సంబంధ ఉద్యమాన్ని నర్మదానదిపై ఆనకట్టల నిర్మాణానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో గల పోలికలు తేడాలు పేర్కొంటారు | • గ్లోబల్ వార్మింగ్ గురించి వ్యాఖ్యానిస్తారు<br>• భోపాల్ గ్యాస్ దుర్ఘటనపై వ్యాఖ్యానిస్తారు<br>• ఆయుధ వ్యాపారం మరియు యుద్ధ వాతావరణంపై వ్యాఖ్యానిస్తారు<br>• మైరాపైబీ ఉద్యమాన్ని చదివి వ్యాఖ్యానిస్తారు | రూపొందిస్తారు<br>• అణుశక్తి, అణ్వాయుధాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని నిర్ధారిస్తారు<br>• భారత దేశంలో జరిగిన ప్రజా ఉద్యమాల గురించి సమాచారాన్ని సేకరిస్తారు | • సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమాల పట్ల ప్రతిస్పందిస్తారు<br>• మహిళల సామాజిక న్యాయం మరియు మానవ హక్కుల పట్ల ప్రతిస్పందిస్తారు | ప్రపంచ పటంలో గుర్తిస్తారు<br>• భారతదేశ పటం గీచి నర్మదానది, భోపాల్, మణిపూర్, పశ్చిమ కనుమలు, కేరళను గుర్తిస్తారు | ఉద్యమాలను ప్రశంసిస్తారు<br>• సామాజిక అంశాలపై ప్రసార మాధ్యమాల పాత్రను ప్రశంసిస్తారు |

| యూనిట్ సంఖ్య | పాఠం | కీలక భావనలు | విషయావగాహన | పాఠం చదువుట వ్యాఖ్యానించుట | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన | పటనైపుణ్యాలు | ప్రశంస |
|---|---|---|---|---|---|---|---|---|
| | | • ఆడవాళ్ళు ఏకమైతే<br>• మానవ హక్కులపై సామాజిక అవగాహన కల్పించడం<br>• మైరా–పైబీ ఉద్యమము | | | | | | |
| 22 | పౌరులు, ప్రభుత్వాలు | • సమాచారమంటే ఏమిటి?<br>• ఎవరు బాధ్యులు?<br>• బహిరంగపరచక పోవడానికి (రహస్యం) మినహాయింపులు<br>• ప్రజలు మరియు RTI | • RTI 2005 చట్టాన్ని గూర్చి వివరిస్తారు<br>• RTI చట్టానికి సంబంధించి ఉదాహరణలు ఇస్తారు<br>• RTI, RTE ల మధ్య పోలికలు, తేడాలు గుర్తిస్తారు | • 'బహిరంగ పరచకపోవటానికి మినహాయింపులు' అనే పేరా చదివి వ్యాఖ్యానిస్తారు | • వార్తా పత్రికలలో వచ్చిన RTI గురించి మరింత సమాచారాన్ని సేకరిస్తారు | • RTI పై ప్రతిస్పందిస్తారు | • ఆంధ్రప్రదేశ్ పటాన్ని గీచి కరీంనగర్, వరంగల్, జిల్లాలను గుర్తిస్తారు | • RTI 2005 అమలులో పౌర సమాచార అధికారి బాధ్యతను ప్రశంసిస్తారు |

# ఈ) 9 నుండి 10 తరగతులు - ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ పుస్తకం జాతీయ, రాష్ట్ర పాఠ్య ప్రణాళికా చట్రానికి అనుగుణంగా ఉంది. పదో తరగతి తరవాతే విషయవారీ విభజన చేయాలని ఇవి చెబుతున్నాయి. భౌగోళికశాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రం అని వివిధ విభాగాల కింద ఇంతవరకు బోధిస్తూ వచ్చారు. అయితే, వీటిల్లో చర్చించే అంశాలు ఒకదానితో ఒకటి మిళితమై ఉండేవి.
- ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠ్యపుస్తకాన్ని తరగతికి తెచ్చి దాని ఆధారంగా నేర్చుకునేలా దీనిని తీర్చిదిద్దాం. పాఠ్యపుస్తకాన్ని తరగతి గదిలో చదివి, చర్చించటం చాలా ముఖ్యం.
- **పాఠాలలో భాష :** పిల్లలకు తేలికగా అర్థమయ్యేలా పాఠాలు రాసే ప్రయత్నం చేశాం. అయితే వివరణ, స్పష్టత ఇవ్వాల్సిన కొన్ని పదాలు ఉన్నాయి. చర్చిస్తున్న భావనకు సంబంధించి ఉదాహరణలు ఇవ్వటానికి ప్రయత్నించాం. ప్రతి అధ్యాయంలో కొన్ని కీలక భావనలు ఉన్నాయి. వీటిని సాధారణంగా ఉపశీర్షికలుగా ఇచ్చాం. ఒక కాలాంశములో దాదాపు 2-3 ఉపశీర్షికలు బోధించటానికి వీలవుతుంది.
- ఈ పాఠ్యపుస్తకంలో భిన్న రచనాశైలులు ఉపయోగించాం. 9వ తరగతి పాఠం 9లో మాదిరి కొన్నిసార్లు వాసు, అరుణ్, శివకామి వంటి కల్పిత కథనాలు ఉంటాయి. ఇవి కల్పికలే అయినప్పటికీ ఆ భావనను వివరించటానికి వివిధ వాస్తవాల ఆధారంగానే రాశాం. పాఠం 7లో పారిశ్రామిక కార్యకలాపాలు-కాలుష్యము వాటి ప్రభావం మాదిరి కొన్ని కేస్ స్టడీలు ఉన్నాయి. 9వ పాఠం (ద్రవ్య సంస్థలు-రుణం) వివరించడంలో సమాచారం పట్టికలు, గ్రాఫ్‌ల రూపంలో పొందుపరిచి ఉంది. ఈ విధంగా భిన్న శైలుల ద్వారా భావనలను వివరించాం.
- **పాఠం మధ్య, పాఠం చివరి ప్రశ్నలను ఉపయోగించటం :** పాఠం మధ్యలో ప్రశ్నలు ఉండటం మీరు గమనించి ఉంటారు. ఈ ప్రశ్నలను వదిలిపెట్టవద్దు. బోధన - అభ్యసన ప్రక్రియలో ఇవి అంతర్భాగం. ఇవి భిన్నమైన ప్రశ్నలు. మీరు చదివిన అంశాలను క్రోడీకరించటానికి, అంచనా వేయటానికి కొన్ని ప్రశ్నలు ఉపయోగపడతాయి లేదా అంతకు ముందు ఉపశీర్షికలో చదివిన దానికి సంబంధించి మరికొంత సమాచారం సేకరించటానికి మరికొన్ని ప్రశ్నలు ఉపయోగపడతాయి. ఈ ప్రశ్నలకు సమాధానాలు మీరు చెప్పవద్దు. తమంతట తాము సమాధానాలు కనుక్కొవటానికి విద్యార్థులకు అవకాశం ఇవ్వండి. ఈ ప్రశ్నలను అర్థం చేసుకోవటానికి, సమాధానాల గురించి ఒకరితో ఒకరు చర్చించుకోవటానికి విద్యార్థులను అనుమతించండి.
- **ఈ పుస్తకంలో వివిధ రకాల ప్రశ్నలు ఉన్నాయి :**

  1) విద్యార్థులను తమ అనుభవాలను రాయమనటం.
  2) పాఠంలో ఇచ్చిన ఉదాహరణలతో తమ అనుభవాలను పోల్చమనటం.
  3) పాఠ్యపుస్తకంలో ఇచ్చిన రెండు - మూడు పరిస్థితులను పోల్చమనటం.
  4) ఒక కేస్ స్టడీ లేదా పరిస్థితిపై తమ అభిప్రాయం తెలియజేయమనే ప్రశ్నలు (విద్యార్థుల అభిప్రాయాలు అడిగినప్పుడు అవి అందరివీ ఒకే రకంగా ఉండాలని లేదు, అందరినీ తమతమ అభిప్రయాలను వ్యక్తపరచనివ్వండి.
  5) పాఠంలో వివరించిన పరిస్థితిని మూల్యాంకనం చేసే ప్రశ్నలు.

- తరగతి గదిలో ఈ ప్రశ్నలను ఉపాధ్యాయులు భిన్న రీతులలో ఉపయోగించుకోవచ్చు. కొన్ని ప్రశ్నల సమాధానాలు నోటు పుస్తకంలో రాయించవచ్చు. కొన్నింటిని చిన్న బృందంలో చర్చింపచేయవచ్చు. కొన్నింటిని వ్యక్తిగత కృత్యాలుగా మలచవచ్చు. అన్ని సందర్భాలలోనూ విద్యార్థులను తమ సొంత మాటలలో రాసేలా ప్రోత్సహించండి. అందరు విద్యార్థులు మూసపోతలాగా ఒకే సమాధానం రాసేలా సూచనలు ఇవ్వవద్దు.

- ప్రతి పాఠంలో చుట్టూ గీతలతో కొంత సమాచారం ఉంది. పాఠంలో చర్చించిన భావనలకు అదనపు సమాచారాన్ని ఇవి తరచు ఇస్తాయి. వీటిని తరగతిలో చర్చించటం చాలా ముఖ్యం వాటి చుట్టూ కృత్యాలను కూడా రూపొందించండి. అయితే వీటిని మూల్యాంకనంలో భాగం చేయవద్దు.

- **పాఠ్యపుస్తకంలో ఉపయోగించిన చిత్రాలు :** సంప్రదాయ పాఠ్యపుస్తకాలలో చిత్రాలు పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దటానికి ఉపయోగపడతాయి. అయితే పాఠానికి ఉన్నంత ప్రాముఖ్యత ఈ పుస్తకంలోని చిత్రాలకు కూడా ఉంది. కథనానికి చిత్ర రూపం ఇవ్వటానికి ప్రభుత్వ బడ్జెట్– పన్నుల విధానం పాఠంలో మాదిరి కొన్ని చిత్రాలు ఉండవచ్చు. వివిధ రాజకీయ ఉద్యమాలలోని నేతల చిత్రాలు ఇచ్చి ఉండవచ్చు. మిగిలిన అన్ని సందర్భాలలో పాఠం ఎంత ముఖ్యమో, చిత్రాలు కూడా అంతే ముఖ్యం. ఇవి భావనలను వివరించటానికి ఉపయోగపడతాయి, లేదా పాఠ్యాంశంలోని భావానికి చిత్రరూపం ఇస్తాయి. అనేక రకాల చిత్రాలను ఉపయోగించటానికి ప్రయత్నించాం: ఫొటోలు, రేఖా చిత్రాలు, వ్యంగ్య చిత్రాలు, గోడ పత్రికలు మొదలైనవి. ఇవి వివిధ చారిత్రిక కాలాలకు సంబంధించినవి. భాషలోని శైలి, వైవిధ్యత మాదిరిగానే చిత్రాలలో సైతం వైవిధ్యత ఉంది.

- **పటాలు, పట్టికలు, రేఖా చిత్ర పటాలు :** ఈ పుస్తకంలోని పటాలు మనకు భౌగోళిక, ఆర్థిక, రాజకీయ, చారిత్రక అంశాలను తెలియచేస్తాయి. విషయాన్ని ఆసక్తిగొలిపే రీతిలో తెలియచేయటానికి వీటిని ఉపయోగించాం. పట్టికలు, రేఖా చిత్రపటాలు కూడా మీకు కనపడతాయి. పట్టికలను, రేఖా చిత్ర పటాలను చదవటం సామాజిక శాస్త్రాలలో తప్పనిసరి. భావనలను వివరించటంలో ఇవి తరచు మరింత స్పష్టతను ఇస్తాయి.

- **ప్రాజెక్టు పనులు :** పుస్తకంలో వివిధ ప్రాజెక్టులను సూచించాం. అన్ని ప్రాజెక్టులను చేపట్టటం సాధ్యం కాకపోవచ్చు. పాఠ్యపుస్తకం చదవటం ద్వారా అంశాల అన్ని భావనలను బోధించలేం. ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులకు సమాజంలోని వ్యక్తులతో వ్యవహరించటం తెలుస్తుంది. కొత్త సమాచారం సేకరించి తమదైన పద్ధతిలో అమర్చి ప్రదర్శిస్తారు. ముఖాముఖికి ప్రశ్నలు తయారుచేయటం, బ్యాంకు సందర్శనకు ఏర్పాట్లు చేయటం, తాము సేకరించిన సమాచారాన్ని చిత్రాలు, పట్టికలు లేదా రేఖాచిత్ర పటాలతో గణాంకాలు ఉపయోగించి అందరికీ తెలియచేయటానికి సిద్ధం కావటం వంటివి సామాజిక శాస్త్రాల నైపుణ్యాలలో ముఖ్యమైనవి. ఇవి బృందాలలో పని చేయటానికి, ఒకరి వివరాలు, అభిప్రాయాలు మరొకరితో పంచుకోవటానికి ఇవి ప్రోత్సహిస్తాయి.

- **ముఖ్య సూచన :** బోధన పాఠ్యపుస్తకానికే పరిమితం కారాదు. పాఠ్యపుస్తకం ఒక బోధనోపకరణం మాత్రమే. పాఠ్యాంశ బోధనలో పాఠ్యాంశంలో రూపొందించబడని, పాఠ్యాంశ సంబంధిత బడి బయటి మరియు స్థానిక అంశాలను జోడిస్తూ పాఠాలను బోధించాలి. దీనికొరకై, బోధనకు ముందుగానే అన్ని పాఠ్యాంశాలను ఆమూలాగ్రం చదివి, అవసరమయిన వనరులను ఉపాధ్యాయులు సమకూర్చుకోవాలి. నిరంతరం అదనపు సమాచారాన్ని చదువుతూ, సేకరిస్తూ కాలానుగుణంగా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ఉండాలి.

# 7. ఎలిమెంటరీ స్థాయి, సెకండరీ స్థాయి మూల్యాంకనాలు

## అ) 6 నుండి 8 తరగతులు - మూల్యాంకనం

**సాంఘికశాస్త్రం - మూల్యాకనం**

ప్రస్తుత పరీక్షావిధానం స్థానంలో నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (CCE) ప్రవేశపెట్టాలని విద్యాహక్కు చట్టం - 2009 నిర్దేశించింది. దీనిని వారంతం లేదా రోజువారీ టెస్టులుగా పరిగణించరాదు. ఇది కృత్యాధార బోధనా విధానానికి అనుగుణంగా ఉండాలి. విద్యార్థులు తరగతిగదిలో, బయట కృత్యాలలో పాల్గొన్నప్పుడు ఉపాధ్యాయుడు వారిని నిశితంగా పరిశీలించి ప్రగతిని నమోదుచేయాలి. దీని ఆధారంగా వెనుకబడిన పిల్లలకు ఆయారంగాలలో ఆశించిన ప్రగతి సాధనకు కావలసిన కృత్యాలను రూపొందించుకోవాలి. ఇందుకోసం సిలబస్, పాఠ్యపుస్తకాలలో నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని తప్పనిసరిగా చేర్చాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో 'సమగ్రం' అంటే కేవలం ఒక అంశాన్ని గ్రహించి తిరిగి చెప్పడం అనే దానిపై దృష్టి పెట్టే మూల్యాంకనం కాదు. పలునైపుణ్యాలలో అంటే - కారణాల చెప్పడం, జోడించి చెప్పడం, కార్య-కారక సంబంధాలను అన్వేషించటం, పోల్చిడం, పాఠ్యపుస్తక సారాంశాన్ని చెప్పగలగడం. సర్వేచేపట్టడం, చర్చించడం, సమాచారాన్ని అన్వయించడం మొదలగువాటిని మూల్యాంకనం చేయడం.

సెకండరీ స్థాయిలో కూడా పుస్తకాధారిత పరీక్షలు (Open Book) నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా నిర్వహించాలి. పుస్తకాధారిత మూల్యాంకనం ద్వారా విద్యార్థులలో వాస్తవ అంశాలను పెద్ద ఎత్తున వల్లెవేయటం వంటి ఒత్తిడులు తొలగించగలం. కీలక భావనలు ప్రక్రియల అవగాహనపై దృష్టిపెట్టే అవకాశాన్ని కల్పించగలం. సాంఘిక శాస్త్రాల బోధన లక్ష్యాలపై దృష్టిపెట్టేవిధంగా (Open Book) పుస్తకాధారిత మూల్యాంకనంలో ప్రశ్నాపత్రం రూపొందించడానికి సృజనాత్మకత అవసరం. దీనిని పెంపొందించే మార్గాలు అన్వేషించాలి.

పిల్లల సామాజిక అంశాల అవగాహనను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసేలా నిరంతర సమగ్ర మూల్యాంకనం కొనసాగాలి. అంతేగాని పిల్లలు జవాబులను బట్టీపట్టి అందరూ ఒకేవిధంగా పరీక్షలలో రాసేలా ఒత్తిడి తేవటం అర్థరహితం. ప్రస్తుత పరీక్షా విధానం విషయ నిష్టతపై ఎక్కువ దృష్టిపెట్టడంవల్ల ప్రస్తుత పరీక్ష విధానం పిల్లలందరినీ ఒకే రకమైన జవాబు రాసేలా చేస్తోంది. విషయనిష్టత కంటే లక్ష్యాత్మకతపై ఎక్కువ దృష్టి పెట్టాలి. పరీక్షల ముగింపుకు ముందుగా కొంతమంది పిల్లల జవాబులను / ప్రతిస్పందనలను పరిశీలించి ఆ తర్వాత మాత్రమే జవాబు పత్రాన్ని తయారుచేసుకోవాలి.

పాఠ్యబోధనకు ముందు, బోధనాభ్యసన ప్రక్రియ జరుగుతున్నప్పుడు, జరిగిన తరువాత - తరగతిగదిలో, ప్రయోగశాలలో, గ్రంథాలయంలో, ఆటస్థలంలో విద్యార్థి యొక్క శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ వికాసాలను పరిశీలించి నమోదుచేయుట C.C.E. ముఖ్య ఉద్దేశ్యం. ఈ నమోదు ఆధారంగా విద్యార్థి ప్రగతిని ఎప్పటికప్పుడు విశ్లేషించి బోధనాభ్యసన ప్రక్రియలో క్రమానుగత మార్పులు చేస్తే సవరణాత్మక బోధన (Remedial teaching) విభిన్న పద్ధతులను అన్వయిస్తూ విద్యార్థి సంపూర్ణ వికాసానికి తోడ్పడేదే నిరంతర సమగ్ర మూల్యాంకనం.

**C-(Continuous):-** (నిరంతరం) అనగా బోధనాభ్యసన మొదలైనప్పటి నుండి బోధనాభ్యసన ప్రక్రియ జరుగుతున్నంతసేపూ కొనసాగేది.

**C-(Comprehensive):-** (సమగ్ర) బోధనాంశాలతోపాటు బోధనేతర అంశాలయిన జీవన నైపుణ్యాలు, నైతిక విద్య, వైఖరులు విలువలు, ఇతర అన్ని సహ పాఠ్యాంశాలలో విద్యార్థి యొక్క వికాసము మదింపు.

**E-(Evaluation):-** (మూల్యాంకనము) విద్యాభ్యసన క్రమంలో విద్యార్థి ప్రగతిని విశ్లేషించి నమోదుచేయుట మరియు దానిని విద్యార్థి పురోభివృద్ధికి ఉపయోగించుట.

పరీక్షా విధానం పిల్లల మనసులను గాయపరచకుండా, నిర్భయంగా, ఆందోళన, వత్తిడులు లేకుండా చేసి వారి భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసేందుకు ప్రోత్సహించాలి. ఈ సందర్భంగా NCF-2005, SCF-2011 మరియు RTE-2009 అన్నీ కూడా ముక్త కంఠంతో C.C.E. అమలు యొక్క ఆవశ్యకతను చాటి చెప్పాయి. ఒకే రాత పరీక్ష ద్వారా విద్యాభివృద్ధిని ముగింపు చేయుట అసాధ్యము మరియు అశాస్త్రీయము. మూల్యాంకనము సమగ్రంగా, సమర్థవంతంగా నిర్వహించాలి అంటే మూల్యాంకన ప్రక్రియ నిరంతరం కొనసాగాలి.

విద్యాభ్యాసం నిర్మాణాత్మకంగా జరిగి విద్యార్థి జ్ఞానం, సామర్థ్యాలు, నైపుణ్యాలు మరియు అంతర్గత శక్తులను వారి పూర్తి సామర్థ్యం మేరకు అభివృద్ధి చెందడానికి మూల్యాంకన విధానం తోడ్పడాలి. పై సమస్యలన్నింటికి సమాధానంగా నిరంతర సమగ్ర మూల్యాంకనం మనముందుకు వచ్చింది.

## నిరంతర సమగ్ర మూల్యాంకనం - నిర్వహణా విధానం

- నిరంతర సమగ్ర మూల్యాంకనం ఒక సాంప్రదాయం, సాధారణ పరీక్ష కాదు. పిల్లలు నేర్చుకోవడానికి దోహదపడే ఒక బోధనాభ్యసన ప్రక్రియ (Assessment for learning).
- పాఠ్యబోధనకు ముందు, బోధనాభ్యసన ప్రక్రియలు జరుగుతున్నప్పుడు, తర్వాత తరగతి గదిలో, ప్రయోగశాలలో, గ్రంథాలయంలో, ఆటస్థలంలో పిల్లల శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ వికాసాలను పరిశీలించి నమోదుచేసే ప్రక్రియ.
- నిరంతర సమగ్ర మూల్యాంకనంలో నిర్మాణాత్మక మూల్యాంకనం, సంగ్రహణాత్మక మూల్యాంకనం అనే రెండు విధానాలుంటాయి.
- ఫార్మేటివ్ మదింపు సంవత్సరంలో 4 సార్లు (జూలై, సెప్టెంబరు, డిసెంబరు, ఫిబ్రవరి) నిర్వహిస్తాం
- సమ్మేటివ్ మదింపు సంవత్సరంలో 3 సార్లు (అక్టోబర్, జనవరి, ఏప్రిల్) నిర్వహిస్తాం.
- నిరంతర సమగ్ర మూల్యాంకనం విద్యా ప్రమాణాలలో పిల్లల ప్రగతిని విపులంగా పరిశీలించేదిగా ఉంటుంది.

## ఫార్మేటివ్ మదింపులో 4 అంశాలుంటాయి

1. పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు (Children participatio, Reflections)
2. పిల్లలు రాసిన అంశాలు (Written Works)
3. ప్రాజెక్టు పనులు (Project Works)
4. లఘు పరీక్ష (Slip test)

### 1) పిల్లలు భాగస్వామ్యం - ప్రతిస్పందనలు :

ఉపాధ్యాయుడు తరగతి గదిలో, పాఠ్యబోధనా సమయంలో గాని, వివిధ సందర్భాలలో గాని పిల్లలను పరిశీలించాలి. పరిశీలన ద్వారా వారికి వివిధ అంశాలలో గ్రేడు ఇవ్వాలి.

**సాంఘిక శాస్త్ర పరిశీలనాంశాలు**

- తరగతిలో బోధనాభ్యసన ప్రక్రియ జరుగుతున్నప్పుడు పిల్లలు ప్రశ్నించడం, మాట్లాడడం, వ్యాఖ్యానించడంలను పరిశీలించాలి.
- పటాన్ని పరిశీలించడం, వివరించడం పరిశీలించాలి.

- విషయాలకు స్థానిక అంశాలు జోడించడం, అనుభవాలు పంచుకోవడం లాంటివి పరిశీలించాలి.
- సమస్యల పట్ల ప్రతి స్పందించడం, ప్రశంసించడం లాంటివి చేస్తున్నారా అనే విషయాలను పరిశీలించాలి.
- పిల్లలు జట్లలో పాల్గొనే విధంను పరిశీలించాలి.

ఈరకమైన పరిశీలనల ఆధారంగా రెండు నెలలకు ఒకసారి (అనగా FA మాసంలో) రికార్డు చేయాలి.

**2) పిల్లలు రాసిన అంశాలు**

- నోటు పుస్తకాలు విషయాల వారీగా పూర్తిచేసి ఉండడం.
- సమాచార పట్టికలు పూర్తి చేయడం, అందుబాటులో ఉండడం.
- పాఠ్యపుస్తకాలలోని అభ్యాసాలను పూర్తి చేయడం.
- పటాలను గుర్తించడం, గీయడం.
- పిల్లల పోర్ట్ ఫోలియోలు, గోడపత్రికలలో సాంఘిక శాస్త్ర అంశాలు ఉండడం.

**3) ప్రాజెక్టు పనులు – నిర్వహణ**

- ప్రణాళిక రూపకల్పన.
- ప్రాజెక్టుకు సంబంధించి సమాచారాన్ని సేకరించడం.
- సేకరించిన సమాచారాన్ని క్రమ పద్ధతిలో నమోదు చేయడం.
- నమోదు చేసిన సమాచారాన్ని విశ్లేషించి, ప్రదర్శించడం.

**4) లఘు పరీక్షను ఎలా నిర్వహించాలి?**

- ఈ పరీక్ష యూనిట్ టెస్టులా కాకుండా / ముందస్తు సమాచారం ఇవ్వకుండా యధాలాపంగా నిర్వహించాలి.
- రాత పరీక్ష 20 మార్కులకు నిర్వహించాలి.
- 20 మార్కుల పరీక్ష ఒకేసారి కాని లేదా రెండు లేక మూడు సార్లు గాని నిర్వహించుకోవచ్చు.
- దీనికి నిర్దిష్ట సమయం అవసరం లేదు. ఎప్పుడైనా నిర్వహించుకోవచ్చు.
- ఈ పరీక్షకు ప్రత్యేకంగా ఒక నోటు పుస్తకం కేటాయించి దానిలోనే నిర్వహించాలి.
- రాత పరీక్షకు 20 మార్కులు ఉన్నాయి. కాబట్టి ప్రతి సబ్జెక్టులో ఏవైనా 2 లేదా 3 సామర్థ్యాల కనుగుణంగా ప్రశ్నాపత్రాన్ని ఉపాధ్యాయులే తయారుచేసుకొని మూల్యాంకనం చేయాలి. ఒకేసారి కాకుండా 2 సార్లుగా (10 మార్కుల చొప్పున) పరీక్ష నిర్వహజంచుకోవచ్చు. లేదా మూడు సార్లుగా (5మా, 5మా, 10మా) నిర్వహించుకోవచ్చు.

- ప్రశ్నాపత్రం రూపొందించుకోవడంలో ఉపాధ్యాయునికి స్వేచ్ఛ ఉంది.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లలు సమాధానాలు రాయడానికి ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక నోటు పుస్తకం ఉండాలి.
- ఈ నోటు పుస్తకాలలోని సమాధానాలను ఉపాధ్యాయులు దిద్ది గ్రేడు రూపంలో CCE రిజిష్టర్‌లో నమోదుచెయ్యాలి.

**లఘు పరీక్షాంశాలు :**

- భావనలపై అవగాహన (ప్రశ్న / జవాబు)
- పటాలను విశ్లేషించడం, పటంలో ప్రాంతాలను గుర్తించడం.
- సేకరించిన సమాచారంపై విశ్లేషణ
- సామాజిక అంశాలపై అవగాహన, అనుభవాల విశ్లేషణ
- ప్రశంస, విలువలు

## ఫార్మేటివ్ మూల్యాంకనం

- ఫార్మేటివ్ మూల్యాంకనం కోసం కింది సాధనాలను ఉపయోగించాలి. వాటికి కేటాయించిన మార్కుల వివరాలు కూడా ఉన్నాయి గమనించండి.
- పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు (Children participation, Responses) – 10 మార్కులు
- పిల్లలు రాసిన అంశాలు (Written works) – 10 మార్కులు
- ప్రాజెక్టు పనులు (Project works) – 10 మార్కులు
- లఘు పరీక్ష (Written text / Slip test) – 20 మార్కులు

  ఫార్మేటివ్ సాధనాలకు కేటాయించిన మార్కుల ఆధారంగా పిల్లలకు గ్రేడును కేటాయించాలి.

- నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనంలో పిల్లలు సాధించిన ప్రగతిని 5 పాయింట్ల స్కేలులో మాపనం చేయాలి.

| | | |
|---|---|---|
| 91 – 100 | : | A+ |
| 71 – 90 | : | A |
| 51 – 70 | : | B+ |
| 41 – 50 | : | B |
| 0 – 40 | : | C |

- ఫార్మేటివ్ మూల్యాంకనం వివరాలను కింది విధంగా నమోదు చేయాలి.

  తరగతి...................... విషయం ......................... ఫార్మేటివ్ : 1వ / 2వ / 3వ / 4వ

| క్ర.సం. | విద్యార్థి పేరు | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందన (10 మా) | రాసిన అంశాలు (10 మా) | ప్రాజెక్టుపని (10 మా) | రాత పరీక్ష (20 మా) | మొత్తం మార్కులు (50 మా) |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

- వాటి జవాబులను రాయడానికి, పిల్లలకు ప్రత్యేక నోటు బుక్కు ఉండాలి. 6వ తరగతి నుండి పై తరగతులకు ఒక్కొక్క సబ్జక్టుకు ఒక నోటు బుక్కు ఉండాలి.
- వీటి జవాబులను దిద్దడం కూడా సమ్మేటివ్ జవాబు పత్రాలను దిద్దినట్లుగానే దిద్దాలి.
- పరిశీలనలు, రాసిన అంశాలు, ప్రాజెక్టుపనులు మొదలగు వాటికి ఆధారాలు, పరిశీలనల ఆధారంగా గ్రేడు కేటాయించాలి. కాని పిల్లలు చేసిన పనుల ఆధారాలను భద్రపరచాలి. ఉదా : రాసిన అంశాలు అంటే నోటుబుక్కులు, పోర్టుఫోలియోలు, పాఠ్యపుస్తకాలలో రాయడం, గోడపత్రికలో ప్రదర్శించిన అంశాలు, సృజనాత్మక వ్యక్తీకరణ అంశాలు మొదలగునవి.
- అట్లే ప్రాజెక్టు పనులకు సంబంధించి పిల్లలు జట్లలో ప్రాజక్టుపని చేసిన తదుపరి రాసిన నివేదికలు లేదా వ్యక్తిగతంగా చేసిన ప్రాజెక్టు పనుల నివేదికలు భద్రపరచాలి.
- రాత పరీక్ష గురించి నోటు బుక్కులు ఉంటాయి.
- పరిశీలనలు అంటే పిల్లలు మాట్లాడడం, ప్రశ్నించడం, భావవ్యక్తీకరణ చేయడం, చర్చల్లో పాల్గొనడం, ఉపన్యసించడం, పాటలు పాడడం, జట్టుపనుల్లో పాల్గొనడం, ప్రయోగాలు చేయడం, గ్లోబు, మ్యాపులను ఉపయోగించి సమాచారం గ్రహించడం, ప్రతిస్పందించడం, ఆంగ్లం, హిందీ వంటి భాషల్లో ప్రశ్నలకు మౌళికంగా జవాబులు చెప్పడం, అభినయించడం, సూచనలు విని అర్థం చేసుకోవడం... ఇలా ఆయా సబ్జక్టుల స్వభావాన్ని బట్టి పిల్లలు ప్రతిచర్యలు, పాల్గొనడం వంటివి ఉంటాయి. వీటిని ఉపాధ్యాయులు పరిశీలించి పిల్లల స్థాయిని అంచనావేసి గ్రేడింగ్ ఇవ్వాలి. ఐతే వీటి గురించి ఆధారాలు ప్రతిరోజూ సేకరించడం వంటివి అవసరం లేదు. కాని ఉపాధ్యాయులు తమ డైరీలో ప్రత్యేకమైన వివరాలను నమోదుచేసుకోవచ్చు.

## సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation)

- వివిధ విషయాలలో (సబ్జెక్టులలో) పిల్లల విద్యా ప్రమాణాల ఆధారంగా నిర్దిష్టసమయంలో ప్రగతిని అంచనా వేయడానికి నిర్వహించే మూల్యాంకనమే సంగ్రహణాత్మక మూల్యాంకనం.
- ఉపాధ్యాయులే సొంతంగా ప్రశ్నాపత్రంను తయారుచేసికొని మూల్యాంకనం చేయాలి.

- ప్రశ్నాపత్రంను విద్యా ప్రమాణాల వారీగా విభజించి రూపొందించాలి. (చివరన, నమూనా ప్రశ్నాపత్రంలో ఇవ్వబడినవి, గమనించండి.)
- ప్రతి విద్యా ప్రమాణంలో ఇచ్చే ప్రశ్నలు వ్యాసరూప, స్వల్పసమాధాన, సంక్షిప్త, లక్ష్యాత్మక ప్రశ్నలుగా ఉండాలి. అయితే ప్రతి విద్యాప్రమాణంలో పై నాలుగు రకాలు తప్పనిసరిగా ఉండవలసిన అవసరంలేదు. ఏ విద్యా ప్రమాణాన్ని ఏరకమైన ప్రశ్నల ద్వారా పరిశీలించేందుకు వీలు ఉంటుందో గుర్తించి ఆయా రకాల ప్రశ్నలు ఇవ్వాలి. (బ్లూ ప్రింట్‌ను పరిశీలించండి.)
- ప్రతి విషయం (సబ్జెక్టు)లోను భారత్వ (Whitage) పట్టికలు ఇవ్వబడినవి.
- ప్రశ్నలు బట్టీ పట్టి సమాధానం ఇచ్చేవిగా ఉండరాదు, అర్థం చేసుకొని, అన్వయించి రాసేవిగా ఉండాలి.
- ప్రాజెక్టు పనులను సంగ్రహణాత్మక మూల్యాంకనంలో ఇవ్వరాదు.
- సమ్మేటివ్ ప్రశ్నాపత్రం రూపొందించడంలో ప్రశ్న రకాలు, ప్రశ్నల సంఖ్య, మార్కుల వివరాలు కింది భారత్వ పట్టికలో ఇవ్వబడ్డాయి. పరిశీలించండి.

**సాంఘిక శాస్త్రం – సంగ్రహణాత్మక మదింపు – సామర్థ్యాల వారీగా భారత్వ పట్టిక (Blue Print)**

| క్ర.సం. | విద్యాప్రమాణం | వ్యాసరూప | స్వల్ప | అతి స్వల్ప | లక్ష్యాత్మక ప్రశ్నలు | ప్రశ్నల | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | విషయావగాహన | 2(10) | 2(5) | 5(1) | 10(1/2) | 19(40) | 40% |
| 2. | చదివి, వ్యాఖ్యానించండి | 1(10) | – | – | – | 1(10) | 10% |
| 3. | సమాచార నైపుణ్యాలు | 1(10) | 1(5) | – | – | 2(15) | 15% |
| 4. | సమకాలీనాంశాలు | 1(10) | – | – | – | 1(10) | 10% |
| 5. | పటనైపుణ్యాలు | 1(10) | 1(5) | – | – | 2(15) | 15% |
| 6. | ప్రశంస – సున్నితత్వం | 1(10) | – | – | – | 1(10) | 10% |

సూచన : బ్రాకెట్టులోని సంఖ్య మార్కులను సూచిస్తుంది.

- సాంఘిక శాస్త్రంలో పిల్లలు భావనలను అర్థంచేసుకొని వివరించగలగాలి. ఉదాహరణలు, వర్గీకరించడం, పోలికలు, భేదాలు చెప్పగల్గాలి.
- భావనలకు సంబంధించిన పేరాగ్రాఫ్‌లు చదివి సొంతమాటల్లో వ్యక్తీకరించగల్గాలి.
- సమాచారాన్ని సేకరించడం, పట్టికలు రూపొందించడం, విశ్లేషణలు చేయడం, నిర్ణయానికి రావడం, నివేదిక రూపొందించడం చేయాలి.
- సమకాలీన అంశాలపై ప్రతిస్పందించడం, ప్రశ్నించడం చేయాల్సి ఉంటుంది.
- పటనైపుణ్యాలు అనగా పటాన్ని గీయడం, పటాన్ని చదవడం, పటంలో గుర్తించడం వంటి చేయాల్సి ఉంటుంది.
- గొప్ప వ్యక్తుల గుణాలు, రాజ్యాంగ విలువలు, కరపత్రాలు, నినాదాలు ఆయా సందర్భానికి అనుగుణంగా తయారుచేయాల్సి ఉంటుంది.
- ఈ అవగాహనను అంచనావేయడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనం (CCE) తోడ్పడాలి.
- CCEలో భాగంగా నిర్మాణాత్మక (FA), సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అమలుపరచాల్సి ఉంటుంది.
- సాంఘికశాస్త్ర సామర్థ్యాలను ఎప్పటికప్పుడు అంచనావేసి తదుపరి అభివృద్ధికోసం నిర్మాణాత్మక మూల్యాంకనం (FA) తోడ్పడేలా అనువైన సాధనాలను నిర్ధారించి అమలుపరచాలి.
- పిల్లలు భాగస్వామ్యం, ప్రతిస్పందనలు అంచనావేయడానికి పరిశీలనలను, పిల్లలు భావనలకు సంబంధించి సొంతంగా రాసారా అనే సామర్థ్యాన్ని అంచనా వేయడానికి నోటుపుస్తకాలను, పిల్లలు సందర్భోచితంగా తమకున్న సామర్థ్యాలను వినియోగించే శక్తిని అంచనావేయడానికి ప్రాజెక్ట్ పనులను నిర్మాణాత్మక మూల్యాంకనంలో (FA) సాధనాలుగా వినియోగించవచ్చు.
- సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని సామర్థ్యాల ఆధారంగా నిర్వహించాలి.
- సాంఘికశాస్త్ర సామర్థ్యాలను రాత పరీక్ష రూపంలో నిర్వహించాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనంలోని ప్రశ్నలు పిల్లలను ఆలోచింపజేసేలా ఉండాలి.
- బహుళ సమాధానాలు వచ్చేలా, స్వీయ అనుభవాలు, అనుభూతులు, అభిప్రాయాలు వెల్లడించడానికి వీలుగా ప్రశ్నల స్వభావం ఉండాలి.
- 'మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి' కింద పాఠం వెనకాల ప్రశ్నలను ఇవ్వకుండా మార్చి ఇవ్వాలి.
- పిల్లలు గైడ్లు, ప్రశ్నల బ్యాంకు, స్టడీ మెటీరియల్‌ను నోట్సు నుండి బట్టిపట్టి రాయడానికి వీలుగా ప్రశ్నపత్రాలు ఉండకూడదు.
- పాఠాలవారీగా భారత్వాన్ని కేటాయించడానికి బదులు సామర్థ్యాల వారీగా భారత్వాన్ని కేటాయించాలి.
- పిల్లల ప్రగతిని సామర్థ్యాల వారీగా నమోదుచేసి, తల్లిదండ్రులకు తెలియజేయాలి.
- ఇందుకోసం పాఠశాలలో CCE రిజిష్టర్‌లో వివరాలు నమోదుచేసి, పిల్లలకు క్యుములేటివ్ రికార్డులో నమోదుచేసి ఇవ్వాలి.

# ఆ) 9 నుండి 10 తరగతులు – మూల్యాంకనం

- RTE – 2009 చట్టం ప్రకారం ఎలిమెంటరీస్థాయి (I to VIII) వరకు నిరంతర సమగ్రమూల్యాంకనం అమలు జరుగుతుంది.
- వీటిలోని స్వభావాలు, గుణాత్మక అంశాలను 9,10 తరగతులలో కూడా కొనసాగించాల్సి ఉంటుంది.
- 9వ తరగతిలో నూతన మూల్యాంకన విధానాన్ని అమలు పరచాలి.
- 10వ తరగతిలో పిల్లలు బోర్డు పరీక్షకు హాజరుకావలసి ఉంటుంది.
- అయితే కేవలం వార్షిక పరీక్షకే పూర్తి ప్రాధాన్యతను కేటాయించకుండా అంతర్గత మూల్యాంకనం (Internal Assessment)కు కూడా కొంత భారత్వాన్ని కేటాయించాల్సి ఉంటుంది.
- ప్రాజెక్ట్ పనులు, పిల్లల పోర్టుఫోలియోలు, అసైన్‌మెంట్లు, నోటుపుస్తకాలు మొదలగు వాటిని అంతర్గత మూల్యాంకనానికి సాధనాలుగా పరిగణించవచ్చు.
- రోజువారి బోధనాభ్యసన ప్రక్రియల ఆధారంగా పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి అంతర్గత మూల్యాంకన సాధనాలు వినియోగించాలి.
- వీటి ఆధారంగా పిల్లల అభ్యసన స్థాయిలు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలి. తద్వార 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఒత్తిడిని, ఆందోళనను తగ్గించవచ్చు.
- 10వ తరగతి పబ్లిక్ పరీక్షకోసం రూపొందించే సాంఘికశాస్త్ర ప్రశ్నపత్రాలను సాంఘికశాస్త్ర సామర్థ్యాల ఆధారంగా రూపొందించాలి.
- ప్రశ్నల స్వభావం పిల్లలను ఆలోచింపజేసేలా, పిల్లల భాషాసామర్థ్యాల సాధన స్థాయి అంచనా వేయడానికి వీలుగా ఉండాలి.
- సాంఘికశాస్త్రంలో పిల్లల అభ్యస నిమిత్తం ఇచ్చిన ప్రశ్నలను ఉన్నది ఉన్నట్లుగా వార్షిక పరీక్షలలో ఇవ్వకూడదు. దీనివల్ల పిల్లలను బట్టీ విధానాల నుండి నిరోధించవచ్చు.
- భావనల గురించి, సమాచారనైపుణ్యాలు, పటనైపుణ్యాలు, ప్రశంసపై పిల్లలు ప్రతిస్పందించేలా ప్రశ్నల స్వభావం ఉండాలి.
- సామర్థ్యాలకు భారత్వాన్ని కేటాయించి ప్రశ్నపత్రాలను రూపొందించుకోవాలి.
- 9వ తరగతిలో 8వతరగతి వరకు కొనసాగించిన విధానమే కొనసాగిస్తూ, 10వ తరగతి పిల్లలు తయారయ్యేలా మూల్యాంకన విధానాలు వినియోగించాలి.

# 8. అభ్యసన వాతావరణం - బోధనాభ్యసన వ్యూహాలు

పిల్లలు ఆనందంగా, ఆహ్లాదకరంగా నేర్చుకోవాలి. భయం, ఒత్తిడిలేని స్వేచ్ఛాయుత వాతావరణం ఉన్నచోటనే పిల్లల్లో వికాసం బాగా జరుగుతుందని మనకు తెలుసు. పిల్లల అభిప్రాయాలకు, అభిరుచులకు తగిన స్థానం కల్పించినప్పుడు మాత్రమే వారు ఉత్సాహంగా అభ్యసనలో పాల్గొనగలరు. శిశు కేంద్రీకృత బోధనాభ్యసన ప్రక్రియలు, స్వేచ్ఛాయుత అభ్యసన వాతావరణం ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు నేర్చుకునేందుకు ఇష్టపడతారు. ఇలాంటి వాతావరణాన్నే 'సహజ అభ్యసన వాతావరణం' అంటారు.

**స్నేహపూరిత వాతావరణ లక్షణాలు**

- భయం లేకుండా ఉపాధ్యాయునితో పిల్లలు తమకు అర్థం గాని విషయాలను అడిగే స్వేచ్ఛ కలిగి ఉండాలి.
- పిల్లల పట్ల ప్రేమ, అభిమానం కల్గి ఉండడం.
- పిల్లలు స్వేచ్ఛగా, ప్రశ్నించగలిగే వాతావరణం ఉండడం.
- తరగతి గదులు తగినంత గాలి, వెలుతురు కల్గి ఉండడం.
- పిల్లల స్థాయికి తగిన కృత్యాలు కల్పించి, బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించబడడం.
- ఉపాధ్యాయుడు విద్యార్థులకు మార్గదర్శిగా, సలహాదారుగా, సౌకర్యకర్తగా, స్నేహితుడిగా వ్యవహరించడం.
- పిల్లలందరూ కృత్యాలలో పాల్గొనేటట్లు చూడడం. భాగస్వామ్య అభ్యసనానికి తగిన వాతావరణాన్ని కల్పించడం.
- వ్యక్తిగత, జట్టు, తరగతి గది కృత్యాలు నిర్వహించబడుతూ ఉండటం. పాఠ్యాంశాల అవగాహనలో వారికి తగిన సహకారాన్ని ఉపాధ్యాయులు అందిస్తూ ఉండటం.
- కృత్యాలు ఆసక్తికరంగాను, ఆలోచింపజేసేవిగాను, కొత్తగాను ఉండేలా రూపొందించబడటం.
- ఉపాధ్యాయుడు స్తబ్ధంగా ఒకేచోట ఉండకుండా, కృత్యాలలో పాల్గొంటున్న విద్యార్థులను పరిశీలిస్తూ ఉండాలి. అవసరమైనప్పుడు వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం.
- పిల్లల అభిప్రాయాలను గౌరవించడం, వారి అనుభవాలు, భావాలు, స్వేచ్ఛగా ఉపాధ్యాయులతో, తోటి విద్యార్థులతో వ్యక్తీకరించే అవకాశం ఉండటం.
- ఒత్తిడి, దండనలేని భయరహిత వాతావరణం కల్గి ఉండడం.
- అభినందన, ప్రోత్సాహం, ప్రేరణ, అవకాశం వంటి వాటికి ప్రాధాన్యత ఉండడం మొదలగునవి.

**బోధనా సోపానాలు**

**సాంఘికశాస్త్ర బోధన :**

**I. ఉపోద్ఘాతం**

1. పలకరింపు :
2. మైండ్ మ్యాపింగ్ / పునశ్చరణ ప్రశ్నలు :
3. పాఠ్యాంశ ప్రకటన :

**II. పాఠ్యాంశం చదువుట తెలియని పదాలు / భావనలు గుర్తించుట**

1. గుర్తించుట :
2. అవగాహన కల్గించుట :

**III. భావనల అవగాహన – చర్చ**

1. మాట్లాడించుట : పిల్లలు చదివిన అంశంపై మాట్లాడించుట.
2. ప్రశ్నించుట : చదివిన పాఠ్యాంశంపైన, అర్థంకాని అంశాలపైన పిల్లలు ప్రశ్నలు అడుగుట.
3. పాఠ్యాంశ భావనలపై అవగాహన ప్రశ్నలు

   ఉపాధ్యాయుడు సమకాలీన అంశాలను జోడిస్తూ, పాఠ్యాంశం అవగాహన ప్రశ్నలు / చిత్రం లేదా పటంపై ముందుగా తయారుచేసుకున్న ప్రశ్నలను నల్లబల్లపై రాయుట.

**4. నైపుణ్యాలను అభ్యాసం చేయుట :**

సమాచార నైపుణ్యాలు :

పట నైపుణ్యాలు :

బోధనా సోపానాల గురించి తెలుసుకున్నారు కదా మరి తరగతి గదిలో వీటిని నిర్వహించడానికి ఒక్కొక్క సోపానం గురించి వివరంగా తెలుసుకుందామా!

**5. ఇంటిపని :** తరగతిగదిలో నిర్వహించే కృత్యాలకు (చర్చలు, పటాలు, చిత్రాలు, గ్రాఫులు, ప్రాజెక్టులు, పట్టికలు మొ॥వి) సమయం సరిపోనప్పుడు, ఉపాధ్యాయుడు వాటిని ఇంటిపనిగా ఇవ్వాలి. మరునాడు, వాటిపై తరగతిగదిలో చర్చను నిర్వహించాలి.

## I. ఉపోద్ఘాతం

ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి ప్రవేశించిన తరువాత మొదట తానే పిల్లలను పలకరించాలి. తరువాత చెప్పబోయే పాఠ్యాంశానికి సంబంధించి భావనలపై మైండ్ మ్యాపింగ్ / కాన్సెప్ట్ మ్యాపింగ్ ద్వారా పిల్లల పూర్వ అనుభవాలను తెలుసుకోవాలి.

దీనివల్ల చెప్పబోయే భావనల గురించి పిల్లలకు ఏమి తెలుసో, ఉపాధ్యాయుడు తెలుసుకోవచ్చు. దీని ద్వారా ఉపాధ్యాయునికి తాను ఏమి అందించాలో ఒక అవగాహన ఏర్పడుతుంది. అలాగే భావన రెండో పీరియడ్‌లో కూడా చెబుతున్నప్పుడు మొదటి పీరియడ్‌లో నేర్చుకొన్న అంశాలపై పునశ్చరణ ప్రశ్నలు అడగాలి. తరువవాత పాఠ్యాంశ ప్రకటన చేయాలి. నల్లబల్లపై రాయాలి.

## II. పాఠ్యాంశం చదువుట తెలియని పదాలు / భావనలు గుర్తించుట

ఉపాధ్యాయుడు చెప్పబోయే పాఠ్యాంశానికి సంబంధించి పిల్లలను వ్యక్తిగతంగా చదవమనాలి. పాఠంలోని విషయాలను చిత్రాలను, పట్టికలను, పటాలను, గ్రాఫ్‌లను పరిశీలించి అవగాహన చేసుకోమనాలి. పిల్లలను పాఠం చదివిన తరువాత తమకు అర్థం గాని భావనలు, సాంకేతిక పదజాలం, తెలియని పదాల క్రింద పెన్సిల్‌తో గీత గీయమనాలి.

ఉపాధ్యాయుడు పిల్లలకు తెలియని పదాలు, గీత గీసిన వాటిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. తెలియని పదాలను విద్యార్థులు ఒక్కొక్కరుగా చెబుతూ ఉంటే ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి. ఉపాధ్యాయుడు ఒక్కొక్క పదాన్ని పిల్లలచే చర్చింపజేసి పాఠ్యాంశంపై అవగాహన కల్గించాలి.

## III. భావనల అవగాహన – చర్చ

ఉపాధ్యాయుడు పిల్లలచేత పాఠాంశం గురించి మాట్లాడించాలి. అందరు పిల్లలు మాట్లాడేటట్లు ప్రోత్సమించాలి. తర్వాత పాఠాంశంలో తమకు అర్థం కాని మరియు సమకాలీన అంశాలపై పిల్లలు ప్రశ్నలు అడిగేటట్లు ప్రోత్సహించాలి. వాటిని నల్ల బల్లపైన రాయాలి. తరువాత ఉపాధ్యాయుడు పాఠంలోని విషయము / చిత్రము / పటము / గ్రాఫ్ / పట్టిక గురించి అవగాహన చేయించడానికి కొన్ని దలోచింపజేసే ప్రశ్నలు (విద్యా ప్రమాణాల ఆధారంగా) నల్లబల్లపై రాయాలి. ఈ ప్రశ్నలను మొత్తం తరగతి కృత్యంగా నిర్వహించాలి. ఉపాధ్యాయుడు ఒక్కొక్క ప్రశ్నకు పిల్లలు చెప్పిన సమాధానాలను నల్లబల్లపై ముఖ్యాంశాలుగా concept maping చుట్టూ రాయాలి. ఒకవేళ పిల్లల నుండి సరియైన సమాధానం రాకపోతే ఉపాధ్యాయుడు సమాధానాన్ని తాను కూడా జోడించాలి. ఇలా concept maping చుట్టూ ముఖ్యాంశాలు రాస్తూ, ఉపాధ్యాయుడు ప్రశ్నల వారీగా మొత్తం పాఠాంశంపై అవగాహన కల్పించాలి.

### నైపుణ్యాలను అభ్యాసం చేయుట :

ఉపాధ్యాయుడు సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలను తరగతి గదిలో అభ్యాసం చేయించాలి. పాఠ్యాంశంలోని సమాచార పట్టికలను పూర్తి చేయించడం, విషయం ఆధారంగా పట్టికలను తయారుచేయించడం, పట్టిక ఆధారంగా ప్రశ్నలు ఇచ్చి విశ్లేషింపచేయడం, పట్టిక ఆధారంగా గ్రాఫ్ రూపంలో చూపటం, గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలు ఇచ్చి విశ్లేషింపచేయడం వంటివి తరగతి గదిలో ఉపాధ్యాయుడు పిల్లలతో అభ్యాసం చేయించాలి. ఒకవేళ చెప్పే పాఠంలో సమాచార నైపుణ్యాలను అవకాశం లేనట్లయితే ఉపాధ్యాయుడు స్వయంగా పట్టికలను తయారుచేయడం, టెక్స్, గ్రాఫ్‌లను సేకరించి పిల్లలచే అభ్యాసం చేయించడం. ఇలా అభ్యాసం చేయించడంవల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలైన సేకరన; నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం వంటివి పెంపొందుతాయి.

అలాగే పట నైపుణ్యాలలో పాఠాంశంలోని పటాలను పరిశీలించటం, గుర్తించడం, విశ్లేషించడం, గీయడం వంటివి పిల్లలచే అభ్యాసం చేయించాలి. ఒకవేళ పాఠ్యాంశంలో పటాలు లేనట్లయితే

ఉపాధ్యాయుడు స్వయంగా పాఠ్యాంశానికి అనుబంధ అంశాలపై పటాలను సేకరించి పిల్లలచే అభ్యాసం చేయించాలి. అలాగే పటాలు గీయడంలో తరగతి గది మొదలుకొని భారతదేశ పటం వరకు అభ్యాసం చేయించాలి.

బోధనా సోపానాల గురించి వివరంగా తెలుసుకున్నాం కదా! మరి ఇప్పుడు పాఠానికి పీరియడ్ ప్రణాళిక ఎలా రాయాలో చూద్దాం. మొదటి పీరియడ్ ప్రణాళిక రాసే ముందు పాఠం మొత్తానికి లక్ష్యాలు రాసుకోవాలి. దీనివల్ల పాఠం పూర్తి అవగాహన కావడమేగాక, పిల్లల్లో ఏ ఏ సామర్థ్యాలు పెంపొందించాలో కూడా తెలుస్తుంది. పాఠం లక్ష్యాలు విద్యా ప్రమాణాల వారిగా రాయాలి.

**IV. పీరియడ్ ప్రణాళిక నమూనా**

I. పాఠం పేరు

II. పీరియడ్ సంఖ్య ............................ సమయం ....................

III. బోధించే అంశం / ఉపశీర్షిక : ...................................................

IV. పీరియడ్ బోధన ద్వారా ఆశించే సామర్థ్యాలు : ...................................

V. బోధనాభ్యసన వ్యూహాలు, సోపానాలు :

| సోపానాలు | అభ్యసన అనుభవాలు | నల్లబల్లపని | సామగ్రి వనరులు |
|---|---|---|---|
| | | | |

VI. పిల్లల అవగాహన పరిశీలన

**సాంఘిక శాస్త్రబోధనా వ్యూహాలు**

సాంఘిక శాస్త్రం నూతన పాఠ్య పుస్తకాలు ఇతి వృత్తాల ఆధారంగా రూపొందించడం జరిగింది. కాబట్టి పాఠ్యాంశాలలో వైవిధ్యం కనిపిస్తుంది. అందువలన అన్ని పాఠాలను ఒకే పద్ధతిలో బోధించడం సరియైనది కాదు. పాఠ్యాంశ స్వభావాన్ని బట్టి ఉపాధ్యాయుడు అనువైన బోధనా వ్యూహాలను ఎన్నుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధించడమే కాకుండ, పిల్లలు బోధనాభ్యాసన ప్రక్రియలో చురుకుగా పాల్గొనడానికి అవకాశం ఉంది. కావున సాంఘిక శాస్త్ర పాఠ్యాంశాలను బోధించడానికి ఎటువంటి బోధనా వ్యూహాలను అనుసరించాలో చూద్దామా?

1. మైండ్ మ్యాపింగ్ 2. సెమినార్

3. మీట్‌ది ప్రెస్ 4. యూత్ పార్లమెంట్

5. మాదిరి ఎన్నికలు 6. క్షేత్ర పర్యటన

7. పోస్టర్స్ అండ్ బ్రోచర్స్ 8. క్విజ్

9. KWL 10. ఏకపాత్రాభినయం

11. తరగతి గది కార్యశాల 12. రీడింగ్ అండ్ రీరైటింగ్ ది టెక్స్

ఒక్కొక్క బోధనా వ్యూహం గురించి విపులంగా చర్చిద్దామా!

## 1. మైండ్ మ్యాపింగ్ / కాన్సెప్ట్ మ్యాపింగ్ (Concept Mapping)

విద్యార్థులకు ఏదైనా అంశం/భావనను ఇచ్చి ఆలోచింపచేసి, వారి నుండి వచ్చిన ఆలోచనలను క్రోడీకరించి ముగింపు ఇవ్వడం.

ఉదా : 8వ తరగతిలో బ్యాంకింగ్ అనే పాఠం చేప్పేటప్పుడు బ్యాంకింగ్ గురించి మీకేమి తెలుసో చెప్పండి. అని అడిగినప్పుడు పిల్లలు బ్యాంకింగ్ గురించి ఆలోచిస్తారు. పిల్లలు చెప్పిన సమాధానాలను మైండ్ మ్యాపింగ్ చుట్టూ రాయాలి.



మైండ్ మ్యాపింగ్ నిర్వహించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లలు ఒక విషయంపై విభిన్న ఆలోచనలను ఒక చోటుకి చేర్చి ఒక నిర్ణయానికి రావడం వల్ల ఇది సహజ నిర్మాణాత్మక వాదంగా చెప్పవచ్చు. అలాగే పిల్లలందరూ ఆలోచించడం, పాల్గొనడం వల్ల క్రియాశీల అభ్యసనం జరుగుతుంది. ఇంకా విద్యార్థుల పూర్వ అనుభవాల ఆధారంగా నూతన విషయంతో జ్ఞానం అనుసంధానం కావడం వల్ల అర్థవంతమైన అభ్యసనం జరుగుతుంది. ఇది విద్యార్థి కేంద్రీకృతంగా ఉంటుంది. ఎందుకంటే పిల్లలే స్వయంగా అభ్యసనంలో పాల్గొంటారు. ఉపాధ్యాయుడు కేవలం (ఫెసిలిటేటర్‌గా) సౌకర్యకర్తగా ఉంటాడు. దీంట్లో పిల్లలు అందరూ భాగస్వాములు కావడం జరుగుతుంది. కాబట్టి ఉపాధ్యాయుడు బోధన-అభ్యసన ప్రక్రియలో మైండ్ మ్యాపింగ్‌ను ఒక ముఖ్యమైన బోధనా వ్యూహంగా అమలుపరచవచ్చు.

**2. సెమినార్ : (దీనిని విద్యార్థులు నిర్వహించాలి)**

ఏదైనా ఒక అంశంపై విద్యార్థులకు ముందే సమాచారం ఇచ్చి, అవసరమయిన వనరులను కూడా చెప్పి ఒక పత్రం తయారుచేసుకోమనాలి. తయారు చేసిన పత్రం కాపీలు తరగతిలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిద్ధం చేసుకోవాలి. తరగతి గదిలో తాను రూపొందించిన పత్రాన్ని ఒక్కొక్క విద్యార్థికి ఒకటి ఇవ్వాలి. తరువాత తాన రూపొందించిన (పత్రం) అంశం గురించి విశదీకరించాలి. దీని తరువాత విద్యార్థులు తమ సందేహాలను అడగాలి. సెమినార్ పత్రం సమర్పించిన విద్యార్థి సందేహాలను నివృత్తి చేయాలి. ఇలా 8వ తరగతిలోని బ్యాంకింగ్, చట్టం, న్యాయం, పేదరికం, హక్కులు, లౌకికతత్వం, సినిమా వీటిపై ఉపాధ్యాయుడు విద్యార్థులకు సెమినార్ నిర్వహించడానికి అవసరమయిన సహాయ, సహకారాలు అందించాలి. అదే విధంగా 9వ తరగతిలో కూడా రుణాలు, ధరలు, పన్నులు, మానవ హక్కులు, మహిళా చట్టాలు, విపత్తులు లాంటి అంశాలపై విద్యార్థులకు అవకాశం ఇవ్వాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థి ఒక విషయంపై లోతుగా ఆలోచించడమే కాకుండా అదనపు సమాచారం సేకరించడం వల్ల అతనికి సమగ్రమైన అవగాహన ఏర్పడుతుంది.

**3. మీట్ ది ప్రెస్:**

బోధనా వ్యూహాలలో పిల్లలు ఆసక్తిగా పాల్గొనడానికి అవకాశం ఇచ్చేది మీట్ ది ప్రెస్. దీని కోసం తరగతి లోని కొంతమంది విద్యార్థులను పత్రికా విలేఖరులుగా నియమించి, వారికి కేటాయించిన అంశాలను ప్రశ్నలను తయారు చేసుకోమనాలి. విద్యార్థులలో మరికొందరిని ఎంపిక చేసి నాయకులుగా గుర్తించాలి. వారికి ఒక్కొక్కరికి ఒక్కో అంశం కేటాయించాలి. మిగిలిన పిల్లలు జరుగుతున్న సంభాషణను నిశితంగా పరిశీలించాలి.

**నిర్వహణా విధానం :**

నాయకులుగా గుర్తించిన పిల్లలను డయాస్ పైన కూర్చోబెట్టాలి. వారు, వారికి కేటాయించిన అంశంపై ఒక్కొక్కరు మాట్లాడాలి. వీరు మాట్లాడిన తరువాత ఆయా అంశాలపై పత్రికా విలేఖరులుగా పాల్గొన్న విద్యార్థులు వారికున్న సందేహాలను ప్రశ్నల రూపంలో అడగాలి. పైన కూర్చున్న విద్యార్థులు ఎవరి అంశానికి సంబంధించిన ప్రశ్న అయితే వారు సమాధానం అవ్వాలి. ఇలా నిర్వహిస్తున్నప్పుడు మిగిలిన విద్యార్థులు పాత్రికేయ విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలను, డయాస్ పైన కూర్చున్న విద్యార్థులు ఇస్తున్న సమాధానాలను పరిశీలిస్తూ ముఖ్యాంశాలను నోటు పుస్తకములో రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల విషయం గురించి అందరు విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుంది.

ఉదా : హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్య ఉద్యమం, చట్టం, న్యాయం, మహిళల రక్షణ చట్టాలు, రోడ్డు భద్రతా విద్య, భారతదేశంలో సేవా కార్యకలాపాలు మొదలైనవి.

**4. యూత్ పార్లమెంట్ :**

"పాఠశాలపట్ల ఆసక్తి అభిరుచి ఉండి, చురుకుగా ఉంటూ స్పష్టంగా, ధారాళంగా మాట్లాడే విద్యార్థుల స్వీయ భాగస్వామ్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడి మార్గదర్శకత్వంలో, రాష్ట్ర స్థాయిలో శాసనసభలో, కేంద్ర స్థాయిలో లోకసభలో జరిగే సమావేశాల తరహాలో నిర్వహించుకొనే "ఆసక్తికరమైన కార్యక్రమం" యూత్ పార్లమెంట్.

**ఎవరిని భాగస్వాములను చేయాలి?**

- చురుకైన / ఆసక్తిగల విద్యార్థులు
- పాఠశాలపట్ల ఆసక్తిగల విద్యార్థులు
- గ్రామస్థులు
- తల్లి దండ్రులు

**బాధ్యతల పంపిణీ / సంసిద్ధతా క్రమం :**

ప్రణాళిక (Planning)

తయారీ (Preparation)

ప్రదర్శన / అమలు (Presentation / implementation)

మూల్యాంకనం (Evaluation)

**ప్రణాళిక :**

- పాల్గొనే విద్యార్థులను ఎంపిక చేయాలి.
- వారిలో నుండి మంత్రులుగా కొంతమందిని మరికొంతమందిని అధికార పార్టీ యం.ఎల్.ఎ.లు గా నియమించాలి.
- ప్రధానోపాధ్యాయునికి సమాచారం ఇచ్చి అనుమతి తీసుకోవాలి.
- తోటి ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలి.
- అవసరమైన సామాగ్రి సమకూర్చుకోవాలి.

♦ తల్లితండ్రులు / గ్రామస్థులకు తెలియజేయాలి.

♦ కనీసం 10 రోజుల ముందుగా ప్రణాళిక చేసుకోవాలి. వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలను సిద్ధం చేసుకోమని చెప్పాలి.

**ప్రక్రియ (Process)**

1. స్పీకర్, సియం, ప్రతిపక్షనేత, మంత్రులు (అంగరక్షకులతో సహా), శాసనసభ్యులు, ప్రెస్ వారికి కేటాయించిన స్థలంలో ((cards / charts వ్రాసి, ఏర్పాటు చేసి) కూర్చోబెట్టాలి.
2. స్పీకర్ అనుమతితో సభ్యుల పరిచయం
3. ప్రశ్నోత్తరాల కార్యక్రమం – ముఖ్యమైన శాఖలకు సంబంధించిన, సమకాలీన సమస్యలకు సంబంధించిన ప్రశ్నలు అడిగే కార్యక్రమం (ప్రతిపక్ష సభ్యులచే)
4. మంత్రుల సమాధానాలు
5. ప్రతిపక్షనేత సందేశం
6. సభ వాయిదా

## 5. మాదిరి ఎన్నికలు :

గ్రామ స్థాయి నుండి రాష్ట్ర, కేంద్రస్థాయి వరకు జరిగే ఎన్నికల విధానాన్ని పాఠశాలలో మాదిరి ఎన్నికలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఏర్పరచవచ్చు.

8వ తరగతిలో 3వ థీమ్ లోని 14వ పాఠ్యాంశం పార్లమెంట్, కేంద్ర ప్రభుత్వాన్ని ఈ మాదిరి ఎన్నికల విధానంతో బోధించవచ్చును.

ఉదాహరణకు తరగతి గది నాయకుడిని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఎన్నుకొనే విధానం నిర్వహించడం

## 6. క్షేత్ర పర్యటన :

విద్యార్థులకు ప్రత్యక్ష పరిశీలన ద్వారా విషయ పరిజ్ఞానం ఎక్కువ కాలం (శాశ్వతంగా) గుర్తుండి పోతుంది. అదే విధంగా పూర్వ భావనలను ప్రత్యక్ష పరిశీలనకు అనుసంధానం చేయడం ద్వారా జ్ఞాన నిర్మాణం జరుగుతుంది. కాబట్టి  ఉపాధ్యాయులు క్షేత్ర పరిశీలనకు అవకాశం కల్పించాలి. ఉదా॥ బ్యాంకింగ్, ప్రజారోగ్యం, కోర్ట్, పార్లమెంట్, వ్యవసాయం – పంటలు, మార్కెట్ – ధరలు రోడ్డు సిగ్నల్ మొ॥ నవి.

## 7. పోస్టర్స్ & బ్రోచర్స్ :

విద్యార్థులకు ఏదైనా ఒక విషయం గురించి చైతన్యం కలిగించడానికి వారే స్వయంగా పోస్టర్స్ అండ్ బ్రోచర్స్ తయారు చేయుటకు అవకాశం కల్పించాలి. దీనివల్ల విషయము తక్కువ కాలంలో ఎక్కువ మందికి తెలియజేయడానికి ఉపయోగపడుతుంది. అలాగే భవిష్యత్తులో కూడా ఏదైనా ఒక విషయం పట్ల లోతుగా చర్చించడానికి అవకాశం ఉంటుంది. ఉదా॥ మహిళలకు ఉన్నహక్కులు – చట్టాలు గురించి పోస్టర్స్ రూపంలో తయారుచేయడం. మహిళల చట్టాల గురించి అవగాహన కలిగించుటకు చైతన్యపరచుటకు బ్రోచర్ రూపంలో తయారు చేసి పంచడం.

ఇలా అనేక సమస్యలపై స్వయంగా పోస్టర్స్ అండ్ బ్రోచర్స్ తయారు చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించాలి. అంటే ఉపాధ్యాయుడు తరగతి గదిలో విద్యార్థుల చేత తయారు చేయించాలి. దీనివల్ల పిల్లలు స్వయంగా పాల్గొనడం వల్ల పాఠ్యాంశాలలోని విషయం బాగా అర్థం అవుతుంది.

### 8. క్విజ్ :

సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు తమ బోధానా వ్యూహంలో క్విజ్ కార్యక్రమాలను చేర్చడం అనేది తప్పనిసరి. ఇందుకోసం ఉపాధ్యాయుడు ఒక రోజు ముందుగానే విద్యార్థులకు పాఠ్యాంశం ఏమిటో తెలియజేయాలి. మరుసటి రోజు అందులో పాల్గొనే విద్యార్థులను (3-4) గ్రూపులుగా చేసి వారి మధ్య క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. మిగిలిన విద్యార్థులు ఈ ప్రశ్నలు రాస్తూ, జవాబులు ఆలోచిస్తూ, ఒకవేళ క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులు జవాబులు చెప్పలేక పోయినట్లయితే తామే జవాబులు చెప్పాలి. క్విజ్ కార్యక్రమం ఆశించిన ఫలితం ఇవ్వడానికి ఉపాధ్యాయుడు ముందుగానే ప్రశ్నలను సిద్ధం చేసుకొని ఉంచుకోవాలి.

### 9. KWL :

నూతన పాఠ్యపుస్తకాలు పిల్లలు చదివి స్వయంగా అర్థం చేసుకొనేలా ఉన్నాయి. కాబట్టి ఉపాధ్యాయుడు టెక్నిక్ ద్వారా పిల్లల అనుభవాలకు, పరిసరాలకు దగ్గరి సంబంధం ఉండే పాఠ్యాంశాలకు దీనిని అమలు చేయాలి. దీంట్లో

K అనగా : What I know (నాకేమి తెలుసు)

W అనగా : What I have to know (నేనేమి తెలుసుకోవాలి)

L అనగా : What I have learnt (నేనేమి తెలుసుకున్నాను)

ఇందులో పాఠ్యాంశం గురించి ఏమి తెలుసో, ఏమేమి తెలుసుకోవలెనో, ఏమేమి తెలుసుకున్నామో విద్యార్థికి అర్థం అవుతుంది. ఉదా॥ 8వ తరగతిలోని అడవులు - వినియోగం, సంరక్షణ, జీవనోపాధులు, పేదరికం అవగాహన మొదలయినవి.

9వ తరగతిలో భారతదేశంలో వ్యవసాయం, భారతదేశంలో సేవా కార్యక్రమాలు, రోడ్డు భద్రత విద్య మొదలైనవి.

### 10. ఏకపాత్రాభినయం :

పిల్లలు ఒక పాత్రకు సంబంధించి తనలోని భావాలని వ్యక్తపరచడమే ఏకపాత్రాభినయం.

చరిత్రకు సంబంధించిన రాజుల వీరగాథలు ఏకపాత్రాభినయం ద్వారా చేయించినట్లయితే అభ్యసనం బాగా జరుగుతుంది.

ఉదా : అల్లూరి సీతారామరాజు, కొమరం భీం.

**11. తరగతిగది కార్యశాల :**

తరగతివారీగా ఆయా తరగతుల పాఠ్యపుస్తకంలో పాఠ్యాంశాలకు, అనుగుణంగా పిల్లలతో అవసరమైన సామగ్రిని తయారు చేయించడమే తరగతి గది కార్యశాల పని. దీనికి ఉపాధ్యాయుడు ఒక ప్రణాళిక రూపొందించుకోవాలి. పిల్లలకు కావలసిన సామగ్రిని అందుబాటులో ఉంచి, కార్యశాలను నిర్వహించాలి.

ఉదా : సమాచార పట్టికలు తయారుచేయడం.

ఇంకా 6,7,8,9 తరగతులకు ఏ సామగ్రి పిల్లలతో తయారు చేయించవచ్చో పరిశీలించి పట్టిక తయారు చేయండి.

**12. రీడింగ్ మరియు రీ రైటింగ్ టెక్స్ :**

నూతన పాఠ్యపుస్తకాలలో విద్యార్థులు చదవడానికి వీలుగా సరళమైన భాషను ఉపయోగించడం జరిగింది. ఉపాధ్యాయుడు పిల్లల నేపథ్యానికి, అనుభవాలకు, పరిసరాలకు దగ్గరగా ఉన్న పాఠ్యాంశాల బోధనలతో ఈ బోధనా వ్యూహాన్ని అనుసరించాలి. దీనిలో మొదట విద్యార్థులను చదవమనాలి. తర్వాత పిల్లలకు ఏమి అర్థమైందో చెప్పమనాలి. దీనివల్ల పిల్లలో స్వీయ అభ్యసనం జరుగుతుంది.

6,7,8,9 తరగతుల పాఠ్యపుస్తకాలలో ఏ పాఠ్యాంశాలు ఈ బోధనా వ్యూహానికి అనుకూలంగా ఉన్నాయో గుర్తించండి.

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు పాఠ్యాంశ స్వభావానికి అనుగుణంగా ఏ బోధనా వ్యూహం సరియైనదో నిర్ణయించుకొని అమలు చేయాలి. దీనివల్ల పిల్లలు ఉత్సాహంగా బోధనాభ్యసన ప్రక్రియలో భాగస్వాములు అవుతారు.

# 9. ఉపాధ్యాయుని సంసిద్ధత తయారీ

ఇంతవరకు మనం సాంఘిక శాస్త్ర బోధనా లక్ష్యాలు, విధానాలకు చెందిన అంశాలను చర్చించాం. ఇవి ఉపాధ్యాయుని పాత్ర మారాల్సి ఉందని సూచిస్తున్నాయి.

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయ వ్యవస్థ పునర్నిర్మాణం జరగాలి. కేవలం ఉపాధ్యాయుడు ఇతరులు రూపొందించన విధాన ప్రణాళిక, సిలబస్‌ను ఆచరణలో పెట్టే వ్యక్తికాదు. విద్యాప్రణాళిక, సామాగ్రికి సంబంధించి నిర్ణయం తీసుకోగలిగే వ్యక్తులుగా ఉపాధ్యాయులను గుర్తించాలి. విద్యార్థి లోకానికి, విస్తృత విద్యాప్రణాళజక లక్ష్యాలకు మధ్య ఉన్న అంతరాలను పూడ్చటానికి వీరు కృషి చేయాల్సివుంది. కార్యక్షేత్రంలో తుది నిర్ణయం తీసుకొనే సాధికారత వీరికే ఉంది.

సాంఘికశాస్త్ర విద్యలో నిర్ణయాలు చేయటంలో, అవకాశాల కల్పనలో ఉపాధ్యాయుల సాధికారత కీలకమైనది. దీనికి నిర్మాణాత్మక మార్పులతో పాటు ఉపాధ్యాయుల సంసిద్ధత కూడా అవసరం. నిర్ధారిత సమయంలో ఏం చెప్పాలి? ఎలా బోధించాలి? ఏ సామాగ్రి ఉపయోగించాలి? అనే అంశాలలో ఉపాధ్యాయులు స్వతంత్రులై ఉండాలి. అదేవిధంగా ఫలితాలకు కూడా వారు జవాబుదారీతనం వహించాల్సి ఉంటుంది.

**ఉపాధ్యాయుల తయారీలో ఈ కింది అంశాలు చోటు చేసుకోవాలి**

- బోధనకు అవసరమైన వార్షిక, పాఠ్య ప్రణాళికలను ఉపాధ్యాయులు ముందుగానే తయారుచేసుకోవాలి.
- సాంఘిక శాస్త్రాల బోధనా ఉపగమం (Approach), బోధనా పద్ధతులు, విభిన్న సామగ్రి, తరగతి గదిలో అనుసరించాల్సిన బోధనావిధానాలు, వ్యూహాలపై పునశ్చరణ / శిక్షణ ఉండాలి.
- సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు అవసరమైన, ఉపయుక్త గ్రంథాలు, పాఠ్యపుస్తకాలు, గ్లోబు, మ్యాప్, అట్లాస్ వంటి సామగ్రి, పిల్లలకు చేపట్టవలసిన కృత్యాలు, వాటికి తగిన బోధనాభ్యసన సామాగ్రి మొదలగునవి ముందుగానే సిద్ధం చేసుకోవాలి.
- వెబ్‌సైట్లను వీక్షించి, వివిధ అంశాలపై సమగ్ర అవగాహనను పెంపొందించుకోవాలి.
- ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, సమానత్వం మొదలగు అంశాలను అవగాహనపరచుటకై తరగతి గదిలో చేపట్టవలసిన చర్చలు, కృత్యాలపై ఉపాధ్యాయులకు అవగాహన కొరకు చర్చలు నిర్వహించాలి.
- విద్యా హక్కు చట్టం – 2009 ప్రకారం మాధ్యమిక తరగతులు బోధించే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సంబంధిత విషయంలో గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. వీలుకాన పక్షంలో ఉపాధ్యాయులకు తాము అభ్యసించని విషయాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.
- వృత్తి పూర్వక శిక్షణలో కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ బోధన సాగాల్సిన అవసరముంది.
- సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులలో వృత్తి నైపుణ్యాలను పెంచడానికై విషయపరమైన నిపుణులతో కూడిన సంస్థలు / సంఘాలు ఏర్పాటు చేయాలి. సాంఘికశాస్త్ర బోధనోపాధ్యాయుల సంసిద్ధతకు / తయారీకి ప్రేరణ కల్పించడం, వృత్తిపర అభివృద్ధి వంటి కార్యక్రమాలు నిర్వహించాలి.
- CCE, RTE-2009 లను దృష్టిలో ఉంచుకొని పై అంశాలన్నీ నిరంతరంగా కొనసాగాలి.

సాంఘికశాస్త్ర అభ్యసనలో ఉపాధ్యాయుని పాత్ర అత్యంత కీలకమైనది. బోధన అంటే సమాచారం అందించడమే అని ఉపాధ్యాయుడు భావించరాదు. విద్యార్థులలో ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ బోధనా వ్యూహాలయిన ప్రశ్నించడం, చర్చించడం, బొమ్మలు, పటాలు గీయడం లాంటి ప్రక్రియలలో విద్యార్థులను పాల్గొనేలా చేయాలి. అప్పుడే విద్యార్థులు అభ్యసనా క్రమంలో ఎదురయ్యే సవాళ్ళను సృజనాత్మకంగా, నిశితంగా ఆలోచించి, ఎదుర్కొని, సమస్యలను పరిష్కరించుకోగలుగుతారు. వీటిని సాధించడానికి ఉపాధ్యాయుడు కింది అంశాలను పాటించాలి.

♦ ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకం మొత్తాన్నీ కూలంకషంగా చదవాలి.

♦ పాఠ్యపుస్తక అధ్యాయాలను, అంశాలను విస్తృతమైన పరిధిలో చదివి అర్థం చేసుకోవాలి.

♦ బోధనాంశాన్ని పూర్తిగా చదివిన తరువాతనే తరగతిగదిలో బోధనకు పూనుకోవాలి. బోధనాభ్యసన ప్రక్రియలో ఏ సమకాలీన అంశాలపై ప్రశ్నించాలో ముందుగానే సిద్ధం చేసుకోవాలి.

♦ బోధనలో సందర్భానుసారంగా చిత్రాలు, ఉదాహరణలు, పట్టికలు, రెఫరెన్సు పుస్తకాలు, ఇంటర్ నెట్ మరియు యూ ట్యూబ్ లను ఉపయోగించాలి.

♦ అన్ని విద్యా ప్రమాణాలను చేరుస్తూ పాఠ్యప్రణాళిక మరియు యూనిట్ ప్రణాళికలను ముందుగానే తయారు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలి.

♦ బోధనాంశము, తరగతి పరిమాణము, విద్యార్థుల స్థాయిలకి అనుగుణంగా కృత్యాలను నిర్వహించాలి.

♦ సాధించాల్సిన సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని, తరగతిని నిర్వహించాలి.

♦ కాలాగుణంగా బోధనా పద్ధతులలో వస్తున్న మార్పులను గమనిస్తూ అభ్యసనా అవసరాలను గుర్తిస్తూ బోధనా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.

♦ విద్యార్థులను బట్టీ విధానాలకు దూరంగా ఉంచుతూ ప్రశ్నలకు జవాబులను తమంతట తామే ఆలోచించి చెప్పే విధానానికి ప్రాముఖ్యతనివ్వాలి.

♦ బోధనకు, విషయానికి సంబంధించిన రిఫరెన్సు పుస్తకాలను ఉపాధ్యాయుడు సేకరించుకొని చదవాలి.

♦ విద్యార్థుల అభ్యసన వికసించేవిధంగా ఉపాధ్యాయుడు తన సృజనాత్మకతను, అనుభవాన్ని ఉపయోగించాలి.

♦ విద్యార్థులను జట్లుగా విభజించి జట్లలో చర్చను నిర్వహించాలి.

♦ చర్చలలో ఎటువంటి కోపము, అసహనం, అణచివేతలను ప్రదర్శించకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో అందరికీ సమాన అవకాశాన్ని కల్పిస్తూ విద్యార్థుల అభిప్రాయాలను గౌరవిస్తూ నిర్వహించాలి.

♦ తరగతిగదిలో ప్రశ్నించేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించాలి.

♦ విద్యార్థుల నిత్యజీవిత అనుభవాలతో సంబంధం ఉండేటట్లు అనుసంధానం చేస్తూ కృత్యాలను, ప్రాజెక్టులను నిర్వహించాలి.

♦ జ్ఞాన సముపార్జనతో పాటు విద్యార్థులు వివిధ విలువలు, వైఖరులు, మంచి అలవాట్లు పెంపొందించుకునేటట్లు బోధన జరగాలి.

♦ అభ్యసనా ప్రక్రియలో విద్యార్థులందరికీ సమాన అవకాశాలను కల్పించాలి.

♦ ఉపాధ్యాయులు దృశ్య-శ్రవణ పరికరాలను (A.V.aids), వార్తాపత్రికల క్లిప్పింగ్సు, కరపత్రాలు, మ్యాగజైన్‌లను ఉపయోగించాలి.

♦ బోధన పాఠ్యపుస్తక విషయానికే పరిమితం కాకుండా, సంబంధించిన బయటి విషయాలను కూడా బోధించాలి.

♦ బోధనాభ్యసన ఉపకరణాలు, పటాలు, చార్టులు, నమూనాలను ముందుగానే తయారుచేసుకుని వాటిని తరగతిగదిలో ఫలవంతంగా వినియోగించాలి.

♦ వృత్తిపర అభివృద్ధికోసం శిక్షణా కార్యక్రమాలను హాజరు కావాలి.

# 10. సాంఘిక శాస్త్ర బోధనావనరులు - ఉపయుక్త గ్రంథాలు, వెబ్‌సైట్స్

తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు సమర్థవంతంగా నిర్వహించడానికి వనరులు దోహదపడతాయి. పిల్లలకు అదనపు సమాచారం అందించడానికి, ఒక విషయం అర్థం చేయించడానికి, పిల్లలు సామగ్రితో ప్రతిచర్యలు జరపడానికి, బోధనను ఆకర్షణీయంగా చేయడానికి, పిల్లలు అదనపు సమాచారం సేకరించడానికి, పిల్లలో నైపుణ్యాలు పెంపొందించడానికి, ఒక విషయం గురించి తెలుసుకొనడానికి, ప్రశ్నించడానికి వనరులు తోడ్పడుతాయి.

**సాంఘిక శాస్త్రం అవసరమైన వనరులు**

| | | |
|---|---|---|
| 1. రెఫరెన్స్ పుస్తకాలు | – | ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల భూగోళం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రం పుస్తకాలు. |
| | – | డిగ్రీ తెలుగు అకాడమి భూగోళశాస్త్రం |
| | – | యోజన |
| | – | ఇండియా టుడే |
| | – | CBSE Books (NCERT) |
| | – | ICSE Books |
| | – | ఏకలవ్య Text Books |
| | – | దినపత్రికలు |
| | – | దిన పత్రికలలోని ఆర్టికల్స్ |
| 2. సోషల్ స్టడీస్ ఫోరాలు/క్లబ్‌లు | – | సోషల్ స్టడీస్ ఫోరం/క్లబ్‌లు |
| | – | ఉపాధ్యాయ సంఘాలు |
| 3. వనరుల కేంద్రాలు | – | SCERT, Hyd |
| | – | DIET |
| | – | జిల్లా గ్రంథాలయాలు |

| | | |
|---|---|---|
| | – | పాఠశాల గ్రంథాలయాలు |
| 4. మానవ వనరులు | – | బ్యాంక్ సిబ్బంది |
| | – | అడ్వకేట్స్ |
| | – | పోలీస్ సిబ్బంది |
| | – | ప్రజా ప్రతినిధులు |
| | – | MRO, MDO, MEO |
| 5. మీడియా | – | టెలికాన్ఫరెన్స్‌లు |
| | – | Suject వారి C.Dలు |
| | – | MANA T.V |
| | – | సప్తగిరి ఛానల్ |
| | – | www.weekly.com |
| | – | www.aravindaguptatoys.com |
| | – | www.pbs.org/teachers |

పైన తెలిపిన వనరులతో పాటు సాంఘికశాస్త్ర బోధకులు తమ బోధనాభ్యసన ప్రక్రియలను పరిపుష్ఠి చేసుకొనడానికి మరికొన్ని వివరాలు తెలుసుకోవాల్సిన అవసరముంది. ప్రధానంగా సాంఘికశాస్త్ర విద్యాప్రణాళికలు రూపొందించడం, పాఠ్యప్రణాళికలు తయారుచేయడం, పాఠ్యపుస్తకాల సామగ్రిని రూపొందించే సంస్థల వివరాలను తెలుసుకోవాలి. అట్లే కొన్ని ప్రచురణ సంస్థల వివరాలు, పఠనీయ గ్రంథాల వివరాలు, ఉపయుక్తమైన చలనచిత్రాల వివరాలు, ఉపయుక్తమైన వెబ్‌సైట్ల వివరాలు తెలుసుకొని ఉండాలి. వీటి సహాయంతో సాంఘికశాస్త్ర బోధనాభ్యసన ప్రక్రియలు ఫలవంతంగా (affectively) నిర్వహించవచ్చు. ఈవివరాలను తెలుసుకుందాం.

## Website

- www.weekly.com
- www.pbs.org/teachers
- www.askgerography.com
- http://www.nationalgeographic.com
- http://www.animalplanet.co.uk

- http://www.britanica.com
- www.siethyd.ap.gov.in
- www.neok12.com/History-of-India.htm - has many videos on topics in social science
- Eklavya publications, http://www.eklavya.in
- Sangati interactive teaching learning skills, http://avehiabacus.org/about.htmlhttp://scholls.indiawaterportal.org/
- Me and my city - Sunitha Nadhamuni and Rama Errabelli
  Janagraha center for Citizenship and Democracy, www.janaagraha.org
- Water related projects and resources, http://schools.indiawaterportal.org/
- Heritage related resources
  The Indian National Trust for National culture heritage, http://www.intach.org/
- Curriculum based story books: IETS publications
  http://www.ilfsets.com/solutions.asp?secid=1&menuid=1&childid=2&pageid=345
- http://www.worldsocialscience.org/, the site of the Internatios Social Science Council.
- UNESCO's Social and Human Sciences page, http://www.unesco.org/new/en/social-and-human-sciences/ and Education page, http://www.unesco.org/en/education
- The IEA's Civic Education study link is, http://www.iea.nl/icces.html.
- Bombay Natural History Society, http://www.bnhs.org
- Kalpavriksha Environment Action Group, http://www.kalpavriksha.org
- Center of Environment Eduction, India, http://www.ceeindia.org/cee/index.html
- www.aravindaguptatoys.com
- www.new/teaching strategies
- http://www.school.discovery.com
- http://www.incredibleindia.org
- http://www.greenpeace.org
- http://www.arvindguptatoys.om
- Down to Earth magazine, http://www.downtoearth.org.in
- Center for science and environment, India,http://www.cseindia.org
- Kotagiri shekar youtube
- Gurudeva.come new
- www.khanacadem.com

**Organisations that Work on Social Sciences at School Level - On Curriculum and Material Development Issues**

| Sl.No. | Name of Organisation | Location |
|---|---|---|
| 1 | Eklavya | Bhopal, MP |
| 2 | Uttrakhand Seva Nidhi | Almora, Uttarakhand |
| 3 | Nirantar | New Delhi |
| 4 | Khoj | Mumbai |
| 5 | Avehi Abacus | Mumbai |
| 6 | Swanirbhar, Organisation based in Noth 24 Pargana | West Bengal |
| 7 | SAHMAT, Safdar Hashmi Memorial Trust | New Delhi |
| 8 | Vidya Bhawan Society | Udipur, Rajasthan |
| 9 | Digantar | Jaipur, Rajasthan |
| 10 | Pravah | Delhi |

**Schools that have used Innovative Methods to Teach Social Science**

| Sl.No. | Name of School | Location |
|---|---|---|
| 1 | The School | Chennai |
| 2 | Rishi Valley School, (Social Science and History curriculum for classes 4 to 7) | Madanapalle |
| 3 | Shishu Van | Bombay |
| 4 | Center for Learning | Bangalore, Hyderabad |
| 5 | Aadharshila | Sendhwa, MP |
| | (Most of these schools have their websites where contacts and materials can be accessed | |

**Publishers in Social Sciences**

- **Grsnthshilpi** - New Delhi
- **Bharat Gyan Vigyan Samiti** - Delhi
- **Publication division** - New Delhi
- **Children's Book Trust** - New Delhi
- **Books on Social Science education by Sage Publications,** New Delhi
- **Books published for Children by Oxford University Press,** New Delhi
- **People's History series, Tulika Publications,** Chennai
- **Katha,** New Delhi
- **Navayana,** New Delhi
- **Eklavya**, Bhopal
- **NCERT,** New Delhi
- **National Book Trust,** New Delhi
- **Tara,** Chennai

**Resources required for class 8**

- World map (physical and poilitical)
- Atlas (Oxford)
- India map (political and physical)
- Andhra Pradesh map (political and physical)
- Movements of the earth (Videos CDs) a) Rotation of the earth b) Revolution of ther earth
- Available Raw materials / minerals
- Currency - coins - notes old / new (according to availability)
- Cheque
- Cash deposit form
- Bank pass book
- A/c opening application form etc
- Copy of Indian Constitution
- Photo of parliament
- Model Form of FIR
- Copy of RTE Act
- Differnt musical instruments
- Different varieties of sports material
- Different pictures related to natural calamities collected from, news papers / magazines
- Globe
- Charts
- Particulars of populations 2011
- Baro meter
- Samples of different soils
- Stationary of bank transactions
- Draft
- Cash with drawl form
- ATM Card
- Photos of National leaders
- National symbols
- Photo of president palace
- BMI chart
- Copy of RTI act
- Pictures video of differnt dance forms of India

**Resources required for class 9**

- Video of space
- Atlas
- Charts
- India map
- Chart showing fixed and variable assets
- Map of Africa
- Different forms related to driving license
- World map
- Different types of rocks
- Globe
- Cereals
- Map of Europe
- Traffic signals

**Some useful Books**

- **Samjik Adhayanan -** 6, 7 and 8 - Text books developed and publshed by Eklavya, Bhopal (Hindi)
- **Textbook of Social Science** for class 6, 7 and 8 (English, 1994) : Eklavya, Bhopal.
- **Textbooks of Social Science** for classes 6 & 7, developed by Eklavya for Lok Jumbish Parishad, Rajasthan, 1999 / 2000
- **Samajik Adhayan Sikshan -** Ek Prayog, published by Eklavya
- **Hamari Dharati, Hamara Jeewan,** textbooks for classes 6, 7 & 8, Uttarakhand Sewa Nidhi, Almora
- **Workbooks** for Rajasthan textbooks for classes 6, 7 & 8
- **Workbooks** for Haryana for Class 6, 7 & 8 (2008)
- **Text Book of Chattisgarh** for classes 3 to 8 : EVS and Social Sciences, SCERT, Raipur
- **Textbooks for Ladakh Hill council** on Environmental Studies Part-II for classes 4 & 5
- **Out Tribal Ancestors -** Prehistory for Indian Schools, Part 1 & 2, Rishi Valley Education Series
- **Sangam Age and Age of the Pallavas -** TVS Education Society & Macmilan
- **The Yound Geographer Series,** Haydn Evans, Wheaton - Pergamon
- **Geography Direct -** Colins Educational
- **Khushi-Khushi** for class 3, 4, 5 : Eklvya, Bhopal
- **Apne As pas,** textbook for classes 4 & 5, Digantar, Jaipur
- **Kuchh Karen,** Vidya Bhawan Society, Udaipur
- **Textbooks** of NCERT for class 3 to 8 : NCERT, New Delhi
- **Textbooks** of EVS and Social Science for classes 3 to 8, SCERT, Delhi

**Some Resource & Reference Books**

- **Itihas ke Srote,** bhag - 1, A resource book for teachers, published by Eklavya
- **People, Places and Change** : An Introduction to Wrold Cultures by Berry and Ford
- **Puffin History of India** series by Puffin Books, Delhi
- **Social Science Learning in Schools** - Documentation of the Eklavya's social science experiment, Edited by Prof Poonam Batra and published by SAGE
- **Teaching Social Science in Schools** - by Alex M George and Amman Madan, Published by SAGE
- **Walk With Me** - A guide for inspiring Citizenship Action - Pravah, New Delhi
- **Writings of Teachers Ideas for the Classroom** - East West Books, Madras
- **Social Studies Instruction in the Elementary School** by Richard E Servey
- **Learning from Conflict** by Prof Krishna Kumar
- **Turning the Pot Tilling the Land** byu Kancha IKAIAH - Narayana Books
- **Different Tales Series** - Anveshi and D.C.Books, Kerala
- **Localised Resource Books as Models for Creation**
- **Our City Delhi** - Narayani Gupta - Oxford University Press

***(Source : Azim Premji Foundation News Letter IssueXV August - 2010***

# అనుబంధాలు

## సామాజిక శాస్త్రాలలో వెంటాడే ప్రశ్నలు

*- హృదయ్‌కాంత్ దీవన్*

### అ) పరిచయం

సామాజిక శాస్త్రాలకు మన జీవితాలకు, మన ఉనికికి ఎంతో తీవ్రంగా ముడిపడి ఉంది. అది మన ప్రవర్తనను మన ప్రాపంచిక దృక్పథాన్ని తీర్చిదిద్దుతుంది. సమాజాన్ని ప్రభావితం చేస్తూనే దాంట్లో కలిసిపోయేలా అభ్యాసకులను మలుస్తుంది.

పాఠశాలలో పిల్లలు ఎందుకు చదువుకోవాలన్న ప్రశ్నకు (అతడు / ఆమె మంచి పౌరుడు / పౌరులు) కావాలన్న సమాధానం ఎక్కువగా లభిస్తుంది. పిల్లల జీవితాలతో సంబంధంతోపాటు సమాజాలు, పౌరులపట్ల ఉన్న భిన్నభావనలను విశ్లేషిస్తూ, తెలియచేస్తూ సామాజిక శాస్త్రాలు జోడు అంశాలను ఒకే కాలంలో సాధిస్తుంది.

సామాజిక శాస్త్రాల కార్యక్రమ నైతిక మూలాల్లో సర్వకాలీన సూత్రాలు ఉన్నాయి. ఉదాహరణకు భారత రాజ్యాంగం ప్రకారం 'మనుషులంతా ఒక్కటే' అన్నది సర్వకాలీన సూత్రంగా పరిగణించవచ్చు. మనం అవలంబించే సూత్రాలు మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని - భోపాల్ దుర్ఘటన నుంచి మన ఇళ్ళల్లో ఎదుర్కొనే లింగ వివక్షత వరకు - ఎలా విశ్లేషిస్తామన్నదానిపై ఆధారపడి ఉంటాయి.

సామాజిక శాస్త్రాలలో ఏం చెప్పాలి, ఎలా చెప్పాలి అన్నది సమాజాన్ని, మనుషులను మనం ఎలా చూస్తామన్నదాని మీద ఆధారపడి ఉంటుది. రాజ్యాంగ పీఠిక ఈ పదాల అర్థాలను వివరిస్తుంది, అయితే వీటిని వ్యాఖ్యానించటంలో ఎంతో తేడా ఉంది, వీటిపట్ల నమ్మకం, వీటిని పరిగణించే తీరులో కూడా తేడాలు ఉన్నాయి. సామాజిక శాస్త్రాలు అనేక విధాలుగా అస్తిత్వ భావనలతో ముడిపడి ఉన్నందువల్ల తార్కిక సిద్ధాంతాలను చిన్నప్పటినుంచే నూరిపొయ్యడానికి అవకాశాలు కల్పించడంవల్ల అది ఒక కదన రంగంగా మారుతుంది. విద్య ఉద్దేశాలను చూసినట్లయితే మన ముందు ఇంకా వేరే అంశాలు ఉన్నాయని తెలుస్తుంది. స్థిర సామాజిక సూత్రాలు, వాటి మార్పుల మధ్య సమతౌల్యాన్ని సాధించాల్సిన అవసరం కూడా ఉంది.

ప్రతివ్యక్తి, ప్రతిరోజూ తలపడే అంశాలతో సామాజిక శాస్త్రం ముడిపడి ఉంటుంది. దీంట్లోనే దీని సంపన్నత, సంక్లిష్టత ఉన్నాయి.

సామాజిక శాస్త్రాల బోధన, అభ్యసనాలలో మనం ఎదుర్కోవలసిన ముఖ్యమైన ప్రశంస :

1. **ఉద్దేశం :** సామాజిక శాస్త్రాల ముఖ్య ఉద్దేశాలు ఏమిటి?
2. **అంశాలు :** సామాజిక శాస్త్రాల కార్యక్రమాలలోని మౌలిక అంశాలు ఏమిటి?
3. **దృక్కోణం :** ప్రతిపాదిత చర్చ దృక్కోణం ఏమిటి?

4. **స్వభావం :** ఈ విషయం యొక్క స్వభావం ఏమిటి; జ్ఞాన సముపార్జన, పెరుగుదల ఎలా జరుగుతుంది?

5. **ప్రక్రియ :** బోధనకు ఏ ప్రక్రియలు అనువుగా ఉంటాయి?

ఈ ప్రశ్నలకు నేరుగా సమాధానం ఇవ్వటం ఎందుకు కష్టమౌతుందో కింద భాగాలలో చూద్దాం. మనం ప్రధానంగా ప్రాథమిక తరగతులపైన దృష్టి కేంద్రీకరిద్దాం.

## ఆ) ఉద్దేశ్యం

సామాజిక శాస్త్రాల ప్రధాన ఉద్దేశం సమాజాన్ని పిల్లలు అర్థం చేసుకునేలా చేయటం. ఈ అవగాహనతో వ్యక్తిగత, సామాజిక ఎంపికలు చేయటం, ఈ వ్యక్తిగత ఎంపికలు వీరు నివసిస్తున్న సమాజాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తించేలా చేయటం.

అయితే కేవలం వ్యక్తిగత ప్రయోజనాలకే కాకుండా, సామాజిక హితం రీత్యా కూడా ఈ ఎంపికలు ఆధారపడి ఉండాలి. మంచి సమాజం, మంచి మనుషులు అన్నవి నైతిక భావనలు కాబట్టి నైతిక దృష్టికోణాన్ని పెంపొందించటం అన్నది సామాజిక శాస్త్రాల నాల్గవలక్ష్యం.

సమాజాన్ని పిల్లలు ఎలా అర్థం చేసుకుంటారు, దానితో ఎలా వ్యవహరిస్తారు అన్న దానిని సామాజిక శాస్త్రాల కార్యక్రమం ప్రభావితం చెయ్యాలి. ఈ కార్యక్రమం క్రమేపీ పిల్లలు మెరుగైన నిర్ణయాలు తీసుకునేలా, ఎంపిక చేసుకోవటం, నిర్ణయాలు తీసుకోవటంలో మరింత ఆత్మవిశ్వాసం కనపడేలా చెయ్యాలి. ఉదారవాద, ప్రజాస్వామిక వైవిధ్య సమాజానికి కీలకమైన ఏదో ఒక పక్షాన నిలబడటం అన్నది పిల్లలకు అది నేర్పించాలి. ఈ విషయం చెప్పిన తరువాత, ఇతరుల ఎంపికలు, దృక్పథాల పట్ల సున్నితత్వం ప్రదర్శించేలా నమ్మకాలు అనుభవాలలో వైవిధ్యతను ఆమోదించేలా చేసి తమ ప్రాపంచిక దృక్పథాన్ని సుసంపన్నం చేసుకునేలా చెయ్యాలి అని కూడా చెప్పాలి.

కాబట్టి సామాజిక శాస్త్రాలలో నైతిక అభివృద్ధిలో కొంత భాగం ఉందని చెప్పాలి. ఇక్కడ సూచించిన నైతిక అభివృద్ధి పిల్లలు తమదైన తార్కిక, విలువల చట్రాన్ని ఏర్పరుచుకునేలా దోహదం చెయ్యటం. అధిక శాతం ప్రజలకు ప్రయోజనం కలిగేలా అనువైన ఎంపికలు పిల్లలు చేయగలిగి ఉండాలి. సాధారణంగా సామాజిక శాస్త్రాలను ఒక ప్రత్యేక సమూహం జీవించే విధానం గురించి, నైతిక సూత్రాల గురించి తెలుసుకోవటంగా భావిస్తారు. దీనిని పిల్లలు చెయ్యవలసిన, చెయ్యగూడని పనుల జాబితాగా కుదించివేస్తారు. ఇటువంటి కార్యక్రమాలవల్ల పిల్లల పరిశీలన, అనుభవాలు, విశ్లేషణ, భావనలు ఏర్పరుచుకోవటం, తమదైన పనిచేసే, నిర్ణయాలు తీసుకునే విధానాన్ని తయారుచేసుకోవటం వంటివాటి పరిధులకు పరిమితం అవుతుంది. అంతేకాకుండా సామాజిక శాస్త్రాలవల్ల పిల్లల్లో ఉమ్మడి, జీవావరణ అవసరాలపట్ల కూడా సున్నితత్వం వృద్ధిచెందాలి.

## ఇ) అంశాలు

పైన పేర్కొన్న మూడు ఉద్దేశ్యాల ఆధారంగా సామాజిక శాస్త్రాల కార్యక్రమంలో నాలుగు ప్రధాన అంశాలు ఉంటాయి. ఎంపిక, అవగాహన / భావన, సమాచారం, నైపుణ్యాలు.

### 1. ఎంపిక

నైతికతతో ముడిపడిన చెయ్యవలసిన, చెయ్యకూడని జాబితా కాకుండా మంచి సామాజిక శాస్త్రాల కార్యక్రమం పిల్లలలో మంచి, చెడుల అంచనా వేసి తనకు అనువైన ఎంపికలు చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించాలి. దీంట్లో వాళ్ళు హేతుబద్ధ ఆలోచన, విచారణ, సమానత, వైవిధ్యత, వివిధత – మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను అనుసరించటం ముఖ్యం.

## 2. భావన

ప్రశ్నలు వెయ్యగలగటానికి, వాటిని అర్థంచేసుకోటానికి, జవాబులకోసం చూడటానికి, ఎంచుకోటానికి వాటి వెనకనున్న భావనలను అర్థం చేసుకోవటం ముఖ్యం. వాటిని తగినంత బాగా అర్థం చేసుకోకపోతే సంపూర్ణ అవగాహనతో నిర్ణయాలకు రాలేం. సామాజిక శాస్త్రాలలో అవగాహనకు భావనలు మూలం. భావన అంటే ఇక్కడ వాస్తవ ప్రపంచానికి చెందిన వస్తువు, లేదా ఘటనని అర్థం చేసుకోవటం. దేశం, పండగ, మార్కెటు, పౌరులు, సముదాయం, మానవజీవి, ఇల్లు, కుటుంబం వంటివి – ఇవన్నీ భావనలే. మనుషుల మధ్య పరస్పర ఆధార సంబంధాలకు, భావ వ్యక్తీకరణ / ప్రసారం, మానవ సమాజం, సమాజాల పరిణామం, స్థానం, పటనైపుణ్యాలు, వాతావరణం, నివాసప్రాంతం, మార్కెటు, పరిపాలనా సహకారం, వైవిధ్యత, వివిధత వంటి వాటిని సామాజిక శాస్త్రాల కార్యక్రమం పొందుపరచాలి. ఈ భావనలు రానురాను మరింత సంక్లిష్టమయ్యి, మరిన్ని అంతఃసంబంధాలు కలిగిఉంటాయి. పిల్లల తొలి భావనలైన కుర్చీ, ఈద్, దీపావళి, క్రిస్మస్ వంటి పండుగలు, ఇళ్ళు కుటుంబం వంటివి క్రమేపీ విస్తృతమవుతూ ఉంటాయి. పిల్లలందరిలో భావనల ప్రగతి ఒకే రకంగా ఉండదు. పిల్లల్లో చిన్న, చిన్న తేడాలతో ఈ భావనలు అభివృద్ధి చెందుతాయి. వీటితో వాళ్ళ సొంత, భిన్న అనుభవాలతోనే మద్దతు పొందగలరు.

దీనికి మరొక ఉదాహరణ పిల్లవాడు 'మగవాడి'గా ఎదుగుతూ, అది ఒక భాగంగా మారి 'తండ్రి' అన్న భావన స్పష్టంగా ఏర్పడుతుంది. ఆ తరువాత ఒక తండ్రికి, మరొక తండ్రికి మధ్య తేడా అవగతమవుతుంది. ఈ విధంగా అనుభవాలలోని తేడాల ద్వారా భావనల నిర్మాణం జరుగుతుంది.

## 3. సమాచారం

భావనలు అన్నవి వాస్తవ ప్రపంచానికి సంబంధించి అమూర్త చిత్రణలు, సాధారణంగా కనిపించే ధోరణులు. దీని అర్థం వాస్తవ ప్రపంచానికి సంబంధించిన సమాచారం ఆధారంగా భావనలు ఏర్పడతాయి.

పటం అన్న భావనను తీసుకోండి. పటం గీయటానికి మీకు ఉత్తరం ఎటు ఉందో దక్షిణం ఎటు ఉందో తెలియాలి. అదే విధంగా వివిధ బంధుత్వ వరసలు వాటి పేర్లు తెలియకుండా సామాజిక ప్రక్రియలలో, మన సంభాషణలలో జెండరీ ఎలా ప్రకటిత మవుతుందో తెలుసుకోలేం. ఒక నగరం, ఒక మార్కెటు చరిత్ర తెలుసుకోటానికి మనకి వివిధ ఘటనలు తారీఖులు తెలిసి ఉండాలి. గణితం, విజ్ఞానశాస్త్రం వంటి వాటితో పోలిస్తే సామాజిక శాస్త్రాలకు సమాచారం చాలా ఎక్కువ అవసరం ఉంటుంది. గణిత శాస్త్రంలో కొన్ని సాధారణ సూత్రాలు ఉంటే వాటి నుంచి తార్కికంగా మిగిలిన జ్ఞానమంతా నిర్మించుకోవచ్చు. విజ్ఞాన శాస్త్రంలో ఒక ప్రయోగాన్ని మళ్ళీ మళ్ళీ చేయవచ్చు, కొత్త ప్రయోగాలు కూడా చేయవచ్చు. కొన్ని పరిస్థితులలో పరిశీలనల ఫలితాలు ఒకే రకంగా ఉంటాయని కూడా చెప్పవచ్చు.

> ***సామాజిక శాస్త్రాల కార్యక్రమంలో ప్రజలు పర్సరం ఆధారపడి ఉండటం, సమాచార ప్రసారం మానవ సమాజం అన్న భావన సమాజాల పరిమాణం, స్థానం, పటాల తయారీ వాతావరణ, నివాసస్థలం, మార్కెటు, పరిపాలన, సహకారం వైవిధ్యత, వివిధత వంటి భావనలు ఉండేలా చూడాలి.***

అయితే సామాజిక శాస్త్రాలలో ఒక భావనను విశ్లేషించటానికి సమాచారం, వాస్తవాలు అవసరం. అవి లేకుండా అమూర్తంగా చర్చించలేం. సమాచారంలో వ్యక్తమయ్యే ధోరణులను వెలికితియ్యటమన్నదే చెయ్యవలసిన పని. కాబట్టి సామాజిక శాస్త్రాల బోధనలో ఏ సమాచారం ఇస్తాము, ఎంత వివరంగా ఇస్తాము అన్నది ముఖ్యమైన అంశం అవుతుంది. అయితే సమాచారం ఎప్పుడూ నిష్పక్షపాతంగా ఉండదని, మనం చూసే దృక్పథంబట్టి దానికి ఒక ప్రత్యేక రంగు ఉంటుందన్నది గుర్తుంచుకోవాలి.

ఒక్కొక్కసారి సమాచారాన్ని భావనగా పొరబడుతుంటారు, సమాచారం, భావన ఒకదానికి మరొకటి పెనవేసుకుని ఉండడంవల్ల ఈ విధమైన గందరగోళం ఏర్పడుతుంది. ఉన్న సంబంధాలలో, ఒక దానికి మరొకటి ప్రస్తావించేటప్పుడు ఉపయోగించే భాషలో ఒక రకంగా చెప్పాలంటే భావనల కంటే ముందు సమాచారం వస్తుంది. అయితే ఒకసారి భావనను రూపొందించిన తరువాత సమాచారాన్ని వ్యవస్థీకరించటానికి, మరింత సమాచారాన్ని గుర్తుంచుకోటానికీ ఉపయోగించవచ్చు. విద్యార్థికి 'టీచరు' అన్నది ఆమె టీచరును సూచించవచ్చు – ఇది సమాచారం. కాని విద్యార్థి తల్లి 'టీచరు' అన్న పదాన్ని తన బిడ్డ టీచరుకి (సమాచారం) లేదా టీచరు అన్న భావనలోనూ ఉపయోగించవచ్చు.

## 4. నైపుణ్యాలు

సమాచారం భావనలకు, భావనలు అవగాహనకి, అవగాహన ఎంపికలకు ఎలా దారితీస్తాయి? ఇక్కడ నైపుణ్యాల పాత్ర వస్తుంది. తార్కిక గణిత నైపుణ్యం, ప్రతిపాదన, ప్రయోగాలు వైజ్ఞానిక నైపుణ్యాలు అయినట్టు సామాజిక శాస్త్రాలకు ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉన్నాయి.

సామాజిక శాస్త్రాల నైపుణ్యాలకు కొన్ని ఉదాహరణలు : ఏది పరిశీలించాలో గుర్తించటం, పరిశీలన, పరిశీలించిన దాని విశ్లేషణ, ధోరణులను గుర్తించటం, పరిస్థితులపై పునరావలోకనం మొదలైనవి. ఇవి సంక్లిష్టంగానూ, ఉన్నత స్థాయి నైపుణ్యాలుగాను అనిపించవచ్చు. కానీ చిన్నపిల్లలు కూడా ఉదాహరణకు తమ తరగతి గది, లేదా పాఠశాల పటం గీయమన్నప్పుడు, ఒక సర్వే నిర్వహించమన్నప్పుడు ఈ నైపుణ్యాలను ప్రదర్శిస్తారు.

నైపుణ్యాలు, భావనలు సందర్భం ఆధారంగా, ఒకేసారి అభివృద్ధి చెందుతాయి.

పైన చెప్పిన అంశాలను పరిశీలించటానికి ఒక ఉదాహరణను తీసుకుందాం.

**మానవ నాగరికత ఎలా వృద్ధి చెందింది?**

వేట, ఆహారసేకరణ నుంచి నేటి వరకు మానవ సమాజ అభివృద్ధిని అర్థం చేసుకోవటం మన ముందు ఉన్న పనిగా అనుకుందాం. మనిషికి ఒకప్పుడు వ్యవసాయం తెలియదని, వాళ్ళు గుంపులుగా జంతువులను వేటాడేవారని, క్రమేపీ పనిముట్లను వాడటం మొదలుపెట్టారన్న సమాచారం దీనికి కావాలి. పనిముట్లలోనూ, ఆయుధాలలోనూ లోహ వినియోగం ఆ తరువాత వచ్చిందని మనకు తెలిసి ఉండాలి. గుహలపై ఉన్న బొమ్మల ద్వారా కొంత సమాచారాన్ని సేకరించవచ్చు. అయితే ఒక భావనను నిర్మించటానికి కేవలం పరికల్పన, అనుభవం కాకుండా గణనీయమైన సమాచారం అవసరం అవుతుంది.

ఈ అంశాలకు సంబంధించి సమాచారం ఉన్న వనరులను గుర్తించటం, అర్థం చేసుకోవటం, ఉపయోగించటం వంటివాటికి సంబంధించిన నైపుణ్యాలు, సామర్థ్యాలు అవసరం అవుతాయి. పరిశీలించిన వివరాలను విశ్లేషించిన, లేదా అసలు వివరణలను వ్యాఖ్యానించిన పత్రాలు వీటిల్లో ఉండవచ్చు. అంటే ప్రత్యక్ష పరిశీలన అవసరం లేకపోయినా ఇతర నైపుణ్యాల అవసరం ఉంటుంది. విజ్ఞాన శాస్త్రంలోని యదార్థ పరిశీలనలకు భిన్నమైన ఎన్నో నైపుణ్యాలు, సామర్థ్యాలు అవసరం అవుతాయి.

మానవ సమాజ పరిణామ విశ్లేషణలో మారుతున్న సాంకేతిక విజ్ఞాన వినియోగం ఉత్పత్తి విధానాలు, పరిపాలన, వనరులు, మిగులు పంపిణి, వాణిజ్యం, వ్యాపారాల తీరుతెన్నులు వంటి భావనలు ఉంటాయి.

నైతికత సూత్రాలలో సుస్థిరత రీత్యా అభివృద్ధిని అర్థం చేసుకోవటం, పంపిణీలోని అసమానతలతో తలపడడం, న్యాయమైన, సమానమైన, పరిపాలనా సూత్రాలు, సాంకేతిక విజ్ఞాన వినియోగం వల్ల లాభనష్టాలు, విస్తృత వాణిజ్యం వంటివి ఉంటాయి.

మరింత సాధారణ, అమూర్త జ్ఞానంవైపు పురోగమిస్తున్న క్రమంలో వీటిల్లో కొన్నింటిలో ఒకేరకమైన అంశాలు, ఒకటి తరువాత ఒకటి అంచెలుగా ముందుకు దారితీసే అంశాలు ఉంటాయి. ప్రాథమికోన్నత తరగతులకు వెళుతున్న క్రమంలో విద్యార్థుల అనుభవాలకు దూరంగా, అమూర్తభావనలు పెరుగుతుంటాయి. అంటే 'బొమ్మలు, వివరణల ఆధారంగా నేర్చుకోవటం తక్కువగా ఉంటుంది. విద్యార్థులు ఒకదానికొకటి మధ్య సంబంధాలను, సాధారణ సూత్రాలను కనుగొనాల్సి ఉండడం కూడా సంక్లిష్ట రూపాన్ని' దాలుస్తుంది.

అయితే బొమ్మలు నిర్దిష్టంగా ఉండాల్సిన అవసరం కొనసాగుతుంది.

## ఈ) దృక్కోణాలు

తరగతి గదిలో సామాజిక అంశాలను ఏ దృక్కోణంతో చూస్తారన్నది చాలా పెద్ద సమస్య. సమానత, న్యాయాలను గౌరవించటం నేర్చుకోవటమంటే విద్యార్థి ఇంటిలో లేదా సమాజంలో అసమానత, అన్యాయం ఉంటే వాటితో తలపడాలా? అసమానత, అన్యాయాలకు సంబంధించిన పరిస్థితులను పరిశీలిస్తున్నప్పుడు వాటిని మార్చటం గురించి కూడా చర్చించాలా? లేక రాజ్యాంగం, అది ఇస్తున్న హామీలు దాని నిర్మాణానికి పరిమితం అయ్యి అది వాస్తవంగా ఎలా పనిచేస్తోందో పట్టించుకోనవసరంలేదా? ఇది చాలా కష్టమైన విషయం.

***సమానత, న్యాయాలను గౌరవించటం నేర్చుకోవటమంటే విద్యార్థి ఇంటిలో లేదా సమాజంలో అసమానత, అన్యాయం ఉంటే వాటితో తలపడాలా?***

వాస్తవ పరిస్థితుల నుంచి ఉత్పన్నమయ్యే ప్రశ్నలను తరగతి గదిలో చర్చించటం అంత తేలిక కాదు. వివిధ నేపథ్యాలు, సామాజిక – ఆర్థిక వర్గాల నుంచి వచ్చే పిల్లలు ఈ అంశాలను కేవలం పాఠ్యాంశంగా చర్చించలేరు. అసమానత, సామాజిక పెత్తనం, ప్రజాస్వామ్యానికీ భంగం వంటి వీటితో ముడిపడిన వాటికి కుటుంబాలు, వ్యక్తుల పేర్లు ఉంటాయి. అంటే ఇందులో వ్యక్తిగత సంబంధాలుంటాయి. అయితే పాఠశాల వ్యవస్థ, శాంతి, సామరస్యత కోరుకుంటూ అసమానతలను దాచిపెట్టి అప్రియ ఘర్షణ పూరిత పరిస్థితులు తలెత్తకుండా చూస్తుంది. మంచి పౌరుడు పెద్ద మనసుతో తన పరిస్థితిని అంగీకరించి మెరుగైన చట్టాలు రూపొందుతాయని, అవి మరింత మెరుగ్గా అమలు అవుతాయని ఆశిస్తాడు. ఇదే ఉత్తమమైన మార్గమని ఎవరైనా వాదించవచ్చు. అయితే ఇది ఒక దృక్పథం మాత్రం. ఇందుకు విరుద్ధమైన భావనలు కూడా ఉన్నాయి.

భారతదేశ రాజ్యాంగం న్యాయమైన, సమానత్వం కూడుకున్న సమాజాన్ని అందిస్తానంటోంది. అయితే ఎటువంటి పౌరులు, పాలనవల్ల ఇది సాధ్యమౌతుందో అది వివరించటంలేదు. కాబట్టి ప్రాథమిక పాఠశాల కార్యక్రమం ఈ అవగాహన పిల్లల్లో వృద్ధిచేయటం లక్ష్యంగా పెట్టుకోవాలి కాబట్టి మనముందున్న ప్రశ్న ప్రస్తుత సమాజంలో అత్యున్నత స్థానాన్ని పొందేలా విద్యార్థులను తయారుచెయ్యటమా లేక ప్రస్తుత పరిస్థితులను ప్రశ్నించి రాజ్యాంగం పేర్కొన్న అంశాలను సాధించటానికి పోరాటానికి సంసిద్ధం చెయ్యటమా?

పిల్లల్లో సమానత అన్న భావన కలిగించాలన్న కార్యక్రమానికీ, గతమనే తటాకాన్ని కదిలించకుండా శక్తి, సామరస్యతలపై దృష్టి కేంద్రీకరించే కార్యక్రమానికి మధ్య ఘర్షణ ఉంది.

తన పరిసరాలతో అనేక సంబంధాలతో, అనుభవాలతో విద్యార్థిని తరగతికి వస్తుంది. తనని గౌరవించటం, విలువనివ్వటం, బృందంలో ఒకరిగా భావించటం వంటి అనుభవాలు ఆమెకు ఉంటాయి. తనని వేరుచేయటం, లేదా ఆధిపత్య భావాలు, తనపై పెత్తనం చెలాయించిన జ్ఞాపకాలు ఉంటాయి. ఈ అనుభవాలు 'ఆమె' ప్రవర్తనను నమ్మకాలను తీర్చిదిద్దుతాయి. వీటి ఆధారంగా, తన సొంత మౌన విశ్లేషణ ఆధారంగా ఆమె తన గుర్తింపును, అస్తిత్వాన్ని ఏర్పరచుకుంటుంది. ఈ అనుభవాలను, గుర్తించి, అర్థవంతమైన విధంలో ఉపయోగించుకుని ఒక ఉమ్మడి దృష్టికోణాన్ని ఏర్పరచటం

అన్నది చాలా కష్టమైనపని. అంతేకాదు ఉమ్మడి దృష్టికోణం లేదా విస్తృతంగా సమ్మబడే విషయం కోసం కృషి చెయ్యాలా, అన్నది కూడా ప్రశ్నే. పరస్పర విరుద్ధమైన అనేక ప్రాపంచిక దృక్పథాలు ఉన్నాయనీ, ఏ ప్రాపంచిక దృక్పథం గురించి చెప్పాలన్నది స్పష్టంగా లేదనీ అన్న విషయాలను గుర్తుంచుకోవాలి. రాజ్యాన్ని అనేక పెత్తందారీ శక్తులు నియంత్రిస్తున్నాయనీ, పిల్లల దృష్టికోణాన్ని మలచటానికి ఇవి కూడా ప్రయత్నిస్తున్నాయని కూడా మనం గుర్తుంచుకోవాలి. ఏ విషయాలు చెప్పాలి, ఎలా చెప్పాలి అన్న అంశాల్లో ఇక్కడ తీవ్ర ఘర్షణ ఉంటుంది.

సామాజిక గుర్తింపును ఏర్పరచుకుని, పర్యావరణం, సంస్కృతి, చరిత్రను వ్యాఖ్యానించటానికి అనేక దృక్కోణాలు ఉన్నాయన్నది అర్థమౌతున్నా ఏ దృష్టికోణాన్ని ఎంచుకుంటారన్నది ఆ వ్యక్తికీ సమాజానికీ మధ్య ఉన్న సంబంధం, మనుష/ల మధ్య సంబంధాలు, పిల్లలు ఎలా నేర్చుకుంటారు అన్న దానిపై అవగాహన వంటివాటిపై ఆధారపడి ఉంటుంది. ఎటువంటి ఎంపికకు, విచక్షణకు, హేతుబద్ధ విశ్లేషణకు, అవకాశం లేకుండా చెయ్యవలసిన, చెయ్యగూడని వాటితో కూడుకున్న జాబితా ఏమాత్రం ఆమోదనీయంకాదు. కాబట్టి, ప్రాథమిక పాఠశాలల్లో సామాజిక శాస్త్రాల గురించి ఆలోచిస్తున్నప్పుడు ఉపదేశాత్మక కార్యక్రమాన్ని వివరించాలి.

## ఉ) విషయ స్వభావం

**ఇది సామాజిక అధ్యయనయేతర సామాజిక శాస్త్రమా?**

శాస్త్రీయ ప్రక్రియలు మెరుగైన జ్ఞానానికి, జీవితానికి దారితీస్తాయన్న భావన చలామణిలో ఉంది. గణిత తార్కికతతో కలిసి ఇదియే మనిషిని హేతుబద్ధ జీవిగా చేస్తుందని భావిస్తారు. ఈ కారణంగా సామాజిక విషయాలకు కూడ 'శాస్త్రం' అన్నది ఉపనయంగా జోడించారు.

ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక ఆధిపత్యం, ఋజువులు, ఋజువాధారిత వాదనలు, హేతుబద్ధ తర్కం వంటి వాటి ద్వారా జ్ఞానం సృష్టింపబడుతుందన్న భావనకు దారితీసింది. ఈ భావన అన్ని అధ్యయనాలలోకి చొచ్చుకుని పోయి, శాస్త్రీయమైనప్పుడు దానికి విలువ ఏర్పడసాగింది. సామాజిక అధ్యయనాలలోని వివిధ విభాగాలకు చెందినవాళ్ళు తమ విషయం శాస్త్రానికి ఎందుకు దగ్గరగా ఉంటుందో నిరూపించటానికి ఎన్నో కష్టాలు పడ్డారు.

*అంతేకాదు ఉమ్మడి దృష్టికోణం లేదా విస్తృతంగా సమ్మబడే విషయం కోసం కృషి చెయ్యాలా అన్నది కూడా ప్రశ్నే. పరస్పర విరుద్ధమైన అనేక ప్రాపంచిక దృక్పథాలు ఉన్నాయనీ, ఏ ప్రాపంచిక దృక్పథం గురించి చెప్పాలన్నది స్పష్టంగా లేదనీ అన్న విషయాలను గుర్తుంచుకోవాలి.*

వాదనలు, సూత్రీకరణలు తార్కికంగా ఉండటంలో తప్పేమీ లేదు కానీ మానవ ప్రవర్తనలో సూటిగా, హేతుబద్ధ విశ్లేషణకు, తార్కికతకు అంతుచిక్కని, పొసగని అనేక విషయాలు ఉన్నాయని గుర్తించాలి. ఉదాహరణకు నమ్మకాల వ్యవస్థ ఎలా రూపొందుతుందన్న అన్న ప్రశ్న చాలా కీలకమైనది. దీనిని శాస్త్రీయం అనటానికి వీలులేని పద్ధతిలో అన్వేషించాలి.

ప్రకృతి శాస్త్రానికి ఒక పద్ధతి ఉంది, జ్ఞానం తన పరిధిలోనిదనీ, సరైనదనీ గుర్తించటానికి మార్గాలు ఉన్నాయి. శాస్త్రీయ ప్రక్రియలలో అనేక అంచెలు ఉండవచ్చు, అయితే వాటి అంతర్గత సూత్రాలు ఒకటే. సరిచూసుకోగల ప్రతిపాదనలు చేసినప్పుడు అంతిమంగా జ్ఞానానికి ఆమోదం లభిస్తుంది. మనిషి ప్రవర్తనలోని అనంత వైవిధ్యాన్ని, మానవ సమాజంలోని వివిధ అంశాలను వాటిల్లోని మార్పులను విశ్లేషించటాన్ని దృష్టిలో పెట్టుకుంటే సామాజిక శాస్త్రాల సమకోశంలో అవి అంత తేలికగా ఇమడవని గుర్తించాలి. విజ్ఞాన శాస్త్రంలో మాదిరి కాకుండా మానవులు, సమాజం, హేతుబద్ధంగా, వస్తుగతంగ / నిష్పక్షపాతంగా ఉండరు. జ్ఞానాన్ని అంచనావెయ్యటానికీ, పరిగణలోకి తీసుకోదగ్గ భావన ఏర్పడిందని గుర్తించటానికి, విజ్ఞానశాస్త్రాలలో ఉపయోగించిన ప్రామాణికాలనే సామాజిక అధ్యయనాలలో కూడా ఉపయోగించవచ్చా అని ప్రశ్నించుకోవాలి.

*విజ్ఞాన శాస్త్రంలో మాదిరి కాకుండా మానవులు, సమాజం, హేతుబద్ధంగా, వస్తుగతంగ / నిష్పక్షపాతంగా ఉండరు. జ్ఞానాన్ని అంచనావెయ్యటానికీ, పరిగణలోకి తీసుకోదగ్గ భావన ఏర్పడిందని గుర్తించటానికి, విజ్ఞానశాస్త్రాలలో ఉపయోగించిన ప్రామాణికాలనే సామాజిక అధ్యయనాలలో కూడా ఉపయోగించవచ్చా అని ప్రశ్నించుకోవాలి.*

## ఊ) తరగతిగది ప్రక్రియలు

ఖప్ పంచాయితీరు పెత్తనం చూపించే సమాజంలో వివాహానికి చట్టబద్ధ వయస్సు, పెళ్ళి చేసుకునే స్వేచ్ఛ వంటి విషయాల గురించి తరగతి గదిలో చర్చించటం కష్టం. మార్కెటు శక్తుల చేతిలో కీలుబొమ్మ అయిన ఆర్థిక విధాన నేపథ్యంలో సమానత, సంయమనం, సంతృప్తి వంటి వాటి గురించి అర్థవంతంగా ఎలా మాట్లాడతాం? చర్చించే అంశాల పరిణామాలు, భావోద్రేకాల కారణంగా వాటిని తరగతి గదిలో చేపట్టటం కష్టం. పైగా వ్యవస్థగా పాఠశాలకు ఉండే సిద్ధాంతం, దాని చుట్టూ ఉండే పెద్దవాళ్ళ, పిల్లల జీవితాలపై వెనువెంటనే ప్రభావం చూపే అంశాలకు సంబంధించి ఎంతవరకు చర్చించగలం, అన్వేషించగలం అన్న ప్రశ్నలు ఉండనే ఉన్నాయి.

తరగతి ప్రక్రియలను సంపూర్ణంగా చర్చించటం ఈ వ్యాసంతో సాధ్యంకాదు కాబట్టి ఈ కింద పేర్కొన్న వాటిని పరిశీలిద్దాం.

1. ప్రాథమిక పాఠశాలలో విజ్ఞాన, సామాజిక శాస్త్రాలకు, ప్రత్యేకించి అవి 'పరిసరాల అధ్యయనం' అన్న పేరు కింద వ్యవహరింపబడటంవల్ల ఒకే విధానాన్ని అనుసరించవచ్చా?
2. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల జ్ఞానం ఆధారంగా రూపొందించవచ్చా?
3. పిల్లల అనుభవాల ఆధారంగా, ప్రత్యేకించి చరిత్రలో ముందుకు ఎలా వెళతారు?
4. పిల్లల్లో వెనువెంటనే వైరుధ్యానికి దారితీసే అంశాలలో ఉపాధ్యాయులు ఎక్కడ గీతగీయాలి?
5. వివిధ విషయ ప్రణాళికల మధ్య సమగ్ర విధానం అనుసరించటానికి వీలవుతుందా లేక ఏ విషయానికి ఆ విషయాన్ని వేరుగా పరిగణించాలా?

**ప్రాథమిక పాఠశాలలో విజ్ఞాన, సామాజిక శాస్త్రాలకు, ప్రత్యేకించి అవి 'పరిసరాల అధ్యయనం' అన్న పేరు కింద వ్యవహరింపబడటంవల్ల ఒకే విధానాన్ని అనుసరించవచ్చా?**

ఒక స్థాయిలో విజ్ఞాన శాస్త్రంలో మాదిరి ప్రతిపాదనలు చెయ్యటం, సామాజిక అంశాలను పరిశీలించటం, ధోరణులను గుర్తించటం సాధ్యమే అయితే ఈ 'శాస్త్రీయ' ప్రక్రియను సమాజాలు ఏర్పడి, మార్పుచెందటాన్ని పరిశీలించటానికి, మానవ నాగరికత పరికరాల వినియోగాన్ని ఎలా అలవరించుకుంది, వాటి ప్రభావం వాళ్ళ జీవితాల మీద ఎలా ఉంది వంటి అంశాలకు విస్తరింపచెయ్యలేం. అదేవిధంగా పరిపాలనా విధానాలు సమాజంలోని వ్యక్తులపై అవి చూపు ప్రభావాలను అన్వేషించటం సాధ్యం కాదు. సామాజిక గతి తార్కిక సంక్లిష్ట, పరిస్థితులవల్ల కారణ మార్గ సంబంధాన్ని చూడటం కష్టమవుతుంది. దానికి బదులు పరిస్థితులు ఎలా ఉన్నాయన్న వివరణను చూడగలం, పరిస్థితుల మధ్యన వేరు చేసే చిన్న చిన్న తేడాలను అర్థం చేసుకోగలం.

*శాస్త్రీయ విజ్ఞానం తలమానికం అన్న భావనకు తోడు సామాజిక శాస్త్రాల బోధనలో అంతర్గతంగా ఉన్న సమస్యలు తోడుకావటంతో పాఠశాలల సామాజిక విషయాలు విస్తృతంగా చేర్చటం సాధ్యంకాలేదు.*

ప్రాథమిక స్థాయిలో సైతం విజ్ఞాన, సామాజిక శాస్త్రాల అధ్యయనానికి భిన్న పద్ధతులు ఉంటాయన్నది సుస్పష్టం. శాస్త్రీయ విజ్ఞానం తలమానికం అన్న భావనకు తోడు సామాజిక శాస్త్రాల బోధనలో అంతర్గతంగా ఉన్న సమస్యలు తోడుకావటంతో పాఠశాలల సామాజిక విషయాలు విస్తృతంగా చేర్చటం సాధ్యంకాలేదు. అందుకనే ఈవిఎస్‌లో భాగంగా కూడా సర్వేలు నిర్వహించటం, పటంపై స్థలాలను గుర్తించటానికి ఇచ్చినంత ప్రాధాన్యత పిల్లల జీవిత అనుభవాల విశ్లేషణకు ఇవ్వండి.

**ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల జ్ఞానం ఆధారంగా రూపొందించవచ్చా?**

కార్యక్రమం మొదలుకాకముందు విద్యార్థులకు స్థానిక, వ్యక్తిగత సమాచారం ఉంటుంది. దీనిని గుర్తించి, దీని ఆధారంగా పిల్లల అనుభవాలకు సంబంధం ఉన్న విస్తృత అవగాహనలను నిర్మించాలి.

> ***పిల్లలు కారణాలు వెతకటానికి, భావనలను వ్యవస్థీకరించుకోటానికి, ఎంపికకు కార్యక్రమం అవకాశం కల్పిస్తే పిల్లల ప్రవర్తనపై అదే ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా సమాజం అంటే ఏమిటో, దానితో ఎలా వ్యవహరించాలో పిల్లలకు అవగాహన కల్పిస్తుంది.***

పిల్లలకు అందుబాటులో ఉన్న సమాచారం అనేక రూపాలలో ఉంటుంది. దీంట్లో కుటుంబం, బంధువులు, ఊరు పేరు చుట్టుపక్కల ఊళ్ళు, ఆ దగ్గరలో ప్రవహించేనది, చుట్టుపక్కల ఉన్న చెట్ల పేర్లు, సాగుచేస్తున్న వివిధ పంటలు, మార్కెటు ఎక్కడ ఉంటుంది, అక్కడ ఏం అమ్ముతారు వంటివి ఉంటాయి.

విద్యార్థి పెరుగుతున్న క్రమంలో వారికి ఉండే సమాచారం, మొత్తం, దాని పరిధి పెరుగుతుంటుంది. దీంట్లో కొంత దానంతట అది జరుగుతుంది. అయితే సామాజిక అధ్యయనాల ద్వారా సాధారణంగా విద్యార్థికి వచ్చేలా చూడాలి. దీనికి విద్యార్థి నిశిత పరిశీలన, గణాంకాల సేకరణ, పరిశీలనల వ్యవస్థీకరణ, పరిశీలనల ఆధారంగా సాధారణ సూత్రీకరణలు చేయటం నిర్ణయాలకు రావటం వంటివి చెయ్యగలగాలి. అనుభవం క్రమేపీ పెరుగుతుండేలా పనులు చేపట్టే అవకాశాన్ని విద్యార్థికి ఇవ్వాలి.

పిల్లలు కారణాలు వెతకటానికి, భావనలను వ్యవస్థీకరించుకోటానికి, ఎంపికకు కార్యక్రమం అవకాశం కల్పిస్తే పిల్లల ప్రవర్తనపై అదే ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా సమాజం అంటే ఏమిటో, దానితో ఎలా వ్యవహరించాలో పిల్లలకు అవగాహన కల్పిస్తుంది. చుట్టుపక్కల ప్రపంచంలో జరుగుతున్న దానిని అర్థం చేసుకోటానికి అది మార్గాలను చూపుతుంది. కొన్ని సామాజిక సంప్రదాయాలు, సూత్రాలను అర్థం చేసుకోగలగటమే కాకుండా వాటిని ప్రశ్నించగలగాలి.

**పిల్లల అనుభవాల ఆధారంగా, ప్రత్యేకించి చరిత్రలో ముందుకు ఎలా వెళతారు?**

ఏ అంశాలను ఎంచుకోవాలి, భావనలను ఎలా పరిచయం చెయ్యాలి అన్న దానికి భిన్న దృక్పథాలు ఉన్నాయి. తెలిసినదానితో మొదలుపెట్టి తెలియనిదానికి వెళ్ళాలన్నది ప్రధాన ధోరణిగా ఉంది. దీని అర్థం పిల్లల చుట్టు పక్కల ఉన్నదానితో మొదలుపెట్టి దూరంగా ఉన్న వాటికి వెళ్ళాలి. అయితే పిల్లల నేపథ్యాలలో భిన్నత్వంవల్ల దీనికి ఆచరణలో పెట్టటం అంత తేలికకాదు. పిల్లలకి ఏం తెలుసు, దానిని ఎలా విశ్లేషించాలి అన్న మేరకే వాళ్ల అనుభవాలను ఉపయోగించుకోవాలి.

అయితే అనుభవంలోని కొన్ని అంశాలను తరగతి గదిలో చూడటం సాధ్యం కాదు. చేతివృత్తి కళాకారులు ఏం చేస్తారు, వాళ్ళు ఏ పరికరాలు, ఏ ముడి సరుకులు వాడతారు, ఊరిలోకి వచ్చే సరుకులు, బయటకు వెళ్ళే సరుకులు ప్రజలు కట్టెపుల్లలు ఎక్కడి నుంచి తెచ్చుకుంటారు, నీళ్ళు ఎక్కడి నుంచి తెచ్చుకుంటారు, వివిధ పండగలలో ఏం చేస్తారు వంటివి కొన్ని ఉదాహరణలు. ఇవి వివిధ పరిశీలనల వివరణలు వీటి నిశిత విశ్లేషణ కొంత కష్టం కావచ్చు. కొంత మందికి నీళ్ళు ఇంటిలోనే ఉండగా కొంత మంది నీళ్ళ కోసం చాలా దూరం వెళ్ళవలసి రావటం, లేదా కొంత మందిని దగ్గిరలో ఉన్న నీటిని వాడుకోనివ్వకపోవటాన్ని విశ్లేషించటం అంత తేలికకాదు.

అంతకు ముందు ఏం జరిగిందన్నది పిల్లలు ఆలోచించేలా ఎలా చేస్తామన్న, అంశం కూడా ఉంది. రాజులు, వంశాలు యుద్ధాలు, ఎప్పుడు జరిగాయి వంటి వాటి గురించి మాట్లాడాలా లేక ఇతర విషయాల గురించి మాట్లాడాలా అన్నది ముందుగా నిర్ణయించాలి. సమాజం, ప్రజల జీవితాల వివరణకు విలువనిచ్చే చారిత్రిక దృక్పధం కనీస ఆవశ్యకతగా భావిస్తే విద్యార్థులతో దీని గురించి

చర్చించాలి. దీనిని కుటుంబ వృక్షంతోటి, పాతకాలం గురించి తల్లిదండ్రులకు, ఇతర వృద్ధులకు గుర్తున్న దానితోటి మొదలుపెట్టాలి. అయితే ఇది కారణ–కార్యాలను విశదం చెయ్యదు. పరిశీలించవలసిన ప్రశ్నలను కూడా ఇది అందించదు.

కాబట్టి వాస్తవ అనుభవాల ఆధారంగా చారిత్రక అవగాహన కల్పించటం అన్నది చాలా కష్టమవుతుంది. విశ్లేషణకు విద్యార్థికి తన చుట్టుపక్కల అందుబాటులో ఉన్న సమాచారం కంటే మరెంతో విస్తృత సమాచారం అవసరం అవుతుంది. దీనిని కథలు చెప్పటం ద్వారా కొంతవరకు పరిష్కరించవచ్చు – ఉదాహరణకు వివిధ చారిత్రక కాలాలలో సాధారణ ప్రజల జీవన పరిస్థితులను చెప్పవచ్చు.

విద్యార్థికి ఆపాటికే తెలిసినదాని ఆధారంగా తరగతిని నిర్వహించలేమని తేలిపోయింది. వారి ప్రపంచం పెద్దదిగా మారటానికి మరింత సమాచారాన్ని జోడించాల్సి ఉంటుంది. వివరంగా చెప్పటం ద్వారానే విద్యార్థులు ఇచ్చిన సమాచారంతో నిర్దిష్ట సంబంధాన్ని ఏర్పరుచుకునేలా చెయ్యటం ద్వారా విశ్లేషణ సాధ్యమవుతుంది. దీనికి, ఎన్నుకునే అంశం చాలా సుసంపన్నంగానూ, సంబంధం కలిగి ఉండాలి.

*ఇబ్బందికరమైన ప్రశ్నలు అడగటం సామాజిక శాస్త్రంలో స్వాభావికం. అయితే, ఎంత దూరం దాకా వెళ్ళాలన్నది టీచరు సందర్భాన్ని బట్టి తగిన నిర్ణయానికి రావలసి ఉంటుంది.*

సమాచారం దానంతట అదే ఆసక్తి దాయకంగా ఉండే రూపంలో ఇవ్వటం ముఖ్యం. ఉదాహరణకకు అది కథ రూపంలో ఉండవచ్చు, లేదా వివరణాత్మక బొమ్మల రూపంలో ఉండవచ్చు. ఈ కథలలో ఇచ్చే ఉదాహరణలు పిల్లల అనుభవాలతో సంబంధం కలిగి ఉండాలి. ఈ వివరణలతో విద్యార్థులు సమయం గడపటానికి అనేక విధానాలు ఉన్నాయి. ఉదాహరణకు వీటిని తమ అనుభవాలతో పోల్చమని చెప్పవచ్చు, లేదా వాటి గురించి ఆలోచించమనవచ్చు, పునరావలోకించమని చెప్పవచ్చు,. ఆ విధంగా వాళ్ళని గతంలోకి తీసుకెళ్ళి ఆ కాలపు వివరణలకు సంబంధాలను వెతుక్కుని వాటిని పిల్లలకు ఆసక్తిదాయకంగా మలచవచ్చు.

**పిల్లల్లో వెనువెంటనే వైరుధ్యానికి దారితీసే అంశాలలో ఉపాధ్యాయులు ఎక్కడ గీతగీయాలి?**

భూగోళ శాస్త్రంలోని భౌతిక అంశాలతో ఏం చెయ్యాలో నిర్ణయించుకోవటం కొంత వరకు తేలికగానే ఉండవచ్చు. అయితే భూ ఉపరితల విస్తృతికి సంబంధించి అమూర్త భావనలు ఒక్కొక్కసారి సంక్లిష్టంకావచ్చు. గ్రామ మార్కెటుకి సంబంధించి ఏం చెయ్యాలో, నాణాలకు సంబంధించిన భావనను ఎలా విశ్లేషించాలో కొంతవరకు తెలుస్తుంది. అయితే అదనపు విలువకీ సామాజిక అసమానతలకూ మధ్య సంబంధాన్ని వెదకటంలో సంపద క్రోడీకరణ విశ్లేషణలో, వ్యక్తిగత ఆస్తి, వారసత్వాలసమర్థనలో మనం వేరు వేరు వ్యక్తులకు వేరువేరుగా ఉండే సామాజిక భావనలను నిర్మిస్తున్నాం. మనం ఏకకాలంలో సామాజిక భావనలను నిర్మిస్తూ, వాటిని విశ్లేషిస్తున్నాం.

తరగతి గదిలో స్వేచ్ఛగా నిర్వహించే చర్చ వ్యవస్థను ఒక్కొక్కసారి విమర్శించవచ్చు లేదా ఖండించవచ్చు. అదే విధంగా భౌగోళిక శాస్త్రాన్ని దేశ రాజకీయాలతో సంబంధంగా చూస్తూ, దానిని వనరుల పంపిణి, ఆధిపత్యానికి కలిపితే అసమానతలకు సంబంధించి ప్రశ్నలు లేవనెత్తి, ఆమోదింపచెయ్యటం అన్న మధ్యే మార్గానికి అవకాశాలు సన్నగిల్లుతాయి.

విద్యార్థులు 'ఇతరులు' అన్న దాని గురించి ఆలోచించి సమానత, వివిధత వంటి అంశాలపట్ల సున్నితంగా స్పందించాలని టీచర్లు చాలామంది కోరుకుంటారు కానీ చర్చను ముందుకు ఎలా తీసుకెళ్ళాలో తెలియకపోవచ్చు. సాంస్కృతిక దృక్పథాలు చాలా బలంగా వేళ్ళూనుకుని ఉంటాయి కాబట్టి సంక్షోభ సమయంలో జోక్యం చేసుకోవటం పాఠశాలకు చాలా కష్టం అవుతుంది. చర్చ ప్రారంభించాలనుకున్నప్పుడు ప్రజల మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు ఉద్వేగాలు తారాస్థాయిలో ఉంటాయని గ్రహించాలి. అదే విధంగా కులాల పట్ల / కులం వల్ల ఉండే పూర్వాభిప్రాయాలు, ఎవరు ఏ స్థాయికి చేరుకున్నారు అన్నవి అన్ని సార్లూ హేతుబద్ధంగా ఆలోచించటం సాధ్యం కాకపోవచ్చు. ఏదిఏమైనా తరగతిలో ఉన్నవాళ్ళు కొన్నిటికి వంచితులైతే, వేరుగా చూడబడుతుంటే దాని గురించి చర్చించటం అంతతేలికకాదు.

ఇబ్బందికరమైన ప్రశ్నలు అడగటం సామాజిక శాస్త్రంలో స్వాభావికం. అయితే, ఎంత దూరం దాకా వెళ్ళాలన్నది టీచరు సందర్భాన్ని బట్టి తగిన నిర్ణయానికి రావలసి ఉంటుంది.

**వివిధ విషయ ప్రణాళికల మధ్య సమగ్ర విధానం అనుసరించటానికి వీలవుతుందా లేక ఏ విషయానికి ఆ విషయాన్ని వేరుగా పరిగణించాలా?**

సామాజిక శాస్త్రాల బోధనకు విషయవారీ లేదా సమగ్ర విధానాన్ని కూడా చర్చించాల్సి ఉంది. పిల్లలు వాస్తవాన్ని సమగ్రంగా తీసుకుంటారు. కాబట్టి విషయవారీగా కాకుండా బోధన సమగ్రంగా ఉండాలన్నది ఒక వాదన. దీనిని కొంత కొనసాగిస్తే వివిధ అవగాహనల ఆధారంగా వివిధ విషయాలబోధన కాకుండా అంశాల మధ్య ఎటువంటి విభజన లేకుండా మొత్తం కార్యక్రమాన్ని రూపొందించుకుంటారు.

విషయవారీ బోధన ఉండాలనేవాళ్ళు తరువాత ప్రగతికి ముడిపెట్టే ప్రాథమిక పాఠశాలలోని కీలకాంశాలను ఒక్కొక్కసారి విస్మరిస్తూ ఉంటారు. ప్రాథమిక పాఠశాల కార్యక్రమం కొన్ని విషయాలను సూచిస్తూ ఉంటుంది. పై తరగతులకు వెళుతున్న కొద్దీ ఇది పెరుగుతుంది. ఉదాహరణ విద్యార్థి ప్రాథమికోన్నత స్థాయికి చేరుకునేటప్పటికి పటాలను చదవగలిగి ఉండాలి. అంటే విద్యార్థి ఆ సామర్థ్యాన్ని పెంపొందించుకునేలా అంతకుముందు తరగతుల్లో పాఠాలు ఉండాలి. దీనిని ఏదో ఒక దాని కింద చేర్చుకుంటారులే అని వదిలెయ్యకూడదు.

చరిత్రను ఆస్వాదించటానికి ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కాలం పట్ల అవగాహన ఉండాలి, దానిని తమ కార్యక్రమానికి అన్వయించుకోగలగాలి. అంటే మనం తయారుచేసే పాఠ్యాంశాలకు చారిత్రక కాలపట్టిక ఆధారంగా ఉండాలి. ఇది ఒక విషయానికి పరిమితమైన విధానంతో సాధ్యమవుతుంది కానీ సమగ్ర అంశాల విధానంలో సాధ్యంకాదు.

సమగ్ర పాఠ్యాంశాలు ఒక్కొక్కసారి విద్యార్థులకు ఆసక్తిదాయకంగా ఉండవచ్చు. అయితే అది దానంతట అదే అంతిమంకాదు. ఒక దానిని భిన్న దృష్టి కోణాల నుంచి విశ్లేషించగలగటాన్ని విద్యార్థులకు పాఠశాల చదువు తోడ్పడాలి, దీనికి విషయవారీ కార్యక్రమం అవసరం.

## ఎ) ముగింపు

ఈ వ్యాసంలో లేవనెత్తిన ప్రశ్నలకు ఎల్లవేళలా సమాధానాలు దొరుకుతాయని కాదు. సామాజిక శాస్త్ర కార్యక్రమం తయారీలోని ఘర్షణలో ఇవి ఒక భాగం. విద్యా రంగంలో ప్రత్యేకించి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులలో, పాఠ్యపుస్తకాల రచయితలలో సామాజిక శాస్త్రాలలోని అంశాలు తగిన విధంగా తరగతిలో చేపట్టటానికి వాటిపట్ల మరింత విస్తృత అవగాహన ఏర్పడాలి.

**రచయిత కృతజ్ఞతలు**

ఈ వ్యాసం రాయటంలో ఎడిటింగ్‌లో సహకరించిన అజీంప్రేంజీ ఫౌండేషన్‌కి చెందిన ఆనంద్ స్వామినాధన్‌కి, విద్యాభవన్‌కి చెందిన 'మహిమా సింగ్'కీ ధన్యవాదాలు.

**హృదయ్‌కాంత్ దీనన్ (హార్డీ)** ఏకలవ్య వ్యవస్థాపక బృందంలో ఒకరు. ప్రస్తుతం ఉదయ్‌పూర్‌లోని విద్యాభవన్ సొసైటీకి కార్యనిర్వాహక కార్యదర్శిగానూ, విద్యా సలహాదారుగాను ఉన్నారు. గత 35 సంవత్సరాలుగా విద్యకు సంబంధించిన వివిధ విషయాలపై పనిచేస్తున్నారు. ప్రత్యేకించి విద్యా విషయాలలో కొత్త మార్గాలను తొక్కటంలోనూ, రాష్ట్ర విద్యా నిర్మాణాలను మార్చటంలోనూ కృషి చేశారు.

# సామాజిక శాస్త్రాల అధ్యయనం - ఏది తప్పు?, ఏది ఒప్పు?

- విమలా రామచంద్రన్

సామాజిక శాస్త్రాల బోధన గురించి నన్ను రాయమనగానే నేను నా పాఠశాల సరైన సమాధానం ఇవ్వటానికి ఎందుకు ప్రయత్నిస్తుందని ఆలోచించసాగాను. అవును, విద్యాబోధన ఒక కోణం నుంచే జరుగుతోంది - విద్యార్థులు వాస్తవాలు చదువుకుని వాటిని తిరిగి అప్పచెప్పగలగాలి. ఈ కారణంగా చాలా మంది విద్యార్థులకు చరిత్ర, పౌరశాస్త్రం చాలా నిరాసక్తికరంగా ఉండి పరీక్షగది నుంచి బయటకు వచ్చిన మరుక్షణం తాము నేర్చుకున్నది మరిచిపోయామని ఒప్పుకుంటారు. ఇలా ఎందుకు జరుగుతోంది? ఇంతకంటే భిన్నంగా ఉండటానికి సాధ్యంకాదా?

మనలో కొంతమందిమి ప్రశ్నలు అడుగుతూ, తర్కబద్ధ సమాధానాలు కోరుతూ మూఢనమ్మకాలు, పూర్వాభిప్రాయాలకు సేవలు చేస్తూ ఎలా ఎదిగామా అని ఆశ్చర్యపోతూ ఉంటాను. కుటుంబం, తోటివాళ్ళు మన విలువలు, ఆచరణలలో ప్రధాన భూమిక పోషిస్తారు. అయితే మన ప్రాపంచిక దృక్పథాన్ని మలచటంలో పాఠశాల ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అందరూ ఎంతో కాలంగా అంగీకరిస్తున్న విషయమే. స్వాతంత్ర్యానికి ముందు కాలంలో సామాజిక సంస్కర్తలు స్థాపించిన పాఠశాలలు ఎంతో మార్పునకు కారణమయ్యాయి. ఈనాటికి కూడా మనం హాజరయ్యే పాఠశాల చాలావరకు మనలను మలుస్తుంది. ఏం నేర్చుకుంటాం, ఎలా నేర్చుకుంటాం, మనకు చదువు చెప్పే టీచర్లు పాఠ్యాంశాలను బోధించేవిధానం మనం ఏం నేర్చుకుంటామన్నదే కాకుండా ఎలా నేర్చుకుంటాం, పరిసరాలతో ఎటువంటి సంబంధాలను ఏర్పరుచుకుంటామన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

కేరళలోని తిరువనంతపురంలోని కేంద్రీయ విద్యాలయ పొట్టొంలో 8వ తరగతి చదువుతున్నాను. అది 1968వ సంవత్సరం. ఆ సంవత్సరమే మేం సిమ్లా నుంచి మారాం. మానాన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కావడంవల్ల ఏ ఊళ్ళోనూ రెండు సంవత్సరాలకు మించి ఉండేవాళ్ళం కాదు. ఆ పాఠశాలలోని టీచరు, ఆయన పేరు గుర్తులేదు, అమెరికాలోని పౌరహక్కుల ఉద్యమంపట్ల తీవ్ర ఆసక్తికనపరిచేవాడు. మార్టిన్ లూథర్ కింగ్ ఆయనను ఎంతగానో ఆరాధించేవారు. 1968 మార్చిలో కింగ్‌ని హత్యచేయటం అతడిని తీవ్రంగా కలిచివేసింది. అతడి చారిత్రక ఉపన్యాసమైన 'నాకు ఒక కల ఉంది' అన్న దానిని మాకు పరిచయం చేశారు. మాలో చాలా మందిమి ఆ ఉపన్యాసాన్ని కంఠతా నేర్చుకున్నాం. ఒకసారి ఆయన ఆధ్యాత్మిక గురువు, సంఘ సంస్కర్త, కులవ్యవస్థపై తిరుగుబాటు చేసి స్వేచ్ఛ, సామాజిక సమానతలను ప్రచారంచేసిన శ్రీ నారాయణ గురు (1855-1928) గురించి చెప్పారు. ఆ ఇద్దరు సంఘ సంస్కర్తలను పోలుస్తూ అధ్యయనానికి పూనుకుంటారా అని మమ్మల్ని అడిగారు.

పౌరహక్కుల గురించి, కేరళలోని సామాజిక సంస్కరణ ఉద్యమం గురించి అంతగా తెలియకపోయినా మాలో కొంత మందిమి స్వచ్ఛందంగా ముందుకు వచ్చాం.

అమెరికాలోని పౌరహక్కుల ఉద్యమం గురించి, మార్టిన్ లూథర్‌కింగ్ హత్య గురించి, సమానత్వం, న్యాయంకోసం పోరాటం గురించి చదవటం మొదలుపెట్టాం. మళయాళం చదవగలిగిన సహాధ్యాయులు కేరళ సంఘసంస్కర్త గురించి చదివి బృందంలోని మిగిలిన వాళ్ళతో పంచుకున్నారు. వార్తాపత్రిక కథనాలను సేకరించాం, బ్రిటిష్ గ్రంథాలయానికి, ప్రభుత్వ గ్రంథాలయానికి వెళ్ళాం. అనేకమందితో మాట్లాడాం. ఆ తరువాత ఆశ్రమానికి వెళ్ళాం, అక్కడ ఉపన్యాసాలు విన్నాం, అంతా తిరిగి అక్కడి వాళ్ళతో మాట్లాడాం. వివిధ కులాలు, మతాలకు చెందిన, వివిధ భాషలు మాట్లాడే మా బృందమంతా కలిసి ఉన్నాం, కలిసి భోజనం చేశాం. కేంద్రీయ విద్యాలయంలో దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉండేవాళ్ళు. ఇద్దరు మహా నాయకుల గురించి రాయటానికి చిన్న చిన్న బృందాలలో విద్యార్థులు కలిసి పనిచేశారు. ఆ తరువాత తరగతిలో ఒక ప్రదర్శన లాంటిది ఏర్పాటుచేశాం. నా విద్యార్థి జీవితంలో ఆ రెండు వారాలను నేను మరిచిపోలేను.

బ్రాహ్మణ కుటుంబం నుంచి రావటం వల్ల నాకు కుల అసమానతల గురించి అంతగా తెలియదు. తమిళనాడులో హిందీ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా మొదటిసారి దాని గురించి నేను విన్నాను. (అప్పుడు నేను ఐఐటి చెన్నైలోని కేంద్రీయ విద్యాలయంలో 5వ తరగతి చదువుతున్నాను.). అప్పుడు మా పెద్దవాళ్ళు రాష్ట్రంలో బ్రాహ్మణులకు భవిష్యత్తు లేదని, కాబట్టి ఇంగ్లీషుతోపాటు హిందీ కూడా నేర్చుకోవాలని చెప్పటం విన్నాను. మరో ఇద్దరు దీనితో ఏకీభవించాలని చారిత్రక అన్యాయం గురించి మాట్లాడుతుండేవారు. ఈ చర్చలు వాడిగా, వేడిగా జరుగుతుండేవి. పెద్దవాళ్ళ మాటలతో మీకేం పని అంటూ మమ్మల్ని ఆడుకోమని. బయటకు పంపించేసేవాళ్ళు.

***మా మిత్రులలో, నాలో వచ్చిన అతిపెద్ద మార్పు రోజువారీ అనుభవాల గురించి ఆలోచించటం, ప్రశ్నించటం. 1968-69 నాటి ఆహార కొరత గురించి, సామాజిక అసమానతల గురించి, తీవ్ర అసమానతల గురించి చర్చించేవాళ్ళం.***

రెండు వారాల ఆ ప్రాజెక్టు పనితో కులం, జాతి, సామాజిక వివక్షత, అసమానత, అన్యాయాలు నా కళ్ళు తెరిపించాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత నేను సాంప్రదాయ ఆచారాలను, వివక్షత బహిరంగ, బహిరంగంకాని రూపాలను ప్రశ్నించసాగాను, వివిధ నేపథ్యాల, సముదాయాల నుంచి వచ్చిన వాళ్ళతో కావాలని స్నేహం చెయ్యసాగాను. మా స్నేహితుల ఇళ్ళల్లో భోజనం చేసేదానిని. మా మిత్రులలో, నాలో వచ్చిన అతిపెద్ద మార్పు రోజువారీ అనుభవాల గురించి ఆలోచించటం, ప్రశ్నించటం. 1968-69 నాటి ఆహార కొరత గురించి, సామాజిక అసమానతల గురించి, తీవ్ర అసమానతల గురించి చర్చించేవాళ్ళం. కొన్ని వారాల వ్యవధిలో మా ప్రపంచం తల్లకిందులయింది. అప్పుడు అదేమంత గొప్ప అనుభవంగా అనిపించలేదు. కానీ పెద్దయిన తరువాత చాలా సంవత్సరాలకు నేను పొందిన విద్య నాపై ఎటువంటి ప్రభావం చూపిందో గుర్తించసాగాను. మా టీచరు దేని కోసం చూడాలో, దేని కోసం చూడకూడదో చెప్పలేదు, దేనిని విశ్వసించాలో చెప్పలేదు, అన్నిటికి మించి మతం, కులంపై మాకు ఉపన్యాసాలు ఇవ్వలేదు. అన్ని విషయాలను పరిశీలించి మా సొంత నిర్ధారణలకు రావటానికి మా టీచరు అనుమతించారు.

ఆ తరువాత చాలా సంవత్సరాలకు కర్ణాటకలో శ్రామిక బాలల సంఘమైన భీమాసంఘ పనిపై రాసే అవకాశం నాకు లభించింది. దక్షిణ కన్నడలోని కుండపుర్‌కి వెళ్ళినప్పుడు బాలల పంచాయితీని చూశాను. 18 సంవత్సరాల లోపు బాలలు పంచాయితీ స్థాయిలో తమ ప్రతినిధులను ఎన్నుకుని బాలల పంచాయితీని ఏర్పాటుచేస్తారు.

పెద్దవాళ్ళ పంచాయితీకి జరిగే ఎన్నికలలో అన్ని పద్ధతులు పాటిస్తారు. ఎన్నికల అధికారి వద్ద నామినేషన్లు వెయ్యడం, ప్రచారం నిర్వహించడం, ఓటువెయ్యడం. ప్రజాస్వామిక విలువలు, ఆచరణలలో అనుభవాత్మక విద్యను అందించడానికి బాలలకు కూడా ఇటువంటి విధానాన్నే రూపొందించారు. బాలల పంచాయితీ ఎన్నికైన తరువాత ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేస్తారు. దీంట్లో అన్ని స్థానిక ప్రభుత్వ శాఖల అధికారులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, బాలల పంచాయితీ సభ్యులు ఉంటారు. ప్రభుత్వంతో నిరంతర చర్చలకు, కలిసి పనిచెయ్యటానికి ఈ వేదిక కీలకమైనది. ఇది ఏర్పాటు అయిన తరువాత బాలల సమస్యలు అనేకం చర్చించి పరిష్కరించారు. ఉదాహరణకు బడికి వెళ్ళటానికి వానాకాలంలో పారే వాగుపై చెక్క వంతెన నిర్మాణం, పిల్లలను ఇంటి పనిలో పెట్టుకోవద్దని స్థానిక ప్రజలను ఒప్పించటం, హోటళ్ళలో పని చెయ్యటానికి వెళ్ళే పిల్లలను నివారించటం, దగ్గరలో బడిలేని ప్రదేశాలలో ప్రత్యామ్నాయ పాఠశాలలను ఏర్పాటుచెయ్యటం మొదలైనవి. స్థానిక ప్రభుత్వంతో కలిసి పనిచెయ్యటం, సంభాషించటం వల్ల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి విద్యా ప్రమాణాలను పెంచారు, బడి అంటే పిల్లలు ఆనందంగా గడిపే స్థలంగా మార్చారు. (విమలా రామచంద్రన్, గెట్టింగ్ చిల్డ్రన్ బాక్ టు స్కూల్, సేజ్ ప్రచురణ, కొత్తఢిల్లీ, 2003.)

దేశంలోని ఇతర ప్రాంతాలలో బాలల పంచాయితీ ద్వారా సాధించిన ఇటువంటి ఫలితాలను చూశాను. కర్ణాటకలోని కార్యక్రమంలో చెప్పుకోదగిన విషయమేమిటంటే దానిని విద్యతో సమగ్ర భాగంగా చేసి ప్రజాస్వామిక ప్రక్రియలను నేర్చుకునేలా, సమానత, న్యాయవ్యవహారం అన్న విలువలను జీర్ణించుకోవటం వంటివి ఆశించారు. ఎన్నికల అనుభవం, చర్చల ద్వారా నిర్ణయాలకు రావటం, ఒకరినొకరు ఒప్పించుకోవటం, భిన్న ప్రాపంచిక దృక్పథాలు గలవాళ్ళతో కలిసి పనిచెయ్యటం, జీవించటం వంటి వాటి ద్వారా ప్రజాస్వామిక విలువలను, ఇతరులపట్ల గౌరవాన్ని పెంపొందించవచ్చు.

ఆ తరువాత కాలంలో ఇటువంటి ప్రక్రియలనే మహిళా శిక్షణా కేంద్రాన్ని (మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో) అవలంబించటం చూశాను. అక్కడి బోధనా కార్యక్రమంలో పాఠ్యాంశాలుగా జెండర్ సంబంధాలు, సామాజిక అసమానతలు, ఉమ్మడి వేదికల ద్వారా సాధారణీకరణ వంటివి చేర్చారు. నిరంతర (జెండర్, విద్యలపై కొత్త ఢిల్లీ కేంద్రంగా పనిచేసే సంస్థ) ఉత్తరప్రదేశ్‌లోని బాందాలో యంఎస్‌కె పాఠ్యప్రణాళిక ఎలా రూపొందిందో 'విండో టు ది వరల్డ్' అన్న పుస్తకంలో వివరంగా పొందుపరిచింది.

*మన పాఠ్యప్రణాళికలో ముఖ్యమైన సమస్య అది నేర్చుకునే అంశాలకు అధిక ప్రాధాన్యతనిచ్చి నేర్చుకునే ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తుంది. అంశం ఏదైనప్పటికీ, నేర్చుకునే ప్రక్రియ ప్రపంచాన్ని పరిశీలించటానికి, ఒకరితో ఒకరు, చుట్టు పక్కల ప్రజలతో మాట్లాడటానికి, మన పరిసరాలలోనూ చరిత్రను కనుగొనటానికి, అన్నిటికి మించీ బృందాలలో గోష్ఠికి, సవాలు చెయ్యటానికి, ప్రశ్నించటానికి అవకాశం ఇస్తే మనందరం (టీచర్లు, విద్యార్థులు) మరింత మంచి అనుభవాలను పొందుతాం.*

దాదాపు నాలుగు దశాబ్దాల తరువాత ఢిల్లీ ఎస్‌సిఇఆర్‌టి రూపొందించిన పౌరశాస్త్ర పాఠ్యపుస్తకాన్ని పరిశీలించే అవకాశం లభించింది. దాంట్లో భాగస్వాములైన నిరంతరలోని మిత్రులు, సహచరులు దానిని నాకు చూపించారు. అది సాంప్రదాయ పాఠ్యపుస్తకాల మాదిరిలేదు. ప్రాజెక్టులతో విద్యార్థులతో కలిసి పనిచెయ్యటానికి టీచర్లను ప్రోత్సహిస్తోంది, పిల్లలు తమ పరిసరాలను నగరాన్ని చూసి నేర్చుకోవటాన్ని అది ప్రోత్సహిస్తోంది. నా అనుభవాలను నిరంతర మిత్రులతో నేను పంచుకున్నాను.

ఈ కాలంలో నాకు ఆంధ్రప్రదేశ్, మదనపల్లిలోని రిషీవాలీ పాఠశాలను సంవత్సరంలో రెండుసార్లు సందర్శించి అవకాశం లభించింది. ప్రాజెక్టుల ఆధారంగా చరిత్ర, పౌరశాస్త్రమే కాకుండా అన్ని విషయాలను చదివి, చర్చించి, ఆలోచించటానికి విద్యార్థులకు అవకాశం లభించేది. అది వాళ్ళ మెదళ్ళను విశాల పరిచింది, ప్రశ్నించటాన్ని ప్రోత్సహించింది. అన్నిటికంటే ముఖ్యంగా బోధన – అభ్యసన అన్న ప్రక్రియ శిక్ష, భయం అన్నవి లేకుండా – పిల్లలు సంతోషంగా నేర్చుకునేవాళ్ళు.

నేషనల్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ అనుభవపూర్వక బోధన – అభ్యసన ప్రక్రియలో స్థానిక చరిత్ర, సంస్కృతిని ఆధారం చేసుకోవాలని సిఫారసు చేస్తోంది. నాకు వెంటనే నా రెండు వారాల ప్రాజెక్టు పని గుర్తుకువచ్చింది – ఇద్దరు మహనీయుల జీవితాలు, భావాల గురించి వెదికి, చదివే , తెలుసుకునే క్రమంలో నిశితంగా ఆలోచించే ప్రక్రియ అలవడింది. ఇది నేను విద్యార్థిగా, ఉపాధ్యాయురాలిగా, ఇప్పుడు పరిశోధకురాలు, రచయిత్రిగా ఉన్నప్పుడు అన్ని దశలలో నాకు ఉపయోగపడింది.

మన పాఠ్యప్రణాళికలో ముఖ్యమైన సమస్య అది నేర్చుకునే అంశాలకు అధిక ప్రాధాన్యతనిచ్చి నేర్చుకునే ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తుంది. అంశం ఏదైనప్పటికీ, నేర్చుకునే ప్రక్రియ ప్రపంచాన్ని పరిశీలించటానికి, ఒకరితో ఒకరు, చుట్టు పక్కల ప్రజలతో మాట్లాడటానికి, మన పరిసరాలలోనూ చరిత్రను కనుగొనటానికి, అన్నిటికి మించీ బృందాలలో గోష్ఠికి, సవాలు చెయ్యటానికి, ప్రశ్నించటానికి అవకాశం ఇస్తే మనందరం (టీచర్లు, విద్యార్థులు) మరింత మంచి అనుభవాలను పొందుతాం.

అనుభవపూర్వకంగా నేర్చుకునే ప్రక్రియలో మెదడు, హృదయం రెండూ పాల్గొంటాయి. హృదయానికి నమ్మకం కుదిరితే ఆ సమాచారం వెంటనే హత్తుకుపోతుంది. హృదయానికి నమ్మకం ఏర్పడటానికి టీచరు కళ్ళల్లో అది విశ్వసనీయం, అయినంతమాత్రాన సరిపోదు విద్యార్థుల దృష్టిలో అది సత్యాన్ని ప్రతిబింబించే అద్దం అనిపించాలి. ఇటువంటి ప్రక్రియలో విద్యార్థులను భాగస్వాములను చెయ్యటానికి టీచర్లు ఇంకెన్నో రెట్లు కృషి చెయ్యాలి. ఆమె అన్నీ తెలిసిన జ్ఞాన స్వరూపిణికాదు. తన విద్యార్థులను పరిశీలించటానికి, పోగుచేయటానికి, విశ్లేషించటానికి సహాయం చేసే వ్యక్తి మాత్రమే. సమాచారం కోసం వెతికి పట్టుకోవటం దానిని నిశితంగా పరిశీలించటం, చర్చించటం, ఒక అభిప్రాం ఏర్పరుచుకోవటం అలవాటౌతే – వీటిని ఏ సందర్భంలోనైనా ఉపయోగించుకోవచ్చు.

ఇటువంటి నేర్చుకునే ప్రక్రియ వ్యవహారిక జ్ఞానం యొక్క విలువను పునరుద్ఘాటిస్తుంది, పౌరులుగా తమ రోజువారీ అనుభవాలను చరిత్రతో, భావనలతో ముడివేస్తుంది. ఈ ప్రక్రియ విద్యార్థులకు సామాజిక సంబంధాలను, వ్యాప్తిలో ఉన్న పూర్వాభిప్రాయాలను, అన్యాయాన్ని, అసమానతలను, జెండర్ సంబంధాలను, అవినీతి, హింస వంటి సామాజిక అంశాలను నిశితంగా పరిశీలించటం నేర్పుతుంది. లోకజ్ఞానానికి, జ్ఞాన ప్రపంచాన్ని (పుస్తకాలలోని) అనుసంధానం చేయటం ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులకు లోతైన అవగాహనలు ఏర్పడతాయి.

ఇదంతా చెయ్యటం కంటే చెప్పటం తేలిక, బోధన – నేర్చుకునే ప్రక్రియలో ఇటువంటి సమూల మార్పులకు ఉపాధ్యాయ బృందం సిద్ధంగా ఉందా? గతంలో నేర్చుకున్నవి మరిచిపోవటమే కాకుండా కొత్త భావాలను స్వీకరించటం, బోధన – అధ్యాపన పట్ల కొత్త దృక్పధం వంటివి బలపరుచుకోవాలి. పౌరశాస్త్రం, సామాజిక శాస్త్రాల బోధనను అనుభవాల ఆధారంగా చేపట్టటం సాధ్యమే. ఒకటవ తరగతి నుంచే పరిసరాల విజ్ఞానంతో దీనిని ఆరంభించవచ్చు, తరువాత ఇదే విధానాన్ని పై తరగతులలో కొనసాగించవచ్చు. దీనివల్ల విస్తృతి పెరుగుతుంది. అయితే ఒకసారి ఈ ప్రక్రియను అర్థం చేసుకుంటే ఆ తరువాత ముందుకి వెళ్ళటం తేలికే.

రాజకీయాలు రాజకీయ నాయకులు సరైన చరిత్ర ఏదో, సరైన పౌరశాస్త్రం ఏదో నిర్ణయించటానికి పూనుకోవటం మనం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్ళలో ఒకటి. దురదృష్టవశాత్తు చరిత్ర, పౌరశాస్త్రం రాజకీయ కదనరంగంగా, మారాయి. అనుభవ పూర్వక బోధన – నేర్చుకునే విధానాన్ని ప్రవేశపెట్టి స్థానిక అనుభవాలు, సంస్కృతి, చరిత్ర అన్నిటికి మించి ఏది నేర్చుకుంటున్నారన్నది కాకుండా ఎలా నేర్చుకుంటున్నారనేదానికి ప్రాధాన్యతనిచ్చి, ప్రవేశ పెట్టటం ద్వారా దీనికి చరమగీతం పాడగలుగుతాం.

**విమలా రామచంద్రన్** ఎడ్యుకేషనల్ రీసెర్చి యూనిట్‌కి సంచాలకురాలు. దీనికింద పరిశోధకులు ఉపాధ్యాయులతో కూడిన చిన్న బృందం మీద విద్యమీద, సాధికారీకరణ మీద పనిచేస్తోంది. మహిళా సమాఖ్యను రూపు దిద్ది దానికి తొలి జాతీయ ప్రాజెక్టు డైరెక్టరు (1988–93) గా ఉన్నారు. (భారత ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధిశాఖ, కింద మహిళల విద్య, ప్రగతికి పనిచేస్తుంది.) మహిళా ఆరోగ్య నెట్‌వర్క్ అయిన హెల్త్ వాచ్‌కి వ్యవస్థాపకురాలు, 1994–2004 మధ్య మేనేజింగ్ ట్రస్టీగా ఉన్నారు. ప్రాథమిక విద్యాంశాలు, మహిళల సాధికారీకరణపై ఆమె విస్తృతంగా రాశారు.

# 21వ శతాబ్దంలో భూగోళశాస్త్ర బోధన

*- చంద్రశేఖర్ బాలచంద్రన్*

అది 1971 డిసెంబరు 3, శుక్రవారం. పాకిస్తాన్ యుద్ధ విమానాలు భారతదేశ గగనతలంలోకి చొచ్చుకొని రావటంతో రెండు దేశాల మధ్య పూర్తిస్థాయి యుద్ధం మొదలయింది. డిసెంబరు 4, శనివారం నాడు 'బెంగుళూరు'లోని నేషనల్ హైస్కూల్‌లోని 8వ తరగతి 'బి' సెక్షన్‌లోకి సామాజిక శాస్త్రాల టీచరు శ్రీ నర్సన్న మొదటి పీరియడ్ తీసుకోటానికి వచ్చారు.

"ఈ రోజు ప్రపంచ వార్తలకోసం అయిదు నిమిషాలు వెచ్చిద్దాం," అని ఆయన ప్రకటించాడు. ఏ మాత్రం ఆసక్తి కలిగించని పాఠ్య పుస్తకం తప్పించి ఏ విషయం చెప్పినా మాకు ఉత్సాహమే. ప్రపంచ పటం కోసం అతడు చుట్టూ చూశాడు. అది ఎక్కడా లేదు, ఎనభై రెండు మంది పిల్లలు ఏం చేస్తాడా అని చూస్తూ కూర్చున్నారు.

అప్పుడప్పుడు మమ్మల్ని ఉత్తేజపరిచాడు. బోర్డును తుడిచి ఖండాలతో కూడిన ప్రపంచ పటాన్ని గీయసాగాడు. అందరూ ఆశ్చర్యచకితులయ్యారు, అందరిలోనూ ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. నేను ఇప్పుడు 'టీచరు క్షణాలు' అనే అనేకమైన వాటిల్లో ఒకటి ఆయన సాధించారు – దీనివల్ల విద్యార్థులలో బల్బు వెలుగుతుంది. నాది మహా అయితే రెండు వాట్ల బల్బు. కాని అది వెలిగింది!

ఆయన ఆ యుద్ధ చరిత్ర గురించి వివరించసాగారు. 1947 నాటి ఘటనల నుంచి 1971 వరకు క్లుప్తంగా చెప్పారు. తూర్పు పాకిస్తాన్‌కి జరిగిన అన్యాయాలు, వారి ప్రతిస్పందనలు, మిలటరీ అణచివేత, చైనాజోక్యం, (ఒకవైపున యుద్ధానికి సన్నద్ధమవుతూనే) భారతదేశం యుద్ధానికి దిగబోదు అంటూ ఇందిరా గాంధి అనేక పాశ్చాత్య దేశ రాజధానులకు వెళ్ళి వివరించటం. పిల్లలం మాట్లాడే కన్నడభాషలో దీనినంతటినీ నాటకీయంగా చెప్పారు. ఆయన వ్యంగ్య చిత్రాలు కూడా బాగా వేస్తారు. ఇందిరాగాంధీ, రిచర్డ్ నిక్సన్‌లు తమ పెద్ద ముక్కులతో అభిముఖంగా బోర్డు మీద ప్రత్యక్షమయ్యారు. ఏమాత్రం పట్టించుకోని చోఎన్‌లై ముందు భారతదేశం చేస్తున్న అన్యాయం గురించి అరిచి చెప్తున్న టిక్కా ఖాన్... అయిదు నిమిషాలు అన్నది కాస్తా యుద్ధం జరిగినంత కాలం (అది డిసెంబరు 16, గురువారం నాడు ముగిసింది) సామాజిక శాస్త్రాల పీరియడ్లు అన్నీ దానికే కేటాయించబడ్డాయి. ఆయన భౌగోళిక రాజకీయాలను, రాజకీయ చరిత్రను వివరిస్తూ రాజకీయ, చారిత్రక భౌగోళిక శాస్త్రాలను నాకు పరిచేయం చేశారు.

22 సంవత్సరాల తరువాత 1993లో నేను నా థీసిస్‌ని శ్రీ నర్సన్న గారికి అంకితం ఇస్తూ భౌగోళిక శాస్త్రంలో పిహెచ్‌డి పట్టా పొందాను. 39 సంవత్సరాల తరువాత 2010లో కూడా నాకు ఆ శనివారం ఉదయం తరగతిలోని ప్రతి విషయమూ ఇంకా స్పష్టంగా గుర్తున్నాయి.

టీచరు శక్తి అంతగొప్పది. ఈ ఘటన ఈనాటికీ అనేక విషయాలను మనకు నేర్పుతుంది. వాటిల్లో కొన్నింటిని ఇక్కడ పేర్కొంటాను.

## టీచరు శక్తి

ఉన్నతమైన టీచర్లకు శ్రీ నర్సన్న ప్రాతినిధ్యం వహిస్తారు – విషయం పట్ల తీవ్రమైన ఆసక్తి, దానిని చక్కగా వివరించగలశక్తి వారికి ఉంటుంది. ఏ ప్రభుత్వ పాఠ్యపుస్తకమూ చెయ్యలేనిది ఆయన సాధించారు. భౌగోళిక శాస్త్రం గురించి ఆలోచించేట్టు చెయ్యగలిగాడు!

నేను సైనిక చర్యలు, ప్రతి చర్యలను ఊహించుకోగలిగాను. టెలివిజన్ లేదు, ఇంటర్నెట్ లేదు, వార్తా చిత్రాలు లేవు. (అవన్నీ చాలా ఆలస్యంగా వచ్చాయి. శ్రీ నర్సన్న వివరణ, ఆయన పటాలు, ఆయన వ్యంగ్య చిత్రాలు, ఆయన అభినయం) వార్తాపత్రికలు చదవటం మొదలుపెట్టాను. అప్పటి నుంచి సమకాలీన ఘటనలను భూగోళశాస్త్రానికి జోడించి చూసేవాడిని. ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలంటే భూగోళశాస్త్రం మౌలికమైనదని అర్థం చేసుకున్నాను.

ద్వీపఖండమైన భారతదేశ ఆకార ప్రాముఖ్యత, హిమాలయాల స్థానం, దేశ విభజన వల్ల వనరుల పంపిణీ, వాతావరణంలో తేడాలు, భౌగోళిక సాంస్కృతిక అంశాలు, బంగ్లాదేశ్ ఏర్పడటంలోని అనేక ఇతర అంశాలు నాముందు సజీవంగా ప్రత్యక్షమయ్యాయి.

## సందర్భోచితం (The Relevance of Relevance)

దక్షిణ ఆసియా భూగోళ శాస్త్రాన్ని నేను భాగస్వామి అయిన ప్రస్తుత ప్రక్రియల ద్వారా నాకు పరిచయం అయ్యింది – రేషన్లు, మన జవాన్ల కోసం నిధులు పోగుచెయ్యటం, రాత్రి వేళల్లో కిటికీ అద్దాలకు కాగితాలు అంటించటం మొదలైనవి. ఆయన తరగతిలో చెప్పినది వెంటనే వాస్తవ ప్రపంచంలో మేం చేస్తున్నదే. బెంగుళూరులో రాత్రిళ్ళు ఎటువంటి కాంతి కనపడకుండా చెయ్యటానికి వెనక భౌగోళిక కారణాలు నాకు అర్థమయ్యాయి. అంతా బాగానే ఉంది అన్న సంకేతం ఇచ్చేవరకు దీపాలు ఆర్పేసి ఉంచమని చెప్తూ బజారులో తిరిగే కుర్రవాళ్ళ గుంపులో నేను ఒకడిని!

ప్రస్తుతానికి వస్తే ఇటీవల నేను కన్నడ మీడియం ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి సామాజిక శాస్త్ర తరగతికి వెళ్ళాను. యూరపు భౌతిక అంశాల గురించి చదువుతున్నామని విద్యార్థులు చెప్పారు. బాగుంది.

నేను ఒక వృత్తం గీసి ముఖ్యమైన అక్షాంశాలు గీసి, వాటిని గుర్తింపజేసి ఎవరినైనా వచ్చి యూరపు ఎక్కడ ఉందో సూచించమన్నాను. ఎవ్వరూ చెయ్యలేకపోయారు. యూరపు అంటే ఏమిటో వాళ్ళకు తెలియదు. భారతదేశం ఎక్కడ ఉందో చూపించమన్నప్పుడు కూడా అదే పరిస్థితి.

ఇటువంటివి చదువుకోవటంవల్ల వాళ్ళ జీవితాల్లో ఎటువంటి ఉపయోగం ఉంటుందని అడిగాను. ఎటువంటి సమాధానమూ లేదు. చాలా ఉపయోగం ఉంది కానీ, దానిని ఒక సందర్భ:లో పెట్టాలి కదా. రోజువారీ జీవితంలో భూగోళశాస్త్రాన్ని ఎలా ఉపయోగిస్తారో చెప్పమని అడిగాను. సమాధానం లేదు. వాళ్ళు రోజూ బడికి ఎలా వస్తారని, ఇంటి నుంచి బడికి, బడి నుంచి తిరిగి ఇంటికి దారి ఎలా కనుక్కుంటారని అడిగాను. “అక్కడ మీరు భౌగోళిక విజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు.” అందరూ అంగీకార సూచకంగా తలలు ఊపారు.

తరువాత వ్యవసాయ కుటుంబం నుంచి ఎంతమంది ఉన్నారని అడిగాను. దాదాపుగా అందరూ ఈ నేపథ్యం ఉన్నవాళ్ళే. ఆయా కుటుంబాలు పండించే పంటల గురించి తెలుసుకున్నారు. ఆ పంటలు కాక ఇతర పంటలు ఎందుకు పండించటంలేదని అడిగాను. చర్చలో నేలలు, వాతావరణం, నీళ్ళు, మార్కెటు, ఆహార అలవాట్లు, తరతరాల ఆచరణ వంటి అంశాలు వచ్చాయి. వాళ్ళ తల్లిదండ్రులు భౌగోళిక శాస్త్రాన్ని పాటిస్తున్నారని, ఇంటి వద్దే ప్రతిరోజూ భౌగోళిక శాస్త్రం ఉపయోగపడుతోందని చెప్పాను.

మన చుట్టుపక్కల భౌగోళిక అంశాల గురించి అర్థం చేసుకోకుండా ఎక్కడో ఉన్న దేశాల గురించి చదవటాన్ని ప్రశ్నించాలి! ‘విద్యార్థుల జీవితాలకు సంబంధించిన అంశాలయితే ఏ విషయమైనా ఆసక్తికరంగా ఉంటుంది.

## విషయం, అధ్యయన అంశం, సమగ్ర పరచటం

ఒకదానితో మరొకదానికి సంబంధం లేదన్నట్టు విషయాలను నేర్పుతారు. మన ప్రపంచాన్ని అర్థం చేసుకోవటంలో భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రం , జామెట్రీ, అర్థశాస్త్రం, మానవ అధ్యయనశాస్త్రం, సామాజికశాస్త్రం, భాష, కళలు వంటి వాటిని భౌగోళికశాస్త్రం ఎలా సమగ్రపరుస్తుందో విద్యార్థులు నేర్చుకోవటంలేదు. భౌగోళిక శాస్త్రం రెండు విధాల ఉపయోగపడుతుంది.

అ) మన ప్రపంచాన్ని అర్థం చేసుకోటానికి భౌగోళిక చట్రాన్ని అందిస్తుంది. ఆ) అన్ని విషయాలను ఈ చట్రంలో సమగ్ర పరుస్తుంది, దీంతో ఒకదానికొకటి ఉన్న సంబంధాలు స్పష్టమవుతాయి. ఈ విధానాన్ని అనుసరిస్తే భౌగోళిక శాస్త్రాన్ని ఒక విషయంగా కాకుండా అధ్యయన అంశంగా నేర్పిస్తాం.

ఇది ఏదో మాటల గారడీకాదు. మన ప్రపంచాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవటం ద్వారా సమస్యలను విశ్లేషించి, పరిష్కరించటంలో, ప్రణాళికలు తయారుచెయ్యటంలో, సామాజిక న్యాయం కోసం పనిచెయ్యటంలో మరింత సామర్థ్యాన్ని కనబరచగలుగుతాం. ఒక తరగతిలో అన్ని విషయాలను సమగ్రపరచటంలో భౌగోళిక శాస్త్రం ఎంతో ఉపయోగపడుతుంది. నైరుతి రుతుపవనాలు అన్న పాఠాన్ని ఉపయోగించి ఇతర విషయాలను అనుసంధానం చెయ్యటానికి భౌగోళిక శాస్త్రం ఎలా దోహదం చేస్తుందో నేను ఉపాధ్యాయులు, విద్యార్థులకు వివరిస్తుంటాను. నైరుతి రుతుపవనాల ప్రాముఖ్యతను భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, భూగోళ శాస్త్రం, సంస్కృతి, జీవశాస్త్రం, గణితం, కళలు, భాష వంటివి లేకుండా అర్థం చేసుకోలేం. ఇది అయిన తరువాత భూగోళశాస్త్రం బోధించే టీచర్లు కూడా నా దగ్గరకు వచ్చి, "భూగోళశాస్త్రాన్ని ఈ కోణం నుంచి నేను ఎప్పుడూ చూడలేదు!" అని చెబుతూ ఉంటారు. ఇలా చెయ్యటంవల్ల విషయం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది, సరదాగా ఉంటుంది, బలంగా నాటుకుంటుంది. తరగతిలోని పాఠ్యాంశాలన్నింటినీ పేర్కొని వాటిని నైరుతి రుతుపవనాలకు ముడిపెడితే సరిపోతుంది. పవనాలకు సంబంధించిన ఉదాహరణ ఇస్తేచాలు. ఈ విధానం ద్వారా విద్యార్థులకు భూగోళశాస్త్ర ప్రాముఖ్యత వివిధ విషయాలను అది ఎట్లా అనుసంధానం చేస్తుందో అర్థమవుతుంది.

> ***భౌగోళిక శాస్త్రం రెండు విధాల ఉపయోగపడుతుంది. అ) మన ప్రపంచాన్ని అర్థం చేసుకోటానికి భౌగోళిక చట్రాన్ని అందిస్తుంది. ఆ) అన్ని విషయాలను ఈ చట్రంలో సమగ్ర పరుస్తుంది, దీంతో ఒకదానికొకటి ఉన్న సంబంధాలు స్పష్టమవుతాయి.***

విద్యార్థులు ఒక తరగతి నుంచి మరొక తరగతిలోకి వెళుతున్న క్రమంలో భూగోళశాస్త్ర అధ్యయనం ద్వారా అర్థం చేసుకోగల, ఉపయోగించుకోగల చట్రాన్ని, నైపుణ్యాలను అందించాలి. నైరుతి రుతుపవనాల ఉదాహరణ ఇక్కడ కూడా ఉపయోగపడుతుంది. మొదట రుతుపవనాలకు సంబంధించి చిన్న చిన్న అంశాలను పరిశీలించవచ్చు – కుండపోత వానలు, వానలో ఆడుకోవటం, వానలో ఆడుకోవటంపట్ల ప్రజలకు ఉన్న భయాలు, వానాకాలంలో మనం ఇష్టపడే ఆహారం మొదలైనవి. ఆపై తరగతులలో రుతుపవనాల వ్యవస్థలోని సంక్లిష్టతలను చూడవచ్చు – దానిని అర్థంచేసుకునే విధానం, ప్రభావితం చేసే అంశాలు మొదలైనవి. ఈ విధంగా కొన్ని సంవత్సరాలలో భూగోళశాస్త్ర విద్యార్థి ధోరణులను గుర్తించటంతో మొదలుకుని, చివరికి వాటిని అన్వయించటం వంటి అనేక నైపుణ్యాలను అలవరుచుకుంటారు.

## 21వ శతాబ్దంలో భూగోళశాస్త్ర బోధన గురించి కొత్తగా ఆలోచించటం

### 1. పాఠ్యప్రణాళిక అభివృద్ధి

పాఠ్యప్రణాళిక, పాఠ్యాంశాలు, పరీక్షలు, ఉత్తీర్ణతాశాతం వంటివి జీవన వాస్తవాలు. అయితే బాగా చెప్పగల భూగోళశాస్త్ర ఉపాధ్యాయులు కొంత అదనపు శ్రద్ధతో వివిధ భావనలను అర్థం చేసుకోవడం, వాటిని అన్వయించటాలను ఆసక్తికరంగా మలచవచ్చు.

భూగోళ అంశాలకు ఉదాహరణలుగా ప్రస్తుత ఘటనలను, ఇతర తెలిసిన కార్యక్రమాలను ఉపయోగించుకోవటం ఎంతో మంచి ఫలితాలను ఇస్తుంది. ఉదాహరణకు అక్షాంశాలు, రేఖాంశాలు బోధించటం ప్రాథమికోన్నత పాఠశాల టీచర్లకు క్లిష్టమైన అంశాలలో ఒకటి. రెండు ఘటనలను ఉపయోగించి – క్రిస్మస్, నూతన సంవత్సరం – ఈ రెండింటినీ బాగా వివరించచ్చు. పిల్లలకు తొక్కుడుబిళ్ళ ఆడటం చాలా ఇష్టం. స్థల నిర్మాణం అన్న మౌలిక భావనను నేర్పటానికి ఇది చక్కని మార్గం. (దీని ద్వారా తొక్కుడు బిళ్ళ ఆడపిల్లల ఆట అన్న దానిని కూడా బద్దలు కొట్టవచ్చు.)

ప్రస్తుత ఘటనలను ఉపయోగించటానికి టీచరు కొంత కృషి చేయాల్సి ఉంటుంది. దీనికి విద్యార్థులు వార్తాపత్రికలు చదువుతూ ఉండాలి. వివిధ వార్తాపత్రికలు నిర్వహిస్తున్న విద్యలో వార్తాపత్రికలు అన్న కార్యక్రమాన్ని దీని ద్వారా బాగా వినియోగించుకోవచ్చు.

చాలా సందర్భాలలో టీచరు – విద్యార్థుల నిష్పత్తి కారణంగా కృత్యాధార బోధన చేపట్టటం చాలా కష్టంగా ఉంటుంది. కథ చెప్పటం, కవిత, సినిమా, పాట... వీటన్నిటి ద్వారా పాఠ్యవిషయాలు ఆసక్తికరంగానూ, ఉపయోగకరంగానూ, మారతాయి. ఏదైనా సరదాగా ఉన్నప్పుడు బాగా అర్థమవుతుంది. భావ ప్రసరణ నైపుణ్యాలు పెరిగితే పరీక్షల్లో కూడా బాగా రాయగలుగుతారు.

**2. సహ–పాఠ్య ప్రణాళిక అభివృద్ధి**

సహ–పాఠ్య ప్రణాళిక అన్నది పాఠ్యపుస్తకంలోని విషయాలకు సంబంధించినది కానీ దీని ఉద్దేశం ఉత్తీర్ణత శాతం పెంచటంకాదు. దీనివల్ల విద్యార్థులు ఒక విషయాన్ని బాగా అర్థంచేసుకోగలుగుతారు. దానిని అన్వయించగలుగుతారు. ఫలితంగా పరీక్షల్లో కొన్ని ప్రశ్నలకు బాగా సమాధానాలు రాయగలుగుతారు. (పలు ప్రయోజనాలలో ఈ చివరిది ఒకటి). ఈ కార్యక్రమాలు వాటంతట అవే మార్కులు / గ్రేడులుగా మారవు. ఉదాహరణ : వాతావరణం / శీతోష్ణస్థితి అధ్యాయంలో భాగంగా వార్తాపత్రికను ఉపయోగించి ఒక పట్టణంలో ఉష్ణోగ్రతలలో రోజువారీ మార్పులను అర్థం చేసుకోవటం. ఈ ప్రశ్న పరీక్షల్లో రాకపోవచ్చు. కానీ మనం నివసిస్తున్న పరిసరాలలో భూగోళశాస్త్రం ఎలా పనిచేస్తుందో తెలియచేస్తుంది.

**3. పాఠ్యప్రణాళికేతర అభివృద్ధి**

భూగోళశాస్త్రాన్ని నేర్చుకోటానికి ఇది చాలా ముఖ్యమైన పద్ధతి. నేర్చుకుంటున్న వాళ్ళకు భూగోళశాస్త్రంలో మరింత ఆసక్తి కలిగించి పాఠ్య ప్రణాళికలోని అంశాలను బాగా అర్థం చేసుకోటానికి దోహదపడుతుంది. ఇది విలువ పెంపొందించిన భూగోళశాస్త్ర బోధన. టీచర్లను, విద్యార్థులను సాధికారీకరణ చెయ్యటం ద్వారా పౌరసంస్థలు ఇక్కడ ముఖ్యమైన పాత్రను పోషించగలవు. దీంట్లో కనీసం ఈ కిందవి ఉండాలి.

**అ) క్షేత్ర అధ్యయనం –** ల్యాండ్‌స్కేప్ విశ్లేషణ, పరిభ్రమణ, ఇంటర్వ్యూలు, సర్వే వంటి క్షేత్ర అధ్యయనాల ద్వారా భూగోళ శాస్త్రాన్ని అర్థం చేసుకోవటం.

మన పరిసరాలలో మానవ భౌగోళిక అంశాలను ఎలా నిర్మిస్తున్నామన్నది అర్థం చేసుకోటానికి నడిచి వెళ్ళేవాళ్ళకంటే వాహనాలకు ఇచ్చే ప్రాధాన్యత, మన నివాస ప్రాంతంలో చాలా చిన్న పిల్లలు, వృద్ధుల భద్రతకు తీసుకునే చర్యలు, లేదా శారీరక వైకల్యం ఉన్న వాళ్ళకు ఒక ప్రదేశం అందుబాటులో ఉండేలా చేస్తున్నాయా, లేదా అన్న వాటిని ఉపయోగించుకోవచ్చు.

దారి చెప్పటానికి దారి తెలుసుకోటానికి వివిధ పద్ధతులను ఉపయోగించటం (మాటలు, లిఖిత సూచనలు, పటాలు వంటివి) పిల్లలకు చాలా సరదాగా ఉంటుంది, దీని ద్వారా చాలా నేర్చుకుంటారు కూడా. మెదడులో భూగోళ పటాన్ని ఏర్పాటు చేసుకునే సామర్థ్యాన్ని పిల్లల్లో ఇది పెంచుతుంది. మొదట్లో దీని గురించి ఎంతో ఆలోచించినట్లు ఉన్నా, కాలక్రమంలో ఇది సహజ స్వభావంగా మారుతుంది.

> ***భూగోళ అంశాలకు ఉదాహరణలుగా ప్రస్తుత ఘటనలను, ఇతర తెలిసిన కార్యక్రమాలను ఉపయోగించుకోవటం ఎంతో మంచి ఫలితాలను ఇస్తుంది. ఉదాహరణకు అక్షాంశాలు, రేఖాంశాలు బోధించటం ప్రాథమికోన్నత పాఠశాల టీచర్లకు క్లిష్టమైన అంశాలలో ఒకటి. రెండు ఘటనలను ఉపయోగించి – క్రిస్మస్, నూతన సంవత్సరం – ఈ రెండింటినీ బాగా వివరించచ్చు.***

క్షేత్ర పని ద్వారా విద్యార్థులు భావ ప్రసరణ నైపుణ్యాలను పెంపొందించుకుంటారు. తమ పరిసరాలలోని ఉమ్మడిచెట్ల ప్రాధాన్యత ఏమిటో ప్రజల నుంచి తెలుసుకోటానికి ఏ ప్రశ్నలు అడగాలి, వీటిని ఎలా అడగాలి, తాము కోరుకుంటున్న సమాధానాలు ఏ ప్రశ్నలు ద్వారా వస్తాయి వంటి నైపుణ్యాలు అవసరమవుతాయి.

నేను ఒకసారి విద్యార్థులకు పాఠశాలలో ఒక సర్వే చెయ్యమని చెప్పాను. వాళ్ళు వెంటనే "కొంతమంది మాతో మాట్లాడటానికి ఇష్టపడకపోవచ్చు సార్" అన్నారు. ప్రజల నుంచి భౌగోళిక సమాచారాన్ని పొందటంలో భావ ప్రసరణలో మన శరీర హావభావాల ప్రాముఖ్యతను వివరించాను. "మీరు చిన్న పిల్లలు. కుక్క పిల్లలాగే అమాయకంగా ముఖం పెట్టి అడిగితే ఎవరూ కాదనరు," అని వివరించాను. కొంతమంది పిల్లలు మాత్రమే దీనిని ఉపయోగించాల్సివచ్చింది, అయితే దీనివల్ల ఫలితం లభించింది!

**ఆ) కేస్‌స్టడీలు –** వాస్తవ ప్రపంచ కేస్‌స్టడీలు, వాస్తవ గణాంకాలు, జీవితం, పరిశోధనలో అప్రియమైన విషయాలను సామాజిక న్యాయం, పర్యావరణ సంరక్షణ, విపత్తుల నిర్వహణ, భద్రత సేవలు అందించటం, వాణిజ్యం వంటి నిజమైన సమస్యలకు అన్వయించటం. ఒక స్వచ్ఛంద సంస్థ సామాజిక అంశాలపై (ఉదా : బెంగుళూరులోని, సెక్స్ వ్యాపారంలో బాలికలపై కేస్‌స్టడీ) సేకరించిన గణాంకాలను పట్టణ భౌగోళిక అంశాలను వివరించటానికి ఉపయోగించుకున్నాను. సామాజిక న్యాయానికి సంబంధించిన ఈ అంశంపై విద్యార్థులు ఎంతో సున్నితత్వంతో, ఎంతో బాగా స్పందించారు.

**ఇ) ఐటి ఆధారిత భూగోళశాస్త్ర బోధన –** ఆధునిక భూగోళశాస్త్ర పరికరాలైన జిపిఎస్, జిఐఎస్, ఇంటర్నెట్, వంటివి ఉపయోగించటం ద్వారా విద్యార్థులలో కీలకమైన విశ్లేషణ, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించవచ్చు. దీని ద్వారా 21 శతాబ్దంలో ఉద్యోగ అవకాశాలు మెరుగుఅవుతాయి.

దురదృష్టమేమిటంటే పాఠ్యప్రణాళికలు దీనిని చాలావరకు పట్టించుకోవటంలేదు. పౌరసమాజాలు ఈ లోటును పూరించాలి. ఈ వ్యాసం రాసేనాటికి భూగోళశాస్త్రాల అధ్యయనానికి భారతీయ సంస్థ బెంగుళూరులోని ఒక పాఠశాలలో 'జియో విద్య జాగ్రఫీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ని స్థాపించి భవిష్యత్తులు వీటిపై దృష్టికేంద్రీకరించే మాడ్యూళ్ళ తయారీకి కృషిచేస్తోంది.

కంప్యూటర్లను అర్థం చేసుకుని, మౌలిక భౌగోళిక అవగాహనలు బాగా అర్థమైన విద్యార్థులు ఈ పరికరాలను బాగా ఉపయోగించుకోగలుగుతారు. 8వ తరగతి ఆపై విద్యార్థులకు ఈ పద్ధతులను పరిచయం చెయ్యాలి. 'గూగుల్ ఎర్త్'తో మొదలుపెట్టవచ్చు. అయితే భౌగోళిక విజ్ఞానం, దాని అన్వయానికి కావలసిన నైపుణ్యాలను ఇది అందించలేదు. అయితే ఎక్కడో ఒకచోట మొదలుపెట్టాలి.

ముగింపుగా, విద్యార్థులలో స్థల భావనలు వృద్ధి చెయ్యటానికి భూగోళశాస్త్రం ఎంతో ముఖ్యమైనది. సామాజిక – విజ్ఞాన శాస్త్రాలకు మధ్య అనుసంధానంగా భారతదేశంలో విద్యలోని 'మౌలిక' విషయాలపై శ్రద్ధవహిస్తున్నాం. ఇది ఎంతో అవసరం కూడా.

అయితే కొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించటంలో మరింత మంది భాగస్వామ్యం కావాలంటే విలువ పెంపుదల'కు వెంటనే ప్రాధాన్యతను ఇవ్వటం మొదలు పెట్టాలి.

ఇది మనం చేసి తీరాలి.

- దీనిపై మరిన్ని వివరాలకు నన్ను సంప్రదించండి.

**చంద్రశేఖర్ బాలచంద్రన్** బెంగుళూరులో ఉంటారు. భారతదేశం, అమెరికాలలో పాఠశాల, విశ్వవిద్యాలయ స్థాయిలలో భూగోళ శాస్త్రాల బోధనలో 25 సంవత్సరాల అనుభవం ఉంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోగ్రఫీ ఎడ్యుకేషన్‌కి ఆయన వ్యవస్థాపక సంచాలకులు, బెంగుళూరులోని ఈ సంస్థ భూగోళశాస్త్ర బోధనలో టీచర్లు, విద్యార్థులకు సహాయపడుతోంది. హిందూ దిన పత్రికలో 'యంగ్‌వరల్డ్' అనుబంధంలో భూగోళంపై తరుచు వ్యాసాలు రాస్తుంటారు.

# చరిత్ర బోధనలో అంశాలు : ఇంగ్లాండు, అమెరికాల అనుభవాలు

*– లిజ్ డావెస్ దురైసింగ్*

ఈ వ్యాసంలో అమెరికా, ఇంగ్లాండ్‌లలో చరిత్ర బోధనలో ఇటీవల తలెత్తుతున్న కొన్ని అంశాలను ప్రస్తావిస్తాను. ఈ రెండు దేశాలలో చరిత్ర బోధనా పద్ధతులు ఎందుకు భిన్నమైనవో వివరించటానికి ప్రయత్నిస్తాను.

## కొంత నేపథ్యం

అమెరికాలో విద్య వికేంద్రీకృతం అయి ఉంది. కాబట్టి వివిధ రాష్ట్రాలు చరిత్ర బోధనకు తమ సొంత ప్రమాణాలను, మార్గదర్శక సూత్రాలను రూపొందించుకున్నాయి. అయితే దేశవ్యాప్తంగా పెద్ద పెద్ద ప్రచురణ సంస్థలు ప్రచురించిన ఒకే పాఠ్యపుస్తకాలను ఉపయోగిస్తారు. ఉన్నత పాఠశాల (14–18 సంవత్సరాల వయస్సు)లో విద్యార్థులు అమెరికా, ప్రపంచ చరిత్ర చదవవాల్సి ఉంటుంది. చివరి సంవత్సరంలో చరిత్ర చదవాలో, వద్దో ఎంచుకోవచ్చు. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో సామాజికశాస్త్ర పాఠ్య ప్రణాళికలో భాగంగా చరిత్ర ఉంటుంది.

ఇంగ్లాండులో 1988లో రూపొందించిన పాఠ్యప్రణాళిక కొనసాగుతోంది. ఇంగ్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్‌ల చరిత్ర పాఠాలు వేరుకాబట్టి నేను ఇక్కడ కేవలం ఇంగ్లాండు గురించే ప్రస్తావిస్తాను. స్కాటిష్ విద్యావిధానం పూర్తిగా భిన్నమైనది. 14 సంవత్సరాల వరకు ఇంగ్లాండ్ విద్యార్థులు సిఫారసు చేసిన చరిత్ర అంశాలు, భావనలు, నైపుణ్యాలు నేర్చుకుంటారు. వాళ్ళు సాధించవలసిన స్థాయి కూడా పేర్కొని ఉంది. 14 సంవత్సరాల తరువాత చరిత్ర తప్పనిసరికాదు. దీనిని ఎంచుకున్న విద్యార్థులు ప్రభుత్వ మార్గదర్శక సూత్రాల ప్రకారం వివిధ పరీక్ష బోర్డులు నిర్వహించే జిసిఎసిఇ, పైస్థాయి చరిత్ర వంటివి చదువుతారు.

## ఎవరి చరిత్ర? పాఠ్యాంశాలపై భిన్నాభిప్రాయాలు

> ***రాజకీయ గొడవలను పక్కనపెట్టి చూస్తే అమెరికాలో చరిత్రబోధన విద్యార్థులలో తమ దేశంపట్ల, గర్వపడటాన్ని నేర్పిస్తుంది. ఉదాహరణకు అమెరికా స్వాతంత్ర యుద్ధం గురించి మాట్లాడేటప్పుడు తమ కుటుంబ చరిత్ర ఏదైనప్పటికీ అమెరికా విద్యార్థులు, "మేం బ్రిటిష్ వాళ్ళ నుంచి స్వేచ్ఛను కోరుకున్నాం" అంటారు.***

ప్రపంచ వ్యాప్తంగా పాఠశాల విద్యా ప్రణాళికలో చరిత్ర అంశాలు చాలా వివాదాస్పదమైనవి. ఎందుకంటే చరిత్ర దేశ, జాతి, మత, రాజకీయ గుర్తింపుకీ, అధికారానికి సంబంధించినది. పాఠశాలలో చెప్పే చరిత్రలో, పాఠ్యపుస్తకాలలో గతానికి తమకు సంబంధించి తమ దృష్టికోణం నుంచి ఉండాలని భిన్న వర్గాలు పోటీపడుతుంటారు. భారతదేశంలో కూడా ఇటీవల ఇటువంటి ఘర్షణలు ఎదురయ్యాయి.

అమెరికాలో టెక్సాస్‌లో సామాజికశాస్త్ర పాఠ్య ప్రణాళికపై చెలరేగిన వివాదం దేశంలోని వివిధ రాజకీయ దృక్పథాలు చరిత్రబోధనను తమకదనరంగంగా ఇంకా వినియోగించుకుటున్నాయని రుజువుచేస్తుంది. అమెరికాలోకెల్లా టెక్సాస్ విద్యకు ఎక్కువ మొత్తం నిధులు కేటాయించటంవల్ల పాఠ్యపుస్తక ప్రచురణకర్తలు ప్రతి పది సంవత్సరాలకు జరిగే పాఠ్యప్రణాళిక సమీక్ష సిఫారసులకు ప్రాధాన్యతను ఇస్తారు. ఈసారి మితవాదులు అమెరికాలో లౌకిక ప్రభుత్వం ఏర్పాటు చెయ్యటానికి జాతి నిర్మాతలు చేసిన ప్రయత్నాలను తగ్గించారు. అంతేకాకుండా తమ నాయకుడైన రిసాల్ట్‌రీగన్‌కి ప్రముఖ స్థానం లభించేలా చూడగలిగారు. ఇందుకు విరుద్ధంగా హిస్పానిక్ ఆదర్శ వ్యక్తులను చేర్చటానికి ఇతర బృందాలు చేసిన ప్రయత్నాలను వమ్ము చేశారు.

రాజకీయ గొడవలను పక్కనపెట్టి చూస్తే అమెరికాలో చరిత్రబోధన విద్యార్థులలో తమ దేశంపట్ల, గర్వపడటాన్ని నేర్పిస్తుంది. ఉదాహరణకు అమెరికా స్వాతంత్ర యుద్ధం గురించి మాట్లాడేటప్పుడు తమ కుటుంబ చరిత్ర ఏదైనప్పటికీ అమెరికా విద్యార్థులు, "మేం బ్రిటిష్ వాళ్ళ నుంచి స్వేచ్ఛను కోరుకున్నాం" అంటారు. అమెరికా పాఠ్యపుస్తకాలన్నీ ఆదేశం ఒక ప్రత్యేక దేశమని పరులందరికీ వర్తించే హక్కులు, స్వేచ్ఛలు ఉన్నాయని పేర్కొంటాయి. దీనికి ఉదాహఅణగా బానిసత్వ నిర్మూలనను, పౌరహక్కుల ఉద్యమాన్ని పేర్కొంటారు. అమెరికా గతానికి సంబంధించి ఒకప్పుడు విస్మరింపబడిన బృందాల దృక్పథాలకు నేటి పాఠ్యపుస్తకాలు చోటు కల్పించినప్పటికీ సాంప్రదాయ జాతీయ కథనం అలాగే ఉంది.

వాద, ప్రతివాదనలతో కూడుకున్న విధానంవల్ల విద్యార్థులలో చారిత్రక అవగాహన పెరగటమే కాకుండా చరిత్రపట్ల ఆసక్తి కూడా కలుగుతుంది. వాళ్ళ పరిశోధన, బ్రిటిష్ వాళ్ళ పరిశోధనలు (ఉదా: పీటర్‌లీ, డెనిస్ షెమిల్ట్, రాస్ ఆష్బీ) చరిత్రకు సంబంధించిన విద్యార్థుల సహజ భావనలు వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయని చరిత్రకు సంబంధించి ఉపయోగకర, బలమైన భావనలు వృద్ధి చెందటానికి సవాళ్ళకు గురిచెయ్యాలని, మద్దతు అందించాలని తెలియచేస్తున్నాయి. ఉదాహరణకు చరిత్ర 'అక్కడ ఉందని', వివిధ ఆధారం ద్వారా దానిని నిర్మించాల్సిన అవసరం లేదని విద్యార్థులు భావిస్తారు, అలాగే చారిత్రక వ్యక్తులు కోరుకున్నారు కాబట్టి ఘటనలు అలా చోటు చేసుకున్నాయని అనుకుంటారు. చరిత్ర బోధన నిజానికి అంత తేలికకాదు.

**ముందుచూపు : చరిత్ర బోధనలో చోటు చేసుకుంటున్న భావనలు**

ఏళ్ళ తరబడి చరిత్ర బోధన జరుగుతున్నప్పటికీ అమెరికా, ఇంగ్లాండు విద్యార్థులకు గతం గురించి చాలా తక్కువ తెలుసని ప్రసార సాధనాలు క్రమం తప్పకుండా వెల్లడి చేస్తుంటాయి. ఇటువంటి ఆందోళనలు దశాబ్దాలుగా కొనసాగుతున్నా, సమస్యను ఎక్కువచేసి చూపిస్తున్నారని అనుకున్నా ఏదో లోపం ఉందన్నది స్పష్టం. ఇంగ్లాండులో విద్యార్థులు ఏవో అంశాలపై చారిత్రక ఆలోచనా 'నైపుణ్యాల'కు పదునుపెట్టడానికి ఎక్కువ సమయం కేటాయించటం వల్ల గతానికి సంబంధించి స్పష్టమైన చిత్రాన్ని ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు. అమెరికాలో కాలక్రమంలో జరిగిన వాస్తవాలను నేర్చుకోటానికి ప్రాధాన్యతను ఇవ్వటంవల్ల విద్యార్థులు తాము నేర్చుకున్నది గుర్తుంచుకోలేకపోతున్నారు, లేదా గుర్తుంచుకోటానికి ఆసక్తికనబరచటంలేదు.

ఇటీవల కాలంలో చరిత్ర బోధనలో కొత్త మార్గాలు తొక్కటానికి 'చారిత్రక చైతన్యం' అన్న భావనకు ప్రాధాన్యత పెరుగుతోంది. చారిత్రక చైతన్యం అంటే క్లుప్తంగా చెప్పాలంటే మన జీవితాలను గతం, భవిష్యత్తులతో ముడిపెట్టి చూడటం. అంటే మనం ఎవరిమో, ఎటువంటి జీవితాలను గడుపుతున్నామో, ఎటువంటి జీవితాలు గడపబోతున్నామో తెలుసుకోడాన్ని గతాన్ని ఉపయోగించటం. ఉదాహరణకు పీటర్ లీ వంటి నిపుణులు 'వాడుకోదగిన చారిత్రక చట్రాలను' తయారుచేయటంలో ప్రస్తుతం ఆసక్తి కనబరుస్తున్నారు. విద్యార్థులు గతాన్ని అర్థం చేసుకోటానికి ఈ చట్రాలు ఉపయోగపడతాయి. 'సాంప్రదాయ' బోధనలో మాదిరి కాకుండా కొత్త జ్ఞానాన్ని విద్యార్థులు వ్యవస్థీకరించి, అర్థం చేసుకోటానికి ఈ చట్రం ఉపయోగపడుతుంది. దీంట్లో మానవ చరిత్ర అంతటినీ మొదట త్వరితంగా పూర్తిచేసి తరువాత దానిని మళ్ళీ, మళ్ళీ సందర్శిస్తూ విద్యార్థుల జ్ఞానం మరింత సుసంపన్నం అవుతున్న క్రమంలో దానిని విమర్శకు గురిచేసి తమకు అనుగుణంగా మలుచుకుంటారు. ప్రస్తుతానికి, గతానికి మధ్య సంబంధాలను వెతకవలసిందిగా విద్యార్థులను ప్రోత్సహిస్తారు.

చరిత్ర బోధనలో అనేక మార్పులకు పరిశోధనలు ప్రేరణగా నిలిచాయి. అయితే ఏం చెప్పాలి, ఎలా చెప్పాలి అన్న ప్రశ్నలు అంతిమంగా అసలు చరిత్ర ఎందుకు చెప్పాలి అన్న ప్రశ్నకు దారితీస్తాయి. ఉదాహరణకు విద్యార్థులు తమ దేశ గతంపట్ల గర్వపడటానికి చరిత్రను బోధించాలని అనుకునేవాళ్ళు. ఏం చెప్పాలి, ఎలా చెప్పాలో కోరుకునేదానికి చరిత్రను విద్యార్థులు అర్థం చేసుకునే శక్తిని, విద్యార్థులలో పెంపొందించాలని (గతం గురించి ఎలా తెలుసుకుంటాం, ఒకే ఘటనకు భిన్న వ్యాఖ్యానాలు ఎందుకు ఉంటాయి వంటి వాటిని) అనుకునే వాళ్ళు కోరుకునే అంశాలకు మధ్య తేడా ఉంటుంది. అలాగే మానవ చరిత్రలో తమ స్థాన మేమిటో గ్రహింపచేసి, గతం ఆధారంగా తమ ప్రస్తుత జీవితాలను మలుచుకోటానికి దోహదపడాలి అనుకునే టీచర్లు పాటించే పద్ధతులు భిన్నంగా ఉంటాయి. చరిత్ర బోధనకి ఉన్న ఇతర ప్రయోజనాలను నేను ఇక్కడ ప్రస్తావించలేదు. ఉదాహరణకు విద్యార్థులకు నైతిక, మతపరమైన పాఠాలు చెప్పటం లేదా సామాజికంగా, రాజకీయంగా క్రియాశీలురు కావటానికి ప్రోత్సహించటం. వీటిని ప్రధాన ఉద్దేశాలుగా పెట్టుకున్నప్పుడు ఆచరణను ప్రభావితం చేస్తారు. చరిత్ర బోధన ఉద్దేశాలపై భిన్న అభిప్రాయాలు ఉన్న నేపథ్యంలో దీనిపై చర్చ – ఒక్క ఇంగ్లాండు, అమెరికాలోనేకాదు – దీర్ఘకాలం కొనసాగుతుంది.

**కొన్ని వనరులు**


1. Benchmarks of historical thinking website, Center for the Study of Historical Consciousness, Canada: http://www.histori.ca/benchmarks/
2. English National Curriculum: http://curriculum.qcda.gov.uk/key-stages-3-and-4/subjects/key-stage-3/history/index.aspx
3. History Thinking Matters, resources for history teachers: http://historicalthinkingmatters.org/



**లిజ్ డేవిస్ దురైసింగ్ హార్వర్డ్** గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో పిహెచ్‌డి చేస్తున్నారు. తమ గురించి ఆలోచించడానికి యువతీ యువకులు చరిత్రను ఎలా ఉపయోగించుకుంటారన్నది ఆమె పరిశోధనా అంశం. అంతకుముందే ఆమె ఇంగ్లాండు, ఆస్ట్రేలియాలలో చరిత్రను బోధించారు.

# పాఠశాలలో ఆర్థికశాస్త్రం - సవాళ్ళు, సందిగ్ధత

*- అరవింద్ సర్దానా*

పాఠశాల స్థాయిలో అర్థశాస్త్రం బోధించాలా అన్న వివాదం ఇంకా కొనసాగుతోంది. గణితం, చరిత్ర లేదా భూగోళం మాదిరి ప్రత్యేక విషయంగా అర్థశాస్త్రానికి పాఠ్యప్రణాళికలో చోటు లేదని చాలా మంది భావిస్తారు. పాఠ్యప్రణాళిక మౌలిక సామర్థ్యాలు, నైపుణ్యాలను పెంపొందించటంపై దృష్టి కేంద్రీకరించాలని వీళ్ళు భావిస్తారు. అర్థశాస్త్రానికి కేటాయించిన సమయాన్ని గణితం, భాషలకు కేటాయించి విద్యార్థులు అందులో నైపుణ్యం సాధించేలా చెయ్యవచ్చని వీళ్ళు అంటారు. ఆధునిక ప్రపంచాన్ని అర్థం చేసుకోటానికి అర్థశాస్త్రం దోహదం చేస్తుందని, కాబట్టి పౌరుల శిక్షణలో భాగంగా అది ఉండాలని కొంత మంది భావిస్తారు. అంతేకాకుండా తర్కబద్ధ వాదనలో శిక్షణకు అది దోహదం చేస్తుంది. అయితే విమర్శకులు అర్థశాస్త్ర నమూనాల అమూర్త భావనలు, పట్టు చిక్కని అంచనాలు పాఠశాల స్థాయిలో ప్రవేశపెట్టటానికి అనువుకావని భావిస్తారు. ఇరు పక్షాల వాదనలలో కొంత సత్యముంది. కాబట్టి పాఠశాలలో బోధించే అర్థశాస్త్ర స్వభావం ఎలా ఉండాలి అన్న దానిపై చర్చ జరగాలి.

## ప్రాథమికోన్నత స్థాయి

ప్రాథమికోన్నతస్థాయికి ఏకలవ్య, సామాజికశాస్త్ర పాఠ్యపుస్తకాలను రూపొందించేటప్పుడు పౌరశాస్త్రంలో భాగంగా అర్థశాస్త్రం చోటు చేసుకుంది. ప్రాథమిక ఆర్థిక, సామాజిక అవగాహనను విద్యార్థులందరూ మౌలిక సూత్రాలను నేర్చుకునే అవకాశం ఉండాలన్న ఉద్దేశంతో దీనిని పాఠ్యప్రణాళికలో ప్రవేశపెట్టారు. సామాజిక, ఆర్థిక జీవితంపై కాంతిని ప్రసరింపచేయటానికి అర్థశాస్త్రం నుంచి అనేక అంశాలను తీసుకోవచ్చు. అయితే దీని ఉద్దేశం అర్థశాస్త్రాన్ని బోధించటంకాదు.

***పాఠశాల స్థాయిలో అర్థశాస్త్రం బోధించాలా అన్న వివాదం ఇంకా కొనసాగుతోంది. గణితం, చరిత్ర లేదా భూగోళం మాదిరి ప్రత్యేక విషయంగా అర్థశాస్త్రానికి పాఠ్యప్రణాళికలో చోటు లేదని చాలా మంది భావిస్తారు.***

రిసోర్స్ వ్యక్తులతో చర్చలు, అనేక ప్రయత్నాల ఫలితంగా ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో సామాజికశాస్త్ర విధాన రూపకల్పన ద్వారా ఈ అవగాహన ఏర్పడింది. డా.పూనమ్ బాత్రే సంపాదకత్వంలో వెలువడిన 'సోషల్‌సైన్స్ లర్నింగ్ ఇన్‌స్కూల్, పెర్‌స్పెక్టివ్ ఎండ్ ఛాలెంజెస్' అన్న పుస్తకంలో ఈ అనుభవాల గురించి, ఉపయోగకరం కావని తేలిన అధ్యాయాల గురించి పేర్కొన్నారు. కొన్ని ప్రభుత్వపాఠశాలలో శిక్షణల ద్వారా కాలక్రమంలో ఈ కార్యక్రమం నుంచి చక్కని పాఠాలు నేర్చుకున్నాం.

పౌరశాస్త్రం అర్థంలేని విషయాలను బోధించటానికి, వలసపాలనలో రూపొందిన 'విశ్వాసపాత్ర పౌరులుగా' మలచటానికి ఉపయోగపడుతోందని యశ్‌పాల్ కమిటీ నివేదిక (1992–93) తేల్చిచెప్పింది. ఎన్‌సిఎఫ్–2005 పౌరశాస్త్ర ఉద్దేశాల గురించి చర్చించింది. సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా ఇది ఉండాలని ఈ చర్చలు తేల్చాయి. దాంతో పౌరశాస్త్రాన్ని ప్రాథమికోన్నత స్థాయిలో సామాజిక, రాజకీయ జీవితంగా (ఉన్నత పాఠశాలలో రాజకీయ శాస్త్రంగా) మార్చారు. సామాజిక, రాజకీయ జీవితం అన్న కొత్త అవతారం కింద పౌరశాస్త్రంలో సామాజికశాస్త్రం, జెండర్, ప్రసారసాధనాలు, సబ్ ఆల్టర్న్ అధ్యయనాలు, అర్థశాస్త్రం కూడా చోటు చేసుకున్నది. అర్థశాస్త్రం తక్కువే కానీ చాలా ముఖ్యమయినది.

ఆరవ తరగతికి ఎన్‌సిఇఆర్‌టి కొత్తగా రూపొందించిన పాఠ్య పుస్తకాలలో విద్యార్థులకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని అనేక జీవనోపాధులను పరిచయం చేస్తారు. వీటి నేపథ్యంలోని వైవిధ్యత ఆధారంగా వ్యవసాయ – వ్యవసాయేతర పనులకు మధ్య, రైతులు కూలీలకు మధ్య, స్వయం ఉపాధి – ఉద్యోగస్తులకు మధ్య, వ్యవస్థీకృత – అవ్యవస్థీకృత కార్మికులకు మధ్య తేడాలతోపాటు తగినంత పని లేకపోవటం, పనికి వివిధ షరతులు నిబంధనలు వంటి వాటిని చర్చిస్తారు.

ప్రాథమికోన్నత పాఠశాలలోని ఆ తరువాత రెండు తరగతులలో సమకాలీన నేపథ్యంలో అర్థశాస్త్రంలో రెండు కీలక రంగాలైన మార్కెటు, పరిపాలనలను అర్థం చేసుకోటానికి కేంద్రీకరిస్తారు. మార్కెటు అంటే మార్పిడికి భౌతిక ప్రదేశంగా మొదలుకొని (సంతలు, బజార్లు, స్థానిక దుకాణాలు, 'మాల్'లు) దీనిపై పాఠ్యాంశం దూరంగా ఉన్న ఉత్పత్తిదారులను, వినియోగదారులను మార్కెటు ఎలా అనుసంధానం చేస్తుందో, అలాగే భిన్నమైన అవకాశాలను ఎలా కల్పిస్తుందో తెలియచేస్తుంది.

ఎనిమిదవ తరగతిలో ప్రభుత్వంపై పాఠంలో అందరికీ ప్రభుత్వ సౌకర్యాలు అందించటంలో, ఆర్థిక కార్యకలాపాలను నియంత్రించటంలో ప్రభుత్వం నిర్వర్తించాల్సిన కొన్ని ముఖ్యమైన పాత్రలలో అది విఫలమయిందని, అందరికీ నాణ్యమైన జీవనాన్ని అందించటానికి ఈ పాత్రలను అది రాజ్యాంగపరంగా విధిగా నిర్వర్తించాలని చర్చిస్తారు.

ఈ పాఠ్యపుస్తకాల సమగ్ర దృక్పథానికి అనుగుణంగా అర్థశాస్త్ర విభాగానికి రాజకీయ ఆర్థిక విధానాన్ని అవలంబించారు. విశ్లేషణకు ఎంచుకున్న అంశాలు అన్ని సందర్భాలలోనూ సరళంగా లేవని అంగీకరించాలి. అయితే సాధారణ సూత్రీకరణలు చెయ్యటానికి ముందు అనేక ఉదాహరణలను ఉపయోగించటం, పడికట్టు పదాలు ఏవీ లేకపోవటంతో అంశాలు విద్యార్థులకు ఆసక్తికరంగానూ, అర్థమయ్యే విధంగానూ ఉంటాయి.

నిజ ఉదాహరణలు, నిజజీవిత పరిస్థితులపై దృష్టి కేంద్రీకరించి బాగా తెలిసిన వాటితో మొదలుకొని సంక్లిష్టమైన వాటికి పురోగమిస్తారు. వీటికి సామాజిక నైతికతకు సంబంధించిన ప్రశ్నలు జోడిస్తారు. "ఇది న్యాయమైన ధరగా భావిస్తున్నారా?" "ఏ ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు?" "ఈ సందర్భం'లో ప్రజలకు న్యాయం లభించిందా?" రాజ్యాంగాలుగా ప్రజాస్వామ్యం, సమానత్వం, లౌకికవాదం, సామాజికన్యాయం వంటి వాటిని చర్చించటం కాకుండా (భారత దేశంలోని పౌరశాస్త్ర పాఠ్యాంశాలు ఈ విధంగా ఉండేవి) రోజువారీ జీవితంలో, సాధారణ ప్రజల జీవితానుభవాల ద్వారా వీటి అర్థాలను అన్వేషిస్తారు.

## ఉన్నతస్థాయిలో విధానం ఎలా ఉండాలి?

అమెరికాలో కళాశాల స్థాయి కింద పాఠశాలలో బోధించాల్సిన అర్థశాస్త్ర భావనలను నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎకనమిక్స్ ఎడ్యుకేషన్ పేర్కొంది. నిశిత ఆలోచన, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాలను పెంపొందించటానికి అవసరమైన ముఖ్యమైన ఆర్థిక భావనలు ఇందులో ఉన్నాయి. ఉదాహరణకు అవకాశ ఖర్చు, మార్జినల్ విశ్లేషణ, పరస్పర ఆధారిత మార్పిడి, ఉత్పాదకత డబ్బు, మార్కెట్లు, ధరలు. స్థూల ఆర్థిక అంశాలను ఆ తరువాత పరిచయం చేస్తారు. అర్థశాస్త్ర రెండు ముఖ్యమైన సామాజిక లక్ష్యాలుగా ఆర్థిక స్వేచ్ఛను, ఆర్థిక సమర్థతను ఈ చట్రం పేర్కొంటుంది.

ఇందుకు విరుద్ధంగా ఎన్‌సిఇఆర్‌టి 1977తో మొదలైన అర్థశాస్త్ర పాఠ్యపుస్తకాలలో పూర్తిగా తనదైన విధానాన్ని అవలంబించింది. అభివృద్ధి అంటే కేవలం ప్రగతే కాకుండా సామాజిక న్యాయం అన్న విస్తృత అర్థాన్ని తీసుకుని అర్థశాస్త్ర వ్యవస్థాగత, నిర్మాణాత్మక అంశాలను జాగ్రత్తగా ఎంపికచేసి అభివృద్ధికిగల పరిమితులను చర్చించారు. ఉపాధి అభివృద్ధి (లేదా అది లేకపోవటం) అన్న దానికి తగిన ప్రాధాన్యతను ఇచ్చి 'మార్కెటు నిర్వహించే పాత్రతో పాటు ప్రభుత్వ విధానాల జోక్యానికి కూడా చర్చలలో, తగినంత ప్రాధాన్యతను ఇచ్చారు. "మన ఆర్థిక విధానం : ఒక పరిచయం' అన్న పుస్తకంలో భారతదేశంలో ఉన్నత పాఠశాలల్లో అర్థశాస్త్ర బోధనకు భూమికను తయారుచేసింది. ఆ తరువాత రూపొందిన పాఠ్యపుస్తకాలన్నీ ఈ పుస్తకం ప్రతిపాదించిన చట్రాన్ని ఇంచుమించుగా పాటించాయి.

చాలా మంచి అంశాలు ఉన్నప్పటికీ అత్యంత సాంప్రదాయ బోధనా ప్రామాణికాల ప్రకారం చూసినా ఈ పుస్తకం ప్రారంభ పుస్తకంగా అర్హతపొందదు. అన్ని వయస్సుల వారు నేర్చుకోటానికి ఎంతో అనుభవం అవసరం అవుతుంది. అవగాహనలు, సిద్ధాంతాలు ఆధారపడిన జీవిత వాస్తవాలు, ఘటనలపై పట్టు సాధించటానికి స్థూల ఉదాహరణలు పొందుపరచాలి. చిన్న వయస్సు వాళ్ళకి ఆర్థిక జీవనం అర్థం కావటానికి ఈ నిజ జీవిత అనుభవాలు మరింత అవసరం. 'మన ఆర్థిక విధానం'లో చాలా తక్కువ ఉదాహరణలు, అన్వయింపులు లేకుండా 'అనేక అవగాహనలను ఒకేసారి పరిచయం చేస్తుంది. దీంట్లో భాష సాంకేతిక పదాలతో కఠినంగా ఉంటుంది. ఈ పుస్తకాన్ని బోధించటంలో టీచర్లు, వాళ్ళల్లో చాలామంది ఆర్థికశాస్త్ర టీచర్లుకారు, పాఠాన్ని యథాతథంగా చెబితే, విద్యార్థులు పరీక్షలకు దీనిని కంఠస్తం చేశారు. సిద్ధాంతాలను అర్థం చేసుకోవటం అన్నది రచయిత ఉద్దేశం అయితే అందుకు విరుద్ధ ఫలితాలు లభించాయి.

**_ఇందుకు భిన్నంగా ఇప్పటి ఉద్దేశం అర్థశాస్త్రంలో అవలంబించే ఆలోచనలను విద్యార్థికి పరిచయం చెయ్యటంగా ఉంది._**

ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలకు ప్రాతిపదికగా మారిన ఎన్‌సిఎఫ్ (2005) కోరుకున్న బోధనా మార్పులు ఆ విధంగా ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్నందువల్ల అందరూ వాటిని స్వాగతించారు. వీటిని ఏకలవ్యతో సహా ఎన్నో బృందాలు పరిశోధించి చూశారు. పిల్లలు బట్టీ పెట్టడాన్ని కాకుండా వాళ్ళలో అవగాహనలు, నిశిత ఆలోచన వృద్ధి చెయ్యటానికి పాఠ్యపుస్తక స్వభావంలో మౌలిక మార్పులు అవసరం అయ్యాయి. పాఠ్యప్రణాళిక రచన, పాఠ్యపుస్తకాల తయారీ సమీక్షలలో వ్యక్తులు కాకుండా బృందాలు భాగస్వాములు కావటంద్వారా ఈ ప్రక్రియ మరింత ప్రజాస్వామికం అయ్యింది.

ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు ఉన్నత పాఠశాలలో అర్థశాస్త్రంలో పొందుపరిచిన అంశాలను చూస్తే అవగాహనలు విస్తృతం చెయ్యబడ్డాయని తెలుస్తుంది. అదేవిధంగా పెద్దవాళ్ళ మాటల్లో / ప్రసార సాధనాల్లో వినపడడానికి తమ జ్ఞానాన్ని అనుసంధానం చేసుకోటానికి వీలు కల్పించే కొన్ని అంశాలను పొందుపరిచారు. అమూర్త భావనలు చాలా తక్కువగా ఉండి, కేవలం సిద్ధాంతాలను పొందుపరిచారు. అమూర్త భావనలు చాలా తక్కువగా ఉండి, కేవలం సిద్ధాంతాలను పొందుపరచకుండా అన్ని అంశాలు వాస్తవం ఆచరణలో ఉపయుక్తంగా ఉంటాయి. ఇది సాధారణ, విద్యను ఉద్దేశించి రూపొందించినది. అర్థశాస్త్రం సామాజిక శాస్త్రంలో చరిత్ర, భూగోళశాస్త్రం, రాజకీయ శాస్త్రంతోపాటు నేర్పే అంశమని గుర్తుంచుకోవాలి.

అంతకు ముందు ఉండిన ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలు ఈ దశలో అనువుగా లేకపోవటానికి కారణం అవి అర్థశాస్త్రంలోని కీలక విషయాలను విద్యార్థులకు నేర్పించటానికి ప్రయత్నించాయి (అయితే ఈ ఉద్దేశాన్ని ఎక్కడో స్పష్టంగా పేర్కొనలేదు). ఇందుకు విరుద్ధంగా కొత్త ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యప్రణాళిక అర్థశాస్త్రంలో ఈ ఉద్దేశాన్ని తొలగించింది. అందుకు బదులుగా అర్థశాస్త్రంలో అవలంబించే ఆలోచనా విధానాన్ని విద్యార్థులకు పరిచయం చెయ్యటం ప్రస్తుత ఉద్దేశంగా ఉంది.

**_తరచు పాఠ్యపస్తకాలు అవగాహన చట్రంలోని తార్కిక నిర్మాణాన్ని విస్మరించి కొత్త అంశాలను, కొత్త సమాచారాన్ని అందించటానికి ప్రయత్నించాయి. దీనివల్ల విద్యార్థి ఇక్కట్లపాలు అయ్యేవాడు. భారతదేశంలో అర్థశాస్త్ర పాఠ్యాంశాలకు (వివిధ స్థాయిలలో) ఇది మరింతగా వర్తిస్తుంది. ఈ చిక్కు నుంచి తప్పించుకోవాలి._**

విద్యావేత్తలు అంశాలవారీ విధానం అనే దాంట్లో పాఠ్యప్రణాళికను ఒకదానితో ఒకటి సంబంధమున్న అవగాహనలు కలిగిన అంశాల ఆధారంగా రూపొందిస్తారు. వీటిని నిజంగానే నేర్చుకునే సందర్భాలతో జోడిస్తారు. అంశాలవారీ విధానానికి రెండు ప్రయోజనాలు ఉన్నాయి. మొదటిది, విద్యార్థి వాస్తవ సందర్భం / పరిస్థితి నుంచి మొదలుపెట్టి తన అనుభవాలను ఆధారంగా చేసుకునే పునరావలోకనం చేయవచ్చు, కాబట్టి ఇది ఒక అంశాన్ని నేర్చుకోటానికి అనువైన (అంతేకాకుండా ఎంతో ఆసక్తికరమైన) మార్గాన్ని అందిస్తుంది. రెండవది, అర్థశాస్త్ర వాస్తవికతలో ఏ అంశాలను తీసుకుంటున్నారన్న దాన్నిబట్టి అవగాహన అంశాలను ఎంచుకోవచ్చు. ఇందుకు విరుద్ధంగా అంతకు ముందు అవగాహన అంశాలే ఎక్కువగా దిశా నిర్దేశం చేసేవి. ఈ కొత్త విధానంవల్ల అవగాహనల భారం తగ్గి, నిజజీవిత సందర్భాలను, పరిస్థితులను ఉపయోగించుకోవటం ఎక్కువ అయ్యింది.

విద్యార్థులకు (టీచర్లకు) కొంతవరకు మొదట్లో సాధారణ విషయాలతో తలపడటం కష్టంగా ఉంటుంది. అంకెలు, రేఖాచిత్రాలు, ఆర్థిక తార్కికతల గుండా అంతిమంగా తమదారి కనుక్కుంటారు. ఒక ప్రత్యేక ఉదాహరణకు, సాధారణ చిత్రీకరణకు మధ్య సంబంధం తేటతెల్లంగా ఉండాలి. దీనివల్ల రోజువారీ ఆర్థిక కార్యకలాపాలకు, ఆర్థిక విధానం పని చేసే తీరుకి మధ్య సంబంధాన్ని విద్యార్థులు తెలుసుకోగలుగుతారు. దీనిని సాధించడం ఎలా అన్నది మన ముందున్న ముఖ్యమైనసవాలు. స్థూల చిత్రం లేకుండా భారతదేశ ఆర్థిక విధానాన్ని అర్థం చేసుకోవటం అసంపూర్ణంగా మిగిలిపోతుంది. స్థూల అవగాహన అంత తేలికగా ఏర్పడదని అర్థం చేసుకోవాలి. ఉదాహరణకు చాలా మంది విద్యార్థులకు, టీచర్లకు శ్రామికుల కొరతకు సంబంధించి అనేక వ్యక్తిగత అనుభవాలు ఉండవచ్చు. భారతదేశ ఆర్థిక స్థితిలో శ్రామికులు ఎక్కువగా ఉన్నారని, అది ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో నిరుద్యోగం ఒకటని అర్థం చేసుకోటానికి వాళ్ళకి ఎంతో కష్టమవుతుంది. మరొక ఉదాహరణ తీసుకుంటే బ్యాంకుల పనివిధానాన్ని, ఆర్థిక ఇంటర్‌మీడియాలను అర్థం చేసుకోగలుగుతారు కానీ డిమాండ్ జమలు కూడా ఒక రకమైన డబ్బే అన్న అవగాహన ఏర్పడటం కష్టమవుతుంది. ఈ విధంగా స్థూల అవగాహన సహజాత జ్ఞానానికి భిన్నంగా ఉండే అనేక ఉదాహరణలు ఉన్నాయి. పాఠ్యప్రణాళిక రూపకర్తల ముందు ఉండే సవాళ్ళల్లో ఇది మరొకటి.

తరచు పాఠ్యపస్తకాలు అవగాహన చట్రంలోని తార్కిక నిర్మాణాన్ని విస్మరించి కొత్త అంశాలను, కొత్త సమాచారాన్ని అందించటానికి ప్రయత్నించాయి. దీనివల్ల విద్యార్థి ఇక్కట్లపాలు అయ్యేవాడు.

భారతదేశంలో అర్థశాస్త్ర పాఠ్యాంశాలకు (వివిధ స్థాయిలలో) ఇది మరింతగా వర్తిస్తుంది. ఈ చిక్కు నుంచి తప్పించుకోవాలి. విశ్లేషణాత్మక వివరణ, చట్రం, సిద్ధాంతీకరణలను అనుభవాల రుజువుతో సృజనాత్మకంగా జోడించి భారతదేశ ఆర్థిక సమస్యలను ఎదుర్కోటానికి సాధారణ పద్ధతులను అందించటం పాఠ్యపుస్తకాల ముందున్న సమస్య.

సామాజిక శాస్త్రాల పాఠ్యప్రణాళికల ప్రధాన ఉద్దేశం ఉపయోగకర స్వభావం కలిగి ఉండటం. అభివృద్ధి విషయాలకు ప్రాధాన్యత ఇస్తూనే అసమానతలు, న్యాయం, గౌరవం వంటి అంశాలను అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తుంది. దీనిపై పలు విమర్శలు ఉన్నాయి. అర్థశాస్త్రాన్ని చర్చించే తీరుపై దానిలోపల నుంచి, బయటి నుంచి కొన్ని ఆందోళనలు కొంతకాలంగా వ్యక్తమవుతున్నాయి. సామాజిక నైతికతకు సంబంధించిన అంశాలతో ఎలా వ్యవహరించాలి? దీనికి విభిన్న విషయాలను కలిపే విధానం అవలంబించి చరిత్ర, రాజకీయ శాస్త్రం, భూగోళశాస్త్రం, ఆర్థిక శాస్త్రాలతో కూడిన సామాజిక శాస్త్రాలను ఒకటిగా నిలపాలి. ఈ దిశగా చెయ్యాల్సినది ఇంకా ఎంతో ఉంది.

## పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయుల శిక్షణ, పరీక్షలను అనుసంధానం చెయ్యటం

తరగతి గదిలో బోధన నేర్చుకునే ప్రక్రియలు టీచర్లకు ఇచ్చిన శిక్షణ మీద అనుసరించే అంచనా విధానంతో ముడిపడి ఉన్నందువల్ల దురదృష్టవశాత్తు టీచర్లు మనస్ఫూర్తిగా భాగస్వాములు అయ్యే సంస్కృతి లేకుండా పోయింది. అకడమిక్ స్థాయిలో చూస్తూ ప్రస్తుత పరిశోధనల ఆధారంగా రూపొందడం సామాజిక శాస్త్రాల విధానాలను అర్థం చేసుకునే అవకాశాలు ఉండడం లేదు. కాబట్టి ప్రస్తుత మార్పులకు దోహదం చేసిన దృక్పథంపట్ల అవగాహన ఏర్పరచుకోవటం ఊహించలేకపోతున్నాం. దీనికి తోడు విద్యార్థులను అంచనా వేసే విధానం ప్రధానంగా జ్ఞాపకశక్తికి పరీక్షగా ఉండి, అధ్యాయాలకు కొంత మార్కులు కేటాయించటంవల్ల అవగాహనను అర్థం చేసుకోటానికి ప్రాముఖ్యత లేకుండా పోయింది.

## హయ్యర్ సెకండరీ స్థాయిలో వివరాలు

ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలలో ఆర్థిక శాస్త్రాన్ని సామాజిక శాస్త్రాలలో భాగంగా బోధిస్తున్నారు. అయితే హయ్యర్ సెకండరీ స్థాయిలో (మనకి ఇంటరు) స్పెషలైజేషన్‌కి అవకాశం ఉండటంతో దీనిని పూర్తిస్థాయి విషయంగా ప్రవేశ పెట్టాలి. అయితే దీనిని సాధించటం ఎట్లా?

ఇటీవల చెలరేగిన వివాదంలో 12వ తరగతికి బోధించే అర్థశాస్త్ర టీచరు స్థూల, సూక్ష్మంకి సంబంధించి గణిత శాస్త్ర కొత్త సిద్ధాంతాలకు అభ్యంతరం చెప్పి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించినవి కాకుండా ఇతర పుస్తకాలను ఉపయోగించటానికి (సిఫారసు చేసిన పాఠ్యాంశాలకు లోబడి) అంగీకరించేలా సిబిఎస్ఇని ఒత్తిడిచేశారు. దీని అర్థం కొత్త పాఠ్యపుస్తకాలను దాదాపుగా రద్దుచెయ్యటమే. ఈ విషయాన్ని పరిశీలించిన ఒక సంఘం ఈ పాఠ్యపుస్తకాలనే వాడాలని భావించింది. టీచర్లు తమ విధానంలో మూసపోతగా ఉండలేరని విద్యావేత్తలు దీనిని వ్యతిరేకించారు. గణితం రాగానే ఆర్థికశాస్త్రం అంటే భయం కలిగేలా చేస్తున్నామని ఒక పాఠశాల లెక్చరర్ అన్నారు.

అయితే పట్టాస్థాయిలో ఆర్థికశాస్త్రం నాలుగు పత్రాలతో (గణాంకాలు, భారతదేశ ఆర్థిక విధానం, స్థూల, సూక్ష్మ) ఉన్నదానిని తక్కువస్థాయిలో ఒకదానితో ఒకటి సంబంధం లేనిదానిగా హయ్యర్ సెకండరీలో ప్రవేశపెట్టలేం. తాజాగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్థిక శాస్త్రానికి అధ్యయనం చెయ్యటానికి ఏది ప్రేరణనిస్తుంది? ఈ ప్రశ్నను – ప్రత్యేకించి ప్రారంభ విద్యార్థి నేపథ్యంలో అడగటం ఎంతైనా అవసరం. ఈ వివాదాన్ని అవకాశంగా తీసుకుని సృజనాత్మకంగా సమస్యతో తలపడటానికి పూనుకోవాలి. ఆర్థిక శాస్త్రాన్ని ముందు నుంచే చదవటం అవసరమని యువ విద్యార్థులు గుర్తించేలా చెయ్యటానికి ఇంకా ఎంతో కృషి చెయ్యాల్సి ఉంది.

**రచయిత కృతజ్ఞతలు**

ఈ వ్యాసం సుకన్యాబోస్‌తో కలిసి రాసి ఇపిడబ్ల్యు 2008 ఆగస్టు 9న ముద్రితమైన దానికి కొద్దిగా మార్పులు చేసినది.

**అరవింద్ సర్దానాకి** అర్థశాస్త్ర నేపథ్యం ఉంది. సామాజిక శాస్త్రాలలో కొత్త పాఠ్యప్రణాళికలను ఏర్పరచటానికి ఏకలవ్యలో 1986 నుంచి పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా అనేక ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు. సామాజిక, ఆర్థిక శాస్త్రాల బోధనలో అనేక ప్రయోగాలు కూడా చేస్తున్నారు.